ఆంధ్రజ్యోతి
ప్రచురణ
www.navyaweekly.com

నవ్య
వీక్లి

28-9-2016
₹:20

- బి.సరోజాదేవితో ఇంటర్వ్యూ
- స్వాగతయాత్ర బేబీమూన్

MOHAN
PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా,
రాజమహేంద్రవరం – 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in

అప్పుడే బావుండేది

-నర్గీస్ ఫక్రి

హీరోయిన్లు అంటే....బోలెడంత డబ్బు...విలాసవంతమైన జీవితం అనుభవిస్తారు అని చాలామంది అనుకుంటారు. కానీ అలాంటి జీవితంలో సంతోషం తక్కువ అంటోంది బాలీవుడ్ హీరోయిన్ నర్గీస్ ఫక్రి, జీవితంలో డబ్బు సంపాదన ముఖ్యమే, కానీ దానికన్నా విలువైనవి ఎన్నో ఉన్నాయి. వాటి గురించి ఆలోచించకుండా అనవసర మైన వాటికోసం పరుగులు పెట్టడం వలన బాధ తప్ప మరొకటి ఉండదని అంటున్న నర్గీస్‌తో...

మీ తాజా సినిమా 'బంజో' గురించి....

సంగీతం ప్రధానంగా రూపొందిన సినిమా. అంతకు ముందు సంగీతంతోకానీ, సంగీత పరిక రాలతో కానీ పెద్దగా పరిచయం లేదు. ఈ సినిమా చేయడం మొదలుపెట్టిన తరువాత సంగీతం విలువ తెలిసి వచ్చింది. నేర్చుకోవాలన్న కోరిక మొదలైంది.

ఈ మధ్య కొద్దిగా గ్యాప్ తీసుకున్నట్టున్నారు?

నా వ్యక్తిగత కారణాల వలన కొద్దిగా గ్యాప్ తీసుకున్నాను. సంపాదన పెరిగే కొద్దీ సమస్యలు ఎక్కువ అవుతాయేమో అనిపిస్తుంది. హీరోయిన్‌గా కన్నా మామూలు వ్యక్తిగానే చాలా హ్యాపీగా ఉండే దాన్ని. డబ్బు తక్కువగా ఉన్నప్పుడే బావుండేది. ఇప్పుడు ఒత్తిడి ఎక్కువ. మనశ్శాంతి తక్కువ. దాంతో పాటు ఇతర సమస్యలూ ఎక్కువే. కొన్ని సమస్యల నుంచి ఎంత తప్పించుకుందామనుకున్నా కుదరదు. అవి మళ్ళీ మళ్ళీ బాధపెడుతూనే ఉంటాయి. అలాంటి సమస్యల కారణంగానే కొంత కాలం గ్యాప్ తీసుకోవలసి వచ్చింది.

డబ్బు లేకపోతేనే ఆనందం అంటున్నారు పేదరికంలోకి వెళ్ళే ఆలోచనలో ఉన్నారా?

నా మాటలు అలా అర్థం అయితే ఏం చెప్పగలను? సరిపడా డబ్బు ఉంటే మంచిది అన్నాను కానీ పేదరికంలోకి వెళతానని అనలేదు. ఈ స్థాయికి చేరుకున్న తరు వాత ఇప్పుడు అక్కడ ఇమడలేను.

మరిచిపోలేని అనుభవం....

నేను మొదటిసారి ముంబాయికి వచ్చి నప్పుడు అంతా గజిబిజి గందరగోళంగా ఉండేది. ఎటు వెళ్ళాలో...ఎవరిని కలవాలో తెలియక చాలా తికమక పడ్డాను. దాంతో రెండురోజులు నా రూంలో నించి బయటకు రాలేదు. అప్పటి అనుభవం తలుచుకుంటే ఇప్పుడు భలే నవ్వు వస్తుంది.

బాలీవుడ్‌లో నేర్చుకున్నది....

ఈ రంగం నాకు చాలా నేర్పింది. మోసగాళ్ళ నుంచి ఎలా తప్పించుకోవాలో నేర్చుకున్నా. ఏ పరిస్థితుల్లోనూ ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ కోల్పో కుండా ఎలా ఉండాలో తెలుసుకున్నాను. మన గురించి పూర్తిగా తెలుసుకోకుండానే మాట్లాడుతుంటారు. వారి గురించి అస్సలు పట్టించుకోకూడదు. ఇక్కడ నేను నేర్చుకున్న మొట్టమొదటి పాఠం ఇదే!

ఇక్కడ స్నేహితుల గురించి...

బాలీవుడ్‌లో నాకు పెద్దగా స్నేహితులంటూ లేరు. అసిస్టెంట్ డైరెక్టర్ ఇంతాజ్ అలీ మాత్రమే నాకు మంచి స్నేహితురాలు. తను పక్కన ఉంటే చాలు అనుకుంటా. ఎప్పుడు సహాయం కావాలని కోరినా నవ్వుతూ వస్తుందే తప్ప రానని ఎప్పుడూ అనదు. ఓ మంచి ఫ్రెండ్ తోడుంటే ఎంత బాగుం టుందో తనని చూసిన తరువాతే తెలిసింది.

నమ్మిన సిద్ధాంతం...

జీవితంలో ఎదురయ్యే అప్ అండ్ డౌన్స్‌ని సీరి యస్‌గా తీసుకుంటే ఎదగలేం. వాటి గురించి ఆలో చించకుండా చేసే పని మీద నమ్మకం ఉంచితే సక్సెస్ తప్పకుండా వస్తుంది. కష్టపడితే విజయం అనేది తప్పకుండా వెంటే వస్తుంది.

చేయబోయే సినిమాలు...

'బంజో' తరువాత హాలీవుడ్‌లో ఓ సినిమా చేయబోతున్నాను. దాని షూటింగ్ న్యూయార్క్‌లో జరగబోతోంది. ఆ సినిమాకి చాలా బల్క్ డేట్స్ ఇవ్వాల్సి వచ్చింది. అది పూర్తి కాగానే బాలీవుడ్‌లో అంగీకరించిన సినిమాలు మొదలవుతాయి. మంచి రచయిత కావాలన్నది నా చిన్ననాటి కోరిక. ఓ మ్యాగజైన్ వాళ్ళకి ఓ స్టోరీ ఇచ్చే పని మొదలెట్టాను. హాలీవుడ్ నుంచి రాగానే ముందు ఆ పని పూర్తి చేయాలి.

ప్రేమ, పెళ్ళి గురించి....

ప్రస్తుతానికి వాటి గురించి ఆలోచించే టైమ్ లేదు. ఇంత వరకూ నా మనసుకు నచ్చిన వ్యక్తి తారస పడలేదు. అలాంటి వ్యక్తి దొరికితే తప్పకుండా ప్రేమించి పెళ్ళి చేసుకుంటాను.

-భరత్ కుమార్

సరదాగా....

ఓ ప్రముఖ టీవీ ఛానల్‌లో కెమేరామెన్‌గా పని చేస్తున్నాడు చరణ్. ఒకరోజు అడవిలో చెలరేగిన దావానలం ఫోటోలు తీయమని వర్తమానం అందింది. దట్టంగా కమ్ముకున్నపొగ, మంటలతో ఫోటోగ్రఫీకి అవకాశం ఉండకపోవచ్చు. వెంటనే ప్రధాన కార్యాలయానికి ఫోన్ చేసి అద్దెకు ఒక ప్రైవేటు హెలికాప్టర్ పంపమన్నాడు.

"సరే! నువ్వెళ్ళేసరికి హెలికాప్టర్ రెడీగా ఉంటుంది." అభయమిచ్చాడు సంపాదకుడు.

దగ్గర్లో ఉన్న విమానాశ్రయానికి వెళ్ళగానే, రన్‌వేపై పైలట్‌తో సహా హెలికాప్టర్ సిద్ధంగా ఉంది. పరుగెత్తుకెళ్ళి తన లగేజీ లోపల పడేసి 'తొందరగా పోనీ' అన్నాడు.

విమానం గాల్లోకి లేచింది. "ఆ ఫైర్‌కి పక్కనే ఉత్తరంవైపు పోనీ. రెండు మూడుసార్లు తక్కువ ఎత్తులో పోనియ్" అన్నాడు.

"ఎందుకు?" అడిగాడు పైలట్.

"ఎందుకేంటయ్యా? నేను ఫోటోగ్రాఫర్ని. ఫోటోలు తీయాలి కదా!" అన్నాడు చరణ్ విసుగ్గా.

"అంటే మీరు నాకు ట్రైనింగ్ ఇచ్చే పైలట్ కాదా?" భయపడిపోతూ అడిగాడు ఆ ట్రైనీ!

ఒక ప్రశ్న?

పిక్నిక్‌కి బయలుదేరారు ఆ కాలనీలోని కొన్ని కుటుంబాలవాళ్ళు. యుగంధర్ వాళ్ళందరినీ లీడ్ చేస్తున్నాడు. ముందుగానే రిసార్ట్ బుక్ చేశాడు. పిల్లాజెల్లా అందరూ కలిసి 34 మంది. ఆ ఆధునికమైన రిసార్ట్‌లో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయి. స్విమ్మింగ్ పూల్, స్వింగ్స్, కిడ్స్ ప్లేయింగ్ ఏరియా...ఇలా ఎన్నో ఉన్నాయి. లంచ్, స్నాక్స్ కేటరింగ్‌వాళ్ళకి అప్పగించేశారు. లంచ్, తరువాత తలా ఒక పండు, సాయంత్రం టీలు, టిఫిన్లు...ఇదీ వాళ్ళ మెనూ. సాయంత్రం ఐదు గంటలకు తిరుగుప్రయాణం. ఇంకేముంది, ఆడటం, తినటం, తిరగడం ఇవే జరుగుతున్నాయి. లంచ్ అయింది. రిసార్ట్ అంతా కలయదిరిగారందరూ. విశ్రమిద్దామనుకున్నవారు కాసేపు అలా పడకలేశారు. పేకాట, చెస్, క్యారమ్స్... ఎవరికి తోచినది వారు చేస్తున్నారు. భోజనం చేసి గంటయింది. కేటరింగ్‌వాళ్ళు వచ్చినవాళ్ళకి ఒకపండు ఇవ్వాలి. మెనూ ప్రకారం తలా ఒక యాపిల్ పండు ఇవ్వడానికి తెచ్చారు. మొత్తం 34 యాపిల్ పండ్లు. అయితే తీరా సర్వ్ చేసే టైమ్‌కి చూస్తే ఒక యాపిల్ మిస్సయింది. 33 మాత్రమే ఉన్నాయి. ఏం చేయాలా? అని తర్జనభర్జనలు పడసాగారు. చివరికి యుగంధర్ దగ్గరికి వెళ్ళి జరిగిన విషయం చెప్పారు. 33 యాపిల్స్‌ని 34 మందికి ఎలా పంచాలి? అని అడిగారు. ఆలోచించి ఎలా పంచాలో చెప్పాడు యుగంధర్. మరి అతడు ఆ కేటరింగ్ వాళ్ళకి ఏమని చెప్పాడు? 34 మందికి 33 యాపిల్స్ ఎలా పంచారు? ఆలోచించండి.

-యండమూరి వీరేంద్రనాథ్

సమాధానం

ఏంలేదండీ, ఆ 33 యాపిల్స్‌ని జ్యూస్‌చేసి అందరికీ ఇవ్వమని సలహా ఇచ్చాడు యుగంధర్. దాంతో వారలాగే చేసి అందరికీ ఇచ్చారు. అదీ కథ!

తీన్ మార్





8

స్వాగతయాత్ర బేబీమూన్

జన్మనిచ్చేముందు తమ ముద్దుల చిన్నారికి కాబోయే తల్లిదండ్రులు వెల్‌కమ్ చెప్పేందుకు చేసే యాత్రే బేబీమూన్. ఇతర దేశాల్లో ఇది సుపరిచితమే. ఇప్పుడిప్పుడే మన దక్షిణాదిలోనూ ఈ ట్రెండ్ మొదలవుతోంది!

52

రెక్కలు తొడిగిన రెండోబాల్యం

సాహిత్య సంగీత సమాఖ్య హల్‌చల్, ఓలేటి శ్రీనివాసభాను తెలుగులో అనుసృజించిన 'ముకుందమాల' పుస్తకావిష్కరణ విశేషాలు.

72

ఇంటర్వ్యూ

అలనాటి మేటి నటి, పద్మశ్రీ, పద్మభూషణ్ బిరుదాంకితురాలు బి.సరోజాదేవి. పలు భాషల్లో గొప్ప నటులతో విజయవంతమైన చిత్రాలు చేసిన సరోజాదేవి ఇంటర్వ్యూ.

సీరియల్స్

వెట్టి	18
మదరిండియా	32
హవేలీ	46
Dr. మాధురి IAS	58

కథలు

పిచ్చుక	10
చినుకు చినుకు మధ్య	26
ప్లెజర్ పాయింట్	38
అపశృతి	54

ఫీచర్స్

గేమ్ ఆఫ్ లైఫ్-16, సురభి-24

ఆరోగ్యమే మహాభాగ్యం-37

రివ్యూ-44, మనమీదేనఫ్రేయ్-49

అమ్మకు ఆ బొమ్మే ప్రాణం-51

పుస్తక సమీక్ష-63, క్రైమ్-64

రామాయణం-66 సౌభాగ్యచక్రం-68

నవ్యసినిమా-69, భయమేసింది-70

ఇవన్నీ నిజాలే!, పదగారడి-74

ముఖచిత్రం: తాప్సి

ఫొటో: గోపీకృష్ణ

రచనలు, కథలు పంపవలసిన చిరునామా

నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. email: navyaweekly@andhrajyothy.com

విజేత

అమ్మాయి: నీ సెల్‌ఫోన్ చాలా బాగుంది. ఎక్కడ తీసుకున్నావు?

అబ్బాయి: తీసుకోవడం ఏంటి? రన్నింగ్ రేస్‌లో గెలుచుకున్నాను.

అమ్మాయి: వావ్! రేస్‌లో ఎంతమంది పాల్గొన్నారేంటి?

అబ్బాయి: ఈ సెల్‌ఫోన్ ఓనర్, పోలీసూ, నేనూ.

చైనా సందేశం

ఫేస్‌బుక్‌లో పరిచయమై ఓ చైనావ్యక్తి రాంబాబుకి ఫ్రెండయ్యాడు. అతను హైదరాబాద్‌లోనే ఉండడంతో బాగా దగ్గరయ్యాడు. కొద్దిరోజులకి చైనావ్యక్తి హఠాత్తుగా ఆస్పత్రిపాలయ్యాడు. అతన్ని చూసేందుకు వెళ్ళాడు రాంబాబు. ఐసియులో ఉన్నాడు చైనావ్యక్తి. అచేతనంగా ఉన్నాడు. తట్టుకోలేకపోయాడు రాంబాబు. ఏడుస్తూ అతన్ని నిమరసాగాడు. రాంబాబు నిమురుతోంటే చైనా వ్యక్తి ఆపసోపాలుపడుతూ 'చింగ్‌చాంగ్, మౌ, చుచా' అన్నాడు. అని వెంటనే చనిపోయాడు. మిత్రుడు చైనా భాషలో తనకేం చెప్పాడో తెలుసుకోవాలనుకుని రాంబాబు చైనా వెళ్ళాడు. ఆఖరికి ఆ మాటలకి అర్థం తెలుసుకున్నాడు. ఆనాడు చైనా మిత్రుడు ఏమన్నాడంటే...

ఒరే ఎదవా! నా ఆక్సిజన్‌పైప్‌ను తొక్కేస్తున్నావురా, చస్తున్నాను, లేవరా అక్కణ్ణుంచి.

గూగుల్ సరస్వతి

1వ వ్యక్తి: పెళ్ళి చేసుకున్నావట! మీ ఆవిడ పేరేంటో?

2వ వ్యక్తి: గూగుల్ సరస్వతి.

1వ వ్యక్తి: అదేం పేరు?

2వ వ్యక్తి: అదేం పేరంటే... నువ్వు ఒక ప్రశ్నేస్తే, తను పది జవాబులు చెబుతుంది. చాల్దా?

మెస్

1వ వ్యక్తి: నువ్వు కొత్తగా పెట్టిన మెస్ ఎలా నడుస్తోందయ్యా?

2వ వ్యక్తి: పర్వాలేదు.

1వ వ్యక్తి: నేను రెండుసార్లు మీ మెస్‌కి వచ్చాను, ఆ రెండుసార్లూ తాళం పెట్టి ఉంది.

2వ వ్యక్తి: లంచ్‌టైంలోనో, డిన్నర్‌టైంలోనో వచ్చి ఉంటావు. ఆ టైంలో ఎవరుంటారు? అంతా భోజనాలకి పోయి ఉంటాం.

-వైనతేయ

www.navyaweekly.com

పుస్తక పఠనం ఎంతటి
బాధనయినా మరపిస్తుంది.

నవ్య

సంపుటి: 13 సంచిక: 30
28-9-2016

మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ

ఎడిటర్
ఎ.ఎన్.జగన్నాథశర్మ

మొదటి పేజీ

సంయతి

సాధారణ ఉద్యోగులు ఎలాగైనా ప్రవర్తించవచ్చు. ఏదైనా మాట్లాడవచ్చు. అధికారులు మాత్రం సంయమనం పాటించాలి. కోపాన్ని ప్రదర్శించకూడదు. ఒకవేళ ప్రదర్శిస్తే, తప్పు చేశాం అన్న భావన కలగకూడదు. కలిగితే దానిని సరిదిద్దుకోవడంతోనే జీవితం గడిచిపోతుంది. చెప్పొచ్చేదేమిటంటే... కన్య కొత్తగా ఆ ఆఫీసులో పెద్దస్థాయిలో జాయినైంది. ఆమె జాయినైననాటికి ఆ సెక్షనంతా అస్తవ్యస్తంగా ఉంది. దానిని ఓ కొలిక్కి తీసుకురావాలి. ఆ ప్రయత్నంలో కన్య ఆహోరాత్రులు కష్టపడింది. తీవ్రమైన ఒత్తిడికి గురైంది. ఆ ఒత్తిడిలో ఒకానొక ఉద్యోగిని 'నోర్ముయ్' అని అరిచింది. అంతే! గొడవలైపోయాయి. 'కన్య డౌన్ డౌన్' అని నినాదాల వరకూ వెళ్ళింది పరిస్థితి. అందుకు ఏడుస్తూ ఇంటికి చేరింది కన్య. వచ్చిన బాబాయ్‌ని కూడా పట్టించుకోలేదు. పలకరించలేదు. రూంలోనికి వెళ్ళి తలుపు వేసుకుంది.

కాఫీ కావాలా? తలుపు తట్టింది తల్లి. అక్కర్లేదన్నది కన్య. నీకు ఇష్టం అని బాబాయ్ సున్నుండలు తెచ్చాడు. తింటావా? అడిగింది. తిననంది. విషయం అర్థం కాలేదు తల్లికి. బాబాయ్‌కీ అంతుచిక్కలేదు. రాత్రి భోజనం కూడా చెయ్యనన్నది కన్య. అప్పుడు కలగజేసుకున్నాడు బాబాయ్. ఏం జరిగిందన్నది అడిగాడామెను. ముందు చెప్పలేదు. ఎలా చెప్పించుకోవాలో బాబాయ్‌కి తెలుసు. ఆ చిట్కాలన్నీ ప్రయోగించాడు. దాంతో జరిగిందంతా పూసగుచ్చినట్టుగా చెప్పింది కన్య. దీనికేనా ఇంతగా ఇద్దైపోతున్నావు అని తేలిగ్గా తీసిపారేశాడు బాబాయ్. ముందు ఓ పని చెయ్యి. భోజనం చేసి ఏదీ ఆలోచించకుండా తొమ్మిదీ, తొమ్మిదన్నరకల్లా హాయిగా నిద్రపో! కనీసం ఎనిమిదిగంటలపాటు నిద్ర ఉండాలి. ఆఫీసర్లకి నిద్రలేమి ఉండకూడదు, ప్రమాదం. రేపు ఉదయం అయిదింటికి లేపుతాను. లే! ఇద్దరం మార్నింగ్‌వాక్‌కి వెళ్తూ చాలా విషయాలు మాట్లాడుకుందాం అన్నాడు బాబాయ్. సరేనన్నది కన్య. భోజనం చేసి పడుకున్నది.

అయిదింటికి లేచింది. బాబాయ్‌తో మార్నింగ్‌వాక్‌కి బయల్దేరింది. కాసేపు పరుగులాంటి నడక నడిచింది కన్య. గుడ్! మార్నింగ్‌వాక్ అంటే ఇది! గుండెవేగం పెంచేట్టుగా నడవాలి అన్నాడు బాబాయ్. ఇప్పుడు ప్రాణాయామం చెయ్యి అన్నాడు. ఉద్వేగాలకీ, శ్వాసకీ చాలా దగ్గర సంబంధం ఉంది. ఉచ్ఛ్వాసనిశ్వాసలను నియంత్రిస్తే అవేశకావేశాలు అదుపులో ఉంటాయి. అందుకే ప్రాణాయామం చెయ్యమంటున్నాను. అలాగే వీలైతే కాసేపు ధ్యానం కూడా చెయ్యి. నీకే మంచిది అన్నాడు బాబాయ్. అతను చెప్పినట్టుగానే చేసి, తేరుకున్నది కన్య.

ఇద్దరూ ఇంటికి చేరుకున్నారు. బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ చెప్పాడిలా బాబాయ్.

ఇప్పుడు ఆఫీసుకి వెళ్తావు కదా! నిన్న జరిగిందానికి నిన్ను అంతా శత్రువులా చూస్తున్నారని ఫీలవ్వకు. మామూలుగానే ఉండు! మాట తూలి, ఎవరినైతే నొప్పించావో, ఆ వ్యక్తిని పిలిచి, సారీ చెప్పు. నేనేంటి? నా స్థాయేంటి? అతనేంటి? అతని స్థాయేంటి అని తేడాలు పెట్టుకోకు. సారీ చెప్పినా ఆ వ్యక్తి గొడవకి దిగితే, రెండు చేతులూ జోడించి నమస్కారం పెట్టు. చిన్నదాన్ని, తెలియక నోరు జారాను అని చెప్పు. సమస్య మబ్బులా విడిపోతుంది.

సరేనన్నది కన్య. బాబాయ్ చెప్పినట్టుగానే ఆఫీసులో ప్రవర్తించింది. సారీ చెప్పగానే ఉద్యోగులంతా సంతోషించారు. ఎవరి పనుల్లో వారు పడ్డారు. ఎప్పుడూ తన క్యాబిన్లో లంచ్ చేసే కన్య, ఆ రోజెందుకో ఉద్యోగులందరితో లంచ్ చేయాలనిపించి, వారితో కలసి తిన్నది. ఆనందించారంతా. సాయంత్రం ఇంటికి రాగానే నవ్వుతూ జరిగిందంతా చెప్పి, కృతజ్ఞతగా బాబాయ్‌ని గట్టిగా కౌగిలించుకుంది కన్య. పెద్దగండం గడచి గట్టెక్కిందన్నది. ఇలాంటి గండాలు మళ్ళీ భవిష్యత్తులో రాకూడదంటే నువ్వో పని చెయ్యాలన్నాడు బాబాయ్. ఏం చెయ్యమంటావో చెప్పు. నువ్వేం చెబితే అది చేస్తానన్నది కన్య. సంగీతం నేర్చుకో! వీలు కాదంటే చిత్రలేఖనం నేర్చుకో! అదీ వీలుకాదంటే తోచినట్టుగా డైరీ రాయడం ప్రాక్టీసు చెయ్యి. అన్ని విధాలా అది నిన్ను ఆదుకుంటుంది అన్నాడు బాబాయ్. సృజన ఒత్తిడిని దూరం చెయ్యడమే కాదు, మనసునీ, మనల్నీ కంట్రోల్‌లో ఉంచుతుంది అన్నాడు. చేతులు జోడించి నమస్కరించింది కన్య. 'పిచ్చిపిల్లా' అంటూ ఆమెను దగ్గరగా తీసుకున్నాడు బాబాయ్.

నవ్య

WOW!

ట్వీట్‌తో అవినీతికి చెక్!

ఎప్పుడూ ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్ అంటూ కూర్చోపోతే కాస్త బయటతిరిగి రావచ్చు కదా! నలుగురిలో కలవకుండా ఇదెక్కడి చోద్యం! అంటూంటారు ఇంట్లో పెద్దవాళ్ళు. కానీ కేవలం సరదాగా గడపడానికి, ఫోటోలు షేర్ చేసుకోవడానికే కాక నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను కూడా సామాజిక మీడియా ద్వారా పరిష్కరించుకోవచ్చని నిరూపించాడు గోవింద్ నారాయణ్! ఒకే ఒక్క ట్వీట్‌తో తాను ప్రయాణిస్తున్న రైల్లో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించాడు.

బర్మార్ ఎక్స్‌ప్రెస్‌లో బికనీర్‌కు బయలుదేరాడు గోవింద్ నారాయణ్. టిటిఇని అడిగి కోచ్ నెంబర్-ఎస్6 లో ఒక సీటులో కూర్చున్నాడు. రిజర్వేషన్‌లేని ప్రయాణికులు సీటు కోసం 15 రూపాయలు సమర్పిస్తున్నారుగానీ రిసీట్ ఇవ్వటం లేదు టిటిఇ. బిల్లు ఇమ్మని ఎవరూ అడగడం లేదు. కానీ గోవింద్ కూడా తనకు పట్టనట్టు కూర్చోలేదు. పదేపదే టిటిఇ శ్యామ్‌పాల్ వెనుక తిరుగుతూ బిల్లు ఇమ్మని అడగసాగాడు. 'బికనీర్‌లో దిగేలోపు బిల్లు ఇస్తా'నంటూ టిటిఇ

కాలక్షేపం చేస్తున్నాడు. ఇక గోవింద్ జోధ్‌పూర్ స్టేషన్‌కి చేరుకోగానే ట్విట్టర్‌లో లాగిన్లై రైల్వే శాఖకు, రైల్వేమంత్రి సురేష్ ప్రభు, ప్రధాని నరేంద్రమోదీ, డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం)కి ట్వీట్లు చేశాడు. అతడి ఫిర్యాదు డీఆర్ఎం ఆఫీస్‌కు చేరుకున్నట్టు కొద్దిసేపటికే గోవింద్‌కి మెసేజ్ వచ్చింది. డీఆర్ఎం స్వయంగా గోవింద్‌తో ఫోన్లో మాట్లాడాడు. విజిలెన్స్ ఆఫీసర్ ముకేష్ గెహ్లాట్ ఆధ్వర్యంలో ఒక బృందం జోధ్‌పూర్‌లోనే రైలెక్కింది. టిటిఇ రికార్డులన్నీ ఈ బృందం చెక్ చేసి డీఆర్ఎంకి రిపోర్ట్ చేసింది. వెంటనే శ్యామ్‌పాల్‌ని సస్పెండ్ చేస్తూ డి.ఆర్.ఎం ట్వీట్ చేశాడు. దాంతో మార్తా స్టేషన్లోనే టిటిఇ ని దింపేశారు. ఒక్క ట్వీట్‌తో అవినీతి టిటిఇ సస్పెండ్ అయ్యాడు. ఇలా పౌర సమస్యల పరిష్కారానికి సామాజిక మీడియాను కూడా ఉపయోగించుకోవచ్చు! గోవింద్ భలే చేశాడు కదా!

నవ్య

మెయిల్ బాక్స్

మొదటి పేజి

మొదటిపేజీ 'చిట్కా'తో సొంతగడ్డకు ఎన్నారై పయనం!

నేను నవ్యవీక్లీ అభిమానిని. అందునా మొదటి పేజీ అంటే మరీ మరీ అభిమానం. **ఆగస్టు 17** ఇష్యూలో వచ్చిన మొదటిపేజీ 'చిట్కా'లోని జానకి రావు పాత్ర నన్నెంతగానో కదిలించింది. ఒక్కసారిగా నన్ను నా మాతృదేశంవైపు చూసేలా చేసింది. అప్పుడు ఆలోచించాను అసలు నేను భారత దేశాన్ని వదిలి అమెరికాకు ఎందుకు వచ్చినట్టు అని. చిట్కా చదివిన తరువాతనే అర్థమైంది ఆస్తులు, అంతస్తులు లేకపోయినా సొంతగడ్డపై స్వేచ్ఛగా జీవించవచ్చు. కానీ పరాయి దేశంలో ఎన్ని ఉన్నా ఏదో ఇన్‌సెక్యూరిటీ ఫీలింగ్ ఉంటుందని.

'బంధాలు, బంధుత్వాలన్నీ సొంతగడ్డమీద అక్కడే ఉంటే, ఏ బంధాలు లేకుండా ఇక్కడ నేను సంతోషంగా ఎలా ఉండగలను?' అనిపించింది. ఎందుకని అందరూ విదేశాలవైపు మొగ్గుచూపుతున్నారు? వెలుగులోంచి చీకటిలోకి, స్వేచ్ఛాప్రపంచం నుంచి నాలుగ్గోడల మధ్యకి ఎందుకు పరిగెడుతున్నారు? అనే ప్రశ్నలు ఒకదాని తరువాత మరొకటి నాలో ఉదయించాయి.

నిజంగా మొదటిపేజీ చిట్కా, నా జీవితంలో ఓ పాజిటివ్ మార్పు వచ్చేలా చేసింది. నన్ను నా కూతురితో సహా మాతృభూమికి పయనమయ్యేలా చేసింది. నాకు నా మాతృదేశంపై మమకారం కలిగించి, నాకు సరైన దారి చూపించిన ఎడిటర్ గారికి కృతజ్ఞతలు. నాలాంటి ఎంతోమంది తల్లులు కూడా మీ మొదటిపేజీ చదివి సరైన దారి ఎంచుకుంటారని ఆశిస్తున్నా. ముందు ముందు మీ రచనలు కూడా ఇలా ఎంతోమందికి దారి చూపించాలని కోరుకుంటున్నాను.

-నాగలక్ష్మి, యుఎస్ఏ

మొదటిపేజీ అద్భుతం

నదిలోని గణపతి అమ్మ ఒడిలో ఆడుతున్నట్టు కనిపిస్తాడంటూ ప్రారంభించి 'నీవు రావాలి, మీరు రావాలి' అంటూ గణపతి ఆశగా ఎదురుచూస్తున్నాడనే ముక్తాయింపునిచ్చిన మొదటిపేజీ అద్భుతంగా ఉంది. గేమ్ ఆఫ్ లైఫ్‌లో చార్మింగ్‌గా ఉండటం అంటే ఏమిటో, ఏం చేయాలో చక్కగా చెప్పారు.

-సదా ప్రసాద్, గొడారిగుంట. తూ.గో.జిల్లా

సరికొత్త అందం

నిత్యామీనన్ ముఖచిత్రం సరికొత్త అందం తెచ్చింది. ఎమ్మెస్‌గారి గురించి మరిన్ని విషయాలు తెలుసుకున్నాం. సన ఇంటర్వ్యూ ముచ్చట్లు బాగున్నాయి. సీరియల్స్ ఆసక్తికరం.

-శ్రీరామ్ సబ్బిశెట్టి, ఈ మెయిల్

హ్యూమర్ ఈజ్ మెడిసిన్

కార్టూన్ కవల పుస్తక ఆవిష్కరణ విశేషాలు ఆకట్టుకున్నాయి. హ్యూమర్ ఈజ్ మెడిసిన్ అనేమాట ఎంతో సత్యం. బరువు తగ్గేందుకు చెప్పిన జాగ్రత్తలు ఉపయుక్తం. సంజీవనిని తీసుకురమ్మని జాంబవంతుడే హనుమను ఆదేశించి రామలక్ష్మణులకు, వానరసేనకు స్వస్థత చేకూర్చాడని అరణి రామాయణం ద్వారా తెలుసుకున్నాం. ఎల్బీ శ్రీరామ్ సృష్టిస్తున్న హార్ట్ ఫిలిమ్స్ గురించి చదివాం. ఆయన ప్రతిభకు ఆశ్చర్యపోయాం.

-జె.జ్ఞానబుద్ధ, సిద్ధార్థనగర్, తూ.గో.జిల్లా

రమణీయమైన సంచిక

వినాయక చవితి సంచిక రమణీయం. మార్నింగ్ కాఫీలో ఆడ మగ దోమల్ని గుర్తించడానికి చెప్పిన ఉదాహరణ బాగుంది. పత్రితో పూజ ఎందుకనే వివరణ బాగుంది. తేనెవాగు కథ బహు రసవత్తరం. సురభిలో స్లైడ్ కన్నా దానికయ్యే ఫీజు అదుర్స్. స్పైమ్యూజియం ఆకట్టుకుంది. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్లు సోమరుల సత్రాలు అన్నారొక రచయిత. వాటివల్ల ఉపయోగాలు కూడా ఉన్నాయన్నమాట. వావ్!

-హెచ్.పవనపుత్ర, రామారావుపేట తూ.గో.జిల్లా

ఆల్ ది బెస్ట్

చదువరుల్లో జిజ్ఞాస పెంచే ఉత్తమ ఉపాధ్యాయులు నవ్య వీక్లీ సంపాదకులు. లేఖల పేజీకి కొంత కత్తెర పడినప్పటికీ, ఆ స్పేస్‌లో 'వావ్' వండర్స్ వచ్చాయి. పిసినారులు కాదు, పొదుపరులు అని తెలియజెప్పారు. అర్ధపద్మాసనంతో ప్రయోజనాలు తెలుసుకోగలిగాం. యువర్ ఐడియాస్ ఆర్ గ్రేట్ ఆర్కే అండ్ ఏ ఎన్ జె ఎస్ గారూ! ఆల్ ది బెస్ట్.

-టి.ఎస్.ఎన్.మూర్తి, మల్కాపురం, విశాఖపట్నం

రంగినేని ఎల్లమ్మ పురస్కారం కథా సంపుటాలకు ఆహ్వానం

రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారానికి కథాసంపుటాల ఎంపిక నిమిత్తం రచయితలకు ఆహ్వానం పలికింది రంగినేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు. 2016వ సంవత్సరానికిగాను ఈ పురస్కారం అందజేస్తారు. కథా రచయితలు 2014, 2015, 2016 సంవత్సరాలలో ప్రచురితమైన తమ కథా సంపుటాల ఐదు ప్రతులను 2016 అక్టోబరు 31వ తేదీ లోపు తమకు అందేట్టుగా పంపించాలని ట్రస్టు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కథా సంపుటాలు పంపాల్సిన చిరునామా. ట్రస్టు, బాలాజీనగర్, సిరిసిల్ల, కరీంనగర్‌జిల్లా. ఇతర వివరాలు సంప్రదించడానికి సెల్ నెంబరు **9441677373.**

చీర్స్!

తాగినవాడు రోడ్డుమీద అడ్డదిడ్డంగా నడుస్తూ అందర్నీ ఇబ్బంది పెడతాడు. ఓ పద్ధతిలేని నడకతో వెనకున్న ట్రాఫిక్‌కి విసుగెత్తిస్తాడు. తాగి వాగే వాడికి కూడా పద్ధతీపాడూ ఉండదు. ఆ మాటల్లో ఒక్కొక్కసారి విలువలు కూడా ఉండకపోవచ్చు. కానీ తాగేవాళ్ళని ఇప్పుడు కాస్తంత మర్యాదగానే సంబోధిస్తున్నారు.

తాగకముందు చాలామంది పద్ధతిగా హుందాగా వ్యవహరిస్తారు. కొందరు తాగితేగానీ హుందాగా వ్యవహరించలేకపోవచ్చు. 'దేన్నికైనా విధానం... ఉండాలి' అని కిక్కెక్కాక తెగలెక్చర్లివ్వచ్చు. కానీ ఇక్కడ చెప్పొచ్చేదేం టంటే, మద్యం ప్రియులకు ఎలాంటి లక్షణాలున్నాగానీ, గ్లాసుఎత్తి తాగేముందు, గ్లాసు దించిన తర్వాత కొన్ని పద్ధతులు తప్పనిసరిగా పాటిస్తారు. పార్టీల్లో అయితే ఇది మరీ ముఖ్యంగా పాటిస్తారు. అదేనండీ! చీర్స్!

మందేసేముందు చెప్పుకుంటారు కదా!

ఈ అలవాటు బ్రిటన్‌లో మొదలై మందుబాబులకు ఇదో యూనివర్సల్ కోడ్‌గా మారిపోయింది. చీర్స్ అంటే ఆనందపడు, ఉత్సాహపడు అనే అర్థాలు. మందుకొట్టే ముందు చీర్స్ ఎందుకు చెప్పుకుంటారో తెలుసా? కొంతమందికి తెలియకపోవచ్చు. అందుకే ఇప్పుడు తెలుసుకుందాం.

మధ్యయుగంలో సముద్ర దొంగలు దోచుకున్న సొమ్ము పంచుకోవడానికీ, తమ విజయాలకు సంబరం చేసుకోవడానికీ తోవలో ఏదైనా దీవి కనబడితే అక్కడ దిగేవారట. అలా వారు సంబరాలు చేసుకునే సమయంలో చోరీసొత్తు తమసొంతం చేసుకోవడానికి మద్యంలో విషం కలిపేవారట. దీన్ని పసిగట్టిన మిగిలిన దొంగలు ప్రాణ రక్షణకోసం ఓ పద్ధతి పాటించాలని నిర్ణయించారట. ఎప్పుడు మద్యం సేవించినా గ్లాసులు పైకెత్తి తాటించి చీర్స్‌చెప్పుకుని ఒకేసారి సిప్‌చేసి తాగడం మొదలెట్టాలని నిర్ణయించారట. ఇలా చేస్తే ఒకరి గ్లాసులో మద్యం మరో గ్లాసులో పడుతుందని, భయం లేకుండా మద్యాన్ని ఎంజాయ్ చేయవచ్చుని వారిఉద్దేశం. అలా మొదలైన ఈ చీర్స్ కాలక్రమేణా ప్రపంచం అంతటా వ్యాపించింది

చీర్స్ విషయంలో మరో కథ ప్రచారంలో ఉంది. చీర్స్‌కొట్టి గ్లాసుల్ని తాటిస్తే ఆ గ్లాసుల శబ్దానికి దుష్టశక్తులు పారిపోతాయని పూర్వకాలం నమ్మేవారట.

చెవుల కోసమే చీర్స్!

చీర్స్ కొట్టడం వెనుక ఇంకో అర్థం కూడా ఉందట. కళ్లు, ముక్కు, చర్మం, నాలుక, చెవులు కలిస్తే పంచేంద్రియాలంటారు. చెవులు తప్ప మిగిలినవన్నీ మద్యాన్ని తమ స్టైల్లో ఆస్వాదిస్తాయి. కళ్ళు చూస్తాయి, ముక్కు వాసన చూస్తుంది, నాలుక మద్యాన్ని రుచిచూస్తుంది, చర్మం తిమ్మిరెక్కి తూలిసోలి ఎక్కువ ఎంజాయ్ చేస్తుంది. ఇక మిగిలింది చెవులే. దానికి ఏ అనుభూతి కలగదు. అందుకే వాటికి వినబడేట్టుగా గ్లాసులు చప్పుడుచేసి చీర్స్ కొడతారట!

ఇంతకీ ఈ చీర్స్ కథ ఎలా ఉన్నాగానీ మధ్యపానం ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తుంచుకోండేం!

బీరు తాగే రోబో

మనుషులే కాదు మనసులేని రోబో కూడా మద్యం తాగుతుందండోయ్! దక్షిణ కొరియాలో యంచన్ పార్క్ అనే ఓ యువకుడికి మద్యం తాగాలనిపించింది. చీర్స్ కొట్టడానికి ఎవరూ కంపెనీ దొరకలేదు. ఇక ఆ ఆలోచనతోనే మూడేళ్ళు కష్టపడి తాగేటప్పుడు కంపెనీ ఇచ్చేందుకు ఓ బుల్లి రోబోను తయారు చేశాడు. పొట్ట స్థానంలో ఒక గ్లాస్ జాడీ అమర్చాడు. ఇంకేం డిజిటల్ సిస్టం సహాయంతో ఇది అచ్చం మనుషుల్లానే తాగుతోందట. ఇలాంటి రోబో కావాలంటే ఎవరికి వారు తయారు చేసుకోవాల్సిందే అంటున్నాడు యంచన్ పార్క్.

నవ్య

www.justbornbaby.com

Awesome Baby Stuff!

జస్ట్ బార్న్‌లో మా సులభమైన, సౌకర్యవంతమైన షాపింగ్ విధానంలో మా విస్తృత ఉత్పాదనలైన క్యూట్‌బేబి క్లాత్స్, డైపర్స్, వెట్‌వైప్స్, డిటర్జెంట్‌లు, టాయ్‌లెట్రీలు మరియు సున్నితమైన బేబి బ్లాంకెట్‌లు, బెడ్డింగ్స్, టవల్స్, నప్పీస్, బిబ్స్, బన్నెట్స్, బూటీస్, ఫేస్ నాప్‌కిన్స్ మరియు మరెన్నో అత్యావశ్యక నాణ్యమైన వస్త్రాలను 0-2 సంవత్సరాల మధ్య అందించి మీ చిన్నారిని ఆనందంగా, ఎంతో లాలనగా చూసుకోండి. ఇక్కడ చేసే షాపింగ్ మరెక్కడాలేని అనుబంధం, అనురాగం, ఆప్యాయతను ఇస్తుంది.

Just born®

హైదరాబాద్

నం. 6-3-1085, రాజ్‌భవన్ రోడ్, సోమాజీగూడ

హైదరాబాద్ - 82, టెలి: +91-40-2339 7770

విశాఖపట్నం

నం. 46-22-44 కళ్యాణ్ ఎస్టేట్స్, రైల్వే స్టేషన్ రోడ్,

విశాఖపట్నం - 16

ఫోన్: +91-891 2534500, +91-891 6666210

మరియు

● చెన్నై ● తిరుచ్చి ● మదురై ● బెంగళూరు

CALL : 09840071000

స్వాగతయాత్ర

బేబీమూన్

కొత్తగా పెళ్ళైన జంట ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకోవడానికి, దాంపత్య జీవితం ఆనందంగా గడపడానికివెళ్ళే హనీమూన్ ట్రిప్ గురించి మనకి తెలుసు. అలాంటిదే ఓ సరికొత్త ట్రెండ్ 'బేబీమూన్'.

త్వరలో పిల్లలు పుడతారనగా దంపతులువెళ్ళే జాలీ ట్రిప్ పేరే ఈ బేబీమూన్! జన్మనిచ్చేముందు తమ ముద్దుల చిన్నారికి కాబోయే తల్లిదండ్రులు వెల్‌కమ్ చెప్పేందుకు చేసే యాత్రే బేబీమూన్.

పిల్లలు పుట్టేవరకే దంపతుల మధ్య ఏకాంతం. పిల్లలతో జీవితం సరికొత్త మలుపు తిరుగుతుంది. బాధ్యతలు పెరుగుతాయి. అంతే కాకుండా బిడ్డ తల్లిగర్భంలో రూపం దిద్దుకుంటున్న తొలినాళ్ళలో భార్యాభర్తల మధ్య మరింత గాఢమైన ప్రేమ అవసరమని వైద్యులు చెబుతున్నారు. కాబోయే తల్లిదండ్రుల మధ్య బంధం మరింత బలపడేందుకు మరో ప్రణయ యాత్ర చేయమంటున్నారు. దానికి వారు పెట్టినపేరు బేబీమూన్. ఆందోళనలనూ, ఆలోచనలనూ పక్కన పెట్టి కొద్దిరోజులు ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా దంపతులిద్దరూ సేదతీరడమే బేబీమూన్.

బేబీమూన్‌కెళ్ళిన పాపులర్ జంటలు

డెలివరీకి ముందు వెళ్లే రొమాంటిక్ ట్రిప్ బేబీమూన్. ఈ పేరుతో తమకు నచ్చే ప్రశాంతమైన ఇష్టమైన ప్రాంతానికివెళ్ళి సమయం గడపడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని డాక్టర్లు చెబుతున్నారు. ఈ సమయంలో దంపతుల మధ్య నెలకొనే అనుబంధంతో పుట్టే పిల్లల మానసిక ఆరోగ్యానికి మేలు కలుగుతుందంటున్నారు. పైగా పిల్లలు పుట్టిన తర్వాత కూడా దంపతుల మధ్య ఎలాంటి ఒత్తిడి కలగకుండా ఉంటుంది. చిట్టి చిన్నారి రాక అనంతరం తల్లిదండ్రుల అనుబంధంలో ఎలాంటి గొడవలు రాకుండా ఈ బేబీమూన్ ఉపయోగపడుతుందట. ఈ మధ్యనే తల్లి అయిన బాలీవుడ్ నటి రాణీముఖర్జీ దాదాపు మూడునెలలు ఐరోపాలో గడిపింది. బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ భార్యతో మాల్దీవులకు వెళ్ళొచ్చాడు. శిల్పాశెట్టి, జెనీలియా, వివేక్ ఒబెరాయ్ దంపతులూ బేబీమూన్‌ను ఆస్వాదించిన వారిలో ఉన్నారు. ఇప్పుడిప్పుడే దక్షిణాదిలోనూ ఈ ట్రెండ్ మొదలవుతోంది.

అసలేంటీ బేబీమూన్?

బేబీమూన్ విదేశీయులకు కొత్తేమీ కాదు. పాశ్చాత్య దేశాల్లో ఉన్న ఈ బేబీమూన్ ఇప్పటికే మనదేశ వాసులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దాంతో చాలామంది ప్రత్యేక యాత్రలకు శ్రీకారం చుడుతున్నారు. అమెరికాలో సగంమంది దంపతులు బేబీమూన్‌కు వెళుతుంటారు. అసలీ బేబీమూన్ అనే పదాన్ని షీలా కిట్జింగర్ అనే రచయిత 1996లో మొదటిసారిగా ఉపయోగించారు. బేబీ పుట్టిన తర్వాత తల్లిదండ్రులతో కలిసి ఏకాంతంగా గడిపేందుకు తొలుత ఈ యాత్రను ఉద్దేశించారు. కానీ కాలక్రమేణా ఇది బేబీ గర్భంలో ఉన్నప్పుడు చేసే యాత్రగా మారిపోయింది.

ఎప్పుడు అనుకూలమంటే

గర్భిణికి తొమ్మిది నెలలు చాలా కీలకమైనవి. వీటిలో ప్రతి మూడు నెలల కాలాన్ని ఒక భాగంగా పేర్కొంటారు. రెండో త్రైమాసికం అంటే గర్భస్థశిశువు నాలుగు- ఆరు నెలల కాలం బేబీమూన్‌కి అనువైనది. రెండో త్రైమాసికం ముగిసే లోపు యాత్రకు వెళ్ళడం అనువుగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే మొదటి మూడునెలల కాలంలో కళ్ళు తిరగడం, నీరసంగా ఉండడం, వికారం, వాంతులులాంటి సమస్యలు కనిపిస్తాయి. చివరి మూడు నెలల కాలంలోనూ ఇతరత్రా సమస్యలు ఎదురవుతుంటాయి. పైగావారు ఎక్కువ శ్రమకు గురికావడం మంచిది కాదు.

జాగ్రత్తలు తప్పనిసరి

ప్రెగ్నెన్సీతో ఉండగా దూర ప్రయాణం క్లిష్టమైనదే. గర్భంతో ఉన్నప్పుడు వెళ్ళే యాత్ర కనుక ఒకవేళ ఏదైనా సమస్య వచ్చినా సత్వర వైద్య సహాయం దొరికేలా ఉండాలి. అలా వైద్య సదుపాయం, మంచి ఆహారం, విమానాశ్రయం లేదా రైల్వేస్టేషన్ సౌకర్యం ఉన్న పర్యాటక ప్రదేశాలు అనుకూలం. ఆధ్యాత్మిక కేంద్రాలు కూడా మనసును తేలిక పరుస్తాయి. ఆత్మవిశ్వాసం నింపుతాయి. మెడికల్ డాక్యుమెంట్లు, ఫస్ట్‌ఎయిడ్ కిట్, అత్యవసరమైన ఫోన్ నంబర్లు వెంట ఉంచుకోవాలి. జస్టేషనల్ డయాబెటిస్, హైపర్ టెన్షన్ ఇతరత్రా సమస్యలతో ఉన్నవారు బేబీమూన్‌కు వెళ్ళాలంటే వైద్యుల ఆమోదం తీసుకోవడం మంచిది. ముఖ్యంగా సుదీర్ఘ ప్రయాణాలు సరికాదు. వెళ్ళే ముందు ఓసారి డాక్టర్‌ను కలిసి సలహాలు తీసుకుంటే ముందుగానే జాగ్రత్త పడవచ్చు. పర్యటనలో భాగంగా గర్భిణిలు బరువులు మోయకుండా ఉండటం ఉత్తమం. రోజులో రెండుసార్లు నడక అవసరం. అంతే తప్ప అంతకుమించి ఎక్కువ నడవకూడదు కూడా. ముఖ్యంగా అతి ఎత్తైన పర్వత ప్రాంతాలకు అసలు వెళ్లకూడదని వైద్యుల సూచన. గర్భిణిలకు డీ హైడ్రేషన్ సమస్య ఉంటుంది కాబట్టి వాటర్ బాటిల్ ఎప్పుడూ వెంట ఉంచుకోవడం అవసరం. ప్రెగ్నెన్సీ టైమ్‌లో శరీరం టెంపరేచర్ ఎన్నో రకాలుగా మార్పులకు గురవుతూ ఉంటుంది. కాబట్టి సౌకర్యవంతమైన కాటన్ దుస్తులు ఎక్కువగా వేసుకోవాలి.

ఇవి మరవద్దు

బేబీమూన్‌కి ప్రకృతి సహజ సిద్ధంగా ఉండే పరిసరాలు, స్వచ్ఛమైన గాలి, నీరు లభించే ప్రదేశాలు ఎంచుకోవాలి. మనదేశంలో అయితే గోవా, ఊటీ, ఆగ్రా, సిమ్లా కేరళ వంటి ప్రాంతాలు బాగుంటాయి. అదేవిధంగా హోటల్ లేదా గెస్ట్‌హౌస్ దగ్గరలో ఏదైనా ఆస్పత్రి వసతి అందుబాటులో ఉండేట్లు ప్లాన్ చేసుకోవడం కూడా ముఖ్యం. ఖర్చుపెట్టేంత బడ్జెట్ చేతిలో ఉన్నప్పటికీ తాము ఉండే ప్రదేశాల నుంచి మరీ ఎక్కువ దూరం వెళ్లాలనుకోవడం కూడా మంచిది కాదు. ట్రిప్‌ను పూర్తిగా పుట్టబోయే బిడ్డను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక వేసుకోవాలి. కేవలం ఆ ప్రదేశాలని చూసి ఎంజాయ్ చేయడానికి వెళ్తున్నాం అని మాత్రమే అనుకోకుండా కేవలం పుట్టబోయే బిడ్డ శారీరకంగా, మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఎదగాలన్న అసలు ఉద్దేశాన్ని మర్చిపోకూడదు. వారి జీవితంలోకి రాబోయే చిన్నారి పాపను ఎలా ఆనందంగా పెంచాలి, వారిద్దరిలో మధ్యలో ఇంకా ఎలాంటి అవగాహన పెరగాలి లాంటి విషయాలను, చిన్నారి భవిష్యత్తును గురించిన ఆలోచనలను ప్లాన్ చేసుకోవడానికి కూడా బేబీమూన్ మంచి సమయం.

ఇద్దరు ముగ్గురయ్యే వేళ

ఎప్పుడూ వెళ్ళే నార్మల్ ప్రదేశాలకు భిన్నంగా ప్రశాంతతను అందించే ప్రదేశాలను ఈ బేబీమూన్‌కి ఎంచుకుంటున్నారు చాలామంది. ఎక్కువగా సాగరతీరాలే ఈ యాత్రకు కేంద్రంగా మారుతున్నాయి. ఊటీ వంటి హిల్‌స్టేషన్లు కూడా బేబీమూన్‌కు మంచి వేదికలే. ఈ సమయంలో విడిది చేసే హోటళ్ళు సైతం ఆహ్లాదకరంగా.. ప్రకృతికి దగ్గరగా ఉండేట్లు ప్లాన్ చేసుకుంటున్నారు. బేబీమూన్‌వల్ల తల్లి ఆరోగ్యానికే కాదు బిడ్డ ఎదుగుదలకూ మేలు జరుగుతుందని అంటున్నారు ప్రసూతి నిపుణులు. ఒత్తిడి దూరమవుతుంది. కొత్త ప్రాంతాలను చూడడంవల్ల మనసూ ఉత్తేజితం అవుతుంది. శరీరంలో మేలు చేసే హార్మోన్లు విడుదలై రకరకాల సమస్యలను దూరం చేస్తాయి. ఈ సమయంలో అనేక రకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పేరెంటల్ స్పా అండ్ మసాజ్‌లు, యోగా థెరపీలు, ఆరోగ్యకరమైన ఆహారం వంటివి ప్రత్యేకంగా డిజైన్ చేసి మరీ ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్నాయి కొన్ని ట్రావెల్ ఏజన్సీలు.

సానుకూలతలు ఎన్నో

కొత్త జీవితం గురించి పిల్లల గురించి మనస్ఫూర్తిగా మాట్లాడుకునేందుకు, చర్చించుకునేందుకు కలలు కనేందుకు, ఒకరికోసం ఒకరు సమయం కేటాయించుకునేందుకు ప్రకృతి అందాలతో మనసుకు ప్రశాంతత చేకూర్చేందుకు బేబీమూన్ యాత్రలో వీలు కలుగుతుంది. గర్భం దాల్చిన తరువాత చాలా మంది ఇంటికే పరిమితం అవుతూ ఉంటారు. జీవనశైలిలోనూ మార్పులు చోటు చేసుకుంటాయి. మరికొందరేమో భాగస్వామి పూర్తి సమయం తమకే కేటాయించాలని కోరుకుంటారట. అలా జరగని పక్షంలో కృంగుబాటుకు లోనవుతున్నారట. అందుకే వైద్యులు దంపతులిద్దర్నీ వీలునిబట్టి కొంతకాలం బేబీమూన్‌కి వెళ్లమని సూచిస్తున్నారు. వీటన్నింటి నుంచి కాబోయే తల్లిదండ్రులు రీచార్జ్ అయ్యేందుకు బేబీమూన్ ఓ చక్కని అవకాశం. కనీసం ఐదు రోజుల నుంచి ఏడు రోజుల పర్యటన చేస్తే దాని వల్ల కలిగే మార్పును తప్పకుండా గమనిస్తారు.

- సంతోషి దహగాం

తెలివైన పిల్లలు పుట్టాలంటే?

ప్రతి మహిళ తల్లి కావాలనీ, తన పిల్లల్ని సమాజంలో ఉత్తమ పౌరులుగా తెలివైన వారిగా తీర్చి దిద్దాలని కోరుకుంటుంది. పిల్లలు తెలివైన వారుగా తయారవడానికి తల్లి తీసుకునే ఆహారం, తల్లి కాబోతున్న సమయంలో ఆమె దిన చర్యనుబట్టి ఆధారపడి ఉంటుందని ఓ సర్వేలో వెల్లడైంది. పిండం కడుపులో పడినప్పటినుంచి తల్లి జాగ్రత్తలు తీసుకుంటూ కొన్ని పనులు చేయడం వల్ల తెలివైన పిల్లలు పుడతారని ఓ సర్వేలో తేలింది.

గర్భం ధరించిన సమయం నుంచి రోజులో ఎక్కువసార్లు పండ్లు లేదా పండ్ల రసాలు తీసుకోవడంవల్ల తెలివైన పిల్లలు పుడతారట. కెనడాకి చెందిన ఆల్బెర్టా యూనివర్సిటీ వారు అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రోజులో అయిదు నుంచి ఆరుసార్లు పండ్లు లేదా పండ్ల రసాలు తీసుకున్న వారి పిల్లల ఐక్యూ సాధారణ పిల్లలకంటే దాదాపు పదిశాతం అధికంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. అలాగే గర్భధారణ సమయంలో మహిళలు ఉల్లాసంగా ఉండడంతో పాటు పుస్తకాలు ఎక్కువగా చదవడం, వినోదాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల కూడా పిల్లలు హుషారుగా ఉండడంతో పాటు ఆరోగ్యంగా తెలివిగా పుడతారని సర్వేలో తేలింది. అందుకే గర్భంతో ఉన్న ఆడవారు సంతోషంగా ఉండి పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు.

పిచ్చక్క

శరత్‌చంద్ర

"చిన్నా... నీ పిచ్చక్క చనిపోయిందిరా..." అమ్మ చేసిన ఫోన్ కాల్‌తో మైండ్ బ్లాంకయింది.

"అయ్యో... నా బిడ్డ నాకికలేదు..." అమ్మ ఏడుపు ఇంకా స్పష్టంగా వినిపిస్తోంది. మాటల్లేవ్, మాట్లాడ్డానికి ఏమీ లేదు. అలాగే కూలబడ్డాను. 'చనిపోయిందా?' గొణిగాను.

కీర్తన దగ్గరకొచ్చింది. 'ఎవరు పోయారు?'

'మా నిర్మలక్క'.

'పిచ్చక్కా..' అనబోయి నా ముఖం చూసి ఆగిపోయింది.

'ఏమైంది నాన్నా" అడిగింది నా కూతురు అన్వేక్ష.

"మీ అత్తయ్య చనిపోయిందమ్మా"

"అయ్యో.. నాన్నా" ఆమె స్వరం వణికింది.

"ఏడాది నుండి మంచంమీదే. ఆ యాతన కంటే పోవడమే మేలు" నా భార్య కీర్తన అంది. అప్పుడే వచ్చిన కిరణ్ తల్లిమాటలు విని



"కావాల్సిన వాళ్ళు వీలైనంతకాలం భూమి మీద ఉండాలని కోరుకోవాలి" అన్నాడు.

"మీ మొద్దుమొఖాలకి నేను చెప్పేది అర్థం కాదు" ఆంగ్లంలో కోపంగా అని లోపలికి వెళ్ళింది.

"మనం బయలుదేరుదాం నాన్నా.." అంది అన్వేక్ష.

"టికెట్స్ బుక్ చేయనా డాడ్.." అన్నాడు కిరణ్. నిర్వికారంగా చూశాను.

ఇంతలో అన్నయ్య రామనాథం ఫోన్.

"అక్క మనకికలేదురాచిన్నా.." దుఃఖం అన్నయ్య మాటల్ని కప్పేసింది.

"అమ్మ ఇప్పుడే చెప్పిందన్నయ్యా.."

"ఆఖరిరోజుల్లో పాపం అక్కయ్యకి అమ్మే దిక్కయ్యిందిరా" ఆ మాటకి దుఃఖంతో నా గొంతు పెగల్లేదు.

"శరీరం బలహీనంగా ఉంది కదా, ఎక్కువ రోజులు ఉంచలేం, రేపే ఖననం అనుకుంటున్నాం, నువ్వు దశదిన ఖర్మకు వచ్చెయ్" చెప్పాడు అన్నయ్య.

అదే చెప్పాను పిల్లలకి.

"వాట్‌డాడ్, ఎన్నిరోజులైనా ప్రిజర్వ్ చేసే కెమి కల్స్ ఉన్నాయిగా. అప్పుడే ఖననం ఏంటి?" అన్నాడు కిరణ్. వంతపాడింది అన్వేక్ష.

"పెద్దనాన్నతో మాట్లాడు నాన్నా" అని చప్పున 'రింగ్' కలిపి ఇచ్చాడు కిరణ్.

"అక్కయ్యని 'కెమికల్స్'లో ప్రిజర్వ్ చేయించు అన్నయ్యా. రెండు రోజుల్లో వచ్చేస్తాం" అన్నాను. రామనాథం కాసేపు ఆలోచించి...

"వద్దురా చిన్నా. నెలరోజులుగా ఆహారం లేక అక్కయ్యదేహం బాగా శుష్కించి పోయింది. రూపురేఖలు మారిపోయాయి. నీ ఊహల్లోని అక్కయ్య సజీవ రూపం అలాగే ఉండనీ" ఫోన్ పెట్టేశాడు.

"ఏంటీ, బావగారు ప్రిజర్వ్ వద్దన్నారా! అదే మంచిదిలెండి. అనవసర ఖర్చు" అంది. కోపంగా చూశాను. కిరణ్ కూడా అలాగే చూసేసరికి గొణుక్కుంటూ డ్రాయింగ్ రూంలోకి వెళ్ళింది కీర్తన. నిస్సత్తువుగా కూలబడ్డాను.

నవ్యవీక్లి- నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కథ

కిరణ్ ఫ్లైట్ టికెట్స్ చెక్ చేస్తుంటే కీర్తన వచ్చి అడిగింది.

"ఎన్ని టికెట్స్ బుక్ చేస్తున్నార్రా"

"నువ్వూ నాన్నా మేమిద్దరం.."

"నాకూ... మీ నాన్నకు చేయండిచాలు.. మీరెందుకు టికెట్స్ దండగ.." అంది.

"అసలు నువ్వెందుకు, మేం ముగ్గురం వెళ్ళొస్తాం" అన్నాడు కిరణ్.

"అప్పుడుగానీ అంతా ఆడిపోసుకోరు. సంపాదించిందంతా ఇలా టికెట్లకి ఖర్చుపెట్టడం మీకు అలవాటేగా, తీసి చావండి" అంది విసు రుగా. అన్వేక్ష తల్లివైపు అదోలా చూసి "నువ్వు కానివ్వరా.." అంది.

డీలాపడి కూర్చున్నాను నేను. అన్వేక్ష కూల్ డ్రింక్ తెచ్చి "తాగు నాన్నా." అంది. "వద్దురా.." చెప్పాను. దాన్ని చూస్తుంటే వయసులో ఉన్నప్పటి నిర్మలక్క గుర్తుకొచ్చింది.

దీనికి మా నిర్మలక్క పేరే పెట్టాలనుకున్నానుగానీ అక్కే పడనీయలేదు. ఎక్కడో చదివిందట అన్వేక్ష పేరు. దీనికి ఆ పేరు అక్కే పెట్టింది. అక్క జ్ఞాపకాలు నా కళ్ళముందు సుడులు తిరిగాయి.

మా ఇంట్లో నిర్మలక్క రెండో సంతానం.

పుట్టిన ఏడాదికే పెద్దక్క కాలం చేశాక తను పుట్టింది. అక్క తర్వాత ఉన్న మరో ముగ్గురు సంతానం రామనాథం అన్నయ్యా, నేనూ,శాంతీ. అక్క ఇంటర్ చదువుతూ ఉండగానే గుండె పోటుతో నాన్నపోయారు. దాంతో ఇంటి బాధ్యత అక్కయ్యే తీసుకుంది.

షాపింగ్‌మాల్‌లో అకౌంటెంట్‌గాచేరి మా ముగ్గుర్నీ చదివించే బాధ్యత తన భుజాన వేసుకుంది.

కాస్త చురుగ్గా, తెలివితేటలతో ఉండే నన్ను కార్పొరేట్ స్కూల్లో వేసి తన శక్తికి మించి చదివించింది. ఎవరికి ఏ చిన్న పాటిసాయం కావల్సివచ్చినా తనే ముందుండేది. పేరుకుతగ్గట్టు నిర్మలత్వమో, అమాకత్వమో గానీ అక్క అందర్నీ నమ్మేసేది. ఇంటి కోసం ఏమైనా చేసేది. ఒకసారి జాతకాలు చెప్పే కోయదొర వాస్తు బాగోలేదంటే ఇంటి రూపురేఖలు మార్పించింది. లక్ష్మీయోగం పడుతుందని అతనో చిన్న వెండిబిళ్ళ ఇచ్చి పూజగదిలో పెట్టమన్నాడు. దాన్ని గదిలోపెట్టి ఆ నెలజీతం వాడి చేతిలో పెట్టింది అక్క.

వంద రూపాయలు కూడా చేయదా వెండి తాపడం బిళ్ళ. దాన్ని మా ముఖాన కొట్టి అక్క జీతం డబ్బు పట్టుకుపోయాడు వాడు. ఆ నెల కట... కట లాడిపోయాం. మరోసారి ఓ జంగందేవర మమ్మల్నిచూసి ఇంట్లో ఏదో దోషం ఉందన్నాడు. మాకు బాగా చదువు రావాలంటే ఏదో పూజ చేయాలంటూ వాడు అక్కమెడలో చిన్న పాటి 'చైన్' హరించాడు.

"పిచ్చిమొఖందానా, ఎందుకే వీళ్ళందర్నీ నమ్ముతావ్" అని అమ్మ నెత్తీనోరూ బాదుకునేది.

ఇక ఆ తర్వాత ఆ వీధిలోకి సోది, చిలక జోస్యం చెప్పేవాళ్ళు రాకుండా అమ్మ జాగ్రత్త పడేది. అందర్నీ ఇట్టే నమ్మేసేది నిర్మలక్క. అందుకే 'పిచ్చక్క' అని ముద్దుగా పిల్చుకునేవాళ్ళం. ఉన్నంతలో అందరి పుట్టినరోజులూ గ్రాండ్‌గా చేసేది. ఎవరికి ఏ చిన్నకష్టం వచ్చినా అక్క కదిలిపోయేది. ఒకసారి నాకు జ్వరంవస్తే అమ్మ కన్నా అక్కే ఎక్కువ కంగారు పడిపోయింది. రాత్రంతా సేవలు చేస్తూ కూర్చుంది.

ఇంటి అవసరాలు పెరిగిపోవడంతో షాపింగ్ మాల్ వెంకటాద్రిపైనే అక్క ఆధారపడేది. ఇంటి సరుకులకి అతడే సాయం చేసేవాడు. డబ్బులు ఎక్కడో తెచ్చి ఫీజులు కడుతోందనుకున్నాంగానీ అక్కకి మా మీదవున్న ప్రేమని వెంకటాద్రి 'వినియోగించుకుంటున్నాడని' ఊహించలేకపోయాం. అప్పుల్ని 'ఎర'గా చూపించి అక్కని వెంకటాద్రి లోబరుచుకున్నాడని మాకు ఆలస్యంగా అర్థమైంది. అప్పటికే నాకు ఐ.ఐ.టిలో సీటువచ్చి 'రూర్కెలా'కి వెళ్ళిపోయా. అన్నయ్య బి.ఇడిలో చేరిపోయాడు. పెళ్ళి కాకుండానే అక్క కడుపులో అఖిల్ పడ్డాడు. దాంతో అక్క వెంకటాద్రితో 'తాళి' కట్టించుకుంది.

తమ్ముళ్ళ చదువులు, చెల్లి పెళ్ళి పూర్తికాకుండా నేను కాపురానికిరానని అక్క తెగేసి చెప్పింది.

బావతో 'ఘర్షణ' పడేది. అమ్మ సర్ది చెప్పాలని చూసేది.

అక్క కాపురం కూలిపోయింది. కుటుంబం కోసం ఆమె బలైపోయింది.

అన్నయ్య బి.ఇడి పూర్తిచేసి సహోద్యోగి రాగిణిని పెళ్ళి చేసుకుని వేరుకాపురం పెట్టాడు.

తను సాయం చేయాలనుకున్నాగానీ, రాగిణి వదిన పడనిచ్చేది కాదు. ఇవన్నీ నాకు చెప్పేది కాదు అక్క. పెళ్ళి చేసుకుందని తెలుసుకానీ, తమవల్ల అక్క జీవితం మోడువారిందని నాకు తెలీదు.

ఐ.ఐ.టి. పూర్తయ్యాక జాబ్ ఆపర్ఛ్యునిటీ రావడంతో 'దేశం' విడిచి వచ్చేశాను.

కీర్తనను పెళ్ళి చేసుకొని వెళితే అక్క నవ్వుతూ అక్షతలు వేసింది.

"సారీ అక్కా! ఎవరికీ చెప్పకుండా చేసుకున్నాను" అంటే,

"నువ్వు సంతోషంగా ఉంటే చాల్లేరా" అంది అక్క.

అప్పుడే అక్క దగ్గడం గమనించాను. "ఏంటక్కా..." అని అడిగితే.

"పొడిదగ్గేలేరా.." అంది. ఏడాదికి ఒకసారి ఇండియా వెళ్ళి అందర్నీ చూసివచ్చేవాడిని. ఉన్నన్నాళ్ళూ అక్క ఎంతో ఆప్యాయంగా చూసేది. "బావ రావడం లేదా అక్కా" అని అడిగేవాణ్ణి.

"ఇప్పుడు ఆయన గురించి ఎందుకు లేరా.." అనేది. అక్క రంగుతో వెంకటాద్రి రూపులో చక్కగా ఉండేవాడు అఖిల్. ఎంతో కొంత డబ్బు ముట్ట జెప్పబోతే,

"మాకేం అవసరాలు ఉన్నాయి లేరా, నువ్వే ఉంచుకో" అని తిరిగి ఇచ్చేసేది.

అన్వేక్ష, కిరణ్ పుట్టడంతో జీవితంలో వేగం పెరిగింది.

రెండు మూడుసార్లు వెళ్ళి



హాయిగా సాగుతున్న సంసారనావ తలకిందులైంది. తండ్రి పోయాడు. బాధ్యతలు అక్క భుజం మీదకు చేరాయి. తమ్ముళ్ళు, చెల్లెలి భవిష్యత్తు కోసం కొవ్వొత్తిలా కరిగిపోయింది అక్క. కానీ డబ్బు ఎక్కడినుంచి తెచ్చిందన్న ఆరా తీయలేదామె తోడబుట్టినవాళ్ళు. త్యాగపూరితమైన ఆ అక్క గురించి వాళ్ళు ఆలోచించారా? ఆమె ఋణాన్ని కనీసం ఒక తమ్ముడైనా తీర్చుకోగలిగాడా? ఆమె కోసం తోబుట్టువు కుటుంబం ఎలాంటి నిర్ణయం తీసుకుంది?

'అక్క' విషయం వెంకటాద్రి బావతో మాట్లాడాను. అప్పటికే మరోపెళ్ళి చేసుకున్నాడు. 'అక్క బాగోగులు చూసుకో బావా" అని అడిగితే,

"దానికి తన బాగు అవసరంలేదు, మీరంతా బావుంటే చాలు" అన్నాడు.

చురుగ్గా చూశాను. "అదికాదురా అబ్బాయ్. పైన పెంట్‌హౌస్ ఖాళీగా ఉంది వచ్చి ఉండమంటున్నా. ఉండొచ్చుగా ఏమైందంట?" అన్నాడు.

"మీరు మరో పెళ్ళి చేసుకోవడం తప్పు కదా.." అన్నాను.

"మొగుణ్ణి వదిలి పుట్టింటిలో ఉండిపోవడం మీ అక్కకు న్యాయమా?" అన్నాడు.

మళ్ళీ తనే... "అప్పుడు మీ చదువుల పేరు చెప్పింది, ఇప్పుడు మీ అమ్మ పేరు చెబుతోంది. పోనీ డైవోర్స్ ఇవ్వమంటే ఇవ్వదు" గొణిగాడు.

"అక్కకి అన్యాయం చేశావు బావా" అన్నాను.

"నేను కాదురా, మీరంతా కలిసి దానికి అన్యాయం చేశారు. మిమ్మల్ని శక్తికి మించి చదివించి నా దగ్గర అప్పులు చేసింది. అదంటే ఇష్టం కాబట్టే అడిగినప్పుడల్లా దానికి డబ్బుఇచ్చా. తీరా పెళ్ళిచేసుకున్నాక మీ చదువులు పూర్తయ్యేవరకూ కాపురానికి రానంది" చెప్పాడు.

బాధగా చూశాను. "నీ పేరేంటీ.. ఆనంద్ కదూ. అబ్బాయ్.. నా పెంట్‌హౌస్‌కి అది రాకున్నా ఫర్వాలేదు. అప్పుడప్పుడూ ఇంటికి వచ్చి పోతుంటాను. ఒప్పుకోమను" అన్నాడు.

వెంకటాద్రిభావం అర్థం అయ్యింది.

"వాళ్ళని ఏదో ఒక విధంగా కలుపు అమ్మా.." అన్నాను.

"అది పిచ్చిదానిలా కనపడుతుందికానీ, కొన్ని విషయాల్లో గట్టిదిరా. ఎవత్తినో తాకిన చేతుల్ని నా మీద వెయ్యొద్దని కసిరి కొట్టిందట. ఇప్పుడు వెంకటాద్రి దగ్గర కాదు, వేరే షాపులో పని చేస్తోంది" చెప్పింది అమ్మ. ఈ విషయాలు అక్కతో ప్రస్తావించే ధైర్యంలేదు. యు.ఎస్. వచ్చేశాను.

"అన్నయ్యా... నువ్వు అక్కడే ఉంటున్నావ్ కదా. అక్కా బావని కలుపు" అభ్యర్థించాను.

"నిజమేరా తమ్ముడూ. రెండు పెళ్ళిళ్ళు చేసుకున్నవాళ్ళు ఎందరో ఉన్నారు కదా. ఎడ్జస్ట్ అవ్వక్కా. అని చెప్పా. పాములా బుసకొట్టి కసిరికొట్టింది. అప్పట్నించీ మీ వదిన నా నోరు నొక్కేసింది" చెప్పాడు.

ఇక తర్వాత కంపెనీ పనుల్లో నేను బిజీ అయిపోయాను. అక్క ఆలోచనలు తగ్గిపోయాయి గానీ, అక్క ప్రేమ, ఆమె చేసిన త్యాగాలూ నేను గుర్తుచేసుకోని రోజంటూలేదు. చెల్లి శాంతికి చదువు అబ్బలేదు. అంగన్‌వాడి టీచరుగా మిగిలిపోయింది.

"అక్కదగ్గరకు వెళ్ళి రావే.." అని డబ్బు పంపించేవాణ్ణి.

కీర్తన గొణిగినా పట్టించుకునేవాణ్ణి కాదు. నా కోసం వెళ్ళి అక్కని తరచూ పరామర్శిస్తూ ఉండేది. ఒక రోజు శాంతి పిడుగులాంటి వార్త చెప్పింది.

"అక్కకి టి.బి. అన్నయ్యా" అని. హుటాహుటిన వెళ్ళాను.

"యు.ఎస్‌లో వైద్యం చేయిస్తానన్నాను, రమ్మని బ్రతిమాలాను"

'ఇక్కడ దొరకని మందు అక్కడుందా? మంచి తిండి తింటే అదే తగ్గిపోతుందిలే" అనేది.

అక్క కళ్ళ కింద నల్లటి వలయాలు. "అఖిల్‌ని యు.ఎస్ తీసుకెళ్ళి చదివిస్తాను అక్కా" అన్నాను.

"వాడు లేకుండా ఉండలేనురా" అంది.

అక్క ప్రేమ నాకు తెలుసు. బిడ్డని వదిలి తను ఉండలేదు. బావ మరో పెళ్ళి చేసుకోవడం అక్కని కుంగదీసింది.

"ఆ మనిషిని బ్రతిమాలకురా చిన్నా. అతనికి ఈ ఇంట్లో చోటులేదు" అంది ఖండితంగా.

తరచూ ఇండియాకి నా రాకపోకలు గమనించి, "సంపాదనంతా ఫ్లైట్ చార్జీలకే పోస్తారా" అని కీర్తన గొణుక్కునేది.

అక్క జ్ఞాపకాలు తరచు చెప్పేవాణ్ణి. దాంతో అన్వేక్ష, కిరణ్‌లకు ఆమె మీద గౌరవం, మర్యాద, ప్రేమ పెరిగిపోయాయ్.. ఒకరోజు పిల్ల లిద్దరినీ కూర్చోపెట్టి చెప్పాను.

"మీ అత్తయ్య త్యాగం వల్లే నేను కార్పొరేట్ చదువు చదివి, ఐ.ఐ.టి సీటు సాధించాను. మనం తినే ప్రతి మెతుకుమీదా మీ అత్తయ్యపేరు ఉంటుందని మర్చిపోకండని" అన్నాను. పిల్లల కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నా ఎమోషన్స్‌ని మన స్ఫూర్తిగా అర్థంచేసుకున్నారు వాళ్ళు. అక్కయ్య ప్రేమ నా బిడ్డలకు అర్థమైందన్న ఆనందం నాలో ముప్పిరిగొంది.



"మీ నాన్నది చాదస్తం లేవే. ఆయన మెరిట్ స్టూడెంట్, ఏ స్కూల్లో చదివినా రాణించేవాడు" అనేది కీర్తన.

"నువ్వు తినే బియ్యం గింజపై కూడా అత్తయ్య పేరు ఉంటుంది మర్చిపోకు" అంటూ పిల్లలు ఎద్దేవా చేసేవాళ్ళు.

"నాన్నా, ఫ్లైట్ టిక్కెట్స్ కన్‌ఫర్మ్ అయ్యాయి" కిరణ్ మాటలతో వర్తమానంలోకి వచ్చాను.

"దిగులు పడకు నాన్నా." అంది అన్వేక్ష.

"మీరు డయాబెటిక్ పేషంట్. మీలో స్ట్రెస్ పెరగకూడదు" అన్నాడు కిరణ్. వాడు మెడికో. ఫోర్త్ ఇయర్. కీర్తన కూడా నా పక్కనే వచ్చి కూర్చుంది.

"గుండె దిటవు చేసుకోండి. మీకేమైనా అయితే మేం అనాథలమవుతాం" అంది. నాకు కన్నీళ్ళు ఉబికాయ్.

మాగన్నుగా నిద్రపట్టింది. నేను మంచి నిద్రలో ఉన్నాననుకున్నారు పిల్లలిద్దరూ.

"అత్తయ్య పేరుతో చారిటబుల్‌ట్రస్ట్ పెడదాంరా' ప్రపోజ్ చేసింది అన్వేక్ష.

"గుడ్ ఐడియా...భవిష్యత్తులో నా ఇన్‌కంలో నలభై శాతం ట్రస్ట్‌కే ఇస్తా" చెప్పాడు కిరణ్.

"ఇంకా ఏదో చేయాలనిపిస్తోంది తమ్ముడూ. అది నాన్నకు కూడా సంతోషాన్నివ్వాలి" అంది అన్వేక్ష.

"నువ్వు అచ్చంగా అత్తలా పిచ్చిముఖానివేనే" కిరణ్ ఆట పట్టించాడు.

"అలాగే అనుకోరా. నేను కూడా పిచ్చక్కనే అనుకో" అంది. కిరణ్ చప్పున ముందుకు వచ్చి అన్వేక్ష ముఖాన్ని చేతుల్లోకి తీసుకొని "నా బంగారు అక్కా" అన్నాడు.

బహుశా అన్వేక్ష కళ్ళల్లో నీళ్ళు తిరిగాయేమో. తమ్ముణ్ణి ప్రేమగా 'హగ్' చేసుకుంది.

సడన్‌గా "ఇలా చేయనా..." అని చప్పున ఒక విషయం చెప్పింది అన్వేక్ష.

అది విని కిరణ్ నిటారుగా అయ్యాడు.

"ఆర్ యూ క్రేజీ" అన్నాడు.

"ఎస్. ఐయామ్...ఇంతకన్నా గొప్పగా చేసేదేం ఉండదు..." అంది. నిద్ర నటిస్తున్న నేను ఉలిక్కిపడ్డాను. నా నిద్రమత్తు వదిలింది. ఆనందపడాలో, కంగారు పడాలో అర్థం కాలేదు నాకు.

అక్కవైపు అభినందనగా చూస్తూ, "యూఆర్ గ్రేట్... సిస్" అన్నాడు కిరణ్.

• • •

ఇండియాలో దిగాం. ఇంటికి వెళ్ళగానే అమ్మ కౌగిలించుకొని బావురుమంది.

అమ్మ మాటల ద్వారా అర్థమయిన విషయం ఏంటంటే..

మొదట్లోనే అక్కకి సమస్య ట్రేసవుట్ అయింది. డాక్టరు భారీ మందులు రాసిచ్చేవాడు. డబ్బంతా ఆ మందులకే ఖర్చు చేస్తే తనకి పంపడం సాధ్యం కాదు.

అందుకే అక్క జబ్బును తనలో దిగమింగుకుంది. పెంచేసుకుంది. అన్నయ్యనీ, నన్నూ, చెల్లినీ ప్రయోజకుల్ని చేసేందుకు తను కొవ్వొత్తిలా కరిగిపోయింది. వెంకటాద్రిబావని పరామర్శించడానికి వెళ్ళాను. నన్నుచూసి "రా... ఆనంద్" అని ఆప్యాయంగా పిల్చాడు. "సారీ బావా.." అన్నాను.

బావ వెంటనే స్పందించలేదు. ఆయన చేసుకున్న రెండో భార్య... శ్రావణమ్మ గ్లాసుతో నీళ్ళిచ్చింది.

"నిర్మలమ్మ మరణం... ఈయన్ని చాలా కుంగదీసింది." అంది భర్తను చూస్తూ.

"చాలాకాలంగా మీ అక్కతో నాకే బంధం లేదు ఆనంద్. ఎందుకో తనంటే నాకు లోపల ప్రేమ.. మీకోసం తను ఆవిరైపోయింది" అన్నాడు. నాలో బాధ పొంగుకొచ్చింది.

"నాన్న ఆరోగ్యం బావోలేక మంచంపై ఉన్నప్పుడు కోడలు పిల్లని తెచ్చుకోరా అన్నాడు. పిలవడానికి ఒకసారి నిర్మల పనిచేసే షాపింగ్‌మాల్‌కి వెళ్ళాను. 'రాలేనని' తెగేసి చెప్పింది. నాన్న కోరిక చెప్పాను. నన్ను మరో పెళ్ళి చేసుకోమంది. విడాకులు మాత్రం ఇవ్వనంది. ఎప్పటికీ ఇబ్బంది పెట్టనని హామీ ఇచ్చింది. బంగారుతల్లి చెప్పినట్టుగానే ఎప్పుడూ గొడవపెట్టలేదు. శ్రావణి మా అత్త కూతురు. అన్నీ తెలిసే పెళ్ళి చేసుకుంది" చెప్పాడు.

శ్రావణమ్మ తల దించుకుని వింది! నేను చప్పున లేచి, "మీ తప్పేం లేదుకదక్కా" అన్నాను.

ఆమె కళ్ళలో మెరుపు. 'అఖిల్‌ని రమ్మని చెప్పాను బాబూ. వాడు రాలేదు" అంది.

"అమ్మమ్మని జాగ్రత్తగా చూసుకోమని చెప్పిందట నిర్మల" చెప్పాడు బావ.

జీవితమంతా తన వాళ్ళకోసం పరితపించింది. మరణానంతరం కూడా అందరి మనసులలో సజీవంగా నిలిచిపోయిన అక్క రూపు మరోసారి కళ్ళముందు కదలాడింది. దశదిన కర్మకి రమ్మని ఆహ్వానించి వచ్చేశాను.

ఇంట గెలవలేని సన్నీలియోన్

బాలీవుడ్ పోర్న్‌స్టార్ కమ్ హీరోయిన్ సన్నీలియోన్ ఎక్కడికెళ్ళినా అభిమానులు, సినీ ప్రేక్షకులు ఆమెను చూడడానికి పోటీపడతారు. ఆమెతో సెల్ఫీలకైతే కొట్టుకుంటారు కూడా! అలాంటి సన్నీని ఓ ఊరివారు మాత్రం అస్సలు పట్టించుకోరట! ఆ ఊరు సన్నీ సొంత ఊరు. కెనడాలోని ఒంటారియా ప్రావిన్సులోని సార్నియాలో సన్నీ జన్మించింది. ఇప్పుడు సన్నీ సొంతూరు గురించి ఎందుకు? అన్న డౌట్ వస్తోంది కదూ! సన్నీలియోన్ మీద రూపొందించిన ఓ డాక్యుమెంటరీని ఇటీవల టొరంటో ఇంటర్నేషనల్ ఫిలింఫెస్టివల్‌లో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీ గురించి మాట్లాడమని సార్నియా ప్రజలను అడిగితే ఒక్కరు కూడా ఆమె గురించి మాట్లాడేందుకు ముందుకు రాలేదట! తమ ఊరి అమ్మాయి సినిమాల గురించిన విషయాల పట్ల కూడా ఆసక్తి ప్రదర్శించలేదట! ఈ విషయాలు తెలిసి సన్నీ కొద్దిగా బాధపడిందని బాలీవుడ్ జనాలు అంటున్నారు. ఎవరైనా 'ఇంట గెలిచి రచ్చ గెలుస్తారు' కానీ సన్నీ మాత్రం ఇంట గెలవలేకపోతోందట!

ఇంటికి వచ్చేసరికి అమ్మ ఒక గదిలో నిద్రపోతోంది.

మరోగదిలో చేరి టి.వి. చూస్తున్న కీర్తనని అడిగాను. "పిల్లలేరి...."

"కిరణ్ పూజారితో మాట్లాడ్డానికి సిటీలోకి వెళ్ళాడు. మీరే చెప్పారట గదా.."అంది.

"అఖిల్ తీసుకెళ్ళాడా?' అడిగాను.

"కాదు. మీ అన్నయ్య దగ్గరకెళ్ళి.. ఆయన్ని తీసుకొని వెళ్తానన్నాడు.." చెప్పింది.

"మరి అన్వేక్ష" అడిగాను.

"అది వాళ్ళబావతో కలిసి పెంట్‌హౌస్‌లో 'మెనూ' డిస్కస్ చేస్తోంది. ఎవరికైనా కడుపునిండా భోజనం పెట్టడం మీ అక్కయ్యకి ఇష్టం అట గదా.." అంది.

"అవును" అన్నాను.

పెంట్‌హౌస్‌వైపు ఉన్న మెట్ల మీదకు నడిచాను.

"అలాంటి పిచ్చి ప్రపోజల్స్ చేయకు" అంటున్నాడు అఖిల్.

"వాటీజ్‌రాంగ్. ఇందులో తప్పేముంది బావా" అంది అన్వేక్ష.

"నువ్వు యు.ఎస్‌లోని ప్రతిష్టాత్మక సంస్థలో యం.బి.ఏ. కంప్లీట్ చేశావ్. నేను ఇక్కడ పాలిటెక్నిక్ 'డిప్లొమా' చేసి చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటున్నాను. నీకూ నాకూ నక్కకూ నాగలోకానికీ ఉన్నంత 'తేడా' ఉంది. నిన్ను పెళ్ళి చేసుకుంటే అమ్మ ఆత్మ శాంతించదు" అన్నాడు అఖిల్.

అన్వేక్ష డెస్పరేట్‌గా చూస్తున్నట్టనిపించింది 'ఖర్మ పూర్తయ్యాక నాన్న చేతే చెప్పిస్తా" అంది అన్వేక్ష.

"నా మాటలో తేడాలేదు. నేను నిర్మలమ్మ కొడుకుని" అన్నాడు.

"నేను నిర్మలమ్మ ముద్దుల కోడలిని" అంది అన్వేక్ష. అదోలా చూసిన అఖిల్‌ని చూస్తూ.

"సర్లే ముందు 'మెనూ' ఫైనల్ చెయ్యి" అంది.

అరగంట తర్జనభర్జనపడి ఫైనల్ చేశారు. నిర్మలక్కకు ఇష్టమైన వంటలకు ప్రాధాన్యం ఇచ్చారు.

"ఇంత భారీగా చెయ్యాలని మావయ్య ఎందుకు

అనుకుంటున్నారు? సింపుల్‌గా ఉండడమే అమ్మకు ఇష్టం" అన్నాడు అఖిల్. "అత్తయ్య మనస్సు పెద్దది కదా, అందుకే ఈ భారీతనం" అంది అన్వేక్ష నవ్వుతూ.

దినకర్మ పూర్తయ్యాక "మీతో మాట్లాడాలి డాడీ" అంది.

"చెప్పమ్మా..." అన్నాను. "నన్ను బావకు డెడికేట్ చెయ్యి డాడీ" అంది అన్వేక్ష.

నేను ఏ మాత్రం తొట్రుపడకుండా, "నువ్వు మీబావతో మాట్లాడడం, అతను రిజెక్ట్ చెయ్యడం కూడా విన్నాను తల్లీ" అన్నాను. "డెడికేషన్ అంటే కేవలం పెళ్ళి చేయడం మాత్రం కాదు. అతడు నా చేయి పట్టుకున్నా, పట్టుకోకపోయినా అతడితో ఉంటా. అతడి అడుగుల్లో అడుగు వేస్తా, అతనికి నావంతు సహకారం అందిస్తా, దానికి మీరు అంగీకరించాలి" చెప్పింది.

నాకేం అర్థం కాలేదు. నాలోని తండ్రి హృదయం తల్లడిల్లింది. అన్వేక్ష నావైపే చూస్తోంది.

"మనుషుల్ని ప్రేమిస్తున్నాం అనుకుంటారు, ఆ భ్రమలో పడి వాస్తవ ప్రపంచంలోకి రాలేక గిజగిజలాడుతూ ఉంటారు. ఆ స్థితిలోనే మీరూ ఉన్నారేమో ఆలోచించండి డాడీ" అంది.

చెంప 'చెళ్'మని కొట్టినట్టనిపించింది.

"అత్తయ్యకి ఇంతకంటే గొప్ప నివాళి ఏముంటుంది డాడీ" అంది.

ఆ కళ్ళలో ఆత్మవిశ్వాసం చూశాక, 'ఆల్‌ది బెస్ట్ తల్లీ" అని అన్వేక్ష నుదుటిపైన ముద్దు పెట్టుకున్నాను.

"అన్వేక్షని వదిలి వెళ్తున్నాం" అనగానే కీర్తన గయ్యిమని లేచింది.

"ఇండియాలో ప్రాజెక్ట్ వర్క్ కంప్లీట్ చేసుకుని వస్తుంది" అన్నాను.

అనుమానంగా చూసింది కీర్తన.

"మామ్, నువ్వు బయల్దేరు. అక్కకి అన్నీ తెలుసులే" అన్నాడు కిరణ్.

"తోడు దొంగలు.." గొణిగింది కీర్తన. ఎయిర్‌పోర్ట్‌లో అక్కని 'హగ్' చేసుకుని 'ఆల్ ది బెస్ట్ అక్కా' అన్నాడు కిరణ్.

వాళ్ళ అనుబంధం చూస్తుంటే మా అక్కే గుర్తుకొచ్చింది నాకు. ఐ.ఐ.టిలో సీటువచ్చాక నేను వెళ్తుంటే స్టేషన్‌లో అక్క నాకు వీడ్కోలు చెబుతూ, బలవంతంగా కన్నీళ్ళు ఆపుకోవడం నాకు బాగా గుర్తు. ట్రైన్ కాస్త దూరం వెళ్ళాక అక్క కుప్పకూలిపోయి ఏడవడం నాకింకా గుర్తు. అఖిల్‌కి షేక్ హ్యాండ్ ఇచ్చి 'టేక్ కేర్ రా" అన్నాను.

"ష్యూర్ మావయ్యా.." అన్నాడు.

"అన్వేక్ష ఏదో ప్రాజెక్ట్ వర్క్ చేస్తానంటోంది. హాస్టల్‌లో ఉంటానంటే ఏర్పాట్లు చూడు.." ఎయిర్‌పోర్ట్‌కు వెళ్ళకముందే అఖిల్‌కి చెప్పాను.

"తప్పకుండా మావయ్యా.." అన్నాడు. ఆర్నెల్లు గడిచింది. ఒకరోజు ఉదయాన్నే అన్వేక్ష ఫోన్ చేసింది.

"బావ పెళ్ళికి ఒప్పుకున్నాడు నాన్నా. బట్ ఆర్య సమాజంలో సింపుల్‌గా పెట్టుకుందాం బంధువుల్ని పిలిచి అంటున్నాడు" అంది. నాకు నిజంగా సంతోషం కలిగింది.

ఎప్పటికప్పుడు అన్వేక్ష చేసిన ఈ మెయిల్ అప్‌డేట్స్ గుర్తొచ్చి ఓసారి చెక్ చేశాను.

"నాన్నా... మీ పిచ్చుక్కకి మించిన పిచ్చి, సోషల్ సర్వీస్ విషయంలో ఈయనగారికి కూడా ఉంది. జాబ్ చేస్తూనే అరవింద్ ఆశ్రమంలో కేర్‌టేకర్‌గా పని చేస్తున్నాడు. వృద్ధులూ, వికలాంగులూ, నిరాదరణకు గురైన మహిళలూ ఒకరేమిటి, సమస్తబాధా సర్వభ్రష్టులకు అక్కడ కొదువ లేదు. నేను కూడా అక్కడ పనికి కుదిరాను. నన్ను హాస్టల్‌లో పెట్టమన్నావటగదా. మామ మాటే 'శిరోధార్యం' అన్నాడు.

అడ్జస్ట్ అయ్యాను. సడన్‌గా ఆశ్రమంలో నన్ను చూసి సర్‌ప్రైజ్ అయ్యాడు. నేను చేయాలనుకున్న ప్రాజెక్ట్ వర్క్ ఇదే అన్నాను. నమ్మలేదు. నిజం చెప్పాలంటే బావ మనసులో చోటుకోసం ఇక్కడ చేరాను. కానీ వీళ్ళకి సేవ చేయడంలో ఎనలేని సంతృప్తి ఉంది నాన్నా. ఎంతచేసినా ఇంకా ఏదో చెయ్యాలనిపిస్తూనే ఉంది. నా చొరవ, చురుకుదనం చూసి బావ 'దంగై' పోయాడు.

"యు ఆర్ ఏ జీనియస్... గ్రేట్ హ్యూమన్ బీయింగ్ అన్వేక్షా" అని మెచ్చుకున్నాడు. "విల్ యు మ్యారీమీ" అని అడిగాను. "దేవుడు ఇంత అదృష్టం ఎందుకు ఇచ్చాడో అర్థం కావట్లేదు" అన్నాడు. నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఇక ఆపుకోలేక 'బావ'ని 'హగ్' చేసుకున్నాను. ఇంతకన్నా రాయలేను. బై డాడీ.

కోటి ఎనభై లక్షలు ఇయర్లీ ప్యాకేజీ ఆఫర్‌తో అన్వేక్షకు వచ్చిన లేఖను చింపి 'డస్ట్‌బిన్'లో వేశాను. నన్ను గమనించి కిరణ్ దగ్గరకు వచ్చాడు. ముక్కలైన కాగితాలను చేతిలోకి తీసుకొని, "ఇంతకన్నా గొప్ప ఆఫర్ బావ రూపంలో అక్కకి ఇచ్చావ్ నాన్నా" అన్నాడు. నాకు మాటలు రాలేదు.

"బంధాలకు విలువనివ్వడం మానేశాం. కరెన్సీ నోట్లకే విలువ..యాంత్రిక జీవితమైపోయింది నాన్నా. డబ్బు మన కళ్ళకి పొరలుకమ్మేలా చేస్తుంది" కిరణ్ చెప్పుకుపోతున్నాడు. వాడిలో అంత పరిపక్వత...! అదెలా వచ్చిందో నాకు అర్థం కాలేదు.

"అత్తయ్య పట్ల మీకున్న ప్రేమ.. మీ గిల్టీ ఫీలింగ్స్ గమనించాం. నిజానికి అక్కయ్య ఈ 'స్టెప్' వేసి మీలో గిల్టీ ఫీలింగ్ పోగొట్టింది. నేను కూడా ఇదే గిల్టీ ఫీలింగ్‌తో యాంత్రికంగా జీవితం గడిపేసేవాణ్ణి. ఎవరి ఋణమైనా మనం ఈ జీవిత కాలంలోనే తీర్చుకోవాలి నాన్నా. మరో జన్మ ఉంటుందో లేదో.." కిరణ్ మాటలు మురిపెంగా వింటూ ఉండిపోయింది కీర్తన.

ఎప్పుడూ లబలబలాడి పోయే కీర్తన కొడుకు మాటలు విని, "నిజమేరా కిరణ్ మీ నాన్నకు నేను ఇల్లాలిని కాకపోతే అనాథగానే మిగిలిపోయేదాన్ని" అంది.

ఒక ఆర్ఫనేజ్ హోమ్‌లో చురుగ్గావున్న కీర్తనను ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాను. కీర్తన ఫొటో నిర్మలక్కకు చూపించి, "తను అనాథ అక్కా' అన్నాను.

"ఇంకెప్పుడూ ఆ మాట అనకురా. నువ్వు పెళ్ళిచేసుకున్నాక కీర్తన మన ఇంటిపిల్లే. తనకు మనమే అన్నీ" అంది.

అక్క ఆశీస్సులతోనే కీర్తనను పెళ్ళి చేసుకున్నాను. ఆ తర్వాత యుఎస్‌కి వచ్చేసి సెటిలయ్యాం. అక్క తాలూకూ విలువని కీర్తన ఎప్పుడూ గుర్తించలేదు. తన కడుపున పుట్టిన పిల్లలే కీర్తన కళ్ళు తెరిపించారు.

మరు నిమిషంలోనే కూతురికి ఫోన్ చేసింది కీర్తన.

"ఏంటే కోటి ఎనభై లక్షల శాలరీ వదులుకుని అక్కడ అనాథల మధ్య గడుపుతున్నావా?" అంది.

"మమ్మీ..." అని అన్వేక్ష ఏదో మాట్లాడబోతుంటే, కిరణ్ ఫోన్ తీసుకుని "మమ్మీ పార్టీ మార్చిందిలే అక్కా. ఊరకనే నిన్ను బెదరగొడుతోంది" అన్నాడు.

కీర్తన కిరణ్ చేతుల్లోంచి ఫోన్ లాక్కుంది.

"డియర్ హనీ, నువ్వు గ్రేట్‌రా. నువ్వు నా కడుపున పుట్టడం నా అదృష్టం" అంది మన స్ఫూర్తిగా.

"థాంక్స్ మమ్మీ" అంది భావోద్వేగంతో అన్వేక్ష.

ఆశ్చర్యం! మా ఆవిడలో ఈ సడన్‌మార్పు!

తను కూడా పాజిటివ్‌గా మాట్లాడుతోంది. అదెలా సాధ్యమైందో నాకు అంతుబట్టలేదు! కానీ ఆ చిక్కుముడి కొద్ది రోజుల్లోనే విడిపోయింది.

కీర్తన మెయిల్ ఐడి 'సైన్ అవుట్' చేయడం



నవ్యవీక్లి-నాటా సంయుక్త నిర్వహణలో బహుమతి పొందిన కవిత

పన్నగపు దోమతెర

కాలాన్ని గమనించావా?
కదలి ఎలా పోతోందో?
క్షణాల్ని పొందికగా కుట్టుకుంటూ

జనాన్ని చూశావా?
ఎలా ఈదుతున్నారో?
కాల ప్రవాహంలో మతులు పోగొట్టుకుంటూ

రహస్యపు మొనాలిసా నవ్వుతో
అంచెలవారీ టపా పద్ధతిలో
తెలివైన మనుషుల్ని మోసేదీ,
తెలియని దిగంతాల్లోకి తోసేదీ ఈ కాలమే!

ఒకడికి భక్తి ఒక తీరం
ఒకడికి రక్తి ఒక తీరం
తీరని కోరికలు మరొకటి తీరం

అందరికీ న్యాయం చేస్తూ కాల ప్రవాహం-
కదలిపోతోంది తరం తరం, నిరంతరం.

తరతరాలుగా మనిషి వైఖరి ఒక్కటే
విన్నపమేమో, పన్నాగపు దోమతెర పైకెత్తమని
పన్నాగమేమో, అట్నుంచీ ఇట్నుంచీ
దూరుదామని

-బదరీనాథ్ జి.ఎస్.
సెల్: 90003 92298

మర్చిపోయింది. ఆసక్తిగా సెర్చ్ ప్రారంభించాను.

వాళ్ళమ్మకి అన్వేక్ష పంపిన ఈమెయిల్ నా కంట పడింది. తల్లీకూతుళ్ళమధ్య 'లేఖాకాండ' బాగానే జరిగినట్టు అర్థమైంది. ముందు నా కూతురు లేఖ చదివాను.

"అమ్మా నీ ఉత్తరం 'సారాంశం' అర్థమైంది. నువ్విలా మాట్లాడటంలో ఆశ్చర్యంలేదు. కోటి ఎనభై లక్షల 'సాలీనా' జీతం వదులుకోవడం నీకు 'జీర్ణం' కావడం లేదని నా కర్థమవుతోంది. ఇంత చిన్న వయసులో అంతపెద్ద జీతం నాలాంటి అమ్మాయిలకు 'కల' లాంటిదే. నేను పోటీపడి చదివింది ఇటువంటిరోజు కోసమే. కానీ ఆ 'జీతం'కన్నా నన్ను కన్విన్స్' చేసింది నాన్న అంతరంగ మథనం. అత్తయ్య గురించి తరచూ చెబుతుంటే వినీ విననట్టు ఉండేదాన్ని నేనే కాదు కిరణ్ కూడా. ఒకరోజు నాన్న ఆఫీస్ నుండి సడన్‌గా వచ్చాడు. గుర్తుందా నీకు. ఆవేళ నలతగా ఉందని 'అన్నం' ముట్టలేదు. నువ్వు ఒకటి రెండు సార్లు అడిగి వదిలేశావు. ఆరోజు ఎర్లీ మార్నింగ్ మనమంతా గాఢ నిద్రలో ఉండగా నాన్నలేచి వెళ్ళి మన పోర్టికోలో నిలబడి అత్తయ్యతో మాట్లాడాడు. అత్తయ్య ఏం మాట్లాడిందో తెలీదుగానీ,

"దేవుడు ఎందుకు చేస్తున్నాడక్కా ఇలా" అన్నాడు. అవతల అత్తయ్య అనునయంగా ఏదో అంది.

"నీ రుణం తీర్చుకునే అవకాశం లేదా అక్కా" అన్నాడు నాన్న బాధతో.

"అక్కా తమ్ముళ్ళ మధ్య ఋణానుబంధాలు ఉంటాయిరా" అని అత్తయ్య అన్నట్టుంది.

"నువ్వు లేకుండా నాకీ ఐశ్వర్యం, హోదా, జీవితం ఉందా అక్కా' అన్నాడు నాన్న.

నాన్న ఫోన్ కట్‌చేసి అక్కడున్న చెయిర్‌లో కూర్చొని వెక్కివెక్కి ఏడ్చాడు.

నాన్నని అలా ఎప్పుడూ చూడలేదు నేను. దగ్గరకెళ్ళి ఓదార్చాలనిపించింది. "నాన్నా" అంటూ వెళ్ళాను.

నన్ను చూసి కళ్ళు తుడుచుకున్నాడు.

"ఏంట్రా ఇంత ఎర్లీగా లేచావ్.." అడిగాడు.

"ఫోన్లో ఎవరు నాన్నా? అత్తయ్యే కదా" అడిగాను.

విషమిస్తున్న అత్తయ్య ఆరోగ్యస్థితి గురించి చెప్పాడు. మనకి చిన్నపాటి సాయం చేసినవాళ్ళనే మర్చిపోలేం. అలాంటిది అక్క మా చదువుల కోసం జీవితాన్ని త్యాగం చేసింది. ముఖ్యంగా నా ఉన్నతికి తనే కారణం. నాలో ఉన్న చురుకుదనాన్ని అక్కయ్య గుర్తించింది. తను నన్ను కార్పొరేట్ చదువు చదివించకపోతే, సాధారణ బడిపంతులుగా బ్రతికి ఉండేవాణ్ణి. యు.ఎస్‌లో స్టాన్‌ఫోర్డ్‌లాంటి యూనివర్సిటీలో మిమ్మల్ని చదివించే అవకాశం నాకు కలిగిందంటే అది మా అక్క నాకు పెట్టిన భిక్షే. అక్క సంతోషం కోసం ఏమీ చేయలేకపోయాననే గిల్టీ ఫీలింగ్ నన్ను కేన్సర్‌లా రోజూ దహించేస్తోంది. దాన్నించి ఎలా బయటపడాలో అర్థంకావటం లేదు తల్లీ" అన్నాడు. నాన్న అంతర్మథనం నాకు అర్థమైంది. అప్పటినుండీ అత్తయ్య గురించి సీరియస్‌గా ఆలోచించడం మొదలు పెట్టాను.

"అత్తయ్య సంతోషపడేలా చేస్తాను. మీ బిడ్డగా మీ రుణం నేను తీర్చుకుంటాను" అని నాన్నతో చెప్పా. అర్థం కాక నాన్న నా కళ్ళల్లోకి చూశాడు.

నేను నాన్న నుదురు ముద్దాడి "ఐ ప్రామిస్ టు యూ నాన్నా" అన్నాను.

అప్పుడే నేనొక నిర్ణయం తీసుకున్నాను. అత్తయ్య కొడుకు అఖిల్ యాక్టివిటీస్ నాకు పరిచయమే.

సోషల్ నెట్‌వర్క్ ద్వారా అతడి కార్యక్రమాలు సాధారణంగా గమనిస్తుండేదాన్ని. బావని ఒక 'కామన్ గై' గానే చూసేదాన్నితప్ప నాకెప్పుడూ ఏ ఫీలింగూ లేదు. నాన్నలాగే వ్యాపార సామ్రాజ్యంలో విహరించాలని, ప్రపంచాన్ని చుట్టి రావాలని ఉండేది నాకు. అందుకే బిజినెస్ మేనేజ్‌మెంట్లో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో చదివి అత్యున్నత ఉద్యోగానికి ఎంపికయ్యాను. కానీ అక్క సంతోషం చూడాలని నాన్న ఎలా అనుకుంటున్నాడో, నేనూ అలాగే నాన్నముఖంలో సంతోషం చూడాలనుకున్నాను. నేను డిసైడైపోయి బావతో స్నేహం మొదలుపెట్టాను. ఫేస్‌బుక్, ట్విట్టర్ సోషల్ మాధ్యమాలతో టచ్‌లో ఉండేదాన్ని. బావ యాక్టివిటీస్ నన్ను అప్పుడప్పుడే సంభ్రమంలోకి నెట్టేవి. దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా బావ తనవంతు బాధ్యత స్వీకరించి వాళ్ళకు సాయం అందేలా చూసేవాడు. నేపాల్ భూకంపబాధితులకు సైతం బావ అండగా నిలిచిన తీరు నన్ను భావోద్వేగానికి గురి చేసింది. తన జీతంలో సింహభాగం చారిటీకి ఇచ్చేవాడు. బావ పట్ల నాకు క్రమేణా ఆరాధనా భావం పెరిగింది. ఆయన అడుగులో అడుగు వేయాలని నిర్ణయించుకున్నా.

తల్లిగా నువ్వు నా ఎదుగుదల గురించి ఆలోచించడం సహజం. కానీ అదే సమయంలో నాన్న సంతోషానికి నేనే కాదు నువ్వు కూడా కారణం కావాలనేదే నా అభ్యర్థన. ఇలా అంటున్నందుకు నన్ను మన్నించు మమ్మీ. ఇప్పుడు అనుభవిస్తున్న సోషల్ స్టేటస్ నీకు నాన్నవల్ల సంక్రమించిందే. నిన్ను కించపరచడంలేదు గానీ డిగ్రీ వరకే చదివిన నీకు అయితేగియితే ఒక టీచరో, బ్యాంకు ఉద్యోగోతప్ప, ఒక సంస్థ సి.ఇ.ఓ. నీకు జీవితభాగస్వామిగా దొరికేవాడుకాదు. నాన్న నాకు జన్మనిచ్చాడు. నీకు అందమైన జీవితాన్ని ఇచ్చాడు. ప్లీజ్ ఆలోచించు మమ్మీ. నన్ను దీవించు. బావ నీడలో నేను చల్లగా ఉంటాను. ట్రస్ట్ మీ. మమ్మల్ని ఆశీర్వదించు" ఇది నా బంగారు తల్లి అన్వేక్ష ఉత్తరంలోని సారాంశం.

కూతురు ఉత్తరం తర్వాతే మా ఆవిడ కీర్తనలో మార్పువచ్చిందనే విషయం నాకర్థ మైంది.

ఎందుకో అన్వేక్ష గుర్తొస్తే ఇప్పుడు నా ప్రియమైన నిర్మలక్క అలియాస్ పిచ్చక్క గుర్తుకొస్తుంది.

ఇది కూడా ప్రేమకి ప్రతిరూపమే.

సెల్:98492 41286

గే.మ్.ఆ.ఫ్.లై.ఫ్

-కంఠంనేని రాధాకృష్ణమూర్తి

13

లైఫ్ సైన్స్

అందంగా జీవించడం, ఆదర్శవంతంగా జీవించటం ఒక ఆర్ట్. అదొక సైన్స్. జీవితానికి సంబంధించినది కాబట్టి దీనిని లైఫ్‌సైన్స్‌గా పేర్కొనవచ్చు.

జీవితాన్ని సక్రమంగా, చైతన్యవంతంగా, విజయవంతంగా నడిపించేందుకు ఉపకరించేదే లైఫ్‌సైన్స్.

- వ్యక్తిత్వ పరిపుష్టత
- ప్లానింగ్
- సమయపాలన (టైం మేనేజ్‌మెంట్)
- సరైన నిర్ణయాలు తీసుకోవటం
- పట్టుదల, కృషి

ఇవన్నీ లైఫ్‌సైన్స్‌లో భాగాలు.

'సైన్స్' అంటే?

హేతువుకు (రీజనింగ్‌కి) అందుతూ వివిధ ప్రయోగాలు, అనుభవాలద్వారా రుజువై రాటుదేలి కాలానికి నిలిచేది సైన్స్.

'లైఫ్‌సైన్స్' కూడా అంతే. దీనిలో పైన చెప్పిన అన్నింటిలోకీ అతి ముఖ్యమైనది 'నిర్ణయాలు తీసుకోవటం'.

ప్రతి రోజూ చిన్నాచితకా నిర్ణయాలు, అనేకానేకం తీసుకుంటాం. మానవ ప్రవర్తనలో నిర్ణయాలు తీసుకోవడం ఒక ముఖ్యభాగం. వివిధ సందర్భాల్లో నిత్యం తీసుకునే నిర్ణయాల ద్వారా మనిషి జీవితం షేప్ అవుతూ వస్తుంది.

మనం తీసుకునే నిర్ణయాల 'క్వాలిటీ', వాటిని 'అమలుపరిచే తీరు' మీద మన సక్సెస్ ఆధారపడి ఉంటుంది.

చెక్కుమీద సంతకం

నిర్ణయం తీసుకోవటం అంటే చెక్కుమీద సంతకం పెట్టటం లాంటిది. ఒక నిర్ణయం తీసుకున్నాక దాన్నింక మార్చలేం. మరో కొత్తనిర్ణయం తీసుకుంటే, చెక్కును క్యాన్సిల్‌చేసి మరో చెక్కు రాయటం లాంటిది.

కాసేపటి తర్వాత ఏమి చేయాలనే విషయంలో తీసుకునే నిర్ణయం ఆ క్షణాన మనకు అతి సాధారణంగా కనిపించవచ్చుగాని అలాంటి అనేకానేక నిర్ణయాలన్నీ కలిసి మనం పొందే జీవిత ఫలితాలను నిర్దేశిస్తాయి. అతి ప్రాముఖ్యంగల కొన్ని ముఖ్యవిషయాల్లో నిర్లక్ష్యంగా, అప్పటికప్పుడు తోచిన నిర్ణయాలు తీసుకుంటాం.

ఉదాహరణకు జీవితభాగస్వామి ఎంపిక, కెరీర్ ఎంపిక, పిల్లల్ని కనే సమయం, పాటించే విలువలు వంటి విషయాల్లో అలవోకగా, నిర్లక్ష్యంగా నిర్ణయం తీసుకుంటాం.

అదే ఒక కారు, టీవీ, ఫ్రిజ్, ఎయిర్‌కండిషనర్ లాంటి వాటిని కొనాలనుకున్నప్పుడు ఆ టెక్నికల్ డేటా పరిశీలించి, నలుగురినీ సంప్రదించి, ఫలానా బ్రాండ్‌ని అతి జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటాం.

తెలివితక్కువ నిర్ణయాలు

సమస్యల్ని పరిష్కరించుకునే గుణం, నైపుణ్యం మనిషి స్వభావంలోనే ఉంది. మనకు క్రమేపీ అబ్బిన లక్షణాలివి.

ఈ లక్షణాల మూలంగానే మనం 'మనిషి'గా మనుగడ సాగించగలుగుతున్నాం. అంతేకాదు, జీవులన్నింటిలోనూ ఒక విశిష్ట జీవిగా, విశిష్టజాతిగా రూపుదిద్దుకోగలిగాం.

అయితే సమస్యల పరిష్కారంలో, నిర్ణయాలు తీసుకోవటంలో తరచు తప్పటడుగులు వేస్తాం. తీసుకున్న నిర్ణయం సరైంది కానప్పుడు అపజయం సహజం.

జీవితంలో ఎదురయ్యే అపజయాల్లో తరచు మనం తప్పటడుగులు వేస్తుంటాం. నిర్ణయం సరైంది కానప్పుడు ఎవరికైనా అపజయం ఎదురవుతుంది. పరిస్థితులు ప్రతికూలించటంవల్ల కొన్ని అపజయాలు ఎదురవుతాయి. కానీ తెలివితక్కువ నిర్ణయాలు, తప్పుడు నిర్ణయాల మూలంగానే మనకు ఎక్కువ అపజయాలు ఎదురవుతాయి. సాధారణంగా మనం తీసుకునే నిర్ణయాలు సత్ఫలితాలనివ్వాలని ప్రతి మనిషీ కోరుకోవటం సహజం.

సత్ఫలితాలిచ్చే నిర్ణయాలు

సత్ఫలితాలనిచ్చే నిర్ణయాలు తీసుకోవాలంటే మొదట మనం సమస్యను స్పష్టంగా, సమగ్రంగా అర్థం చేసుకోవాలి. సమస్యను విశ్లేషించాలి.

- అసలిది సమస్యేనా? కొన్నాళ్ళకి దానికదిగా సర్దుబాటు అయ్యే అవకాశం ఉందా?
- ఇది నా సమస్యేనా? నాకు సంబంధించినదేనా?
- ఆలోచించాల్సినంత సమస్యేనా ఇది?
- నేను వింటున్న, నాకు తెలిసిన సమాచారమంతా Factsతో కూడుకున్నదేనా లేక మసిపూసి మారేడుకాయ చేసిందా?

"సమస్య మనకు ఎంతవరకు వర్తిస్తుంది? ఇతరులకు ఎంతవరకు వర్తిస్తుంది?" అనేది జీవితంలో నేర్చుకోవాల్సిన పాఠాలలో ఒకటి. వ్యక్తిగత జీవితంలోకంటే వృత్తి, ఉద్యోగ విధి నిర్వహణలోనే ఇది బాగా అన్వయిస్తుంది.

ఒక సమస్య లేదా ప్రశ్న వేధిస్తున్నప్పుడు ఎంతవరకు దానిమీద మనస్సు నిలిపి ఉంచాలో, ఎప్పుడు దాన్ని Dispose చేయాలో తెలిసి ఉండాలి.

Dispose చేసే క్షణం అంటే మనం నిర్ణయం తీసుకుంటున్న క్షణం అన్నమాట!

సమస్యలను పరిష్కరించుకునే విషయంలో

జీవితంలో ప్రతిరోజూ ఎన్నో నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. కీలక సమయాల్లో కూడా మనం జీవిత ప్రాముఖ్యాన్ని గుర్తించకుండా అలవోకగా నిర్ణయాలు తీసుకుని తప్పటడుగులు వేస్తాం. ఇలాంటి నిర్ణయాలే మన అపజయాలకు కారణం. అందుకే అసలు ఎలాంటి సమయంలో నిర్ణయాలు తీసుకోవాలి? నిర్ణయం తీసుకునే ప్రతిసారీ మనం ఎలా వ్యవహరించాలి? అనే విషయాలు ముందు తెలుసుకోవాలి.

నిర్ణయాలను తీసుకోవాల్సిన సందర్భంలో ఈ కింది ప్రశ్నలు వేసుకోవాలి. లేక ఈ కింది విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి.

1. "వ్యూహాత్మకంగా ఆలోచించటానికి అవసరమైన సమాచారం నా వద్ద ఉందా? అరకొర సమాచారంతో నిర్ణయానికి రావటానికి ప్రయత్నించటం లేదు కదా?"

మనకు తెలిసిన సమాచారంలో అనిశ్చితికి సంబంధించినవి (నిజమో కాదో అనే సందిగ్ధతకు తావిచ్చేవి) ఉండకూడదు. ఇలాంటివాటిని జల్లెడ పట్టటం ఎలాగో తెలిసి ఉండాలి.

2. "ఈ సమస్య గురించి మనం ఎంతసేపు ఆలోచించవచ్చు?"

సమస్యల గురించి ఆలోచించేటప్పుడు మనం ఎంత కాలాన్ని 'ఖర్చు' (Spend) పెడుతున్నాం అనే దానికంటే ఎంత కాలాన్ని 'పెట్టుబడి'గా పెడుతున్నాం. (ఎంత కాలాన్ని Invest చేస్తున్నాం) అనే దానికి ప్రాధాన్యమివ్వాలి.

కాలాన్ని Invest చేయటమంటే ఆ సమయంలో వేరే విషయాలేవీ మనస్సులోకి రాకుండా ఉండటం, సమస్యకు సంబంధించిన విషయం మీదే ఏకాగ్రత పెట్టటం.

3. ఆచరణ

సమస్యకు సంబంధించి ఆలోచన చేయటం, నిర్ణయానికి రావటం ఒక్కటే సరిపోవు. ఆ నిర్ణయం ఆచరణలో పెట్టటం, ఆచరణ జరిగేట్లు చేయటం చాలా ముఖ్యం.

"ఆచరణ లేని ఆలోచన పగటికల. ఆలోచన లేని ఆచరణ పీడకల'.

ఆచరణ లేకుండా ఆలోచిస్తూ కూర్చోవటమంటే ఇసుకలో పిచ్చికగూళ్ళు కట్టడమే. ఇది కాలాన్ని వృథా చేయటమే. ఎప్పటి ఆలోచన అప్పుడు చేయడం లాంటిదే.

4. నిర్ణయం ఆచరణలో పెడుతున్నప్పుడు ఎప్పటికప్పుడు ఆ ఆచరణను Monitor చేసుకోవాలి. ఎందుకంటే కాలంతోపాటు ఎప్పటికప్పుడు పరిస్థితులు మారిపోతూ ఉంటాయి. ఆ పరిస్థితుల (Situation)కి అనుగుణంగా మన ఆలోచనలు, ఆచరణ కూడా సర్దుబాటు చేసుకుంటూ పోవాలి.

పరిస్థితులకు అనుగుణంగా నిరంతరం సర్దుబాట్లు చేసుకుంటూ పోవటం Art of Life.

ఆచరణలో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ పైనచెప్పిన ఆలోచనా విధానం పాటిస్తూపోతే మనస్సులో ఇంకా మంచి మంచి ఐడియాలు, విశ్లేషణాత్మక ఆలోచనలు మొదలవుతాయి.

మనస్సుకుండే అతిశక్తిమంతమైన పనిముట్లలో విశ్లేషణాత్మక ఆలోచన ఒకటి.

విశ్లేషణాత్మకంగా ఆలోచిస్తున్నప్పుడు మనస్సులోకి వేరే ఆలోచనలు రావు. ఏకాగ్రత కుదురుతుంది.

నిర్ణయాలు ఎప్పుడు తీసుకోకూడదు?

పొరపాటు నిర్ణయాలు, చెడుఫలితాలనిచ్చే నిర్ణయాలు తీసుకోకుండా ఉండాలంటే ఈ కింది సందర్భాలలో నిర్ణయాలు తీసుకోకూడదు. వాయిదావేసే ప్రయత్నం చెయ్యాలి.

నిద్ర కొరవడినప్పుడు,

సరిపడా నిద్ర లేకపోతే, మనం తీసుకునే నిర్ణయాలు అస్తవ్యస్తంగా ఉంటాయి. నిద్రలేని వ్యక్తులలో ఏర్పడే బలహీనతలు ఏమిటంటే.

మేలు జరుగుతున్న అంచనాలు పెరగడం

రిస్కు పసిగట్టలేకపోవటం

ఈ కారణంవల్లే రాత్రంతా జూదం ఆడిన వ్యక్తులు తెల్లవారే సమయానికి తమ వద్ద డబ్బు లేదన్న సంగతి కూడా గ్రహించకుండా రిస్కు గేమ్ ఆడుతూ ఉంటారు.

ఏకబిగిన 24 గంటలు నిద్రపోని వ్యక్తుల నిర్ణయాలు రిస్కుతో కూడుకున్నవే. అలాంటి సందర్భంలో వాళ్ళు నిర్ణయాల జోలికి పోకుండా ఉండటం మంచిది.

దుఃఖంలో ఉన్నప్పుడు:

దుఃఖంలో, బాధలో, ఒత్తిడిలో ఉన్నప్పుడు Physicalగా మన ఎదురుగా జరిగే విషయాలను ఎలా పట్టించుకోమో, ఎలా గమనించలేమో అదేవిధంగా మనస్సులో కదులుతున్న ఫీలింగ్స్‌ని కూడా గమనించలేం, గ్రహించలేం. అంటే అనుభూతులకు అతీతమైన స్థితిలో ఉంటామన్నమాట.

దుఃఖం నిరాశలోకీ, నిస్పృహలోకీ మారి ఆలోచనలను మసకబారుస్తుంది. ఇలాంటిస్థితిలో ఉన్నవారు స్పష్టమైన ఆలోచన చేయలేరు. మోటివేషన్ ఉండదు. "పోతేపోనీ" అనిపిస్తుంది. అలాంటప్పుడు అసలు నిర్ణయం తీసుకోకూడదు లేదా ఫలితం పట్టించుకోకుండా 'ఏదో ఒక నిర్ణయం తీసుకుంటారు.

అందుకే దుఃఖం, విషాదం వంటి సమయాల్లో నిర్ణయాల జోలికి పోకూడదు, ముఖ్యంగా పెద్దపెద్ద నిర్ణయాల జోలికి వెళ్ళకూడదు.

ఆందోళన, డిప్రెషన్, అణచుకున్న కోపం:

ఇలాంటివన్నీ మనిషికి తనమీద తనకుండే నమ్మకాన్ని తగ్గిస్తాయి. తనమీద తనకే అనుమానాలు కలిగిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నప్పుడు తీసుకునే నిర్ణయాలు చెడు ఫలితాలనిచ్చే ప్రమాదం ఉంది.

మితిమీరిన ఆత్మవిశ్వాసం:

తన గురించి తాను అతిగా ఊహించుకుంటూ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఉంటారు కొందరు. ఇలాంటి వాళ్ళు తాము ఏం చేసినా మంచి ఫలితమే వస్తుందన్న 'మితిమీరిన ఆశావాదం'తో రిస్కు నిర్ణయాలు తీసుకుంటారు. ఇలాంటివాళ్ళు మబ్బుల్లోకి చూడకుండా, నేలబారున ఆలోచించే ప్రయత్నం చేస్తే వాస్తవబద్ధ నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

అతి జాగ్రత్త:

'అతి జాగ్రత్త' కూడా 'మితిమీరిన ఆత్మవిశ్వాసం లాంటిదే.

'అతిజాగ్రత్త' మనస్తత్వం ఉన్నవాళ్ళు 'ఇలా చేస్తే ఏం జరుగుతుందో', 'అలా చేస్తే ఏం జరుగుతుందో' అనుకుంటూ సదా భయపడుతూ, నిర్ణయాలు దాటవేస్తారు. ఇలా చెయ్యటంవల్ల ఒకోసారి అవకాశం కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

మితిమీరిన ఆత్మవిశ్వాసంతో రిస్కులతో కూడుకున్న నిర్ణయాలు తీసుకోవటం ఎంత ప్రమాదకరమో అతి జాగ్రత్తతో బలహీన నిర్ణయాలు తీసుకోవటం కూడా అంతే ప్రమాదకరం.

ఎవరిమీదో 'ప్రతీకారభావం'తో ఒకరికి అపకారం కలగజేయాలనే నిర్ణయం తీసుకోకూడదు. ఇలాంటి నిర్ణయాలు మరిన్ని సమస్యలు తెస్తాయి.

భావోద్వేగాల (ఎమోషన్స్) తీవ్రతలో ఉన్నప్పుడు ఏ మనిషైనా హేతుబద్ధంగా ఆలోచించలేడు. తీసుకోబోయే నిర్ణయం ఎలాంటి ఫలితాలనిస్తుందోనని ఆలోచించలేరు. ఫలితాలను సరిగ్గా అంచనా వేయలేక గభాల్న ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అలాంటి సందర్భాల్లో నిర్ణయం తీసుకోకుండా తాత్కాలికంగా వాయిదా వేయటం ఉత్తమ పద్ధతి.

పైన చెప్పిన ఈ అన్ని సందర్భాల్లోనూ నిర్ణయాలు తీసుకోవటంలో ఆచితూచి ప్రవర్తించాలి. జీవితంలో కీలక మలుపులు ఎదురవుతూ ఉంటాయి. అలాంటి సందర్భాల్లో మనం తీసుకునే నిర్ణయాలు మన జీవితాన్ని భవిష్యత్తును మార్చేస్తాయి. అందుకని నిర్ణయాల విషయంలో ఎంత జాగరూకత పాటిస్తే అంత మంచిది.

(ఇంకా వుంది)

వెట్టి (ది వారియర్)

-మధుబాబు

'ఏంటి సబ్బిరెడ్డీ, మళ్ళీ ఏదైనా గొడవా?' అతను చూపించిన వెహికల్ వైపు నడుస్తూ అడిగాడు శంకరరెడ్డి.

'అటువంటిదే. సత్తెమ్మగుంట దగ్గర ఏపుగా ఎదిగి నిగనిగలాడుతున్న చెట్లు మటుమాయం అయిపోతున్నాయి. పైనుంచి ఒకటే గూటింపులు.. కింది నించి అదేపనిగా బెదిరింపులు.. చచ్చే చావైపోతోంది. వదిలిపెట్టటమూ కష్టమే... వదిలితే వచ్చే బాధల్ని తట్టుకోవటమూ కష్టమే. మనకి పరవాలేదు శంకరయ్యా. మనల్ని పీకేవాడు ఎవడూ లేడు. మన కింద పనిచేసే వాళ్ళమీద వేటుపడి పోతుంది. అది తప్పు కదా!' తన ఎమర్జెన్సీ వ్యవహారం ఏమిటో చిన్నచిన్న మాటలతో సూటిగా చెప్పేశాడు సబ్బిరెడ్డి.



'నిజమే మరి. ఇంత బతుకు బతికి మన కింద పనిచేసేవోళ్ళని కాపాడుకోలేక పోయామనే నింద పడటం మహా నరకం. జాగ్రత్తగా వెళ్ళిరా... అన్నిటికీ తెగించి ఉన్న దొంగ నా బిడ్డలు వాళ్ళు' అంటూ వెహికల్ ముందు సీట్లో కూర్చున్నాడు శంకరరెడ్డి.

'సబ్బిరెడ్డి సారూ... మీరు తొందరగా వెనక్కి వచ్చేయాలి. మేము వెంటనే ఇంటికి వెళ్ళిపోవాలి' అతను వస్తూవస్తూ తమ కారును తీసుకు వస్తానని చెప్పిన మాటను గుర్తు చేసింది ప్రణవి.

'నేను వచ్చేస్తాను. నిన్ను మనోళ్ళు అందరూ అంత త్వరగా వదిలి పెడతారన్న గ్యారెంటీ మాత్రం ఇవ్వలేను. గుర్తుపెట్టుకో' నవ్వుతూ చెప్పి తన వెహికల్ వైపు పరిగెత్తాడు సబ్బిరెడ్డి.

పొగలు విడుస్తూ కదిలింది అది. వేగంగా ముందుకు దూసుకుపోయింది.

•••

'నా పని అయిపోయింది. ఇంక ఒక్కఅడుగు కూడా వెయ్యటం నా వల్లకాదు' అంటూ తాము అనుసరిస్తున్న కాలిబాటకు కొంచెం అవతలగా ఉన్న ఒక పెద్ద కుంకుడు చెట్టు కిందికి పోయి, దాని మొదట్లో చతికిలబడబోయింది పిచ్చమ్మి.

తూర్పుదిక్కు తెల్లబడిన వెంటనే బయలు దేరారు వాళ్ళు సారాబట్టీ దగ్గర్నుంచి. వాళ్ళు నిద్రలు లేవకముందే, తమ దగ్గర ఉన్న గోధుమరవ్వతో, తమకు చేతనయినట్లు ఉప్మా వంటి పదార్థం తయారుచేయించాడు సారాబట్టీ నిర్వాహకుడు. సంకటి ముద్దల్ని సిద్ధంచేసి అడవి ఆకుల్లోపెట్టి పార్శిల్ చేయించి మందంగా ఉండే టవల్ వంటి వస్త్రంలో మూట కట్టించాడు.

'మధ్యాహ్నం వేళకి మీరు సత్తెమ్మగుంట దగ్గరికి చేరుకుంటారు. ఆ గుంటలో నీళ్ళు లేవు. ఎండిపోయి రెండు నెలలపైన అయింది.

జరిగిన కథ

తనను తిరిగి బానిసగా మార్చాలని ప్రయత్నం చేస్తున్న గూండా ముఠాలకు కనిపించకుండా తప్పించుకు తిరుగుతూ ఉంటాడు వెట్టి. నాగదేవతగా చెప్పుకుంటున్న ఒక అమ్మి వెట్టికి పరిచయమవుతుంది. గూండాల చేతికి చిక్కకుండా అతన్ని కాపాడుతుంది ఆ అమ్మి. ఆమె తెగువ, చాకచక్యాలకు అబ్బురపడతాడు వెట్టి. షెల్టర్‌కోసం ఆ అమ్మి ఇంటికి బయల్దేరతారు ఇద్దరూ. అడవిదారిలో ఎదురైన సారాబట్టీ గూండాలకు బుద్ధిచెప్పి ఆ రాత్రికి వారి ఆతిథ్యం పొందుతారు. ఆ తర్వాత......

నీళ్ళు కావాలంటే ఇంకో రెండు గంటలు నడిస్తే తంగేడు గుంట వస్తుంది. నీళ్ళున్నాయ్ గాని, టేస్టుగా ఉండవు. కాని తప్పదు కదా...' అన్నాడు.

'ఇన్ని మాటలు చెప్పకపోతే రెండు వాటర్ బాటిల్స్‌లో నీళ్ళు నింపి, నా చేతికి ఇచ్చి పంపించ వచ్చు కదా..' అన్నాడు వెట్టి.

ఇబ్బందిగా మొఖంపెట్టి తల విదిలించాడు ఆ మనిషి. 'నిండుకున్నాయ్ అబ్బయ్యా. పొద్దున్నే వంట చేసేటప్పుడు మా ఓడి కాలు తగిలి నీళ్ళకుండ తల్ల కిందులు అయిపోయింది. ఇప్పుడు మళ్ళీ జయమ్మ కుంట దగ్గరికిపోయి తెచ్చుకోవాలి. చాలా టైము పడుతుంది' అన్నాడు.

తలకట్టును చేతులతోనే దువ్వుకుని గట్టిగా ముడివేసుకుంటున్న పిచ్చమ్మి కళ్ళు మిలమిల మెరవటం కనిపించింది వెట్టికి, జయమ్మకుంట పేరు చెవుల పడగానే.

'ఎవరైనా ఏదైనా పదిమందికీ పనికొచ్చే మంచి పని చేస్తే పదికాలాల పాటు వాళ్ళపేరు అందరి నోళ్ళల్లోనూ నానుతూ ఉంటుందనే మాట పచ్చి నిజం. నాకు చాలా సంతోషంగా ఉంది. నీళ్ళు ఇచ్చి పంపించలేకపోతున్నందుకు అతన్ని బాధపడ వద్దని చెప్పు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక విధంగా సంపాదించుకోవచ్చు' అంటూ నిర్వాహకుణ్ణి అప్పటికప్పుడు క్షమించేసింది.

గుండెలమీది నించి కొండంత బరువు దిగిపోయినట్లు తేలికగా నిట్టూర్చి చేతులు ముందుకు జాచాడు వెట్టి, తమ కోసం సిద్ధం చేయబడిన పదార్థాల మూటను అందుకోవటానికి.

'అవసరం లేదు అబ్బయ్యా. దారి చూపించటానికి మా ఓళ్ళు ఇద్దరు మీకు తోడుగా వస్తారు. వాళ్ళు మోసుకు వస్తారు. మీరు బయలుదేరండి' బహు మర్యాదగా చెప్పాడు నిర్వాహకుడు.

'తల్లీ.. నీకు వందనాలు! మా గురించి సబ్బిరెడ్డి సారుతో-' అంటూ ఆపాడు అతను పిచ్చమ్మి వైపు చూస్తూ.

ఎప్పుడయితే వందనాలు అనే పదం అతని నోటి వెంట వెలువడిందో, అప్పటికప్పుడు మహాసుప్రసన్నం అయిపోయింది పిచ్చమ్మి మొఖం.

ఒక్కసెకను కూడా ఆలస్యం చేయలేదు వెట్టి. ఆమె నోటి వెంట ఎటువంటి మాటలు వెలువడబోతున్నాయో తెలిసిపోయింది అతనికి.

'పొద్దు పైకి వెళ్ళిపోతున్నది తల్లీ. ఆలస్యం చేయకూడదు. మనవైపు నుంచి ఇతనికిగాని, ఇతనిబట్టీకి గాని ఎటువంటి బాధలు ఎదురు కావని ఇంతకుముందే చెప్పి ఉన్నాము. చెప్పిన మాటనే మళ్ళీమళ్ళీ చెప్పటం అనవసరం. పదండి, మనం బయలుదేరుదాం' అంటూ ఆమె చేతిని పట్టుకుని ముందుకు లాగాడు.

బుస్సుమనే శబ్దం ఒకటి వెలువడింది ఆమె పెదవుల మధ్యలో నుంచి.

'వద్దు తల్లీ. వందనాలని చెప్పిన తర్వాత కూడా నువ్వు ఆవేశ పడకూడదు... మర్చిపోకు' ఆమెకు మాత్రమే వినబడేటట్లు చాలా చిన్నగా హెచ్చరించాడు.

'రోజులు గడిచినకొద్దీ నీకు పొగరు ఎక్కువ అయిపోతోంది. నా చేయిపట్టుకునే తెగింపు వచ్చేసింది' తన చేతిని విదిలించుకుంటూ కోపంగా అన్నది ఆమె.

'ఇప్పటివరకూ మంచిగా మాట్లాడాం. మర్యాదగా ఇవతలికి వచ్చేయకుండా వాళ్ళని అయోమయానికి గురిచేస్తే ఇంతవరకూ మనం మాట్లాడినవన్నీ అబద్ధాలు అనుకునే ప్రమాదం ఉంది. నా దగ్గర ఉన్న తుపాకీలో నాలుగు తూటాలే ఉన్నాయ్. వాళ్ళు చాలామంది ఉన్నారు. మర్చిపోతున్నావు' మరింత చిన్నగా చెప్పాడతను.

'ఈ మాట రాత్రెందుకు గుర్తులేదు నీకు? అప్పుడు రెచ్చిపోయావు కదా...' అడిగింది ఆమె.

ఆ ఏరియాలో శక్తిమంతమైన ఫారెస్ట్ అధికారి అతను. కానీ ఆ అడవిలో తన పదిమంది ఫారెస్ట్‌గార్డులతో చందనం స్మగ్లర్లకు దొరికిపోయాడు. వాళ్ళ చేతులు వెనక్కు విరిచికట్టి రివాల్వర్‌తో ఆ అధికారిని కాల్చిచంపేందుకు సిద్ధమయ్యాడు స్మగ్లర్ల నాయకుడు. సరిగ్గా అప్పుడే ఎత్తైన ప్రదేశంలోంచి వాళ్ళున్న పల్లపు ప్రదేశంలోకి దూసుకొచ్చారు ఇద్దరు వ్యక్తులు. ఎవరువాళ్ళు? వాళ్ళేంచేశారు?

'అప్పుడు పరిస్థితి వేరమ్మా. ఆ టైములో అలా ప్రవర్తించకపోతే చాలా కష్టమైపోయేది. ఇప్పుడు ఆ ప్రమాదం లేదు. రాత్రి వచ్చినంత వేడి ఇప్పుడు రాదు' ఓపికగా చెప్పాడు అతను.

కిలకిలా నవ్వింది పిచ్చమ్మి. ఎంత మధురంగా ఉన్నాదంటే ఆ నవ్వు, పది అడుగుల ముందుగా నడుస్తున్న సారా బట్టీ మనుషులిద్దరూ తలలు తిప్పి తమ పక్కన ఉన్న చెట్లవైపు, పొదల వైపు చూశారు.

'ఏమిటి చూస్తున్నారు?' వినోదంగా అడిగాడు వెట్టి.

'ఇంతకుముందు ఎప్పుడూ వినలేదు. ఏదో కొత్తపిట్ట వచ్చినట్లుంది' సమాధానం ఇచ్చాడు వారిలో ఒకతను.

మరోసారి నవ్వబోయి, వెట్టి వేడికోలుగా చూసేసరికి ఆగిపోయింది పిచ్చమ్మి.

ఎక్కడా ఆగకుండా నడిపించి, సత్తెమ్మగుంట దగ్గర వాళ్ళిద్దర్నీ వదిలి వెనక్కి వెళ్ళిపోయారు బట్టీ వాళ్ళిద్దరూ. ఆ తరువాత పదే పది నిమిషాలకు తను ఇంక ఒక్క అడుగు కూడా అవతలికి వేసేది లేదని డిక్లేర్ చేసింది పిచ్చమ్మి.

అవసరం లేని మాట ఒక్కటి కూడా ఆమె నోటివెంట వెలువడకుండా మేనేజ్‌చేసి, హ్యాపీగా ఇవతలికి రాగలిగినందుకు ఎంతగానో సంతోష పడుతున్న వెట్టి, ఉన్నట్లుండి అరిచాడు.

'వచ్చేయండి తల్లీ. ముందు అక్కడి నుంచి ఇవతలికి వచ్చేయండి.... వచ్చేయండి' విపరీతమైన భయం నిండిన కంఠంతో హెచ్చరిస్తూ ముందుకు దూకాడు.

కుంకుడుచెట్టు కింద చతికిలబడబోతున్న పిచ్చమ్మి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తనకు తెలియకుండానే అతని వైపు



పరిగెత్తుకు వచ్చింది.

ఆరు అంగుళాల యెడంలో తప్పిపోయింది దెబ్బ. చురకత్తులవంటి గోళ్ళున్న పంజాతో ఆమె వెన్ను మీద కొట్టబోతున్న పెద్ద ఎలుగుబంటి, మహాక్రూరంగా చూస్తూ, కుంకుడుచెట్టు వెనుకనుంచి ముందుకు వచ్చింది.

'ఎందుకు అది అంత కోపంగా చూస్తోంది? ఏం చేశాను నేను?' ఇవతలకు వచ్చిన తర్వాత ధైర్యం అధికం అయిపోయింది కాబోలు, తను కూడా కోపంగానే అడిగింది పిచ్చమ్మి.

ప్యాంటుజేబులో ఉన్న తుపాకీని బయటికితీసి పట్టుకున్నాడు వెట్టి. రెండవచేత్తో ఆమెను పట్టుకున్నాడు.

'నెమ్మదిగా వెనక్కి జరగాలి తల్లీ. తొందరపాటు కనిపించకూడదు. మనం భయపడుతున్నట్టు దానికి తెలియకూడదు' అని చెపుతూ అతి నెమ్మదిగా వెనకడుగు వేయటం మొదలుపెట్టాడు.

'నీకు బుద్ధిలేదు. ఎలుగుబంటిని చూసేసరికి నీకు మతిమరుపు వచ్చేసింది. నీ దగ్గర తుపాకీ ఉన్నదని మర్చేపోయావు' తను కూడా వెనక్కి జరుగుతూ కోపంగానే వెక్కిరించింది ఆమె.

'ఒక్క తూటా సరిపోతుందని అనుకోకూడదు తల్లీ. మహా మొండి ప్రాణాలు.. దెబ్బ తగిలిన తర్వాత అది అరిచే అరుపులు విని దాని మొగుడు కూడా వచ్చిపడొచ్చు. అప్పుడు మరింత ప్రమాదం' వెనక్కి జరగటం ఆపకుండా చెప్పాడు అతను.

కిసుక్కున నవ్వింది పిచ్చమ్మి. 'ఇప్పటివరకూ నేను ఒక్కదాన్నే పిచ్చిమొఖాన్ని అనుకున్నాను. నాతో తిరగటంవల్ల నీకు కూడా అంటుకుంది అది' వెక్కిరింపుగా అన్నది.

పిచ్చివాళ్ళు ఎవరూ తమకు పిచ్చి ఉన్నట్టు చెప్పుకోరని ఆమెకు గుర్తు చేయలేదు అతను. కుడిచేతిలో ఉన్న తుపాకీని కొంచెంగా పైకి ఎత్తి, కొద్ది క్షణాలకు ముందు ఆమె చతికిలబడబోయిన కుంకుడుచెట్టు కొమ్మమీదికి చూపించాడు.

తల ఎత్తింది పిచ్చమ్మి. 'ఓరి నాయనో! నేను చూడనే లేదు. చూసివుంటే అసలు ఆ చెట్టు దగ్గరికి పోయి ఉండేదాన్నే కాదు' గుండెలమీద చెయ్యి వేసుకుంటూ చెప్పింది.

నేలకు కేవలం ఏడెనిమిది అడుగులు ఎత్తులోనే కనిపిస్తోంది ఆ కొమ్మ. ఎలా పాకినాయో, ఎప్పుడు ఎక్కినాయో గాని, ఆ కొమ్మమీదికి చేరుకున్నాయి రెండు ఎలుగుబంటి పిల్లలు.



చెట్టుకిందికి పోయిన పిచ్చమ్మి వాటికి ఆపద తలపెడుతున్నదని అపోహపడి ఆవేశంతో మీదికి ఎగబడబోయింది తల్లి.

'దెబ్బ తగిలిన వెంటనే అది చెవులు చిల్లులు పడిపోయేటట్టు అరుస్తుంది. ఈ చుట్టుపట్ల ఇంకా దాని గుంపుకు సంబంధించిన ఎలుగులు ఉండి ఉంటే మహాస్పీడ్‌గా వచ్చేస్తాయి' వెనక్కి జరుగుతూనే చెప్పాడు అతను.

'ఎలుగులు ఒంటరి జంతువులు అంటారు కదా. గుంపు అంటున్నావు నువ్వు' పాయింటవుట్ చేసింది పిచ్చమ్మి.

'పరిస్థితులు వాటిని ఒకటిచేసి ఉంటాయి తల్లీ! సారా బట్టీ మనిషి మాటలు వింటుంటే ఇవి గుంపుగా తిరుగుతున్నట్టే అనిపించింది నాకు' చెప్పాడు అతను.

అతని మాటలు పూర్తికావడం, సరిగ్గా అప్పుడే మరో ఆరు ఎలుగులు కుంకుడుచెట్టు కిందికి రావటం ఒకేసారి జరిగింది.

అంతకుముందు చేయని పని ఒకటి వెంటనే చేసింది పిచ్చమ్మి. తన కుడిచేత్తో అతని వెన్ను మీద చాలా అభిమానంగా తట్టింది.

'ఆ గువ్వలగుట్ట గ్రానైట్‌గాళ్ళు నిన్ను పట్టుకోవటానికి పడరాని పాట్లు ఎందుకు పడుతున్నారో ఇప్పుడు నాకు పూర్తిగా అర్థం అయింది. నీకు ముందుచూపు చాలా ఎక్కువ. దారినపోయే దానయ్యల మాటల్ని కూడా శ్రద్ధగా వింటావు. అవసరం అయితే వాటిని నీకు అనుకూలంగా మలుచుకుంటావు. నువ్వు ఆ చవటలకి దొరకవు. వాళ్ళు ఊళ్ళవెంట తిరగటం శుద్ధ దండగ' అంటూ ఎందుకో తలతిప్పి అడవిలోకి చూసింది.

'వినిపించాయా తల్లీ? అరుపులు కేకలు...' అంటూ మళ్ళీ కుంకుడుచెట్టు వైపు చూశాడు అతను.

కొమ్మమీదికి ఎక్కిన తన బిడ్డలకు అతని వల్లగాని, అతని పక్కన ఉన్న ఆడమనిషి వల్లగాని ఎటువంటి ప్రమాదం ఎదురుకాదని నిశ్చయంగా తెలిసి వచ్చింది కాబోలు, తన ఆగ్రహాన్ని అణిచివేసుకున్నది తల్లిఎలుగు. తన వెనుకగా వచ్చిన తోటి స్నేహితులతో కలిసి వెనక్కిపోబోతూ, సన్నగా ఏదో శబ్దం చేసింది.

కొమ్మమీది నించి దబేలున కిందికి దూకి, ఆ ఊపు తట్టుకోవటానికి రెండు పల్టీలు కొట్టి, ఆమె వెనుకే పరుగు తీశాయి అవి రెండూ.

'నువ్వు మళ్ళీ మొఖం ఏదోలా పెట్టావు. ఇంకో ప్రమాదం ఏదైనా తరుముకుంటూ వస్తోందా?' అడిగింది పిచ్చమ్మి.

'అరుపులు కేకలు వాటిని బెదరగొట్టాయి తల్లీ. అవి భయంతో పారిపోయాయి. ఎవరూ కనిపించరని అనుకున్న ఈ నట్టడవిలో గగ్గోలుగా అరుస్తోంది ఎవరు?' మొఖాన్ని రుద్దుకుంటూ అన్నాడు అతను.

'బహూశా ఈ ఎలుగుల్నో, ఇంకా వేటినో వేటాడటానికి వచ్చి ఉంటారు. అవి ఎదురుతిరిగి మీదికి వెళ్ళి ఉంటాయి. భయంతో గావురుమంటూ ఉండి ఉంటారు' అంటూ ఉలిక్కిపడింది ఆమె.

చెవులు చిల్లులుపడి పోయేటట్లు తుపాకీ మోతలు వినరావటమే అందుకు కారణం.. దూర దూరంగా ఉన్న చెట్ల మీద పక్షులు కొన్ని కీసర బాసరగా కూతలు పెడుతూ గాలిలోకి ఎగిరిపోవటం కూడా కనిపించేసరికి, మరింతగా కలవరపడిపోయాడు వెట్టి.

'బహూశా చందనం స్మగ్లర్లకీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ జనానికీ ఏదో యుద్ధం జరుగుతున్నట్టుంది తల్లీ' అంటూ ఆమె చేయి పట్టుకున్నాడు.

'చెయ్యి వదులు' షార్ప్‌గా హెచ్చరించింది ఆమె.

అంతకుముందు ఎప్పుడయినా ఆమె అంత షార్ప్‌గా మాట్లాడి ఉంటే, అదిరిపడి ఆరు అడుగులు అవతలికి జంప్‌చేసి ఉండేవాడు అతను. ఇప్పుడు మాత్రం అలా చేయలేదు. 'ఫారెస్ట్ జనం వట్టి అనుమాన పక్షులు తల్లీ. తమ డిపార్ట్‌మెంట్ వాళ్ళు కాకుండా ఇతరులు ఎవరు అడవిలో కనిపించినా, ఏదో పాడుపని చేయటానికి వచ్చినట్లే ఫీల్ అయిపోతారు' అంటూ ఆమెను తనతోపాటు వచ్చిన దారినే వెనక్కి తీసుకుపోవటానికి ప్రయత్నించాడు.

ప్రయత్నం మాత్రమే చేశాడతను. కాని అది ఫలించలేదు. ఎడమచేతిని ఎత్తి సరిగ్గా తన కుడిచేతిని పట్టుకుని ఉన్న అతని చేతి మణికట్టు మీద చాలా బలంగా కొట్టింది ఆమె.

మణికట్టు విరిగి పోయినంత బాధ కలిగింది అతనికి. ఎంతబాధ అంటే, ఆమె చేతిని వదిలేశాడు. అంతేకాదు. తనకు తెలియకుండానే తన కుడిచేతిలో ఉన్న తుపాకీని కింద పడేశాడు.

'ఈ అడవిలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు అంటే - మా సబ్బిరెడ్డి చేతి కింద పనిచేస్తున్న జనం అని అర్థం. అతనికి గాని, అతని మనుష్యులకు గాని ఏదైనా బాధ కలుగుతుంటే నేను దూరంగా పారిపోతానని ఎందుకు అనుకున్నావ్? నీకు బుద్ధిలేదు. జ్ఞాపకశక్తి లేదు. ధైర్యం అస్సలు లేదు' నోటికి వచ్చినట్టు నిందిస్తూ శబ్దాలు వినవచ్చిన వైపు పరుగుతీసింది ఆమె.

అంతకుముందు తన ముందుచూపును అమితంగా మెచ్చుకున్న సంగతిని ఆమె మరచిపోయి మాట్లాడినందుకు కొద్దిగా కూడా నొచ్చుకోలేదు అతను.

'తల్లీ వద్దు... అటుగా పోవద్దు. నా తల్లివి! నాగమ్మవి! ఆగిపోతల్లీ..' అనునయంగా అంటూ ఆపటానికి ప్రయత్నం చేశాడు.

'నువ్వు అరిచి గీపెట్టినా నేను ఆగను గాక ఆగను. నీ మాటలు వినను' మరింత వేగంగా పరుగు తీస్తూ భుజం మీద నించి పెద్దగా చెప్పింది ఆమె.

ఆపైన ఆపటానికి ప్రయత్నం చేయలేదు

అతను. ఆమెకంటే వేగంగా పోయి, ఆమెకంటే పది అడుగులు ముందుగానే ఒక పెద్ద పల్లపు ప్రదేశాన్ని చేరుకుని, శిలా విగ్రహం మాదిరి నిలుచుండిపోయాడు.

•••

దగ్గర దగ్గరగా రెండు వందలకు ఇంకా కొంచెం ఎక్కువగానే లాటు కట్టి ఉన్నాయి చందనం దుంగలు. పాతికమందికి ఇంకోఇద్దరు ఎక్కువగానే కనిపిస్తున్నారు సివిలియన్స్.

పదిమంది మాత్రమే ఉన్నారు ఫారెస్టుగార్డులు. కింద పడిపోయి ఉన్నాయి వాళ్ళ ఆయుధాలు. చేతులు వెనక్కి విరిచి పట్టుకోబడి ఉన్నాడు వారి చీఫ్. పది అడుగుల దూరంలో కిందపడిపోయి ఉన్న అతని రివాల్వర్‌ని అందుకుంటున్నాడు ఒక సివిలియన్. వెట్టి ఆ దృశ్యాన్ని చూస్తున్న సమయంలో,

'మా దారికి అడ్డం రావద్దని చిలక్కి చెప్పినట్టు చాలాసార్లు మీకు చెప్పించాం రెడ్డిగారూ! మీరు వినిపించుకోలేదు. అనవసరంగా వచ్చారు. ఇప్పుడు ఇరుక్కుపోయారు' రివాల్వర్‌ని అటూ ఇటూ తిప్పి చూస్తూ వెక్కిరింపుగా అంటున్నాడు అతను.

అర్థం అయిపోయింది వెట్టికి - పిచ్చమ్మి చెపుతున్న సబ్బిరెడ్డి తన ఎదురుగానే ఉన్నట్టు. ఏం చేయాలో, సీరియస్‌గా ఉన్న ఆ సిచ్యుయేషన్‌లో తను తల దూర్చవచ్చో దూర్చకూడదో అతను నిర్ణయించుకోక ముందే సుడిగాలి మాదిరి పక్కకు వచ్చేసింది పిచ్చమ్మి. వస్తూనే చెవులు చిల్లులు పడేటట్లు ఒక అరుపు అరిచేసింది.

'ఎవడ్రా... ఎవడ్రా అది? మా సబ్బిరెడ్డిని పట్టుకున్న చవట ఎవడు? వదలండి. వదిలేయండి' అంటూ చటుక్కున ముందుకు వంగి, కింద కనిపించిన రెండు పలుకురాళ్ళను రెండు చేతులతోను అందుకుని బలంగా ముందుకు విసిరేసింది.

అక్కడితో ఆగిపోయి ఉంటే చాలా బాగుండేది. ఆగలేదు. తను విసిరిన రాళ్ళు పల్లంలో ఉన్న జనానికి తగిలాయో లేదో చూసుకోను కూడా చూసుకోకుండా తాను కూడా అటుకేసి పరిగెత్తింది.

'ఆగిపో తల్లీ... ఆగిపోమ్మా.. ఆగిపో' ఆవేదనగా అరిచాడు వెట్టి.

ఆమె విసిరిన రాళ్ళను అలవోకగా తప్పించుకుని, రివాల్వర్‌ని పట్టుకుని ఉన్న లీడర్ వైపు చూశారు పల్లంలోని జనం.

పట్టుకోండిరా. పిచ్చిచూపులు చూస్తారేమిటి? పట్టుకొని మొఖం పగలగొట్టండి' ఖంగుమంటున్న కంఠంతో చెప్పాడు అతను.

బాణంలా పల్లంలోకి దిగుతున్న పిచ్చమ్మి వైపు పరిగెత్తుకు రావటం మొదలు పెట్టారు పది మంది జనం.

ఆగలేకపోయాడు వెట్టి. తన ఆత్రుతను అణచుకోవటం అసాధ్యం అయిపోతూ ఉండగా 'ఆగు తల్లీ... ఆగిపో' అని మరోసారి అరిచి, తన చేతిలోనే ఉన్న తుపాకిని ఎత్తి ట్రిగ్గర్ నొక్కాడు నిర్మొహమాటంగా.

గుండెలు జలదరించే శబ్దం చేసింది అది. నలుపు తెలుపు కలగలిసిన పొగలు వెలువరుస్తూ బారెల్‌లో నుంచి బయటికి వచ్చింది తూటా. కన్ను మూసి కన్ను తెరిచేంతలో పోయి ఆ జనాన్ని ఉసికొల్పుతున్న లీడర్ చేతికి తగిలింది.

బలమైన బాణాకర్ర పెట్టి కొట్టినట్టు అదిరిపడి తన చేతిని గుండెలకు అదుముకున్నాడు ఆ మనిషి. చేతిలో ఉన్న రివాల్వర్ గింగిరాలు తిరుగుతూ ఎగిరి ఎటో వెళ్ళి ఎక్కడో పడిపోయింది.

తుపాకీని అలాగే పట్టుకుని తాను కూడా పల్లంలోకి దిగాడు వెట్టి. మరోసారి పిచ్చమ్మిని క్రాస్ చేసి, ఆమెకంటే ముందుగా, పైకి వస్తున్న జనం మధ్యలోకి దూరిపోయాడు.

అప్పటివరకూ అదో రకమైన షైకంలో ఉండిపోయినట్టు తనకు తెలియకుండానే కదులుతున్న పిచ్చమ్మి రక్కున ఆగిపోయింది.

ఎర్రటి దుమ్ము ఉంది కింద. పాదాల తాకిడికి అది పొగమంచు మాదిరి దట్టంగా పైకి లేవటం మొదలయింది.

'కొట్టండి. నరికేయండి. చంపండి. గొంతు పిసికివేయండి' అంటూ అరుపులు స్టార్ట్ అయ్యాయి.

పిచ్చమ్మి మీద కలబడటానికి బయలుదేరిన పదిమందిలో నలుగురు మొదటి మూడు సెకన్లలోనే మట్టిలోకి దొర్లిపోయారు. ఆరో సెకను అడుగు పెట్టే లోపల మొఖాలను చేతులతో అదుముకుంటూ కింద కూర్చుండి పోయారు ఇంకో ముగ్గురు.

తట్టుకోవటం అసాధ్యమని అర్థం అయింది కాబోలు వెనక్కి పరిగెత్తారు మిగిలిన వారందరూ.

నోటికి వచ్చిన తిట్లన్నిటినీ తిట్టాడు లీడర్ వారిని. 'ఒక్కడిని... ఒక్కడంటే ఒక్కడిని పడగొట్టడం చేత కాక దేబిరిమొఖాలేసుకుని చూస్తున్నారా? నరికేయండిరా' అంటూ కింది నించి పెద్ద గొడ్డలిని అందుకున్నాడు.

అతన్ని చూసి ఆవేశపడ్డారో, అతని మాటల్ని విని ఆగ్రహంతో రగులుకు పోయారో తెలియదు గాని, గొడ్డళ్ళని, పొడవాటి వేట కొడవళ్ళని అందుకున్నారు అందరూ. గుంపుగా ముందుకు దూకారు.

మూడే మూడు అడుగులు వేసిన తర్వాత గాని, వారికి తెలిసి రాలేదు తాము చేసిన పొరపాటు.

ఎదురుచూడని విధంగా వచ్చిన మనిషిని మట్టగించి మట్టిలోకి నెట్టాలన్న ఆత్రుతలో ఆయుధాలను అందుకుని కదలటం అయితే కదిలారుగాని, అంతవరకూ తాము చేతులు వెనక్కి విరిచి పట్టుకున్న ఫారెస్ట్ గార్డుల్ని వదిలేశామన్న మాట మర్చిపోయారు.

గార్డుల్ని మాత్రమే కాదు... సబ్బిరెడ్డిని పట్టుకున్నవాళ్ళు కూడా అదే పనిచేశారు. వాళ్ళు తనను వదిలిన మరుక్షణం బోనులో నుంచి బయటపడిన చిరుత పులి మాదిరి కీచుగా అరిచాడు సబ్బిరెడ్డి.

'కొట్టండిరా దొంగ నా బిడ్డల్ని... నడుములు విరగేయండి' అంటు ఎగిరితన్నాడు అందరికంటే వెనుకగా కదులుతున్న లీడర్ నడుము మీద.

తను పట్టుకున్న గొడ్డలి ఎగిరి అవతలపడి పోతుండగా, తను కూడా

పరుగులు పెట్టబోతున్న
రకూల్‌ప్రీత్‌సింగ్

రకూల్‌సింగ్ వెంట అభిమానులు పడతారు కానీ, రకూల్ ఎవరికోసం? ఎవరి వెంట పరుగులు పెట్టబోతోంది? అన్న అనుమానాలు వస్తున్నాయికదూ! ఎవరికోసమో, ఎవరి వెంటో కాదు. ఓ సినిమాలో స్పోర్ట్స్ గర్ల్‌గా నటించబోతోంది. అందుకోసం పరుగులు పెడుతోందట! మామూలుగా ఫిట్‌గా ఉండే రకూల్ ఈ సినిమా కోసం మరింత ఫిట్‌గా కనిపించడానికి కసరత్తులు ప్రారంభించిందట!

తూలి ముందుకు పడి పోయాడు లీడర్.

అతని నడుము మీద బూటుకాలితో బలంగా తన్ని, ఎగిరి అవతలకు దూకాడు సబ్బిరెడ్డి. తన ప్యాంటు బెల్టు ఊడదీసి గిరగిరా తిప్పుతూ మిగిలిన వారి మీద కలబడ్డాడు.

ఎంతోసేపు జరగలేదు ఆ దొమ్మియుద్ధం. పదే పది క్షణాల్లో అంతం అయిపోయింది. తుపాకిని వెనక్కితిప్పి దాని మడమతో వెట్టి పొడిచిన పోట్లకు మొఖాలు, గుండెలు గాయపడి పారిపోవటానికి ప్రయత్నం చేశారు అరడజను మంది.

చేతులకు అందిన రాళ్ళు, గొడ్డళ్ళు పట్టుకుని మీదికి వచ్చిపడిన గార్డుల్ని, రావణాసురుడి మాదిరి రభస మొదలుపెట్టిన సబ్బిరెడ్డి దూకుడు చూసి ఛత్రాతి మీద కొట్టిన చిల్లపెంకులు మాదిరి తలా ఒక పక్కకు పారిపోయారు జనమందరూ.

గప్పుగప్పున పైకి లేచిన ఎర్రదుమ్ము అణిగి పోయేసరికి ఒక్కడు కూడా ఎవరికీ కనిపించలేదు, లీడర్‌తో సహా.

'ఎవరివి అబ్బీ నువ్వు? ఏం చేస్తున్నావు ఈ అడవిలో?' తుపాకీని ప్యాంటుజేబులో దాచేసి, చేతుల్ని పారిపోయేవాళ్ళు. ఈసారి ఎందుకో ఎదురుతిరిగారు. ఎక్కడి నుంచి వచ్చిందో ధైర్యం' ముందుకు నడిచి వెట్టి భుజం మీద చేయి వేస్తూ అన్నాడు సబ్బిరెడ్డి.

'వాళ్ళదేం ఉంది సారూ. కూలి డబ్బులకి ఆశ పడి పనిచేసేవాళ్ళు. వాళ్ళని నడిపించే వాళ్ళు వేరే ఉంటారు. వీళ్ళని ఆపాలంటే మీరు ఆళ్ళని పట్టు కోవాలి. అది మీ వల్ల కాదు' నవ్వుతూ చెప్పాడు వెట్టి.

'ఓరినీ, ఒక్కమాటలో మా బతుకుల్ని బట్ట బయలు చేసేసినావే. ఎవరు అత్తమ్మ ఇతను? నీకు ఏడ కనిపించాడు?' పిచ్చమ్మి వైపు తిరుగుతూ ఆశ్చర్యంగా అడిగాడు సబ్బిరెడ్డి.

'నాగమ్మని కదా! ఇతని కోసమే వెతుకులాడ టానికి ఇంట్లో నుంచి పోయినాను. ఊళ్ళన్నీ తిరిగి పట్టుకుని... నువ్వు ఇబ్బందిలో పడతావని తెలిసి ఈ అడవి దారిలో వచ్చాను. ఇప్పటికైనా అర్థం అయిందా నా శక్తి?' నడుము మీద చేతులు వేసుకుని సగర్వంగా చెప్పింది పిచ్చమ్మి.

మొఖం మీద ఎవరో బలంగా చరిచినట్లు ఉలిక్కిపడి, వెంటనే తమాయించుకున్నాడు సబ్బిరెడ్డి. 'నువ్వు నాగమ్మవేంటి అత్తమ్మా? నువ్వు జయమ్మవి.



నిమురుకుంటూ నిలబడిపోయిన వెట్టిని పలక రించాడు సబ్బిరెడ్డి, మహా దర్పంగా.

అంతే... వెట్టి నోరు తెరిచి సమాధానం చెప్పే లోపుగానే గాలి దుమారం మాదిరి వచ్చేసింది, అప్పటివరకూ దూరంగా నిలబడి ఉన్న పిచ్చమ్మి.

'అత్తమ్మా... నువ్వా... నువ్వేనా? నిజంగా నువ్వేనా?' తన కళ్ళను తనే నమ్మలేక పోతున్నట్టు చూస్తూ మహా ఆశ్చర్యంగా అడిగాడు సబ్బిరెడ్డి.

'నీకు అసలు బుద్ధి అనేది ఉందా? ఇతను రావటం ఒక్క క్షణం ఆలస్యం అయితే నీ బతుకు ఏమైపోయి ఉండేదో తెలుసా?' అతని మాటలు తనకు అసలు వినబడనట్లే మహా కోపంగా అడిగింది ఆమె.

'అది కాదు అత్తమ్మా, అసలు జరిగింది ఏమి టంటే-' ఏమని సమాధానం ఇవ్వాలో తెలియక ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి, ఇంకేదో చెప్పటానికి ప్రయత్నించాడు అతను.

'నోరు మూసుకో.. ముందు చేతులు జోడించి నమస్కారం పెట్టుకో.. ఇవాల్టి నుంచీ నువ్వు, నీ గార్డులు బతికే బతుకు ఇతని దయాధర్మ భిక్ష అని మర్చిపోకు. వద్దువద్దని ఎంత ఆపినా ఆగకుండా వచ్చాడు. అవతలివాళ్ళు బాధలో ఉంటే చూడటం చేతకాని పిచ్చివాడు..' శిలావిగ్రహం మాదిరి నిలబడి ఉన్న వెట్టి వైపు సాదరంగా చూస్తూ చెప్పింది పిచ్చమ్మి.

'చాలా థాంక్స్ అబ్బీ! నిజంగా నువ్వు రాకుండా ఉన్నట్టయితే మమ్మల్ని చంపి ఇక్కడే పాతిపెట్టేసి ఉండేవాళ్ళు. ఇదివరకు మమ్మల్ని చూడగానే నాకు' అంటూ ఆమెను కరెక్ట్ చేయబోయాడు.

ఎర్రబడి పోయాయి పిచ్చమ్మి కళ్ళు. పాము బుస మాదిరి బరువుగా ఊపిరి పీలుస్తూ, ఏదో అనటానికి నోరు తెరిచింది.

మాట బయటికి రాకముందే, 'వందనాలు నాగమ్మ తల్లీ! నీకు శతకోటి వందనాలు. మామూలు మనుష్యులం మేం. నీ శక్తి అంచనా వేయటం చేతకాక ఏమేమో మాట్లాడుతూ ఉంటాము. క్షమించు తల్లీ..' ఒక అడుగు ముందుకువేసి చేతులు జోడిస్తూ అన్నాడు వెట్టి.

చటుక్కున మారిపోయాయి ఆమె ముఖకవళి కలు. పవర్‌ఫుల్ కరెంటు బల్బు వెలిగినట్టు కాంతి మంతం అయింది మొఖం. 'భయపెట్టేశాను కదూ? సబ్బిరెడ్డికి చెమటలు పట్టేశాయి కదూ?' నవ్వుతూ అడిగింది.

'చెమటలు పట్టటం ఒక్కటే కాదు తల్లీ... ఇంకా చాలా జరిగి ఉంటాయి. నీకు మేనల్లుడి వరుస అని చెప్పావు కదా. మేనల్లుడి మీద కోపం చేయటం పద్ధతి కాదు గదా" మృదువుగా అన్నాడు అతను.

'అయితే నాకు వందనం చేయించు' అంది ఆమె.

'సార్. మీరు వేరే అనుకోకుండా ఆమె అడుగు తున్నట్టు చేయండి, త్వరగా' చిన్నకంఠంతో సబ్బి రెడ్డిని హెచ్చరించాడు అతను.

ఆర్యా చేయటానికి రెడీ అయ్యాడు సబ్బిరెడ్డి. ప్రశాంతంగా మారిన పిచ్చమ్మి మొఖం తిరిగి ఎర్ర బడబోతూ ఉండటం కనిపించేసరికి, వేరే దారిలేక 'వందనాలు అత్తమ్మా..' అన్నాడు.

'అత్తమ్మ కాదు.... నాగమ్మని! నాగమ్మ తల్లి నిరా!' హూంకరించింది పిచ్చమ్మి.

'వందనాలు నాగమ్మ తల్లీ..' అన్నాడు సబ్బిరెడ్డి.

కిలకిలా నవ్వింది పిచ్చమ్మి. 'ఏదో టైము బాగోక పోవటంతో ఇవాళ ఈ చవటలకు దొరికి పోయాడు గాని, మా సబ్బిరెడ్డి సామాన్యుడు కాదు. అవసరం అయితే ఎంతపెద్ద నాయకుడి నైనా సరే ఎదిరించి మాట్లాడగలడు. ఎంతమంది మీదికి వచ్చినా మడమ తిప్పకుండా తన్ని తగ లేయగలడు..' వెట్టి వైపు తిరుగుతూ చెప్పింది.

'ఎక్కడినించి వస్తున్నారు మీరు? తను ఏం మాట్లాడాలో తెలియలేదు కాబోలు, చిన్నగా వెట్టిని అడిగాడు సబ్బిరెడ్డి.

'బుంగిడి నించి బయలుదేరాం. దారి మధ్యలో అనుకోని అవాంతరం ఒకటి వచ్చేసరికి ఈ అడవి దారి పట్టాం' తడుముకోకుండా చెప్పాడు వెట్టి.

'అలా పట్టటమే మంచిది అయింది. నీకు సహాయం చేయటానికి వీలు కలిగింది' చవటలు అందరూ ఈపాటికి కర్నూలు వైపు పారిపోయి ఉంటారు. ఇప్పుడు ఏం చేయాలని నీ ఆలోచన?' సబ్బిరెడ్డిని అడిగింది పిచ్చమ్మి.

'ఈ చవటలు నరికి వేసిన దుంగలు ఇక్కడే ఉన్నాయ్. వీటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి' సాలోచనగా అన్నాడు సబ్బిరెడ్డి.

'అయితే ఆలస్యం దేనికి? మొదలు పెట్టేయ్...' అంటూ వెట్టివైపు తిరిగింది ఆమె. 'నాకు ఆకలి మండిపోతోంది. ఇందాకటి నుంచీ చూస్తున్నాను. ఒక్కసారి కూడా నువ్వు నన్ను అడగలేదు' కను బొమలు ముడివేస్తూ చిరుకోపంతో అడిగింది.

భుజాలు తడుముకున్నాడు వెట్టి. తనకు తెలియకుండానే తన చుట్టూ చూసి, నాలుక కరుచుకున్నాడు.

'ఎగస్త్రాలు ఎక్కువై పోయినయ్. ఏమిటి సంగతి?' అడిగింది ఆమె.

'తప్పిపోయింది తల్లీ. కూటి మూట కింద పడిపోయింది. మనం ఎలుగుల్ని చూసిన చోట పడి పోయి ఉంటుంది. పది నిమిషాలు ఓపిక పట్టు. ఇట్టాపోయి అట్టా వచ్చేస్తాను' అంటూ పల్లపు ప్రదేశంలో నుంచి పైకి పరిగెత్తాడు.

'అత్తమ్మా! ఎవరతను?' చిన్నగా అడిగాడు సబ్బి రెడ్డి.

'నా మనిషి! నేను వెంటబెట్టుకు వచ్చినవాడు. మహా గట్టి పిండం. నువ్వే చూశావుగా. ఉసిగొల్పి వది లితే ఎదురుగా ఎంతమంది ఉన్నా లెక్కచెయ్యడు' సగర్వంగా చెప్పింది ఆమె.

'అది కాదు అత్తమ్మ, అతని పేరు..... ఊరు..... ఏం చేస్తూ ఉంటాడో చెప్పగలవా?' పట్టినపట్టు వదలకుండా మళ్ళీ రెట్టించాడు అతను.

'నా మనిషి అని చెప్పాను కదా. నేనే వెంట బెట్టుకు వచ్చానని చెప్పుకుంటిని కదా. ఇంకా నీకు వేరే వివరాలు దేనికి?' నొసలు ముడివేస్తూ కోరగా అడిగింది పిచ్చమ్మి.

'నాకు చెప్పావు బాగానే ఉంది. నేను కూడా నీ మనిషినే కాబట్టి విని తల ఊపుతాను.. మరి బయటి వాళ్ళు విని ఊరుకుంటారా?' అడిగాడు అతను.

(ఇంకా వుంది)

ప్రైమ్ హాస్పిటల్స్
హైదరాబాద్

డా॥ జి. సతీష్ రెడ్డి
MS. M.Ch. (Ortho) (UK)
Orthopedics & Joint Replacement Specialist
ప్రైమ్ హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్. 98495 63360 / 040-4959 4959

రుమటాయిడ్ అర్థ్రైటిస్‌కు మెరుగైన చికిత్స అందుబాటులోకి ఆధునిక వైద్య ప్రక్రియలు

నేటి ఆధునిక జీవనం కీళ్లపైన మరింత ఒత్తిడి తీసుకువస్తోంది. కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. మన శరీరంలో ఎముకలు కలవడంతో ఏర్పడిన కీళ్లు శరీర భాగాల్లో కావాల్సిన కదలికలకు తోడ్పడతాయి. కీళ్ల నొప్పుల్లో అనేక రకాలు ఉన్నాయి. ప్రధానమైన కీళ్లనొప్పుల్లో రుమటాయిడ్ అర్థ్రైటిస్ ఒకటి. స్పష్టమైన కారణం తెలియకుండానే ప్రారంభమయ్యే అతి పెద్ద కీళ్ల నొప్పుల సమస్య ఇది. మొత్తం జనాభాలో ఒక శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమస్య మహిళల్లో, పిల్లల్లో కూడా వచ్చే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఉండిపోయే రుమటాయిడ్ అర్థ్రైటిస్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే మెరుగైన ఫలితాలు పొందగలుగుతారు. దీనిని పూర్తిగా నయం చేయలేరు కానీ అదుపులో ఉంచగలుగుతారు. గతంతో పోల్చితే మరింత సమర్థవంతంగా అదుపులో ఉంచగలిగే ఆధునిక వైద్య ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి.

రుమటాయిడ్ అర్థ్రైటిస్

శరీరంలో జీవక్రియలల్లో ఏర్పడే అసమతుల్యత కారణంగా ఈ సమస్య ఏర్పడుతుంది. ఈ కారణంగా కీళ్ల వద్ద వాపు ఏర్పడి అది కార్టిలేజ్‌కు, ఎముకకు వ్యాపిస్తుంది. ఇది 15-25 మధ్య వయస్సు వారిలో, మహిళల్లో ఎక్కువగా వస్తుంటుంది. అరుదుగా 5-10 మధ్య వయసు గల పిల్లల్లో కూడా రావచ్చు. సాధారణంగా రుమటాయిడ్ అర్థ్రైటిస్ వల్ల చేతి కీళ్లు ఎక్కువగా ప్రభావితమవుతాయి. తర్వాత మోకాళ్ళు, తుంటి, భుజాల కీళ్లు ప్రభావితమయ్యే అవకాశాలు ఉంటాయి. ఇది శరీరంలో చిన్న కీళ్లు... పెద్ద కీళ్లు అనే తేడా లేకుండా ప్రతి కీళ్లను ప్రభావితం చేస్తుంది. ఇది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి కాదు. ఇది ఎక్కువగా చేతివేళ్లలో వస్తుంది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స తీసుకోకపోతే శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదం ఉంటుంది.

ఎందుకు వస్తుంది...?

మన వ్యాధి నిరోధక వ్యవస్థ మనపైనే ప్రతికూలంగా పనిచేయడం వల్ల వచ్చే వ్యాధి ఇది. మన కీళ్లు ఎందుకో మన వ్యాధి నిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్)కు కొత్తగా అనిపిస్తాయి. దాంతో ఆ వ్యవస్థ మన కీళ్లపై పోరాటం మొదలుపెడుతుంది. దాంతో కీళ్ల మధ్యలో ఉండే కార్టిలేజ్ దెబ్బ తింటుంది. ఫలితంగా కీళ్ల వద్ద, కీళ్ల చుట్టూ నొప్పి, వాపు, మంట రావటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు

రుమటాయిస్ అర్థరెటిస్ ఏర్పడినవారిలో ఉదయం లేవగానే కీళ్లల్లో వాపు, నొప్పి రావడంతో పాటు బిగుసుపోయినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వాపు, నొప్పి ఉన్న భాగంలో వెచ్చగా ఉంటుంది. ఆకలి తగ్గిపోవడం, నీరసం, రక్తహీనత, కొన్ని సందర్భాలలో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉంటాయి.

వ్యాధి నిర్ధారణ

ఎక్స్-రే, రక్తపరీక్షలతో రుమటాయిడ్ అర్థ్రైటిస్‌ను నిర్ధారిస్తారు. అయితే కొన్ని సందర్భాలలో వ్యాధి ఉన్నప్పటికీ రుమటాయిడ్ ఫ్యాక్టర్ పరీక్షలో నెగిటీవ్ రావచ్చు. అందుకే వ్యాధిని కచ్చితంగా నిర్ధారించడానికి రోగిని వైద్యులు పరిక్షిస్తారు.

వ్యాధి నిర్ధారణలో ముఖ్యమైన అంశాలు

- ఉదయాన్నే గంటపాటు కీళ్లు బిగుసుకుపోయినట్లుగా ఉండడం
- మూడు కీళ్ల కంటే ఎక్కువగా నొప్పులు ఉండడం
- చేతుల కీళ్లు నొప్పిగా ఉండడం
- కుడి, ఎడమ భాగాలలోని కీళ్లు నొప్పులు ఉండడం
- కీళ్ల భాగంలో చర్మం కింద కణుతులు (రుమటాయిడ్ నాడ్యూల్స్) రావడం
- రుమటాయిస్ ఫ్యాక్టర్ పాజిటివ్
- ఎక్స్-రేలో ఎముకలలో మార్పులు కనిపించడం

పై వాటిలో ఏ నాలుగు లక్షణాలైనా ఆరువారాలపాటు కొనసాగితే రుమటాయిడ్ అర్థ్రైటిస్ ఉన్నట్లుగా వైద్యులు నిర్ధారిస్తారు.

వ్యాధిని ఇలా ఎదుర్కోనవచ్చు

రుమటాయిడ్ అర్థ్రైటిస్‌ను పూర్తిగా నయం చేయడం కంటే వ్యాధిని అదుపులో ఉంచడమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రక్రియ. అందుకే చికిత్సలో భాగంగా రోగికి వ్యాధి పట్ల అవగాహన కల్పించి, వ్యాయామాలు సూచించి, మందులు ఇస్తారు. కనీసం ఒక సంవత్సరం పాటు క్రమం తప్పకుండా వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ మందులు వాడితే కీళ్ళు దెబ్బతినే అవకాశాలు తగ్గించగలుగుతారు. ప్రస్తుతం ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా వ్యాధిని సమర్థవంతంగా అదుపు చేయగలిగే అత్యాధునిక మందులు అందుబాటులోకి వచ్చాయి. నొప్పుల తీవ్రత ఎక్కువై నడవలేని పరిస్థితి, కదలలేని పరిస్థితి తలెత్తితే శస్త్ర

సురభి

ఐ లవ్ యూ పార్క్!

సినిమా పోస్టర్లు అంటించాలంటే ఎక్కడ గోడ ఖాళీగా ఉందా? అని చూస్తుంటారు. ఉత్పత్తుల ప్రచారానికి భారీ హోర్డింగులతో పాటు గోడలూ ఉపయోగించాల్సిందే! మరి ఇన్ని రకాలుగా పబ్లిసిటీ కోసం ఉపయోగపడుతున్న ఒక గోడను ఇద్దరు కలిసి ప్రేమమయంగా మార్చేశారు. అదెలాగో చూద్దామా!

పారిస్‌లోని మౌంట్‌మార్టర్ ప్రాంతంలో ఉంది అబ్బెసెస్ పార్క్. అది ప్రేమికులకు మాత్రమే! ఎన్నో ప్రేమజంటల ఊసులకు నిలయం. ఈ లవర్స్ పార్క్‌ను మరింత కళాత్మకంగా తీర్చిదిద్దాలనుకున్నారు కళాకారులు ఫ్రెడరిక్ బారొన్, క్లెయిర్ కిటో. పార్క్‌ను ఆకర్షణీయంగా మార్చే ప్రణాళిక రూపొందించారు. ప్రపంచ భాషల్లో 'ఐ లవ్ యూ' భావం వచ్చే పదాలను పార్కులో గోడపై రాయాలనుకున్నారు. దౌత్య కార్యాలయాధికారులు, స్నేహితులను సంప్రదించి 'ఐ లవ్ యూ' అర్థం వచ్చే పదాలు సేకరించారు.

ఆ తర్వాత పార్కు గోడపై నీలిరంగు బండలు అమర్చి దానిపై మొత్తం 311 భాషల్లో వెయ్యి ప్రేమ వ్యక్తీకరణ పదాలను ఎప్పటికీ చెక్కు చెదరకుండా అందంగా రాశారు. దీంతో ఆ పార్కుకు మరింత ఆకర్షణ పెరిగింది. ప్రేమికులు ఈ పార్కుకు వచ్చి ప్రేమ గోడ సాక్షిగా ప్రమాణాలు కూడా చేసుకుంటున్నారు.

సంగీతం పలికించే శిలలు

మధురమైన గానానికి శిలలు కూడా కరుగుతాయంటారు. నిజంగా సంగీతానికి అలాంటి శక్తి ఉందో లేదోగానీ అజర్‌బైజాన్‌లోని ఒక శిల మాత్రం వీనుల విందుగా సంగీతం వినిపిస్తోంది. ఆశ్చర్యంగా ఉంది కదూ!

అజర్‌బైజాన్ గొబిస్థాన్ నేషనల్ పార్క్‌లో మనకు ఈ సంగీతశిల కనిపిస్తుంది. అన్ని పార్కుల్లోలానే ఇక్కడా చెట్లు, రాళ్ళు, పొదలు ఆకట్టుకునే కళారూపాలు ఉన్నాయి. వాటిల్లో 'గవల్ దాష్'గా పిలిచే ఏకశిల మనకు ఈ సంగీతం వినిపిస్తుంది. నేలపై పడుకున్న భంగిమలో ఉండే ఈ సంగీత శిలను చిన్న చిన్న రాళ్ళు తీసుకొని కొడితే మధురమైన సంగీతం వినిపిస్తుంది. శిలపై ఒక్కొక్కచోట ఒక్కొక్క విధంగా సంగీత స్వరాలు పలుకుతాయి. ఇదొక్కటే కాదు, ఇంకా పార్కులో ఉన్న చాలా శిలలు ఇలా సంగీతం వినిపిస్తున్నాయట! కానీ గవల్ దాష్ అంత మంచి సంగీతాన్ని మిగిలిన శిలలు అందించవట. దీంతో ఈ అద్భుతమైన సంగీత శిలను చూసేందుకు పర్యాటకులతో పాటు ప్రముఖ సంగీత దర్శకులు, కళాకారులు ఆసక్తి చూపిస్తున్నారు. స్థానిక వాతావరణమే ఈ శిలలు సంగీతం పలికించడానికి కారణమని పరిశోధకులు అంటున్నారు.

ఇలాంటి మరికొన్ని శిలలు అమెరికాలోని పెన్సిల్వేనియా, మొంటానా, ఆస్ట్రేలియాలోని బెల్ రాక్ రేంజ్‌లో, యూకేలోని మ్యూజికల్ స్టోన్స్ ఆఫ్ స్కిడ్డాలో కూడా ఉన్నాయి.

మీ కుక్కకు బోర్ కొడుతోందా?

మనకు బోర్ కొడితే సినిమాకో, పార్కుకో వెళ్ళి కాలక్షేపం చేస్తాం. మరి పెంపుడు జంతువులకు బోర్ కొడితే? జంతువులకు కూడా బోర్ కొడుతుందా? అనుకుంటున్నారేమో! వాటికి కూడా మనలాగే అన్ని రకాల భావాలూ ఉంటాయంటున్నాడు బ్రిటిష్ డిజైనర్ డొమినిక్ విల్‌కాక్స్. అంతేకాదు వాటికి బోర్ తొలగించేందుకు ఓ ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటుచేశాడు!

శునకాలను అలరించడం కోసమే ప్రత్యేకంగా లండన్‌లో ఒక ఎగ్జిబిషన్ ప్రారంభించాడు విల్‌కాక్స్. ఇక్కడకు వచ్చిన శునకాలు బంతులతో ఆడుకోవడానికి, డ్యాన్స్ చేయడానికి అన్ని ఏర్పాట్లు ఉన్నాయి. టీవీలు, ఓపెన్‌కార్లు కూడా ఉన్నాయండోయ్!

శునకాల కోసం ఈ విధంగా ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ప్రపంచంలో పెంపుడు కుక్కలను పెంచుకునే అనేకమందిని ఆకర్షిస్తోందట. అంతే కాదు ఇక్కడికి వచ్చిన కుక్కలు కూడా మస్త్ ఎంజాయ్ చేస్తున్నాయట. శునకాలకు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్న విల్‌కాక్ ఆలోచనను అందరూ అభినందిస్తున్నారు.

పాలరాతి పుస్తకాలయం

రాజులు తాము చేసిన ఘనకార్యాలను శాసనాలుగా వేయించేవారు. శిలాశాసనాలు, లోహశాసనాలు, స్తంభ శాసనాలు... ఇలా ఇవన్నీ రకరకాల రూపాల్లో ఉంటాయి. వారిలాగానే మిన్‌డాన్‌మిన్ రాజు కూడా అదే తరహాలో రాతిశాసనాలు చెక్కించాడు.

1857 నాటి బర్మా పాలకుడు మిన్‌డాన్‌మిన్. బుద్ధుని బోధనలకు శాశ్వతత్వం చేకూర్చాలనుకున్నాడాయన. పాలరాతి దిమ్మెలపై బుద్ధుని బోధనలను చెక్కించి భద్రపరిచాడు. ఇలా 729 పాలరాతి దిమ్మెలపై ఈ బోధనలు చెక్కారు. ఈ 729 రాళ్ళపై ఉన్న వివరాలన్నింటినీ, మరో

పాలరాతి దిమ్మెపై చెక్కించాడు. అలా మొత్తం 730 రాతి పుస్తకాలు తయారయ్యాయి. ఒక్కొక్క రాతిమీద 80 నుండి 100 పంక్తుల చొప్పున రాతికి ఇరువైపులా బర్మా లిపితో చెక్కారు. పంక్తులను బంగారు రేకుతో నింపాడు.

ఒక్కొక్క పాలరాతి దిమ్మెకు మూడు వరుసల్లో ఒక గుడి కట్టించి, అందులో వాటిని ఉంచాడు. వీటికి దక్షిణ దిశలో ఒక గుడి కట్టి అందులో ఈ గుడి సమాచారాన్ని చెక్కిన పాలరాతి దిమ్మెను ఉంచారు. ఒక్కొక్క గుడిమీద బంగారు, వెండి, వజ్రాలు, వైఢూర్యాలు ఉంచారు. 2013లో యునెస్కోవారు ఈ ఆలయాన్నీ, ఆలయంలో ఉన్న పాలరాతి దిమ్మెలలోని బోధనలను ప్రపంచంలోనే అతిపెద్ద పుస్తకంగా గుర్తించారు.

-నర్మద వాసిరెడ్డి

హీరోయిన్‌కి కావాల్సిన
అందం ఉంది
ఆకర్షణ ఉంది
హావభావ ప్రకటన ఉంది
అయితే ఇవేవీ అక్కర్లేదట ఆ దర్శకుడికి
మరేం కావాలంటే?
నువ్వే అన్నాడతను అదోలా చూస్తూ
ఆ చూపు తట్టుకోలేకపోయిందామె
కన్నీరు మున్నీరైంది
ఆ కన్నీటికి అక్షరరూపమే

ప్రభాకర్ జైని

సినీవాలి

త్వరలో ప్రారంభం

• ఈ సీరియల్ చదివి
వారం వారం
ఫ్యాన్సీచీర గెలుచుకోండి!

సంధ్యా సమయం.

చినుకు చినుకుగా ప్రారంభమైన వాన ముదురుపాకాన పడుతోంది. సూదిబెజ్జమంత చినుకు ఉండే కొద్దీ ఏనుగుతొండం చిమ్మిన ధారకట్టి కుండపోతగా మారింది.

అకాల వర్షం! అసందర్భ వాతావరణం దబ్బున చీకటి దుప్పటి కప్పింది.

ఇంటి ముందు ఆటోలోంచి నీళ్లోడుతున్న పరదాలు తప్పించుకుని సూట్‌కేసుతో దిగింది మందార. వరండాలోకి చేరేటప్పటికి తడిసిపోయింది. ఆశ్చర్యపడటం గోపాల్ వంతైంది.

'ఇంత వర్షంలో ఎలా వచ్చావు' గొంతు పెగల్చుకుని మరదలితో అన్నాడు. 'ఇదిగో ఇలా' అంది నిలువెల్లా తడిసిన ఒళ్లు చూపించి. షెడ్డుకింద బట్టలు ఒడితిప్పి నీళ్ళు పిండుకుంది.

అతను చొరవగా సూట్‌కేసు తీసుకుని లోపలికి నడిచాడు.

'సావంత్ ఎక్కడ?' అన్నాడు.

'అతనికి నీళ్లువదిలి వచ్చేశా' అంది. 'మళ్లీ గొడవ పెట్టుకుంది కాబోలు'.

'కొంచెం అర్థమయ్యేలా చెబితే బావుంటుంది".

"చెబుతాగానీ' బావా, నన్ను లోపలికి రానిస్తావా? కాస్త ఊపిరి పీల్చుకోనిస్తావా? అక్కని పిలు. నాకు పొడిటవల్, వేడి కాఫీ అయినా ఇస్తుంది" అంది.

గోపాల్ ఆమెకు దారి ఇచ్చి, మీ అక్క ఇంకా ఆఫీసు నుంచి రాలేదు అన్నాడు.

బెడ్‌రూంలోకి దూరి టర్కీ టవల్‌తో తల తుడుచుకుందామె.

బాత్‌రూంలోకెళ్ళి బట్టలు మార్చుకుంది. తడిసిన బట్టలు ఆరబెట్టుకుంది. వెనకే పొగలు కక్కే కాఫీ కప్పుతో గోపాల్ నిలబడ్డాడు.



చినుకు చినుకు మధ్యా

లేటవర్తి నాగేశ్వరి



"థాంక్స్ బావా" అంది.

"మళ్లీ ఏమైంది, ఏదైనా గొడవ జరిగిందా?"

"వారంనుంచి ఎడమొహం పెడమొహంగా ఉంటున్నాం. ఇవాళ నా అనుమానం నిజమైంది" అంది.

"అబద్ధం. మోడల్ ఫోటోగ్రాఫర్ అవడంవల్ల వృత్తిరీత్యా కొందరు ఆడవాళ్ళతో క్లోజ్‌గా ఉండాల్సి వస్తుంది తప్ప అతను అలాంటి వాడుకాదు. ఊరకే అనుమానిస్తూ ఉంటావు. నీ నైజంలో మార్పురావాలి".

"నిన్నూ అనుమానించకూడదు బావా. కానీ నువ్వూ అలాంటివాడవే, ఆ మాట కొస్తే మగాడివి కదూ".

"నేనా? ఉరుమురిమి మంగలం మీద పడిందని, నేనేం చేశాను?"

"ఇంతకుముందు తడిగుడ్డల్లో నన్ను ఆబగా చూడలేదు! అక్కలేదని నువ్వు అడ్వాంటేజ్ తీసుకోనా వద్దా అని ఎదురుచూడ్డం లేదూ?" అనేసింది.

గోపాల్ గతుక్కుమన్నాడు. 'ఛీ, ఏం మనిషి? గొప్ప అను మానిస్ట్‌లా ఉంది' అనుకున్నాడు.

ఆడవాళ్లు మగవాళ్లు అంటూ వేరు వేరుగా గిరిగీసుకోవడం ఇదేం సంస్కారం. అనుమానించడం ఏం న్యాయం. ఇంకా ఏ కాలంలో ఉందీమె.

అనుమానించిందని ఒకసారి మందార వైపు తేరిపార చూశాడు. నిజంగా అందగత్తే. బొండుమల్లెలాంటి యువతి. కళ్ళు మోదుగపువ్వుల్లా ఉన్నాయి. ఎర్రటి కోపంతో తడి తుడుచుకున్న ఒళ్లు వాయిల్ చీరలో వింత అందాలు సంతరించుకుంది. తడిఆరిన కురులు ఆఖరి నీటిబొట్టు రాల్చాయి.

"నాకే ఎసరు పెట్టావా మందారా" అన్నాడు.

"చావుకి పెడితేగానీ లంఖణానికి దిగిరావని, నిన్ను బ్లేమ్ చేస్తే గాని తోడల్లుణ్ణి వెనకేసుకురావడం మానవు" అంది.

"ఇది మరీ విడ్డూరంగా ఉంది మందారా. నాకు

మనశ్శాంతిలేకుండా, సావంత్‌కి సుఖం లేకుండా చేసి చేతులారా నువ్వు అశాంతిపాలవుతున్నావు. ఇది పద్ధతికాదు. మైండ్‌సెట్ మార్చుకో".

"బావా. ఒక పక్కమీద ఇద్దర్నీ చూసినా అనుమానించ వద్దంటే నా వల్లకాదు. ఇక సావంత్‌కి నాకూ కుదర్దు. అక్కా నువ్వూ మా ఇద్దరికీ మీటింగ్ పెట్టి నా ఒక్కదానికి కౌన్సెలింగ్ చేశారు, అక్కడికి నాదే తప్పు అయినట్టు".

గోపాల్ ఆలోచనలో పడ్డాడు. పావని వచ్చాక పూర్తి వివరాలు సేకరించవచ్చు. ఈలోగా ఏం మాట్లాడినా గయ్యిమంటుంది.

బైట చీకట్లు చిక్కబడుతున్నాయి. వాన కురుస్తూనే ఉంది.

సావంత్‌కి రింగ్ చేసి 'హలో' అన్నాడు.

'హాయ్ బ్రదర్, నేనే నీకు ఫోన్ చెయ్యాలనుకుంటున్నా. మహాసాధ్వి మందార అక్కడికి వచ్చిందా?' అడిగాడు సావంత్.

"ఊ, టైం వేస్ట్ చెయ్యక ఏం జరిగిందో చెప్పు. వర్షంలో కూడా కొంపలు అంటుకునేలా ఉన్నాయి" అన్నాడు గోపాల్.

"ఏముంది. మామూలే. అమ్మాయిలతో కాఫీ తాగినా తంటానే, కలిసి కార్లో తిరిగినా తంటానే. ఆడవాళ్ళ చేతికి నా చేయి తగిలితే ప్రమాదం. ఇలాంటిది డాక్టర్‌ని కట్టుకుంటే కన్సల్టేషన్ రూంలో కూర్చుంటుందేమో. నీకు తెలియనిదేముంది. నా ప్రొఫెషన్ అమ్మాయిలతో ముడిపడి ఉంది".

"నాట్ గిల్టీ అని నువ్వు ఎంత మొత్తుకున్నా అనుమానం వచ్చేలా ప్రవర్తిస్తే నీదే తప్పు. మీ ఇద్దరికీ రాజీ చెయ్యాలి. ఈసారి ఎవరో అమ్మాయితో సన్నిహితంగా కనిపించావు అంటోంది'.

"బ్రదర్. అనుమానం అంటున్నావు కాబట్టి చిన్న మాట. ఇంట్లో వదిన ఉందా?"

"లేదు, తను ఇంకా ఆఫీసునుంచి రాలేదు".

మీ "ఇంట్లో నా భార్య మందారా నువ్వు ఇద్దరే ఉన్నారు. ఈజిట్?"

గోపాల్‌కి ఎవరో కుదిపినట్టైంది. 'ఇదేం ధోరణి!'

"సావంత్... ఏమంటున్నావ్".

"ఒక పక్కవర్షం... ఒకే కప్పుకింద వయసులో ఉన్న వరసైన... అఫ్‌కోర్స్ విడివిడిగా పెళ్ళైనా ఇద్దరు ఇండివిడ్యువల్స్ మీరిద్దరు. పని కట్టుకుని అనుమానించే వాళ్ళకి మీరిద్దరూ సెంటరాఫ్ అట్రాక్షన్! అవునా? కాదా?

"చివరికి ఏమంటావు?"

అవతల పడీపడీ నవ్విన శబ్దం.

"నీకంత కెపాసిటీలేదని తెలుసు బ్రదర్. పైగా జంటిల్మన్‌వి. నేను కూడా అంతే. నాకా 'మానియా' లేదు. ఎందుకో మీ మరదలు నన్ను ఛేజ్ చేస్తోంది. ఓ అమ్మాయితో నేను కలిసిఉన్న సీన్లకోసం వెతుకుతోంది. జస్ట్‌ఫర్ జోక్. మీ ఇద్దర్నీ నేను అనుమానిస్తున్నానని ఆమెకు చెప్పి చూడు. అప్పుడప్పుడు అనిపిస్తుంది. ఆమె అనుమానం నిజం చెయ్యాలని, ఎవరితోనైనా సెట్టైపోవాలని" తెగ వాగుతున్నాడు.

"సావంత్, తొందరపడకు. మీ వదినవచ్చాక మరోసారి బ్రెయిన్‌వాష్ చేస్తా. అసలు ఏం జరిగిందో వివరంగా చెప్పు".

"ఈ ఉదయం నేను బిజీవర్క్‌లో ఉండగా స్టూడియోలోకి రాష్‌గా తలుపులు తోసుకుంటూ వచ్చింది మందార. బోయ్ ఆపినా ఆగకుండా ఆర్క్ లైట్లమధ్య దివాన్ బోల్‌స్టర్స్‌ని ఆనుకుని బికినీలో ఒక అందమైన యువతి ఫోటో సెషన్‌లో ఉంది. నా చేతిలో కెమెరా ఉంది.

మందార సరాసరివెళ్ళి ఆమె భుజాలు కుదిపేసి "నీకు సిగ్గులేదా?" అంది. ఆమె బిత్తరపోయి. నాతో "హూ ఈజ్ దిస్" అంది. నేను కోపం దిగమింగుకుని నవ్వు కొనితెచ్చుకుని "నా సెకండ్ వైఫ్" అన్నాను.

మందార మొహం జేవురించింది. నన్ను ఆమెను విడివిడిగా కలివిడిగా బండబూతులు తిట్టింది. "నన్ను రెండో పెళ్ళాం అంటావా? నీ అంతు చూస్తా, అని విసవిసా నడిచి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోతే నా పని తేలికవుతుందనుకుంటే "అదేవిటి రెండో పెళ్ళాం కాదంటుంది. ఆమె ఎవరైనట్టు" మోడల్ అంది. నేను నవ్వి "ఆమె నా భార్య, కెమెరా నా ఫస్ట్ వైఫ్" అన్నా. ఆమె నవ్వింది.

"మీ వైఫ్ చాలా బ్యూటిపుల్. అనవసరంగా సెకండ్ వైఫ్ అని బాధపెట్టారు' అంది. మందార వల్ల ఆమె మూడ్ ఔటై వర్క్ బంద్దైంది" అన్నాడు.

"ఇదా జరిగింది?"

"ఇంతే బ్రదర్ వృత్తిరీత్యా నేను ఫోటోగ్రాఫర్‌ని. బ్రహ్మ తరువాత సృష్టికర్తలా ఫీలవుతాను. మీరు గ్లిట్టరింగ్ లైట్స్‌లో చూసే శిరోజాలు, కళ్ళు, పెదవులు, వక్షోజాలు తొడలు నా దృష్టిలో వస్తువులు. ఒక వస్తువుని లైమ్‌లైట్‌లోకితెచ్చి

భర్తమీద అనుమానం వచ్చిందామెకు. నేరుగా తలుపుతోసుకుని అతని ఆఫీసుగదిలోకెళ్ళింది. లోపల ఓ యువతి బికినీలో అసహ్యంగా కనిపించిందామెకు. నిర్ఘాంతపోయి నీకు సిగ్గులేదా? అంటూ ఆమెనీ, భర్తనీ బండబూతులు తిట్టి తెగతెంపులు చేసుకుని వెళ్ళిపోయింది. బికినీ యువతి అడిగిందతన్ని ఎవరామె? అని. నా రెండో భార్య...! చెప్పాడతను. కిసుక్కున నవ్విందామె. ఇంతకీ ఆమె నిజంగా అతనికి రెండోభార్యేనా? అసలు వాళ్ళాగదిలో ఏం చేస్తున్నారు?

అద్భుతంగా చూపించి మార్కెట్ చెయ్యాలని చూస్తుంటా. స్త్రీ శరీరంలో అశ్లీలత చూడలేను. చూపించి మార్కెట్ చెయ్యాలని చూస్తుంటా. స్త్రీ శరీరంలో అశ్లీలత చూడలేను. చూస్తే మంచి ఫోటోగ్రాఫర్‌ని కాలేను".

"సావంత్, నీ కెమెరా హృదయం వెనుక ఇంత తపన ఉందా?" అతనింకా "ఒక్కో యాంగిల్‌లో అవసరానికి ఒళ్ళు తిప్పుతాం. కురులు నిమురుతాం. కాళ్ళు పట్టుకుంటాం. వేళ్ళు సరిచేస్తాం. మోడల్స్‌తో పసి పిల్లల్లా కలిసిపోతాం. ఆడతాం, పాడతాం కలిసి కాఫీలు తాగుతాం. రెస్ట్‌లెస్ వర్క్‌తో రిలీఫ్ కోసం ఇంటికొచ్చిన నాకు, మందార రూపంతో చుక్కెదురైతే... ఏంటి నా పరిస్థితి!"

"కూల్‌డౌన్ సావంత్, మందారతో నేను మాట్లాడతాను".

"వద్దు. మా కాపురానికి సిఫార్సులొద్దు. ఆమెతో చెప్పు బ్రదర్. నాకు ఆడవాళ్ళతోనే పని. ఆడవాళ్ళే నా జీవితం కాదు. ఒకే ఒక ఆడది. నాలో సగభాగమనీ, ఆమె మందారేననీ నొక్కిచెప్పి నమ్మించే దుస్థితి నాకు వద్దు".

"ఓకే.. సావంత్. నీ హృదయఘోష నాకర్థమైంది. మీ వదిన వచ్చాక యాక్షన్‌లోకి దిగుతాం. రిలాక్స్" అతన్ని జో కొట్టాడు.

వాన ఉధృతానికి గాలి తోడయింది. ఈదురు గాలి పెనుగాలై తుపానుగా మారడానికి సిద్ధమవుతోంది.

బైట స్కూటీ హారన్ మోగుతుంటే - పరుగున వెళ్ళి తలుపులు తీశాడు.

ట్రాన్స్‌కో పవర్ ఆఫ్ అయింది. ఇన్వర్టర్ పవర్ ఆనైంది. తలనుండి పాదాల వరకూ నీరు ధార కారిపోతూ ఎదురుగా పావని, స్కూటీని కాంపౌండ్ వాల్‌కిచేర్చి లోపలికి వచ్చింది.

బెడ్‌రూం తలుపులు లోపలవేసి ఉండడం చూసి " ఎవరు లోపల?" అంది.

"మీ చెల్లెలు, మళ్ళీ అతగాడితో గొడవపడి వచ్చేసింది" అన్నాడు.

"ఈవిడ అనుమానాలకి అంతూ పంతూ లేదా! ఏం చేద్దాం!" అంది విసుగ్గా పావని.

"ముందు బట్టలు మార్చుకురా. ఆలోచిద్దాం" అన్నాడు. రెండో బెడ్‌రూంలోకి వెళ్ళింది పావని. అక్కాచెల్లెళ్ళిద్దరూ గదుల్లోంచి బైటకి వచ్చేలోగా



హెపటైటిస్ తగ్గదని ఎవరన్నారు?

హెపటైటిస్ వైరస్ సోకితే ఇక జీవితం ముగిసినట్లే. ఈ భయం చాలా మందిలో ఉంది. నిజానికి హోమియో వైద్యంతో హెపటైటిస్ వైరస్‌ను కట్టడి చేయవచ్చు. కాలేయంపై ప్రభావం చూపే వైరస్‌లలో ముఖ్యమైనవి హెపటైటిస్-బి, హెపటైటిస్-సి.. హెపటైటిస్ బి వైరస్ సోకగానే బయటకు ఎటువంటి లక్షణాలు కనిపించవు. కొంత కాలం పాటు వారు ఆ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. తరువాత మెల్లమెల్లగా కాలేయాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రాణాంతంగా మారుతుంది. లివర్ క్యాన్సర్, సిర్రోసిస్, వైరల్ హెపటైటిస్ వ్యాధులు రావడానికి కారణమవుతుంది. రోగనిరోధక వ్యవస్థ తగ్గడం వలన కాలేయ విధులకు ఆటంకం ఏర్పడుతుంది. దీనివల్ల కాలేయంలో వాపు వచ్చి పలురకాల సమస్యలు తలెత్తుతాయి.

లక్షణాలు

హెపటైటిస్ వైరస్ శరీరంలోకి ప్రవేశించిన వెంటనే లక్షణాలు బయటపడవు. రోగలక్షణాలు కనిపించడానికి చాలా ఏళ్లు పడుతుంది. కొంతమందిలో మాత్రం వైరస్ సోకిన కొద్దిరోజులకే కామెర్లు వస్తాయి. దీనిని ఎక్యూట్ స్టేజ్‌గా చెప్పవచ్చు. ఈ దశలో వ్యాధి దానంతట అదే తగ్గిపోతుంది. కొంతమందిలో ఈ వైరస్ తొలగిపోకుండా, శాశ్వతంగా శరీరంలో ఉంటూ బలం పెంచుకుంటూ పోతుంది. దీనిని క్రానిక్ స్టేజ్ అంటారు. ది. కాళ్లవాపు, పొట్ట ఉబ్బరం, వాంతులు, ఆకలి తగ్గిపోవడం, వాంతులు, మూత్రం పచ్చగా రావడం, కళ్లు పసుపుపచ్చగా మారడం, జ్వరం, ఒళ్లు నొప్పులు అధికంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

హోమియో చికిత్స

రోగి శారీరక మానసిక లక్షణాలను పరిశీలించి చికిత్స అందించడం ద్వారా మంచి ఫలితం ఉంటుంది.

కిడ్నీలో రాళ్లకు సర్జరీ ఎందుకు?

కిడ్నీలో రాళ్లంటే సర్జరీ కోసం పరుగెత్తుతారు. వేలకు వేలు డబ్బులు పెట్టి ఆపరేషన్ చేయించుకుంటారు. నిజానికి ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లను తొలగించుకోవచ్చు. హోమియో చికిత్స తీసుకుంటే మళ్లీ రాళ్లు ఏర్పడే అవకాశం కూడా ఉండదు.

లక్షణాలు

కిడ్నీలో ఏర్పడిన రాయి ఒక్కోసారి మూత్రనాళంలో అడ్డుపడుతుంది. ఫలితంగా కిడ్నీలో వాపు వస్తుంది. తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మూత్రంలో రక్తం కూడా రావచ్చు. మూత్రవిసర్జన సమయంలో తీవ్రమైన నొప్పి వస్తుంటుంది. నొప్పి వెనక నుంచి ముందుకు విస్తరిస్తూ ఉంటుంది. పొట్టలో నొప్పి వస్తుంటుంది. కిడ్నీలో రాళ్లు ఉన్నప్పుడు నడుము నొప్పి ఒక్కటే ఉంటుందని అనుకుంటారు కానీ నొప్పి ముందుకు కూడా విస్తరిస్తుంది. కొన్నిసార్లు మూత్రనాళంలో రాయి అడ్డుపడినప్పుడు మూత్రంగా సాఫీగా రాకుండా ఆగుతూ వస్తుంటుంది.

హోమియో వైద్యం

శరీరతత్వం మూలంగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్నిసార్లు రాళ్లు ఏర్పడతాయి. అలాంటప్పుడు ఆపరేషన్ కోసం పరిగెత్తకుండా హోమియో చికిత్స తీసుకోవడం ద్వారా రాళ్లు సులభంగా తొలగిపోయేలా చూసుకోవచ్చు. మూత్రనాళంలో రాయి అడ్డుపడినట్లయితే హోమియో మందులు మూత్రనాళం వ్యాకోచం చెందేలా చేసి రాయి పడిపోయేలా చేస్తాయి. అంతేకాకుండా హోమియో మందులు శరీరతత్వాన్ని మార్చుతాయి. ఫలితంగా రాళ్లు తయారయ్యే అవకాశం తగ్గిపోతుంది. కిడ్నీలో రాయి అనగానే గాభరా పడిపోకుండా అనుభవజ్ఞులైన హోమియోపై వైద్యున్ని సంప్రదిస్తే సమస్య ఇట్టే తొలగిపోతుంది.

Dr. K Ravikirane
M.D.,M.sc(psych), P.G(virology)LONDON
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం,తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

హెచ్ఐవి , హెర్పిస్‌లతో భయమెందుకు?

హెచ్ఐవి అంటే చికిత్స లేని వ్యాధి అనుకుంటారు. కానీ హోమియో మందులు వాడితే హెచ్ఐవి ఉన్నా హాయిగా బతికేయవచ్చు. ఈ వ్యాధి పేరు చెబితేనే ప్రతీ ఒక్కరూ భయపడిపోతారు. నిజానికి హోమియోలో హెచ్ఐవి వైరస్‌ను కట్టడి చేసే మందులు ఉన్నాయి. హెచ్ఐవి ఎక్కువ విస్తరిస్తుండటానికి కారణం దీని లక్షణాలు కొన్ని ఏళ్ల తరువాత బయటపడటమే. అప్పటి వరకు వారికి హెచ్ఐవి ఉన్న విషయం కూడా తెలియదు. రోగనిరోధక శక్తి తగ్గినపుడు వ్యాధి లక్షణాలు బయటపడతాయి. విరేచనాలు కావడం, బరువు తగ్గడం, అవకాశవాద వ్యాధులు విజృంభించడం, చిన్న చిన్న వాతావరణ మార్పులను తట్టుకోలేకపోవడం, త్వరగా వ్యాధులు వస్తుండటం జరుగుతుంది.

హెర్పిస్ సింప్లెక్స్

పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు.

హోమియో చికిత్స : హోమియో మందులతో రోగనిరోధక శక్తి బలపడుతుంది. తద్వారా హెచ్ఐవి రోగుల్లో అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి. వైరల్‌లోడ్ బాగా తగ్గిపోతుంది. ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి ఆస్కారం లభిస్తుంది. హెర్పిస్ సింప్లెక్స్ వంటి లైంగిక వ్యాధుల నివారణకు కూడా హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది. హోమియో చికిత్స మూలకారణాన్ని తొలగిస్తుంది. సాధారణంగా హెర్పిస్ తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తుంది. అయితే హోమియో చికిత్స అనంతరం వ్యాధి మళ్లీ తిరగబెట్టడం ఉండదు.

నొప్పులుంటే జీవితం నరకమేగా!

మానవుని శరీరంలో సుమారు ఆరువందల యాభై కండరాలు ఉంటాయి. ఇవి శరీర బరువులో సగభాగం ఉంటాయి. కండరాలు కట్టలుగా కట్టబడిన కొన్ని పీచునారలు(ఫైబర్)కలిగి ఉంటాయి. వీటివలన కండరాలకు కుదించుకుపోవడం, మళ్లీ తరువాత తమ పూర్వస్థితికి వచ్చే సామర్థ్యం ఉంటుంది. కండరాలు ఎముకలకు టెండాన్స్‌లో కలపబడతాయి. కండరాలు శ్రమించినపుడు లాక్టిక్ యాసిడ్ అనే రసాయనాన్ని విడుదల చేస్తాయి. ఈ రసాయనం వలన కండరాలు తొందరగా అలసటకు లోనవుతాయి. కండరాల నొప్పి సాధారణమైన సమస్య. ఇది ఒకటి లేక చాలా కండరాల వలన రావచ్చు. ఈ నొప్పి లిగమెంట్స్, టెండాన్స్, ఎముకలు లేదా శరీరఅవయవాల వలన కూడా రావచ్చు.

కారణాలు

గాయాలు, కండరాలుపై ఎక్కువ ఒత్తిడి పడటం, వ్యాయామం, శారీరక శ్రమ అధికంగా ఉండటం, శరీరంలో పొటాషియం, కాల్షియం మోతాదు తగ్గడం, ఏసీఈ ఇన్‌హిబిటర్స్, బి.పి కి వాడే మందులు, కొకైన్, స్టాటిన్స్ అంటే శరీరంలో కొవ్వుని తగ్గించే మందులు వాడటం వలన రావచ్చు. ఇన్‌ఫ్లూయెంజా, మలేరియా, కండరాలపై గడ్డలు, పోలియో వంటి ఇన్‌ఫెక్షన్ల వల్ల రావచ్చు. ఫైబ్రోమయాల్జియా, డెర్మటోమైటోసిస్ వంటి వ్యాధుల వల్ల వచ్చే అవకాశం ఉంది.

హోమియో వైద్యం

నొప్పి నివారణ మాత్రలు వేసుకోవడం వల్ల తాత్కాలిక ఉపశమనం ఉంటుందే తప్ప శాశ్వత పరిష్కారం లభించదు. హోమియో చికిత్స మూల కారణాన్ని తొలగిస్తుంది. కండరాల నొప్పులు శాశ్వతంగా తగ్గిపోతాయి. ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది.

ADVT

డిన్నర్ రెడీచెయ్యడానికి నడుం బిగించాడు గోపాల్. ముగ్గురికి సరిపడా బియ్యం కుక్కర్‌లో వేసి స్టవ్ వెలిగించాడు.

ఫ్రిజ్‌లో ఉన్న మార్నింగ్ కూరలు, సాంబారు సెకండ్ రన్ కోసం స్టౌ మీద వేడి చేస్తుంటే పావని వచ్చింది. భర్త పనితనానికి ప్లీజ్‌అయిపోయి ఫ్రెష్‌గా అప్పడాలు వేయించింది.

రాత్రి ఎనిమిదైంది.

మీల్స్ రెడీ!

అక్క తనతో ముభావంగా ఉండడం గమనించింది మందార. బావ జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పి ఉంటాడనుకుంది. తన వెర్షన్ చెప్పాలనుకుని గొంతు పెగల్చుకోబోతుంటే "ముందు భోంచెయ్యి. తర్వాత మాట్లాడుకుందాం" అంది పావని.

ముగ్గురూ మాటల్లేకుండా ఒకర్నొకరు అతిగా పరిశీలించుకోకుండా భోజనాలయ్యాయి అనిపించారు.

పావని ఓ పక్కగా వెళ్ళి మొబైల్‌లో ఎవరితోనో చాలాసేపు సంప్రదించింది. అవతల 'సావంత్' అని ముఖకవళికల్నిబట్టి గోపాల్‌కి అర్థమైంది. గద్దించి గట్టిగా ఆజ్ఞాపించింది.

"వర్షమైనా తప్పదు. యూ మస్ట్‌కం హియర్" అంది.

అది విని మొగుడు పెళ్ళాల్ని మళ్ళీ కలపదు కదా! భయపడింది మందార.

పావనిసైగలు అర్థంచేసుకుని గోపాల్ హాల్లో కూర్చున్నాడు. గుంజుకుపోతున్నట్టుగా చెల్లెల్ని పట్టి బెడ్రూంలోకి తీసుకెళ్ళిందామె. ఎదురుగా కూర్చుని "ఊ చెప్పు. ఏం జరిగింది, నీకేం కావాలి!" అంది. గోపాల్ ఓ చెవి అటు ఉంచి వినసాగాడు.

"అక్కా, అతనికీ నాకూ పొసగడం లేదు. ఓ అమ్మాయి విషయంలో మా ఇద్దరికీ మాటా మాటా పెరిగింది. నా అనుమానం అబద్ధమని నొక్కి చెప్పాడు. అది నిజమని ఒప్పుకోడు. ఆమె ముందు నన్ను తన రెండో భార్యనంటు అవమానించాడు" అంది

"అతనన్న మాటకి వివరణ నా వరకూ వచ్చింది. నిన్ను ఉడికించడానికి అలా వ్యంగ్యంగా అన్నాడు. నిన్ను అవమానించినట్టు కాదు. అతని వృత్తిరీత్యా, అక్కడున్న యువతుల్ని అనుమానించి తీవ్ర అపరాధం చేస్తున్నావు. కెరీర్ ధ్యాసతో వాళ్ళు ఈ పోటీవృత్తిలో నిలబడాలనీ, పైకి రావాలనీ తాపత్రయ పడుతుంటే నువ్వు వాళ్ళ మనోధైర్యం దెబ్బతీస్తున్నావు' అంది పావని.

"చివరికి నాదే తప్పంటున్నావా?"

"సావంత్ మనసు ట్రాన్స్‌పరెంట్. మంచి వ్యక్తిత్వం ఉన్నవాణ్ణి అనుమానిస్తున్నావంటే నీకే ఆత్మవిశ్వాసం లేనట్టు. నీ ఆకర్షణ నీకు తెలీదు".

"నువ్వూ బావలానే అంటున్నావ్. అతను నన్ను రెండో భార్య అన్నదానికి నువ్వు తెలుసుకున్న వివరణ ఏమిటి? అంతకంటే వేరే అవమానం ఉంటుందా?"

"పోనీ మొదటి భార్య ఎవరై ఉంటుందని నీ ఆలోచన? వృత్తిని దైవంగా భావించే అతను కెమెరా మొదటి భార్య అని తమాషాగా చెప్పాడు. నువ్వు అవమానించిన మోడల్‌ని నవ్వించి మామూలు స్థితికి తీసుకు రావడానికి నిన్ను అలా అన్నాడు.

నమ్మబుద్ధి కాలేదు మందారకి. ఇంకా బుంగమూతి పెట్టుకునే ఉంది.

"పద. అతను వస్తున్నాడు. విషయం నువ్వే తెలుసుకుంటావు".

"ఇక్కడికి వస్తున్నాడా?"

"లేకపోతే అలిగి ఎన్నాళ్ళు మా ఇంట్లో తిష్టవెయ్యాలని వచ్చావు?"

మీ ఇద్దరికీ మామూలే. కీచులాడుకోడం, మేం సరిచెయ్యడం.. రాజీచేసి గదిలోకి పంపడం మాకు అలవాటే" అంది.

ఇష్టమో కాదో తెలియని స్థితిలో అలా ఉండిపోయింది మందార.

"మందారా, ఫిడిలిటీ అన్నది ఆడదానికి మగాడికి ఇద్దరికీ అవసరమే. ఒకవేళ అతను తప్పుచేశాడే అనుకో, ఆనక పశ్చాత్తాపపడితే.. ప్రాధేయపడితే.. ఆడదాని హృదయంలో క్షమ ఉండదా. ఆడది కాలుజారితే క్షమించి గుండెల్లో దాచుకునే మగాళ్లు ఎందరు లేరు?" అడిగింది పావని.

"ఎవర్ని గురించి చెబుతున్నావ్?" అడిగింది మందార.

"నా విషయం తీసుకో పెళ్ళికి ముందు ఓ పొరపాటు జరిగింది" అంది. మందార ఉలిక్కిపడి అక్క వంక చూసింది.

"అంతేకాదు. మీ బావా ఓ తప్పు చేశారు".

మళ్ళీ ఆశ్చర్యపోయింది.

"మా ఇద్దరికీ ఆ విషయం తెలిసే సర్దుకుపోయాం. అంతా మర్చిపోయాం. నువ్వు ఏమీ లేకపోయినా నీ మొగుణ్ణి రాచి రంపానపెడుతున్నావు".

మళ్లీ 'అతనెలా ఉండాలని కోరుకుంటున్నావో అతన్నుంచి ఏమి ఆశిస్తున్నావో సహనంగా రాబట్టుకో. అతనికి కావల్సిన ప్రేమ అందించు. ఇచ్చిపుచ్చుకోవడంలో ఉన్న మాధుర్యం ఆలస్యమైతే.. అమృతం విషయమవుతుంది" అంది.

మందార మౌనంలో కూరుకుపోయింది. కణతలు నొక్కుకుంది. "నేను చెప్పాల్సింది చెప్పాను. నిర్ణయం నీకే వదులుతున్నాను. ఇక మధ్యవర్తిత్వం, చర్చలు ఉండవు. అతను వచ్చేవేళైంది. నువ్వు రెండో బెడ్‌రూంలోకి వెళ్ళు. కలయికా ఎడబాటా.. అనేది తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది. అతను వచ్చిన వెంటనే నీ గదిలోకి పంపిస్తా. నువ్వు కోరిన వివరణ సవరణ క్షమాపణ అన్నీ చెబుతాడు".

మందార వింటూ ఉండిపోయింది.

"నువ్వు గది లోపల గడియ వేసుకుంటే అతన్ని నిరాకరిస్తున్నట్టు, గడియవెయ్యకుంటే కలయికకు సిద్ధంగా ఉన్నట్టు భావిస్తాను. ఆలోచించుకో" అంది.

మందార కాళ్లీడ్చుకుంటూ గదిలోకివెళ్ళి తలుపులు ఓరగా వేసింది. అక్కా చెల్లెళ్ళని ఆసక్తిగా గమనించసాగాడు గోపాల్.

తలుపులు కొట్టిన శబ్దం విని తెరిచాడు.

ఎదురుగా సావంత్. రెయిన్‌కోటు వంకీకి తగిలించాడు. గోపాల్ అతని భుజంతట్టి బెడ్రూము వైపు దారి చూపించాడు.

పావని అంతకుముందే మొబైల్‌లో ఇచ్చిన కౌన్సెలింగ్‌ని స్కెచ్ గీసినట్టు గుర్తుంచుకుని తలుపులు తోసుకుంటూ గదిలోకి వెళ్ళాడు సావత్. పావని బొటనవేలు పైకెత్తి విష్ చేసింది.

'తెల్లవారేలోగా మనసు మారకపోదు. అపోహలు తొలగక పోవు' అనుకుంది పావని.

"వాళ్ళ కాపురం బాగు చెయ్యాలంటే మన మీద బురద చల్లుకోవాలా! క్రూడ్ జోక్స్ వేసుకోవాలా?" ఆమెచెవి మెలిపెడుతూ అన్నాడు గోపాల్.

"అవును... మనం పెళ్లికి ముందే తొందరపడిన విషయం ఆ రకంగా చెప్పాను. పెళ్ళి మిస్సైతే ఇద్దరం కాలు జారినట్టే కదా అంది కొంటెగా.

"ఓయ్! ఆ రూట్‌లో వచ్చావా. సంతోషించాం గానీ తెల్లవారాక మందార దగ్గర పొడుపు కథ విప్పెయ్. తనని సూటిగా చూడలేను" అన్నాడు గోపాల్.

సెల్:9989773549

మనీషాకు మళ్లీ పెళ్లి?



ఇదేదో టైటిల్ అనుకోకండి. నిజమే! ఒకప్పటి హీరోయిన్ మనీషా మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనే ఉద్దేశంలో ఉందట! మనీషా పెళ్ళయిన కొద్దిరోజులకే విడాకులు తీసుకుంది. ఆ తరువాత భయంకరమైన కేన్సర్ బారిన పడి దానితో పోరాడి సక్సెస్ అయింది. ఇన్ని రోజులూ ఏదో విధంగా బిజీగా ఉన్న మనీషాకు ఇప్పుడు జీవితం బోర్ కొడుతోందట! అందుకే మళ్ళీ పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచనలో ఉందట! దీని కన్నా ముందు ఓ ఆడపిల్లను దత్తత తీసుకోవాలని అనుకుంటోందట! అయితే ఆడపిల్లను దత్తత తీసుకోవాలన్న విషయం బాలీవుడ్ జనాలను ఆకర్షించ లేదు కానీ, దత్తత తరువాత పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచనే వారిని ఎక్కువగా ఆకర్షించిందట! దాంతో మనీషాకు మళ్ళీ పెళ్ళి అని జోరుగా ప్రచారం చేస్తున్నారు.

ఆటో ఇమ్యూన్ డిజార్డర్

శరీరంవ్యాధులబారినపడకుండా కాపాడటానికీ, పోరాడటానికీ ఒక రక్షణ వ్యవస్థ ఉంటుంది. ఆ రక్షణ వ్యవస్థ పొరబడి తన సొంత శరీరంపైనే దాడిచేసే థైరాయిడ్ సమస్యలు, రుమటాయిడ్ ఆర్థరైటీస్, తెల్లమచ్చలు, సోరియాసిస్ వంటి వ్యాధులువస్తాయి. అందుకే వీటిని ఆటోఇమ్యూన్ వ్యాధులంటారు. **కారణాలు:** బ్యాక్టీరియా, వైరస్, కెమికల్స్, వాతావరణ కాలుష్యం. వంశపారంపర్యంగా కూడా ఇది వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. **లక్షణాలు:** కండరాలనొప్పి, నీరసం, జ్వరం, అలసట. కీళ్ళనొప్పులు, చర్మం, రక్త కణాలు, రక్తనాళాలు వంటి భాగాలు ఎక్కువ ప్రభావానికీ లోనవుతాయి. **వ్యాధి నిర్ధారణ:** ఆటోయాంటీ బాడీస్ టెస్టులు, సిబిపి, సీరియాక్టివ్ ప్రోటీన్, ఈ.ఎస్.ఆర్. సిబిపి, ఎరిత్రోసైట్ సెడిమెన్‌టేషన్‌రేట్.

కొన్నిరకాల ఆటోఇమ్యూన్ వ్యాధులు: రుమటాయిడ్ ఆర్థరైటీస్: ఇదొక ఇన్‌ఫ్లెమెటరీఆర్థరైటీస్, జీవక్రియులలో ఏర్పడే అసమతూల్యతవలన తలెత్తే ఈ ఆటోఇమ్యూన్ డిసీజ్, శరీరంలో ఇరు ప్రక్కలలో ఉండే కీళ్ళకు సమాంతరంగా వ్యాప్తి చెందుతుంది.

థైరాయిడ్ సమస్యలు: యాంటీబాడీస్ శరీరంలో తయారగుట వల్ల థైరాయిడ్ గ్రంథికి వ్యాపిస్తాయి. ఇది కొన్ని నెలలనుంచి కొన్ని సంవత్సరాలు పడుతుంది. రేడియేషన్ చికిత్స ఇచ్చినప్పుడు థైరాయిడ్ గ్రంథి దెబ్బ తిని హైపోథైరాయిడిజం రావచ్చు. హైపర్ థైరయిడ్ వచ్చినప్పుడు గ్రేవ్స్ డిసిజ్ అంటారు.

లక్షణాలు: మలబద్ధకం, డిప్రెషన్, నీరసం, అలసట, వెంట్రుకలు రాలిపోవడం, గోళ్ళు విరగడం, కాళ్ళు, చేతులు వాయడం, గొంతుబొంగురుపోవడం. **వ్యాధి నిర్ధారణ:** టీ.టీ4, టీఎస్‌హెచ్ పరీక్షలు, లిపిడ్‌ప్రోఫైల్, సిబిపి, ఎల్.ఎచ్.టీ,
ప్రోలాక్టిన్ మొదలైన పరీక్షలు చేయించుకోవాలి.

సోరియాసిస్: సోరియాసిస్ అనేది దీర్ఘకాలపు చర్మ వ్యాధి. ఇది పొలుసుల మాదిరిగా వచ్చే చర్మవ్యాధి. దురద, ఎర్రమచ్చలు శరీరమంతా వ్యాపిస్తాయి. ఈ వ్యాధి స్త్రీ పురుషులకు సమానంగా వస్తుంది. సోరియాసిస్ వ్యాధి ఎక్కువగా మోచేతులు,మోకాళ్ళు, తల, వీపు, అరిచేతులు, అరికాళ్ళు, ఉదరంపై, మెడ, నుదురు, చెవులు మొదలైన ప్రాంతాల్లో వ్యాపిస్తుంది. **లక్షణాలు:** చర్మం ఎర్రబడటం, జుట్టు రాలిపోవడం, కీళ్ళనొప్పులు, చర్మం పొడిబారినప్పుడు, చర్మంపై పగుళ్లు, ఏర్పడంతో పాటు రక్తస్రావం అవుతుంది.

నిర్ధారణపరీక్షలు: స్కిన్‌బయోప్సి, ఈఎస్ఆర్, సిబిపి, ఎక్సరే.

డయాబెటీస్: టైప్-1 డయాబెటీస్ అనేది ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌లో మరో డయాబెటీన్ అనగా షుగర్‌వ్యాధి. ఇది ఏ వయసులోనైనా రావచ్చు. ప్రస్తుతం భారతదేశంలో ప్రతి వంద మందిలో 14 మంది డయాబెటీస్ బారిన పడుతున్నారు. ఇది ఇన్సులిన్ ఉత్పత్తి లోపం వల్ల జరుగుతుంది. వంశపారంపర్యంగా కూడా ఇది రావచ్చు. ఇప్పుడు 20-30 ఏళ్ళ వారిలో సైతం కనిపిస్తోంది. డయాబెటీస్ రెండు రకాలుగా ఉంటుంది. టైప్ 1, టైప్ 2.

టైప్ 1: 20 సంవత్సరాల లోపు వారిలో వచ్చే వ్యాధి. ఇది ఆటోఇమ్యూన్ డిసిజ్‌గా చెబుతారు. ఇది చిన్నపిల్లల్లో కనిపించే సమస్య కనుక అది వారి మానసిక, శారీరక పెరుగుదల మీద చాలా ప్రభావాన్ని చూపుతుంది.

టైప్-2. డయాబెటీస్ 20 సంవత్సరాలు పైబడిన వారిలో కనిపిస్తుంది. ఏటా 5.1 మిలియన్ల మంది డయాబెటీస్ వల్ల మరణిస్తున్నారు. 2030 వరకు ప్రపంచంలోని ప్రతి ఇద్దరిలో ఒకరు డయాబెటీస్ బారిన పడే అవకాశం ఉందని అంచనా. టైప్-1, టైప్-2, టైప్-3 డయాబెటీస్ కుడా ఉంది ఇది జెస్టేషనల్ డయాబెటీస్ ముఖ్యంగా గర్భిణుల్లో కనిపిస్తుంది.

లక్షణాలు: ఆకలి, నీరసం, దాహం ఎక్కువగా ఉండటం. అతిమూత్రం, కళ్ళుమసకగా కనిపించడం, బరువు తగ్గడం, తలనొప్పి, గుండెదడ, చెమటలు పట్టడం, గాయాలు నయం కాకపోవడం, కాళ్లు, చేతులు తిమిర్లు రావడం. **నిర్ధారణ పరీక్షలు:** ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్‌డీయల్ బ్లడ్ షుగరం, గ్లూకోజ్ టాలరెంట్ టెస్ట్, యూరిన్ షుగర్ లెవల్, రావడమే షుగర్ లెవల్, బ్లడ్ యూరియా లెవల్స్, సీరమ్ పరీక్షలు.

హోమియోచికిత్స: హోమియో వైద్యవిధానంలో వ్యాధి లక్షణాలు, మానసిక, శారీరక స్థితిగతులు, ఆహార వివరాలను పరిగణలోకి తీసుకొని చికిత్స అందించడ్ జరుగుతుంది. ఆటోఇమ్యూన్ డిజార్డర్స్ అన్నింటికీ హోమియోలో మంచి మందులు ఉన్నాయి. వీటితో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ఇది అనుభవజ్ఞులైన హోమియో వైద్యుని పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే ఆటోఇమ్యూన్‌డిసిజ్‌ను సమూలంగా నయంచేయవచ్చు. మన రక్షణ వ్యవస్థను పటిష్టం చేయడం వ్యాధి మూలాలకు చికిత్స చేస్తూ వ్యాధి తిరగబడకుండా చికిత్స చేయడం హోమియోపతి యొక్కప్రాధాన్యం.

డా. మురళీ అంకిరెడ్డి
M. D (Homeo)
స్టార్ హోమియోపతి

www.starhomeo.com
సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । గచ్చిబౌలి । హన్మకొండ
విజయవాడ । తిరుపతి । విశాఖపట్నం । రాజమండ్రి । కర్నాటక
90300 64224

సోరియాసిస్

సోరియాసిస్ మచ్చలు పింక్ లేక ఎరుపు వర్ణంలో పొలుసులతో కూడి ఉంటాయి. చర్మం దళసరిగా ఉంటుంది. ఈ పొలుసులను బలవంతంగా తీస్తే వాటికింద ఎర్రటిరక్తపు మచ్చలు గాకనిపిస్తాయి.ఈసోరియాసిస్‌మచ్చలు కొంచెం కాని, ఎక్కువ సంఖ్యలో గాని ఉంటాయి.

శరీరంలోని చాలాభాగాలలో అంటే చేతులు, కాళ్ళు, తల,వీపుమీద,మోకాళ్ళ ముందుభాగాన, ఉదరం, అరికాళ్ళు, అరిచేతులలో అధికంగా ఈమచ్చలువస్తాయి.పొలుసులుచాలా దట్టంగా, అధికంగాఉండి కొవ్వొత్తిమైనంలాగాఉంటాయి. ఒక్కొక్కసారి వాపుతో కూడి ఉంటాయి.

సోరియాసిస్ ప్రధానంగా చాతి, కాళ్ళ మీద... యుక్త, మధ్యవయస్సులో అధికంగా కనిపిస్తుంది. చాలా తక్కువగా చిన్నపిల్లలు, వృద్ధులలో కనిపించ వచ్చు. అధికవత్తిడివలన, వంశపారంపర్యంగా తల్లిదండ్రులకు ఉంటే వారి పిల్లలకు ఈ వ్యాధిరావటానికి అవకాశాలు ఉంటాయి. కాలివేళ్ళు, చేతివేళ్ళ గోళ్ళలో గుంటలు పడినట్లు ఉంటాయి.

చికిత్సా విధానం: ప్రధానంగా సోరియాసిస్ (కిటిభ కుష్టం) అనే వ్యాధిలో పంచకర్మ చికిత్సా విధానం ఎంతో ప్రముఖమైనది. ఈ పంచకర్మ విధానంలో వమనకర్మప్రధానమైనది. దీనివలన శరీరంలో ఉన్న చెడుభావాలు రసాయనాలు మొదలగు శరీరం నుండి బయటికి పంపబడతాయి. తక్రధార. ఈ చికిత్సావిధానంలో ప్రత్యేకంగా ఔషధాలతో తయారు చేయబడిన తక్రము లేదామజ్జిగధారతో మచ్చలుగల శరీర భాగాలను శుభ్రంగా తడపటం జరుగుతుంది. దీనివలన శరీరం పైభాగంలోని పొలుసులన్నీ ఊడిపోతాయి.

నివారణ: మానసికవత్తిడి నుండి పూర్తిగా విముక్తి వలన, పులుపు పదార్థాలు, మాంసాహార సేవన, సముద్రఉత్పత్తులు పూర్తిగా నిషేదించటంవలన, వాయుకాలుష్యం, జల కాలుష్యం నుంచి దూరంగా ఉండటం, పరిశ్రమలలో సరైనరక్షణ విధానాలు పాటించటం వలన నివారించవచ్చు.

డా. లక్ష్మి.. M. D (Ayurveda)
స్టార్ ఆయుర్వేద

ADVT
90300 85456
సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । గచ్చిబౌలి । హన్మకొండ
విజయవాడ । తిరుపతి । విశాఖపట్నం । రాజమండ్రి । కర్నాటక
www.starayurveda.com



కూతురు చెప్పిందంతా నిగమ ఆశ్చర్యంగా వింది. జరిగిందంతా వివరించిన నిశిత ఇలా అంది. "లంచాన్ని లాంఛనంగా భావించే ఒక అవినీతిపరుడికి నేను భార్యగా ఉండగలనా?"

నిగమ ఆశ్చర్యంగా చూసింది. అవినీతికి వ్యతిరేకంగా తన సంతతిలో ఒకరు మాట్లాడ్డం ఇన్నాళ్ళకి వినగలిగింది తను.

"ప్రతీనెలా తల్లిద్వారా తన అక్రమ సంపాదనంతా హైదరాబాదుకు చేరవేస్తున్నాడని నాకు తెలిసిన తరువాత, నేను.. నేను.. నెల తప్పినట్టు గుర్తించాను. ఒక అవినీతిపరుడి ప్రతిరూపాన్ని నా గర్భంలో మోసి, కనిపెంచడం నా కిష్టం లేదు..."

"నిశితా..."

"అతనికి చెప్పలేదు, అబార్షన్ చేయించుకున్నా".

నిగమ మౌనంగా కూతురి ముఖంలోకి చూసింది. నిశిత కళ్ళల్లోకి చూస్తూంటే, అద్దంలో తన కళ్ళల్లోకి చూస్తున్నట్టు అనిపిస్తోంది. నిశిత నిర్ణయం గురించి తన అభిప్రాయంతో పని లేదు. ఒక అవినీతిపరుణ్ణి ఒక సామాజిక విద్రోహిని భర్తగా భరించడమా వద్దా అనేది భార్య నిర్ణయించుకోవాల్సిన అంశం. ఆ విషయంలో భార్యకు సంపూర్ణమైన అధికారం ఉంటుంది.

"రాజాన్నూ, అతని అవినీతి జీవితాన్నీ శిక్షించేందుకు నాందిగా, నాలోని మాతృత్వవాంఛను చంపుకున్నాను. రాజా అవినీతి గురించి వివరించి అతన్నుండీ విడాకులు తీసుకుంటాను" నిశిత ఆవేశంగా అంది.

నిగమ కూతురివైపు విచారంగా చూసింది. నిశితా, నీ నిర్ణయం నాకు ఒక వైపు నుంచీ విచారాన్నీ, మరొక వైపు నుండీ గర్వాన్నీ కలిగిస్తోంది. తనను దూరంగా ఉంచిన నా భర్తను అవినీతి నాకు దూరం చేసింది. తనను అందలం ఎక్కించిన నీ భర్తను అదే అవినీతి నీకు దూరం చేస్తోంది! ఎంత విచిత్రం!"

"అమ్మా... నేను తప్పు చేస్తున్నానా?" నిశిత గాద్గదికంగా అడిగింది.

"ఆ ప్రశ్న అడగాల్సింది అమ్మను కాదు నిశితా, ఆత్మను!"

"రామానుజం గారూ... నేను నిగమను" నిగమ ఫోన్లో అంది.

"నిగమ గారూ నమస్తే... చెప్పండి!" లాయరు రామానుజం అన్నాడు.

"మా వియ్యంకుడు, ఏకాంత్ మామయ్యగారికి కిడ్నీప్రాబ్లమ్ అని చెప్పారు మీరు ఆ మధ్య. రంజన కూడా చెప్పింది. ఇప్పుడు ఆయన..."

"మీకు తెలీదా? ఆయనకి ఈ మధ్యే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. యు.యస్.కి చెందిన వరల్డ్ ఫేమస్ సర్జన్ డాక్టర్ విలియమ్స్ కిడ్నీ మార్పిడి చేశాడట. రాజవర్మగారు అవుటాఫ్ డేంజర్. చక్కగా కోలుకుంటున్నారు. నిన్ననే చూసొచ్చాను.."

"అలాగా..."

"అదేంటి, ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి మీకు వాళ్ళు చెప్పలేదా!"

"లేదు. వాళ్ళ కంగారులో వాళ్ళుంటారు పాపం..."

"నిగమ గారూ... పేపర్లో చూశాను. ఎవరో మానసిక వైకల్యంతో ఉన్న అమ్మాయి కిడ్నీ చోరీకేసు

15

మదరిండియా

-వక్కంతం సూర్యనారాయణరావ్, సెల్:98662 67287

గురించి మీరు, ఇతర మహిళలు మంత్రిగార్ని కలిశారుగా! ఎక్కడో ఎవడో కిడ్నీ కాజేసి, ఆ పిల్లను ఇక్కడ వదిలేసి వెళ్ళి ఉంటారన్న నిశ్చయానికి వచ్చేశారు పోలీసులు. అంతే జరిగి ఉంటుంది. ఈ ఊర్లో కిడ్నీ దొంగిలించివుంటే, విక్టిమ్‌ని ఇక్కడే ఎందుకు వదుల్తారు? అలాంటి కార్యాలు చేసే రాక్షసులు చాలా తెలివిగా, చాకచక్యంగా వ్యవహరిస్తారు!"

"ఔను. చాకచక్యంగా వ్యవహరిస్తారు.." నిగమ అంది. "ఉంటాను.." అంది ఫోన్ కట్ చేస్తూ.

●●●

రాజవర్మకి కిడ్నీ మార్పిడి జరిగింది.

ఒక మెంటల్ డిజేబుల్డ్ యువతి కిడ్నీ పోయింది.

ఆ అమ్మాయితో సంకేత్ కిడ్నీకేర్ సెంటర్ వద్ద రోహిణి అనే ఆవిడకు కనిపించాడు.

కిడ్నీ గురించి ఏకాంత్ సహజంగా డాక్టరైన తమ్ముడిని సంప్రదించి ఉంటాడు.

రాజవర్మ దయతో ఉద్యోగం సంపాదించుకున్న సంకేత్, ఏకాంత్ కోరిక ప్రకారం సహాయం చేసి ఉంటాడు. చేసి ఉంటాడా?

అది అలా ఉంచితే రాజవర్మకు కిడ్నీకేర్ సెంటర్లో కిడ్నీ మార్పిడి జరిగిందా? జంట నగరాల్లో జరగలేదని పోలీసులు అంటున్నారు. ఆ యువతి కిడ్నీ వేరే ఊళ్లో తస్కరించబడిందని అంటున్నారు. కిడ్నీ మార్పిడి అవసరమైన వ్యక్తి బంధువుల కిడ్నీ లభించనప్పుడు, వేరొకరి కిడ్నీ అమర్చిన ఆస్పత్రి ఆ విషయాన్ని రహస్యంగానే ఉంచుతుంది; సహజంగా!

ఆలోచిస్తూ నిగమ న్యూస్‌పేపర్ అందుకుని హెడ్‌లైన్స్ చూడసాగింది. నాలుగో పేజీలో చిన్న వార్త ఆమె దృష్టిని ఆకర్షించింది. అమెరికన్ సర్జన్ డాక్టర్ విలియమ్స్ హోమ్ మినిస్టర్ నరసింహం గారికి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేస్తున్నాడు. ఇవాళ.... కిడ్నీకేర్ సెంటర్‌లో!

నిగమ మెదడులో ఏదో తళుక్కున మెరిసింది. తన వద్ద మహిళామండలి వాళ్ళిచ్చిన దుర్గ ఫోటో ఉంది. పెళ్ళి ఆల్బమ్‌లో రాజవర్మ ఫోటో ఉంది.

"నిశితా!" నిగమ పిలిచింది.

వంటగదిలో ఉన్న నిశిత హాల్లోకి వచ్చింది.

"ఏమ్మా?"

"ఏం చేస్తున్నావ్?"

"వంట"

"ఆ పని నేను చూస్తాను. కిడ్నీకేర్ సెంటర్ కెళ్ళు. అమెరికన్ సర్జన్ డాక్టర్ విలియమ్స్ ఏ హోటల్లో బస చేశాడో తెలుసుకో. ఎందుకని ఎవరైనా అడిగితే బంధువుల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి చర్చించాలని చెప్పు."

"ఎందుకమ్మా?" నిశిత అడిగింది.

నిగమ చిరునవ్వు నవ్వింది. 'చెప్తానుగదమ్మా! బంధువుల కిడ్నీ మార్పిడి గురించి చర్చించాలని! వివరాలన్నీ తరువాత చెప్తాను. వెళ్ళి, త్వరగా రా!"

●●●

జరిగిన కథ

తన బిడ్డలు నీతినిజాయితీగా బతకాలని ఆశించి కష్టపడి వారిని పెంచి పెద్దచేస్తుంది నిగమ. కానీ వాళ్ళు అందుకు భిన్నంగా తయారవుతారు. కొందరు పెద్దమనుషులతో కలిసి తన ముగ్గురు కొడుకులు చేస్తున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందా కన్నతల్లి. ఫ్లాష్‌బ్యాక్‌లోకెళితే, ఆమె అల్లుడు కూడా పోలీసు ఉద్యోగంలో అక్రమ ఆర్జనకు అలవాటుపడి మీడియాలో అల్లరిపాలవుతాడు. తన తండ్రిని చంపిన రాజవర్మకు కిడ్నీ మార్పిడి చేసేందుకు ఒక మానసిక వికలాంగురాలిని మోసం చేస్తాడు ఆమె రెండో కొడుకు సంకేత్. అతని పేరు బైటకు రాకపోయినా మీడియాలో ఈ విషయం హైలైట్ అవుతుంది. అతడే దీనికి కారకుడని అతడి తల్లికి తెలిసిపోతుంది.

తర్వాత......

"నిశితా... సంకేత్ మానసిక వికలాంగురాలైన యువతిని విజయవాడ నుండి హైదరాబాద్ తీసుకు వచ్చాడు. ఆమె కిడ్నీని రాజవర్మకు అమర్చారు. ఇదంతా కిడ్నీకేర్ సెంటర్లో జరిగింది.."

"అమ్మా... ఎలా తెలుసు?" నిశిత ప్రశ్నించింది.

"నువ్వు చెప్పిన హోటల్‌కి వెళ్ళి డా. వి లియమ్స్‌ను కలుసుకున్నాను.



> **నీతినిజాయితీలకు నిలువెత్తు దర్పణం ఆ తల్లి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాను పిలిచి ఆమె చెప్పిన ఒక వార్తవిన్న తర్వాత రాష్ట్రం మొత్తం అట్టుడికిపోయింది. హోం మంత్రి, ఆరోగ్యమంత్రి కలిసి ఆమె వద్దకు రాయబారానికి వచ్చారు! ఆమెను కేవలం ఒక అమ్మగానే భావించారు వాళ్ళు. కానీ మాట్లాడిన తర్వాతే వాళ్ళకి అర్థమైంది, అవినీతిపరుల పాలిట ఆమె ఒక అగ్నిగుండమని!**

ఆయన కిడ్నీడోనర్‌ని చూశాడు. రెసిపియెంట్‌ను చూశాడు. మార్పిడి చేసినరోజు ఆయన రాజవర్మ ఫోటోను కిడ్నీ మార్పిడి చేయబడిన వ్యక్తిగా పోల్చుకున్నాడు. దుర్గ ఫోటో చూడగానే కిడ్నీ డోనర్‌గా పోల్చుకున్నాడు. సంకేత్‌ని పోల్చుకున్నాడు. ఏకాంత్‌ని పోల్చుకున్నాడు.

"ఆస్పత్రి రికార్డులు ఎలా ఉన్నా, పోలీసులు ఏ నిర్ణయానికి వచ్చినా ఒక్కటి మాత్రం నిజం. దుర్గ అనే అమాయకురాలైన దిక్కులేని పిల్ల కిడ్నీ రాక్షసంగా తొలగించారు. రాజవర్మకు అమర్చారు దాన్ని. ఆ దుర్మార్గంలో సంకేత్ ప్రధాన పాత్ర పోషించాడు. నాకు కావాల్సింది అంతవరకే. కిడ్నీ అపహరణ నేరంలో నేను సంకేత్‌ను దోషిగా నిరూపించలేకపోవచ్చు. ఆ అవసరం నాకు లేదు. 'నా కొడుకు సంకేత్ ఒక డాక్టరుగా ఉండి, చేయకూడని పని చేశాడు' అన్నదే నాకు రుజువు కావాల్సిన విషయం. నా పద్ధతుల్లో నేను రుజువు చేసుకున్నాను. నాకు సాక్ష్యాలు అవసరం లేదు!" నిగమ సీరియస్‌గా అంది.

"అమ్మా... సంకేత్‌ని ఏం చేస్తావ్?" నిశిత అడిగింది.

"శిక్షిస్తాను."

"ఎలా?"

"అదే ఆలోచిస్తున్నాను..." నిగమ సాలోచనగా అంది. "కిడ్నీ దొంగిలించే దుష్కార్యానికి సంకేత్‌ని ఏకాంత్ ప్రోత్సహించాడు. ఈ దారుణ నేరంలో పరోక్షంగా వాడి పాత్ర కూడా ఉండొచ్చు. చూద్దాం... ఆలోచిస్తున్నా"

•••

మనుషులు ఆలోచిస్తారు. కానీ, కాలం ఆలోచించదు, ఆగదు. కాలగమనంలో ఒక్కొక్కసారి నమ్మశక్యం కాని సంఘటనలు జరుగుతాయి. మనిషి అలాంటి సందర్భాన్ని 'కాలమహిమ' అంటాడు. ఆ కాల మహిమ నిగమ ఎదురుగా నిలుచుని సవాలు చేసింది. ఒకదాని వెంట ఒకటిగా వరస పరీక్షలు పెట్టింది.

చిన్నకొడుకు డాక్టర్ సంకేత్ దిక్కులేని ఒక దీనురాలి కిడ్నీని కోయించాడు, స్వార్థంతో.

నిశిత భర్త ఇన్‌స్పెక్టర్ రాజా సప్తగిరుల మీద ఏడుకొండలవాడి ఆస్తి అయిన ఎర్రచందనం అక్రమంగా తరలించడానికి తనవంతు 'కృషి' చేశాడు, అవినీతి సొమ్ముకోసం.

ఇవి చాలవన్నట్టు కాలం నిగమకు మరో రెండు అగ్నిపరీక్షలు పెట్టింది. ఆ పరీక్షలు లాయర్ రామానుజం ఫోన్ కాల్ ద్వారా ఆ ఉదయం ఆమెను ఎదుర్కొని ప్రశ్నించాయి. సంకేత్ గురించి ఎలాంటి చర్య తీసుకోవాలా అని ఆలోచిస్తున్న సమయంలో మరో రెండు ప్రశ్నలు ఎదురు కావడం యాదృచ్ఛికమేనా?

అవును ఆ ఉదయం లాయర్ రామానుజం ఫోన్ చేశాడు.

"నిగమ గారూ, రామానుజం.."

"లాయర్ గారూ... గుడ్ మార్నింగ్".

"సారీ.. మీకు గుడ్‌మార్నింగ్ చెప్పలేను. ఇది అంత గుడ్‌మార్నింగ్ కాదు మీకు.."

నిగమ గుండె దడదడ కొట్టుకుంది. తన వాళ్ళకు ఎవరికైనా... ఏదయినా ప్రమాదం... రాజాకు ఏమయినా జరిగిందా?

"పేపర్ చూశారా?" రామానుజం ప్రశ్న నిగమను ఆలోచనల్లోంచీ ఇవతలకి లాగింది.

"లేదు. పేపరు కుర్రాడు ఇంకా రాలేదు. ఏమిటో చెప్పండి".

"నిగమ గారూ... మీ అబ్బాయిలకు సంబంధించి రెండు ప్రముఖ వార్తలు అన్ని పత్రికల్లోనూ వచ్చాయి. టూకీగా చదువుతా వినండి, రామానుజం కంఠంలో ఉద్రేకం.

"మూసీ ప్రాపర్టీస్ కోసం ప్రభుత్వం సేకరించి, కేటాయించిన వందల కోట్ల విలువైన భూమిలో చాలా భాగం ప్రముఖ బిల్డర్ కోటిలింగం పేరుతో మ్యుటేషన్... మ్యుటేషన్ చేయబడిన ఎకరాల్లో లగ్జరీ విల్లాలు నిర్మించి బడావ్యక్తులకు అమ్మి లక్షల కోట్లు సంపాదించిన వైనం. అక్రమంగా మ్యుటేషన్ చేసిన వ్యవహారంలో ఐ.ఎ.యస్. అధికారి ఏకాంత్ హస్తం. ఆయనకూ, ఆయన మామ అయిన పారిశ్రామికవేత్త రాజవర్మకూ నాలుగు విల్లాలు! ముడుపులుగా కోట్లాది రూపాయలు చేతులు మారినట్టు అనుమానం. బాధ్యుల మీద చర్యలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం".

-ఇదండీ మీ పెద్దబ్బాయిని పేర్కొంటున్న వార్తల సారాంశం' రామానుజం అన్నాడు. అతని కంఠం ఏదో నూతిలోంచి వస్తున్నట్టు వినిపిస్తోంది. "ఇంక మీ రెండో కొడుకు సాకేత్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఉన్నట్టు మరో వార్త చెప్తోంది. వినండి:

"అమెరికాకు పాకిన ఆంధ్రా కుంభకోణం - అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఛేదించిన లక్షల కోట్ల ఆర్థిక నేరం. మూడు వందల కోట్లు ముడుపులుగా దండుకుని తీరప్రాంతంలోని టైటానియం ఖనిజాన్ని అమెరికన్ జాన్‌విక్టర్ అనే వ్యక్తి సంస్థకు తెగనమ్మిన వైనం.

ముంబైలోని ఇండమెరికా ఇన్వెస్టర్స్ సంస్థ యజమాని క్రేమర్, అతని అల్లుడు సాకేత్, టైటానియం తవ్వకాన్ని దక్కించుకున్న ఇటాలియన్ ఆల్బర్టో, కీలక వ్యక్తులుగా వ్యవహరించి, వందల కోట్లు ముడుపులతో టైటానియం స్కాంకు పాల్పడ్డారన్న ఎఫ్.బి.ఐ. రాష్ట్ర ప్రభుత్వంతో లోపాయికారీ వ్యవహారం నడిపి ముడుపులలో వాటా స్వీకరించిన వాళ్ళల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త రాజవర్మ, ప్రముఖ బిల్డర్ కోటిలింగం, మరొక పారిశ్రామికవేత్త గోపాలం, ఐ.ఎ.యస్ ఆఫీసర్ ఏకాంత్ ఉన్నట్టు పేర్కొన్న ఎఫ్.బి.ఐ. కీలకపాత్ర పోషించిన ఇండమెరికా సి.ఇ.వో. సాకేత్ ఐ.ఎ.యస్ అధికారి ఏకాంత్ తమ్ముడు కావడం గమనార్హం. ఇదండీ రెండోదాని సారాంశం. ఈ కేసులో రాజవర్మ, కోటిలింగం, గోపాలం, ఏకాంత్, సాకేత్, క్రేమర్ - ఈ ఆరుగురి నుండీ మూడు వందల కోట్ల జరిమానా వసూలు చేయమని అమెరికా ప్రభుత్వం కోర్టుని కోరింది" రామానుజం గుక్క తిప్పుకుంటూ ఆగాడు.

"నిగమగారూ..." కొన్నిక్షణాల మౌనాన్ని విన్న రామానుజం కంగారుగా పిలిచాడు.

"రామానుజం గారూ... అన్నిపేపర్లూ తెప్పించుకుని చదివి, మీకు ఫోన్ చేస్తాను. థాంక్స్" అంది నిగమ.

ముంజేతుల మీద నిక్కబొడుచుకున్న రోమాలను క్షణకాలం చూసి, విచారంగా చిరునవ్వు నవ్వుకుంది నిగమ. అల్లుడు రాజా ఎర్రచందనం నిర్వాకం. చిన్న కొడుకు సంకేత్ కిడ్నీ స్కామ్. సాకేత్ ఇంటర్నేషనల్ స్థాయి అవినీతి. ఏకాంత్ భూముల మ్యుటేషన్ నేరం; టైటానియం కుంభకోణంలో ఇద్దరు కొడుకుల పాత్ర.

ఒకేసారి వరసగా నాలుగు దుర్వార్తలు, నాలుగు కష్టాలు, నాలుగు అవమానాలు, నాలుగు విద్రోహ చర్యలు... తనను నాలుగువైపులనుండి చుట్టుముట్టాయి. రోగ నిరోధక శక్తిలేని శరీరాన్ని ఒకేసారి రకరకాల వ్యాధులు ఆవరించినట్టు!

ఆమెకు రాజవర్మ గుర్తుకు వచ్చాడు. తన భర్తను అవినీతిపరుడిగా మార్చడంలో ఓడిపోయిన రాజవర్మ తన కొడుకుల్ని అవినీతిపరులుగా తీర్చిదిద్దగలిగాడు!

అయితే లోకానికి తన ఇద్దరు కొడుకుల గురించి మాత్రమే తెలిసింది. సంకేత్ చేసిన ఘోరమైన నేరం గురించి ఎవ్వరికీ తెలీదు. తన కొడుకుల గురించి ఎన్నికలలు కన్నారు తండ్రి! ఎన్నికలలు కంది తను! ఆ కలల్ని నిజాలుగా ఆవిష్కరించడానికి ఎంత శ్రమించింది తాను!

ఒక కొడుకు - డాక్టరు - కిడ్నీ దొంగ!

ఒక కొడుకు - ఇండమెరికా సి.ఇ.వో - టైటానియం కుంభకోణంలో భాగస్వామి!



అందరిలాగే నేనూ

ఏ ఉద్యోగంలో ఉన్నా మహిళలు ప్రసూతి సెలవు తరువాత ఉద్యోగంలో చేరతారు. నేను చేసేది నటన అనే ఉద్యోగమే కదా! ప్రసవం అయిన తరువాత కొద్దిగా విరామం తీసుకుని తిరిగి నా వృత్తిలోకి నేను వెళ్ళిపోతాను. చాలా మంది ప్రసవం తరువాత నటన మానేస్తారా? అని అడుగుతున్నారు. హీరోయిన్లనే ఇలాంటి ప్రశ్నలు ఎందుకు వేస్తారో ఇప్పటి వరకూ నాకు అర్థం కాని విషయం అంటోంది కరీనా కపూర్. ఈ విషయాన్ని ఏ హీరోని అడగరు. మమ్మల్నే గుచ్చి గుచ్చి అడుగుతుంటారు. ఇలాంటి ప్రశ్నలు విన్నప్పుడు చాలా చిరాకు వచ్చేస్తుంది. దయచేసి ఇంకెవ్వరూ అలా అడగకండి. బిడ్డ పుట్టిన తరువాత కూడా నటిస్తాను అంటూ చెప్పుకొచ్చింది కరీనా. చాలామంది హీరోయిన్లు బిడ్డ పుట్టిన తరువాత చాలా గ్యాప్ తీసుకుంటున్నారు కదా? అందుకే అలా అడిగి ఉంటారు అంటున్నారు బాలీవుడ్ జనాలు.

ఒక కొడుకు - అక్రమంగా ల్యాండ్ మ్యుటేషన్ చేసిన అవినీతిపరుడు; లంచగొండి అధికారి! తన జ్యేష్ఠకుమారుడు! 'ధర్మజుడు' అని భారతీయ తత్వ దర్శనం పేర్కొనే జ్యేష్ఠపుత్రుడు.

సంకేత్ చేసిన కిడ్నీ చోరీలోనూ ఏకాంత్ పాత్ర ఉంది! సాకేత్ సాగించిన టైటానియం కుంభకోణం లోనూ ఏకాంత్ పాత్ర ఉంది.

మూసీ ప్రాపర్టీస్ నేల మ్యుటేషన్ నేరంలోనూ ఏకాంత్ పాత్ర ఉంది!

ముఖ్యంగా తన కొడుకులు ముగ్గురూ చేసిన అక్రమాలన్నింటిలోనూ ఒక వ్యక్తి కీలక పాత్ర పోషించాడు, రాజవర్మ!

తను ఏదో చేయాలి. చేసేముందు ముగ్గురితో మాట్లాడాలి. ఆ ముగ్గురి ద్వారా విషయాలు రుజువు చేసుకోవాలి. తదనంతరం తల్లిగా తను స్పందించాలి. నిగమ ఆలోచిస్తూ ఫోను అందుకుంది.

•••

సోఫామీద విగ్రహంలా కూచుని, రెప్పపాటు లేకుండా శూన్యంలోకి చూస్తున్న రంజనను, గదిలోకి వచ్చిన ఏకాంత్ ప్రశ్నార్థకంగా చూశాడు. ఆమె ఎందుకు అలావుందో తనకు తెలుసు. ఇవాళ పేపర్లలో వచ్చినవార్తలు... రంజన నిండు గర్భిణిగా ఉన్న ఈ సమయంలో ఈ వార్తలు రావడం దురదృష్టకరం.

"రంజనా..." ఏకాంత్ నెమ్మదిగా పిలిచాడు.

"ఏకాంత్, నాన్నకు అమర్చిన కిడ్నీ ఎవరిది?" రంజన కంఠం ఖంగుమంది.

"డోనర్ ఎవరో నాకు తెలీదు.."

"ఏకాంత్, నిజం చెప్పడానికి నీకు చిట్టచివరి అవకాశం ఇస్తున్నా. అర్థమైందా? చిట్టచివరి అవకాశం! నిజం చెప్పకపోతే తరువాత విచారిస్తావు!"

ఏకాంత్ గుటకలు మింగుతూ చూశాడు. "తమ్ముడు... సంకేత్... ఒక... ఏర్పాటుచేశాడు.."

'ఏకాంత్ కిడ్నీవిషయంలో నిజం నాకు తెలుసు. నీ నుండీ నిజం వినాలన్న ఆశతో, వింటానన్న నమ్మకంతో అడిగాను.."

"నిజం... ఎవరు చెప్పారు?"

"అత్తయ్య".

"అమ్మా!!" ఏకాంత్ ఆశ్చర్యంగా అరిచాడు.

"యస్. అమ్మ. కొడుకుల్ని నీతిమంతులుగా చూడాలని జీవితమంతా తపస్సు చేసిన అమ్మ. అయితే కొడుకులు ముగ్గురూ ఆమెను కనిపించని రంపాలతో కోశారు. రెండో కొడుకూ, మూడో కొడుకూ చేసే ఘోరాల్లో మొదటి కొడుకు ప్రమేయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది!

"రంజనా..."

"ఇవాళ వార్తల్లో వచ్చిన అభియోగాలన్నింటినీ నువ్వు తిరస్కరిస్తావా?"

ఏకాంత్ ఇబ్బందిగా చూశాడు.

"నిజం, ఏకాంత్! నిజం కావాలి నాకు!

ఏకాంత్ మౌనంగా నిజమే అన్నట్టు తల ఆడిస్తూ, నీరసంగా సోఫాలో కూలబడ్డాడు.

"రంజనా.... ఉద్యోగపరంగా.."

"డోంట్ ఎక్స్‌ప్లెయిన్!" రంజన గట్టిగా అరిచింది. "మా నాన్న జీవితం అత్యాశతో, అక్రమాలతో ఎదిగింది. ఆయన్ని మార్చేశక్తి నాకు లేదు. మా అమ్మ చూసీ చూడనట్టు ఉండిపోయింది. నిగమగారి గురించి నాకు తెలుసు. ఆమె కొడుకు ఆమె కొడుకుగానే, రంజన భర్తగానే ఉంటాడని నమ్మాను. రాజవర్మ అల్లుడిగా రాణిస్తాడని అనుకోలేదు.."

"రంజనా..."

"నువ్వు ఒక ఐ.ఎ.యస్. బాబువని నిన్ను పెళ్ళి చేసుకోలేదు. నిన్ను నిన్నుగా ప్రేమించాను. నిగమ గారి పుత్రుడిగా పెళ్ళాడాను! నువ్వు అన్నింటిలోనూ అత్తయ్య ఆశలకూ, ఆశయాలకూ, ఆదర్శాలకూ విరుద్ధంగానే నడుచుకున్నావు! నువ్వు.... చాలా చాలా దురదృష్టవంతుడివి..."

"రంజనా..." గద్గదికంగా అంటూ రంజన భుజమ్మీద చేయి వేశాడు ఏకాంత్.

"ఏకాంత్, నేను గర్భంలో నా బిడ్డను మోస్తున్నాను. పుట్టి, పెరిగి, పెద్దవాడయ్యాక, నా బిడ్డ నా ఆశలకూ, ఆశయాలకూ అనుగుణంగా నడుచుకుంటూ ఆదర్శవంతుడిగా జీవించాలని నెల తప్పినప్పట్నుంచీ కోరుకుంటున్నాను. నవ మాసాల నిండు గర్భస్థితిలో - తల్లి మాటను నిర్లక్ష్యం చేసి ఆమె గుండెలో గునపాలు గుచ్చే మనిషిని నేను తట్టుకోలేను!"

"రంజనా!" ఏకాంత్ నిర్ఘాంతపోతూ అరిచాడు.

"చెయ్యి తీసెయ్ ఏకాంత్!" రంజన గంభీరంగా అంది. "నేరాలు చేశావు. శిక్ష అనుభంచు! పాపాలు చేశావు. ప్రక్షాళన చేసుకో! అది జరిగేదాకా నాకు పుట్టబోయే బిడ్డ మీద నీ చూపు పడటానికి వీల్లేదు!"

"ఇది... ఇది.. అన్యాయం..." ఏకాంత్ బొంగురుగా అన్నాడు.

"ఇది నీ స్థాయిలో, నీ భార్యగా, పుట్టబోయే బిడ్డకు తల్లిగా నేను నీకు విధిస్తున్న శిక్ష!" రంజన కంఠం గంటలా మోగింది.

ఏకాంత్ చెయ్యి ఆమె భుజం మీంచి జారింది. మెల్లగా పైకిలేచి, దీనంగా రంజన వైపు చూశాడు. "రంజనా... అయాంసారీ.."

"అత్యాశవదిలి నువ్వు మనిషయ్యేదాకా రాజవర్మ గారి అల్లుడిగా బతకొచ్చు, రంజన భర్తగా బతకలేవు! గెటౌట్!"

•••

"రామానుజం గారూ, మీరొక సాయం చేయాలి..." ఎదురుగా కూచున్న లాయర్ రామానుజంతో అంది నిగమ.

"చెప్పండి"

"నా ఇంట్లో ప్రెస్‌మీట్ ఏర్పాటుచేయాలి. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా..."

"విషయం?"

"మొన్న నా కొడుకుల గురించిన వార్తలు వచ్చాయి. రేపు ఆ వార్తల గురించి నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను.."

రామానుజం ఆశ్చర్యంగా చూశాడు. 'మీ తత్వం నాకు తెలుసు. కొంతకాలం ఆగితే మంచిదేమో ఆలోచించండి".

"ఆలోచించడం అయింది, రామానుజం గారూ. ఆగడానికి అవకాశం లేదు.."

"మీ ఇష్టం. మీడియాను ఇన్వైట్ చేస్తాను" రామానుజం అన్నాడు.

•••

పేషంట్‌ను పంపించి వేసి, సంకేత్ కుర్చీలో వెనక్కివాలాడు. పేషంట్ల రాక కోసం ఎదురు చూడ్డం లేద తను. ఇది ప్రభుత్వాసుపత్రి. ఇక్కడ పేషంట్స్ గురించి ఆలోచించే అవసరం లేదు. అక్కడ తన ప్రైవేట్ క్లినిక్‌లో ఆలోచించాలి. ఎదురు చూడాలి!! ఇక్కడ పేషంట్లు వస్తే చిరాకు. అక్కడ రాకపోతే చిరాకు! రెండు చోట్ల రెండు రకాలుగా రియాక్టవుతోంది తన మనసు. సంకేత్ ఆలోచనలకు మొబైల్ పుల్‌స్టాప్ పెట్టింది. అందుకుని చూశాడు. కవిత.

"యస్ హనీ?"

"నువ్వు అబద్ధాలాడావ్!" కవిత కంఠంలో కోపం అతన్ని ఆశ్చర్య పరిచింది.

"అబద్ధాలేంటి?"

"మానసిక వైకల్యం ఉన్న పిల్ల, దుర్గ... గుర్తుందా? ఆ పిల్లను ఆ రోజు స్వయంగా నువ్వు హైదరాబాద్ తీసుకెళ్ళావ్. అవునా?"

"ఔను.."

"తరువాత ఏం చేశావ్?"

"ఏం చేశానో నీకూ, మన వాళ్ళందరికీ చెప్పాను!" సంకేత్ విసుగ్గా అన్నాడు.

"డాక్టర్ సంకేత్! నువ్వు మాకు, ముఖ్యంగా నాకు.. చేసింది చెప్పలేదు. చెప్పాలనుకున్న కథ చెప్పావ్!" కవిత ఆగ్రహంతో అంది. "ఏం చేశావో నేను చెప్తాను: దుర్గను కిడ్నీకేర్ సెంటర్‌కి నీ కారులో తీసుకెళ్ళావ్. హెల్ప్‌లెస్‌గా ఉన్న ఆ అమ్మాయి కిడ్నీ కోయించి, మీ అన్నగారి మామగారికి అతికించావ్! కిడ్నీకేర్ సెంటర్‌కి అమెరికానుండీ వచ్చే డాక్టర్ విలియమ్స్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశాడు. నీ కారులోంచి దుర్గను దింపి, వీల్ చెయిర్లో తీసుకెళ్ళిన దృశ్యాన్ని కళ్ళారా చూసిన వాళ్ళున్నారు...

"ఎ...వ...రు?" సంకేత్ కంఠం వణికింది.

"చెప్పను. రేపు పేపర్లో, ఎల్లుండి కోర్టులో - అంటే సమీప భవిష్యత్తులో ఆ వ్యక్తిని నువ్వు చూస్తావ్!"

"ఇదంతా... ఇదంతా... ఎవరు చెప్పారు?"

"నా అత్తగారు. మీ అమ్మ" కవిత గంభీరంగా అంది.

"కవితా... నేనొస్తున్నాను. అన్నీ వివరిస్తాను. నేను..."

"గుడ్ బై.. కిడ్నీ థీఫ్!"

సంకేత్ తన చెవుల్ని తానే నమ్మలేక పోయాడు. కవిత కనెక్షన్ కట్ చేసింది.

సంకేత్ కంగారుగా భార్య నంబర్ డయల్ చేశాడు. కవిత మొబైల్ స్విచాఫ్ చేసి ఉంది. సంకేత్ ఆదరాబాదరా లేచాడు.

సంకేత్, కవిత డయాగ్నోస్టిక్ సెంటర్‌కి వెళ్ళాడు. కవిత లేదు. ఇంటికి వెళ్ళాడు. మెయిన్ డోర్‌కి వేళ్ళాడుతున్న తాళం అతన్ని వెక్కిరించింది.

•••

తెలుగు టీవీ ఛానల్సు ప్రధానంగా ప్రసారం చేసిన వార్త ప్రేక్షకులనూ, ప్రభుత్వాన్నీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

ఒక ఐ.ఎ.యస్ అధికారి, దేశంలోని ఒక విదేశీ కంపెనీ సి.ఈ.వో., ఒక ఎం.బి.బి.యస్ డాక్టర్ అయిన తన ముగ్గురు కొడుకులూ, ధనదాహంతో వక్రమార్గం పట్టి చేసిన అక్రమాలను నిగమ అనే మహిళ నిస్సంకోచంగా, నిర్భయంగా, నిజాయితీగా వర్ణిస్తున్న ఆశ్చర్యకరమైన దృశ్యాన్ని ఆంధ్ర ప్రజానీకం అబ్బురపాటుతో వీక్షించింది.

ప్రభుత్వ డాక్టరుగా ఉద్యోగం చేస్తున్న చిన్నకొడుకు సంకేత్ ఒక మానసిక వికలాంగురాలైన యువతి కిడ్నీని కోయించిన వైనం వివరించిందామె.

టైటానియం ఖనిజం కుంభకోణంలో అమెరికా చట్టానికి అడ్డంగా దొరికిపోయిన రెండో కొడుకు సాకేత్ నిర్వాకాన్ని ఏకరువు పెట్టింది.

మూసీ ప్రాపర్టీస్ ల్యాండ్ మ్యుటేషన్ వ్యవహారంలో, టైటానియం కుంభకోణం వ్యవహారంలో ఐ.ఎ.యస్. ఆఫీసరైన పెద్దకొడుకు ఏకాంత్ అవినీతిని వివరించింది. తన మామగారి కిడ్నీ మార్పిడి వ్యవహారంలో అతని ప్రమేయాన్నీ విశదీకరించింది.

అవినీతి పరులైన కొడుకుల్ని సమాజం మీదికి వదిలినందుకు తల్లిగా ప్రాయశ్చిత్తం చేసుకుంటానంది నిగమ. రాజా అనే పోలీసు ఇన్‌స్పెక్టర్ తన అల్లుడని, అతను శేషాచలం అడవుల్లో సాగే ఎర్ర చందనం దొంగ రవాణాకు గుట్టుచప్పుడు కాకుండా సహకరిస్తూ, ఆర్జించిన వైనాన్ని వివరించింది. తన కుమార్తె నిశిత అతనిని వదిలి వచ్చేసిందంది.

ముగ్గురు కొడుకులకూ, అల్లుడికీ తన పరిధిలో శిక్ష విధిస్తానంది నిగమ. ఆ నలుగురితో పాటు, తన వాళ్ళయినందుకు తనకు కూడా శిక్ష విధించుకుంటానంది.

యాంకర్లు అడిగిన ప్రశ్నలకు తడుముకోకుండా, నిర్భయంగా సమాధానం చెప్పింది నిగమ. 'శిక్ష ఎలా విధిస్తారు?' అన్న ప్రశ్నకు సమాధానం న్యాయస్థానంలో చెప్తానంది...

•••

మరునాటి ఉదయం నిగమ ఫోటోలతో, ఆమె స్టేట్‌మెంట్స్‌తో, ప్రశ్నలకు సమాధానాలతో పేపర్లన్నీ నిండిపోయాయి. ఆమె ఫోటోలతో బాటు కొడుకుల ఫోటోలూ, అల్లుడు రాజా ఫోటో పేపర్లలో ప్రత్యక్షమయ్యాయి.

వెంటనే నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా నిగమ వార్తని అందుకుంది. ప్రతిపక్ష నాయకులు మూసీ ప్రాపర్టీస్ ల్యాండ్ మ్యుటేషన్ అక్రమం మీదా, టైటానియం స్కామ్ మీదా - ప్రభుత్వాన్ని నిలదీస్తూ దుమ్మెత్తిపోయసాగారు.

టీవీ ఛానళ్ళు మహిళలతో చర్చాకార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అట్టుడికిపోతోంది. చాలామంది స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నిగమ ఇంటికి క్యూ కట్టారు. వీటన్నింటి మధ్య ఊహించని సంఘటన ఒకటి జరిగింది...

ఆ రోజు రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో నిగమ ఇంటి డోర్‌బెల్ మోగింది. నిశిత వంటగదిలో ఉంది. నిగమ వెళ్ళి తలుపు తెరిచింది. గుమ్మంలో ఇద్దరు పురుషులు నిలుచుని ఉన్నారు. ఇద్దర్లో ఒక వ్యక్తిని తను చూసింది, అతనితో మాట్లాడింది. ఆయన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి! రెండో వ్యక్తి ఫోటోలను పేపర్లలో చూసింది.

"నిగమగారూ, నమస్కారం... గుర్తున్నానా!" అన్నాడు హెల్త్ మినిస్టర్.

"గుర్తున్నారు..." నిగమ అంది.

"వీరు సింహాచలం గారు. మన హోం మినిస్టర్ గారు..."

"నమస్కారమమ్మా!" సింహాచలం నమస్కరించాడు.

నిగమ ప్రతి నమస్కారం చేసింది.

"లోపలికి రావచ్చా! మీతో కొంచెం మాట్లాడాలి...." హెల్త్ మినిస్టర్ అన్నాడు.

"రండి"

అందరూ లోపలికి వెళ్ళారు. నిగమ సోఫాలు చూపించింది. మంత్రులిద్దరూ కూర్చున్నారు.

"ఏం లేదమ్మా... టీవీల్లో చూశాం. పేపర్లలో చదివాం. ముగ్గురూ మీ కడుపున పుట్టిన బిడ్డలు. ఒకరు మీ కన్నకూతురి భర్త. కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది. ఉద్యోగాల్లో ఇలాంటివి సర్వసాధారణం. మీరు కోర్టుకి వెళ్ళబోతున్నట్టు తెలిసింది.." హెల్త్ మినిస్టర్ ఆగాడు.

"ఈ వయసులో ఆ శ్రమ మీకెందుకూ! అని అనిపించి, మీతో చర్చించాలని, ఒక సామరస్యపూర్వకమైన మార్గం చూపించాలని వచ్చాం..." హోం మినిస్టర్ అందుకుని అన్నాడు. "చాలామంది పెద్దలూ, అధికారులూ... అనవసరమైన పంచాయతీ. మీరు సరేనంటే - మనం మనం మాట్లాడుకుందాం".

"ఈ చర్చల్లో మనతోబాటు మరికొందరు ఉంటే మంచిదనిపిస్తోంది..." నిగమ సాలోచనగా అంది.

"ఎవరో చెప్పండి. పిలిపిస్తాం?" హోం మినిస్టర్ హుందాగా అన్నాడు.

"మీరెందుకు? నేనే ఫోన్ చేస్తాను. అందరూ మీకు తెలిసినవాళ్ళే. మిమ్మల్నీ తెలిసినవాళ్ళే. టీవీ ఛానల్స్ వాళ్ళు. రమ్మంటాను.." అంటూ నిగమ టీపాయ్ మీదున్న మొబైల్ అందుకుంది.

మినిస్టర్లు పిచ్చివాళ్ళుగా ముఖాలు చూసుకుని, తటాలున లేచి నిలబడ్డారు.

"ఆగండమ్మా, ఆగండి! మీరు ఎవర్నీ పిలవాల్సిన పనిలేదు! మేం వెళ్తున్నాం. నమస్కారం! దయచేసి మేం వచ్చినట్టు ఎవ్వరికీ చెప్పకండి" హోం మినిస్టర్ కంగారుగా అన్నాడు.

ఆదరాబాదరా గుమ్మం వైపు వెళ్తున్న మంత్రుల్ని నిగమ తదేకంగా చూస్తూ ఉండిపోయింది.

"రిస్కేమో ఆలోచించు అంటే విన్నావా?" హోం మినిస్టరంటున్నాడు. "వద్దయ్యా అని కూడా అన్నట్టు గుర్తు!"

"మీరేమీ అన్లేదు గానీ, అమ్మ కదా అనుకున్నా. అగ్నిగుండమని నాకేం తెలుసు?" హెల్త్ మినిస్టర్ అంటున్నాడు.

వాళ్ళని మాయం చేస్తూ తలుపు మూసుకుంది.

(ముగింపు వచ్చేవారమే)



ఆరోగ్యమే మహాభాగ్యం

వ్యాయామంతో వ్యాధులు పరార్

క్రమం తప్పని వ్యాయామంతో ఐదురకాల వ్యాధులను దూరం చేసుకోవచ్చు అంటున్నారు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ యూనివర్శిటీ పరిశోధకులు. వారంలో 15 నుంచి 20 గంటలు బ్రిస్క్ వాకింగ్ లేదా ఆరు నుంచి ఎనిమిది గంటలు రన్నింగ్ చేసినట్టయితే బ్రెస్ట్, బౌల్ కేన్సర్, షుగర్, గుండెజబ్బులు, పక్షవాతం నుంచి తప్పించుకోవచ్చన్న విషయం వీరి అధ్యయనంలో వెల్లడైంది. రోజుకి సుమారు రెండు గంటలు నడక లేదా ఒక గంట రన్నింగ్ చేయడం వలన పై సమస్యల బారిన పడకుండా ఉండవచ్చు అని వీరు స్పష్టం చేస్తున్నారు. ఆరుదేశాలలో సుమారు నాలుగు సంవత్సరాల పాటు చేసిన పలురకాల అధ్యయనాల అనంతరం వీరు పై విషయం ధృవీకరించారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చన్న విషయాన్ని గతంలో చాలా అధ్యయనాలు వెల్లడిచేశాయి. అయితే కచ్చితంగా వారంలో ఇన్ని గంటల పాటు వ్యాయామం చేస్తే ఈ ఫలితం పొందవచ్చన్న విషయం తమ అధ్యయనంలో వెల్లడైందని అధ్యయనవేత్తలు చెబుతున్నారు. చాలామంది రోజులో గంట వాకింగ్, అరగంట రన్నింగ్ చేసేసి, శారీరక వ్యాయామానికి దూరంగా ఉంటారనీ ఇలా చేయడం వలన పెద్దగా ఉపయోగం ఉండదని వారు అంటున్నారు. వీరు వాకింగ్ లేదా రన్నింగ్‌తో పాటు తోటపని, మెట్లు ఎక్కడం దిగడం, ఇంటిపనిలాంటివి తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేస్తున్నారు. అప్పుడే ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా తప్పించుకునే వీలుందని సూచిస్తున్నారు.

లంచ్‌బాక్సుల్లో అనారోగ్యం

పిల్లల లంచ్‌బాక్సుల్లోనే అనారోగ్యం దాగి ఉంటుంది అంటున్నారు పరిశోధకులు. పిల్లలకు ఇష్టమన్న కారణంతో తల్లులు లంచ్‌బాక్స్‌ల్లో పేస్ట్రీలు, చాకోబార్‌లు, చిప్స్ వంటి పదార్థాలు పెడుతుంటారు. ఇవే వారి అనారోగ్యానికి 98శాతం కారణం అవుతాయన్న విషయం వీరి పరిశోధనల్లో వెల్లడైంది. పై పదార్థాలను తీసుకున్న పిల్లలు చాలా త్వరగా ఊబకాయానికి గురవుతారనీ, అంతేకాకుండా చిన్నతనంలోనే టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వీరు హెచ్చరిస్తున్నారు. వీటికి అలవాటు పడిన పిల్లల్లో జీవక్రియలు క్రమం తప్పుతాయని అంటున్నారు. పిల్లల ఆరోగ్యం తల్లుల చేతిలోనే ఉందన్న విషయాన్ని మరిచిపోకూడదనీ వారు చెబుతున్నారు.

అధిక శ్రమతో ముప్పు

ఇంటా బయటా తీరికలేకుండా కష్టపడే మహిళల జీవితకాలం క్రమేపీ తగ్గిపోతుందనీ వీరు త్వరగా మృత్యువుకు చేరువ అవుతారనీ ఒహియో స్టేట్ యూనివర్శిటీ పరిశోధకులు అంటున్నారు. ఇంట్లో ఉండే మహిళలకన్నా ఉద్యోగాలు చేసే మహిళలకు ఎక్కువ విశ్రాంతి అవసరం అంటున్నారు వీరు. విశ్రాంతి లేకుండా అదేపనిగా పనిచేసే మహిళలు త్వరగా అనారోగ్యం పాలవుతారని చెబుతున్నారు. వారంలో 30 నుంచి 40 గంటలు చొప్పున ఏళ్ళ తరబడి పనిచేసే మహిళల్లో కేన్సర్, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న విషయం వీరి పరిశోధనల్లో స్పష్టమైంది. వారంలో 60 గంటలు పనిచేసేవారిలో ఈ ముప్పు మూడురెట్లు ఎక్కువగా ఉంటుందని వీరు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ గంటలు పనిచేసే మహిళలకు ఎక్కువ విశ్రాంతి అవసరం అవుతుందని వీరు స్పష్టం చేస్తున్నారు.

బరువు తగ్గించే మామిడి

బరువు తగ్గించడానికి పైనాపిల్ దోహదం చేస్తుందన్న సంగతి తెలిసిందే! ఇప్పుడు మరో పండు కూడా అధిక బరువును, టైప్-2 డయాబెటీస్‌ను అదుపు చేస్తుందన్న విషయం అమెరికాలోని ఒక్లహామా యూనివర్శిటీ పరిశోధకులు వెల్లడించారు. మామిడి పండులోని ఫైబర్ కొవ్వును తగ్గించడానికి సహాయ పడుతుందన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. సుమారు 60 ఎలుకలకు పన్నెండు వారాల పాటు మామిడిపండు తినిపించి అనంతరం వాటి బరువును పరిశీలించారు. వీటి బరువులో స్పష్టమైన మార్పును పరిశోధకులు గుర్తించారు. మామిడిలోని ఫైబరే బరువు తగ్గడానికి కారణం అని వీరు చెబుతున్నారు. అయితే ఈ పండును ఎక్కువగా తీసుకున్నా బరువు పెరిగే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. అధికబరువు కలిగిన వారు వైద్యుల సలహా మేరకు మామిడిపండును తీసుకుంటే మంచి ఫలితం పొందవచ్చని వీరు అంటున్నారు.

-అవినాష్



ప్లెజర్ పాయింట్

-బాలాజీ.ఎం

మైథిలి... మత్తెక్కించిన పెద్దపెద్ద కళ్ళు, కోటేరు ముక్కు, విల్లులా వంగి కిక్కెక్కించిన అధరాలు, పొడవాటి మెడ, దానికింద జడ. ఇంకా చూపు మరల్చనీయని ఎద సంపద, ఉందా? లేదా? అన్నట్టు గగనంలో కుసుమంలాంటి సన్నని నడుము, మధ్యలో చూపు స్తంభింపజేసిన లోతైన నాభి, ఇంకొంచెం కింద పుష్టిగా కనిపించే జఘనం, కనిపించీ కనిపించనీయకుండా వీటన్నిటినీ దాచాలని ప్రయత్నించిన పద్ధతైన దుస్తులు.. అడుగు కదిపినప్పుడు ఎగిసిపడే ఆమె ఎదఅందాలు, పెదవి విప్పినప్పుడు జాలువారిన అధరసుధలు, గొంతు విప్పినప్పుడు కట్టిపడేసిన స్వర మధురిమలు, నడకలో ప్రతిధ్వనించిన హంసధ్వని రాగాలు.. ఒకటేమిటి? మొదటిసారి ఆమెని చూడగానే.... పోతపోసిన శిల్పంలాంటి ఆమె అందాలన్నీ మత్తుమందుచల్లి ఆకాష్‌ని రెచ్చగొట్టి చూపు మరల్చనీయలేదు. ఆఫీసులో ఆమెను చూసిన తొలిక్షణమే అతని మనసు చిత్తుచిత్తయింది. ఉదయం తొమ్మిది దాటినా ఆకాష్‌లో అవే ఆలోచనలు. నిద్ర లేవకుండా బెడ్‌మీద దొర్లుతూనే ఉన్నాడు. ఆ రోజు ఆదివారం. హైదరాబాద్ పోచారం దగ్గరున్న టౌన్‌షిప్‌లో ప్రముఖ హీరో షూటింగ్ జరుగుతోంది.

"ఒరేయ్! ఆకాష్.. సూపర్‌స్టార్ షూటింగ్. రారా! వెళ్దాం. హీరో హీరోయిన్ల మధ్య రొమాంటిక్ సీన్లు తీస్తున్నారట" రూమ్మేట్ సునీల్ అన్నాడు.

"షూటింగ్ ఏం చూస్తాం రా! బోర్. కావాలంటే నువ్వెళ్ళు"

"నీ ఖర్మ... షూటింగు చూడటానికి అమ్మాయిలందరూ వచ్చారు. అందులో నువ్వేదికే ఆ... థిలి... మైథిలి.. ఉండొచ్చేమో!" అన్నాడు సునీల్.

"అయితే ఉండరాబాబూ! ఐదు నిమిషాల్లో వచ్చేస్తా!" అంటూ లేచి వేగంగా వాష్‌రూంలో దూరాడు ఆకాష్.

•••

షాపింగ్ కాంప్లెక్సులున్న టౌన్‌షిప్ కూడలిలో ఎ.టి.ఎం. దగ్గర షూటింగ్ జరుగుతోంది. ప్రొడక్షన్ వ్యాన్లు, రిఫ్లెక్టర్లు, గొడుగులు, జనరేటర్లు, ట్రాలీ, క్రేన్లు, కెమెరా, అసిస్టెంట్లు, మేకప్‌కుర్రాళ్ళు.. షూటింగు వాతావరణంతో అంతా హడావిడిగా ఉంది. షూటింగ్ స్పాట్ చుట్టూ వలయంలా తాడు పట్టుకుని జనాన్ని కంట్రోలు చేస్తున్నారు సెక్యూరిటీ మనుషులు, పోలీసులు.

హీరో హీరోయిన్లకి సీనుచెప్పి, మానిటర్ ముందు కూచున్నాడు డైరెక్టరు. కెమెరామెన్ లైటింగ్ చూసుకుంటున్నాడు. అసిస్టెంట్ డైరెక్టర్ హీరోయిన్‌కి డైలాగ్స్ చెబుతున్నాడు. చిన్నషార్టు, పొట్టి టీ షర్టుతో ఫుల్‌మేకప్‌తో ఉన్న నార్తిండియన్ హీరోయిన్ అందాలపై చుట్టూ ఉన్నవాళ్ళు ఎక్స్‌రే కళ్ళతో సెక్స్‌రేస్ పంపుతూ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు.

డైరెక్టర్ మైక్ పట్టుకుని సైలెన్స్, రెడీ.. 'క్లాప్' అని అరిచాడు. క్లాప్‌బోయ్ క్లాప్ కొట్టాడు. 'రెడీ కెమెరా... స్టార్ట్ యాక్షన్' చెప్పాడు డైరెక్టర్. ఏటిఎం ముందు క్యూలో నిలబడ్డాడు హీరో. హీరోయిన్ ఏటిఎం లోపలికి వెళ్ళింది.

"ఒ.కే.... కట్" అరిచాడు డైరెక్టర్.

లొకేషన్ మారుస్తున్నాడు కెమెరామెన్. కాలుమీద కాలేసుకుని గొడుగుకింద కూర్చున్న హీరోయిన్ ఇంగ్లీష్ నవలలో పేజీలు తిప్పుతోంది. చుట్టూ ఉన్న అబ్బాయిలంతా ఆమె అందాలతో కనువిందు చేసుకుంటున్నారు.

అమ్మాయిల్ని నెట్టుకుంటూ సునీల్ ముందుకెళ్ళబోతుంటే వాళ్ళంతా అతన్ని వెనక్కి నెట్టేశారు.

హీరోయిన్‌కి దగ్గరగా నిలబడిన ముందు వరసలోని అమ్మాయిలు "సెల్ఫీప్లీజ్" అంటుంటే, హీరోయిన్ లేచి వాళ్ళకి దగ్గరగా వచ్చి సెల్ఫీకి ఫోజిచ్చింది.

"ఏయ్... మైథిలీ! నువ్వూ ముందుకు రా!" పెద్దగా అరిచింది ముందువరసలో ఉన్న ఒక అమ్మాయి. అప్పుడు చూశాడు ఆకాష్ తన ముందు నిలబడిన మైథిలిని. హీరోయిన్‌కంటే ఎన్నోరెట్లు సహజమైన అందంతో మెరిసిపోతున్న మైథిలిని రెండోసారి చూసేసరికి మనసు ఎగిరి గంతేసింది.

హీరోయిన్‌తో కలిసి సెల్ఫీ దిగుతున్న మైథిలిని తన సెల్‌లో పిక్ తీశాడు ఆకాష్.

షాట్‌రెడీ అని డైరెక్టర్ మైక్‌లో అరవడంతో హీరోయిన్ వెళ్ళిపోయింది. 'వెనక్కి జరగండి' అంటూ ముందున్న వాళ్ళని సెక్యూరిటీ వెనక్కి నెట్టెయ్యడంతో వెనకే నిలబడ్డ ఆకాష్ మీద వాలిపోయింది మైథిలి. ఆమె వెనకభాగాలు, అతని ముందు భాగాలకి తగుల్తుంటే, ఆకాష్‌కి ఎక్కడెక్కడో విద్యుత్ ప్రకంపనలు మొదలయ్యాయి. మైథిలి వెనక్కి చూసుకోకుండా మీదికి వాలిపోతుంటే, పడిపోకుండా ఆమె భుజం పట్టుకుని నిలబెట్టాడు. మైథిలి చటుక్కున వెనక్కి తిరిగి చూసింది.' అంతే! ఆకాష్ గుండెలో ఒక్కక్షణం శ్రుతిలయలు గతి తప్పి తాళం వెయ్యటం మొదలెట్టాయి.

చక్రాల్లాంటి ఆమె కళ్ళు పండు వెన్నెల గనుల్లా కన్పించాయి. అందమైన వదనం అరుణోదయ కమలంలా, దొండపండ్ల లాంటి అధరాలు సుమధుర మధుకలశాల్లా కనిపించాయి.

"థాంక్యూ" అని ముందుకు జరిగింది మైథిలి.

ఆమె స్వరం విన్నాక సర్వం మరచిపోయాడు ఆకాష్. చుట్టూ జనం, షూటింగ్ సంగతే గుర్తులేదతనికి.

"ఒరేయ్! ఆకాష్... హీరోతో సెల్ఫీ దిగుదాం రా!" అని ఆకాష్ చెయ్యి పట్టి ముందుకు లాగాడు సునీల్. వెనక నిలబడ్డ అబ్బాయిలంతా ఒక్కసారిగా ప్రవాహంలా ముందుకి రావటంతో, ఆకాష్ తన ముందున్న మైథిలి మీద పడకుండా నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. కానీ వెనక వాళ్ళు నెడుతుంటే మైథిలిని పట్టుకోక తప్పలేదు ఆకాష్‌కి. ఎక్కడ పట్టుకోవాలో అర్థంగాక కంగారులో నడుము వాటేసుకున్నాడు.

తొలిసారి స్త్రీ స్పర్శ మెత్తగా చేతులకి తగుల్తుంటే ఆకాష్‌కి శరీరంలో చలనం మొదలైంది. మైథిలి వేగంగా తలతిప్పి వెనక్కి చూసిందిగానీ "హెల్ప్‌లెస్" అన్నట్టు మొహంపెట్టాడు ఆకాష్.



అతని చేతులు తప్పించి బలంగా వెనక్కి నెట్టింది మైథిలి. కానీ వీలుపడలేదు. ఆమె వెనక భాగాలన్నీ అతనికి హత్తుకుంటుంటే, "ఇలా మీదపడితే ఎలాగండీ!" అంది చిరాగ్గా.

అంతలో డైరెక్టర్ షాట్‌రెడీ అనడంతో సెక్యూరిటీ పోలీసులు ముందు నిలబడ్డవాళ్ళని వెనక్కి బలంగా నెట్టెయ్యడంతో మైథిలి ఆకాష్‌కి పూర్తి అభిముఖంగా అతని మీద వాలిపోయింది. వెనక వాళ్ళు ముందుకి, ముందువాళ్ళు వెనక్కి తోపులాటలో.. ట్రాఫిక్‌జాం అయినట్టు ఆకాష్, మైథిలి దగ్గరగా, అతిదగ్గరగా, ఇద్దరి మొహాలు దగ్గరగా... ఆమె ఎదఎత్తులు ఆకాష్ గుండెల్ని అదుము తున్నాయి.

అంతే! ఇద్దరి శరీరాల్లో షాక్ కొట్టినట్టు ప్లెజర్ పాయింట్స్ స్టిమ్యులేట్ కాసాగాయి. మనసుల్లో రాగం, తానం పల్లవి మొదలయ్యాయి.

"జరగండి, జరగండంటూ" పోలీసులు మళ్ళీ నెట్టెయ్యడంతో పడిపోకుండా ఆకాష్ చుట్టూ గట్టిగా చేతులు బిగించింది. క్షణమే అయినా ఆకాష్ ఒంట్లో అది జాకీర్‌హుస్సేన్ తబలా 'తీన్‌తాళ్' వాయించి నంత ఆనందఝరి తాండవం చేసింది.

ఇద్దరి తనువుల్లోనూ అలజడి.

మరుక్షణంలో ఆమె అతనికి దూరంగా జరిగి వెళ్ళిపోతుంటే శరీరంనుండి ఓ భాగం విడివడి వెళ్ళినంతగా విలవిల్లాడింది ఆకాష్ మనసు.

ఆమె ఫ్రెండ్స్‌తో వెళ్తున్నవైపు చూశాడు. కొంత దూరం వెళ్ళి మైథిలి వెనక్కి తిరిగి చూసేసరికి ఆకాష్ గుండె జారి గల్లంతయింది.

సునీల్‌ని షూటింగ్ దగ్గరే వదిలేసి, మైథిలి వెళ్ళిన వైపు వెళ్ళాడు. ఆమె కోసం వెతికాడు. ఎక్కడా కనిపించలేదు.

రూమ్‌కెళ్ళి వాట్సప్, ఫేస్‌బుక్‌లో గాలించాడు. ఊహుఁ... సునీల్‌ని వెంటేసుకుని వాకింగ్ పేరుతో సాయంత్రం టౌన్‌షిప్ రోడ్లన్నీ తిరిగాడు.

•••

రెండ్రోజుల తర్వాత ఆఫీసులో లంచ్‌టైంలో ఫుడ్‌కోర్ట్‌లో భోంచేస్తున్న ఆకాష్‌కి ఎదురుగా మైథిలి ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ కనిపించింది. ఆకాష్‌లేచి ఆమె దగ్గరకెళ్ళి "మైథిలి గారూ!" అన్నాడు.

వెంటనే వెనక్కి తిరిగి చూసింది కానీ గుర్తుపట్టనట్టు మొహంపెట్టి, "ఎస్" అంది.

"వన్ మినిట్ ప్లీజ్"

ఫ్రెండ్స్ దగ్గర నుంచి పక్కకొచ్చి ఏమిటన్నట్టు? చూసింది.

"మొన్న టౌన్‌షిప్‌లో షూటింగ్‌దగ్గర, మీరూ నేనూ... గుర్తొచ్చిందా?"

"ఎ...క...డ?" అంది కొత్తబంగారు లోకం సినిమాలో హీరోయిన్లా...

"అదీ... అదీ..." మళ్ళీ ఆమెకి గుర్తు చెయ్యడానికి ప్రయత్నించాడు. ఆమె గుర్తురానట్టు నటిస్తోంది.

'వసంతకోకిల' సినిమా క్లైమాక్సులో శ్రీదేవికి తనెవరో గుర్తు చెయ్యడానికి పాట్లుపడే కమల్‌హాసన్‌లా మారింది ఆకాష్ పరిస్థితి. "అదేనండీ , మీరు, నేనూ.." అని గుర్తు చేస్తుంటే,

"ఏదండీ! సారీ... నాకిలాంటివి నచ్చవు.." అని వెళ్తున్న ఆమెతో, "మైథిలిగారూ! ప్లీజ్" అంటున్నా ఆమె వినిపించుకోకుండా వెళ్ళిపోయింది. చిన్నబుచ్చుకుని వెనక్కి తిరిగినా ఆకాష్ మనసు మాత్రం ఆమె మైథిలే అని గట్టిగా చెబుతోంది.

ఆరోజు రాత్రి ఆకాష్‌కి నిద్రలో, కలలో, కౌగిలిలో మైథిలి, మైథిలి, మైథిలి.... అర్ధరాత్రి మెలకువ వచ్చింది. ఇక లేచి కూచుని జాగారం చేశాడు.

•••

ఆకాష్, సునీల్ ఉప్పల్ మల్టీప్లెక్స్‌లో సినిమా చూసి బయటికొచ్చేసరికి వర్షం ఉధృతంగా పడుతోంది. టైము రాత్రి ఎనిమిదైంది.

కాసేపు థియేటర్ దగ్గరే వెయిట్ చేశారు. వర్షం తగ్గుముఖం పట్టడంతో ఇద్దరూ బైక్‌మీద బయల్దేరారు. వర్షం సన్నగా పడుతోంది. బోడుప్పల్ సమీపించగానే వర్షం పెద్దదయింది. బస్టాండు షెల్టర్‌లో ఆగారిద్దరూ. కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ యధాలాపంగా పక్కకి చూశాడు ఆకాష్.

అంతే! షాక్కొట్టినట్టు కళ్ళు నులుముకుని మరీ చూశాడు.

"మైథిలి!?!"

పూర్తిగా తడిసిపోయి వణుకుతూ నిలబడుంది. వెంటనే పక్కగా వెళ్ళి "మైథిలి గారూ! అన్నాడు.

> **అతణ్ణి తనవైపు లాక్కుని పెదాలు కలిపింది. వారిద్దరిలో ప్లెజర్ పాయింట్స్ జూలు విదిల్చిన సింహాల్లా నిద్రలేచాయి. ఇక తనువుల పోటీ మొదలైంది. ఆమెను అణువణువునా వశపరుచుకున్నాడతను.**

తలతిప్పి చూసింది.

"నన్ను గుర్తుపట్టారా?" ఆ రోజు షూటింగ్. మనిద్దరం.." చలికి వణుకుతూనే నవ్వింది.

"మీరేంటిక్కడ?!"

"మా బాబాయి వాళ్ళింటికి ఎల్.బి.నగర్ వెళ్తుంటే.. వ.. ర్షం.."

"ఎలా వెళ్తారు?"

"మోపెడ్ మీద"

ఆకాష్ దాన్ని చూసి "పన్జేస్తోందా?" అన్నాడు.

"యా!"

వాళ్ళిద్దర్నీ చూసి సునీల్ సైలెంటై పోయాడు.

"మీరూ ఇన్ఫోసిస్సే కదా!" అన్నాడు.

"అవును.. నాకు సునీల్ తెలుసు. అతని ఫ్రెండ్‌గా నీ గురించి తెలుసు"

"ఒరేయ్! మిత్రద్రోహీ!" అన్నాడు పక్కనున్న సునీల్‌తో.

పది నిమిషాల్లో వర్షం తగ్గింది.

"మీరిప్పుడు ఈ బైక్‌లో రావటం అంత సేఫ్టీ కాదు. మీకు అభ్యంతరం లేకపోతే నాతో బైక్ మీద రండి.. సునీల్ మీ మోపెడ్ మీద వస్తాడు" అన్నాడు ఆకాష్.

"వద్దండీ! నేను రాగలను".

"యాజ్ యు విష్" అని, సునీల్‌తో

"రారా! మిత్రద్రోహీ!" అన్నాడు.

మైథిలి మోపెడ్ స్టార్ట్ చేసింది. బైక్ స్లోగా పోనిస్తూ ఆమెని ఫాలో అవుతున్నాడు ఆకాష్.

"ఏరా! ఆ అమ్మాయి కోసం నేను కళ్ళు కాయలు కాసేట్టు వెతుకుతుంటే, నీకు తెలిసీ చెప్పవట్రా మిత్రద్రోహీ!"

"మాటమాటకీ మిత్రద్రోహీ అనకురా బాబూ! తనే నీతో చెప్పొద్దంది.

"చిన్నప్పట్నుంచీ తెల్సిన నాకంటే నిన్నమొన్న తెల్సిన ఆ అమ్మాయే నీకు ముఖ్యమా?" అన్నాడు ఆకాష్ తీవ్రంగా.

"చెవులకి చెబితే వింటాయి.. నీలా, కొమ్ములకి ఎదురు తిరిగితే కుమ్ముతాయి అమ్మాయిల్లా" నాకెందుకొచ్చిన గొడవ! నన్ని రికించకు" అన్నాడు సునీల్.

మైథిలి బైక్ సి.పి.ఆర్.ఐ. సమీపంలోకి వెళ్ళగానే ఆగిపోయింది. ఆకాష్ బైక్ ఆపాడు.

"ఏమైంది? పెట్రోలుందా?" అడిగాడు ఆకాష్.

"ఉంది"

ఆకాష్ బైక్ దిగి మోపెడ్ స్టార్ట్ చెయ్యడానికి ప్రయత్నించాడు.

స్టార్టవటం లేదు. అంతలో కరెంటుపోయింది. వీధి దీపాలు ఆరిపోయాయి. వచ్చేపోయే వాహనాల వెలుతుర్లో ముగ్గురూ మొహాలు చూసుకున్నారు. మళ్ళీ వాన మొదలైంది.

"మైథిలి గారూ! నా బైక్ మీదెళ్దాం వచ్చెయ్యండి.. మీ బైక్ సునీల్ నెట్టుకొస్తాడు".

"నేనా?!" కంగారుగా అన్నాడు సునీల్.

"నీలాంటి మిత్రద్రోహికి ఇదే సరైన పనిష్మెంటు" అని, మైథిలితో 'రండి, వాన పెద్దదవుతోంది' అన్నాడు.

"సారీ! సునీల్" అని ఆకాష్ బైక్ వెనక కూచుంది మైథిలి. 'మీ ఇద్దరికీ ప్లెజరూ, నాకు పనిష్మెంటా?" అని వాళ్ళు వెళుతున్నవైపేచూస్తూ మోపెడ్ ముందుకు నెట్టాడు సునీల్.

వర్షం, చలి వణుకు పుట్టిస్తోంది. ఆకాష్ బైక్ వేగంగా వెళ్తోంది. మైథిలి వణుకుతూ ఆకాష్‌ని గట్టిగా కౌగిలించుకుంది. అంతే! అంత చలివానలోనూ ఆకాష్ ఒంట్లో వేడి రాజుకోసాగింది. ఆమెకీ అలానే ఉంది. ఆమె హత్తుకుంటున్నకొద్దీ ఇద్దరి శరీరాల్లో ప్లెజర్ పాయింట్స్ అన్నీ స్టిమ్యులేట్ అవటం మొదలెట్టాయి. తనువుల్లో మధురిమలన్నీ సంగతులు పలకసాగాయి. అతని భుజం మీద తలాన్చింది. ఆమె వెచ్చని ఊపిరి మెడమీద తగుల్తుంటే హాయి హాయిగా ఆమని సాగే.... అన్నట్టుందతనికి.

"మైథిలిగారూ! మనం... పెళ్ళి చేసుకుందామా?" అడుగుదామనుకున్నాడు.

"ఈ కౌగిలి ఇలాగే ఈ వర్షం సాక్షిగా శాశ్వతమైతే.." అనుకుందామె. వర్షం ఉధృతి పెరిగింది. రోడ్డు పక్కన చెట్టుకింద బైక్ ఆపాడు ఆకాష్. పక్కపక్కనే నిలబడ్డారిద్దరూ. పూర్తిగా తడిసి ముద్దైపోయారు. ఆమె వణుకుతోంది. ఉన్నట్టుండి.. అమాంతం ఆమెని తనవైపు తిప్పుకుని "ఈ వర్షం సాక్షిగా..." అని ఆమె పెదవుల్ని తన పెదవుల్తో

లవర్‌తో అమీ చక్కర్లు

బాలీవుడ్ విలన్ ఉపేన్‌పటేల్‌తో అమీజాక్సన్ పీకల్లోతు ప్రేమలో పడిపోయిందన్న వార్తలు బాలీవుడ్‌లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. వీరిద్దరూ కలిసి రెస్టారెంట్లకూ, పబ్‌లకూ తిరిగేస్తున్నారుట! వీరిద్దరి గురించి బాలీవుడ్‌లో వస్తున్న పుకార్ల గురించి అమీ చెవిన పడినా పెద్దగా పట్టించుకోవడం లేదట! ఈ విషయం మీద అడిగిన వారికి కూడా ఓ చిరునవ్వు సమాధానంగా ఇస్తోందే తప్ప ఆ వార్తలను సమర్థించడం లేదా ఖండించడం చేయకపోవడంతో ఈ వార్తలు నిజమే కావచ్చు అంటున్నారు బాలీవుడ్ జనాలు.

మూసేశాడు. వాహనాల లైట్ల వెలుగు ఓ పక్క, మొహాల మీదనుండి ధారలుగా దిగుతున్న వర్షపు నీళ్ళు మరోపక్క... అయినా ఇద్దరి పెదవుల్లో రక్తం వెచ్చగా ప్రవహించసాగింది. సెకన్లు దాటి నిమిషాల్లోకి వెళుతున్నా, పరిసరాలతో పన్లేకుండా ఒకరిలో ఒకరు ఐక్యమై ఇద్దరూ ఆ అధరామృత సుఖాన్ని ఆస్వాదించసాగారు. చటుక్కున ఆమె అతన్నుంచి దూరంగా జరగబోయింది. ఆకాష్ వదలకుండా గాఢంగా కౌగలించుకుని వదిలేశాడు.

"ఈ వర్షం సాక్షిగా అడుగుతున్నా! నన్ను పెళ్ళి చేసుకుంటావా?" అడిగింది మైథిలి.

"మన పెళ్ళైపోయిందిగా!" అన్నాడామె చేతిలో చెయ్యేసి.

●●●

సరిగ్గా నెలరోజుల తర్వాత పెద్దవాళ్ళని ఒప్పించి, పెళ్ళి చేసుకున్నారు ఆకాష్, మైథిలి. ఒక్కటైన మనసులతో బాటు, పెళ్ళికిముందు ఒకరి స్పర్శ, మరొకరి స్పర్శ, కలగలసి ఇద్దరి శరీరాల్లో స్టిమ్యులేట్ అయిన ప్లెజర్ పాయింట్లన్నీ తొలిరాత్రి ఉపశమనం కోసం ఉవ్విళ్ళూరుతున్నాయి.

పాల గ్లాసుతో సంప్రదాయంగా గదిలోకి వచ్చిన మైథిలిని అమాంతం ఎత్తుకుని మంచం మీదకి చేర్చాడు.

"నాదనేదీ నీదేనోయ్... నీదనేదీ నాదేనోయ్" అందతని చెవిలో. ఇద్దరి మధ్య వస్త్రాలు అడ్డు తప్పుకున్నాయి. తెల్లని ఆమె పాదాల్ని పెదవులతో స్పృశిస్తూ, అరికాళ్ళలో వేలితో రాస్తుంటే అక్కడున్న ప్లెజర్ పాయింట్స్ ఉత్తేజమై మైథిలి తనువులో విద్యుత్ కంపనలు మొదలయ్యాయి. అక్కణ్ణుంచి పైకొచ్చి నగ్నంగా కనిపిస్తున్న నాభి లోయను పెదవుల్తో ముద్దాడుతుంటే, మైథిలిలోని రతీదేవి నిద్రలేచి స్పందనతో చిందులెయ్యసాగింది. ఆమె సన్నని నడుముమీద అతని చేతులు సున్నితంగా బిగుసుకుంటుంటే అక్కడ ఉల్లాసం గగనంలో కుసుమంలా రెపరెపలాడింది. కొంచెం పైకొచ్చి ఆమె ఎదమీద అధరాల ముద్రలేస్తుంటే అక్కడున్న మధురిమలు ఉవ్వెత్తున కడలి అలల్లా ఎగిసిపడ్డాయి. మైథిలి ఆగలేక, ఆకాష్‌ని మీదికి లాక్కుని కోరికతో అదురుతున్న అధరాల్ని, అతని అధరాల్తో బంధించింది. అంతే! ఆ గాఢతకి ఇద్దరి శరీరాల్లోని ప్లెజర్ పాయింట్లన్నీ జూలు విదిల్చిన సింహాల్లా నిద్రలేచాయి. ఇద్దరి మధ్య తనువుల పోటీ మొదలైంది. పురి విప్పిన నెమలిలా ఆమె తనువు శృంగార నాట్యం చేస్తూంటే, సుమధనువులా మారిన ఆమెని అణువణువూ వశపరుచుకున్న విజయోత్సాహంతో ఆమె హృదయం మీద చెరగని సంతకంలా తలాన్చాడు ఆకాష్ విశ్రాంతిగా.

●●●

రెండేళ్ళపాటు స్వర్గసుఖాల్ని అవిశ్రాంతంగా అణువణువూ రతీ మన్మథుల్లా అనుభవించారు ఇద్దరూ.

ఆ రోజు రాత్రి బెడ్రూంలో

"ఎవరికి? కంటిన్యూగా మెసేజ్‌లు పంపుతున్నావు?" అడిగింది మైథిలి.

"ఫ్రెండ్‌కి" అన్నాడు ఫోన్ ఆఫ్ చేసి.

"ఫ్రెండ్‌కా? ఫ్రెండికా?" అంది అనుమానంగా.



నాటకరంగంలో ఎదురులేదు
సినీరంగంలో తిరుగులేదు
ఏ పాత్రనైనా అవలీలగా పోషించేవ్యక్తి
ప్రేక్షకుల ఆదరాభిమానాలు
అశేషంగా అందుకున్న సమున్నతశక్తి
నటనకోసమే పుట్టి పెరిగిన
కోట శ్రీనివాసరావు
కథాకథనం

జీవితమే ఒక ప్రతిఘటన

మీకోసం... త్వరలో

“నువ్వేవరనుకుంటే వాళ్ళకి’...

“ఓ! ఈ మధ్య అమ్మాయిలతో క్లోజ్‌గా మూవ్ అవుతున్నట్టున్నావ్!”

“సిల్లీగా మాట్లాడకు. ప్రొఫెషనల్‌గా ఏదైనా మాట్లాడితే... అయినా ఈమధ్య నీలో స్పందనలు తగ్గి, అనుమానం ఎక్కువవుతోంది” అన్నాడు.

“ఎప్పుడూ ఒకేలా ఉండటానికి నేనేం యంత్రాన్ని కాదు”.

“నేను మంత్రం వేస్తాగా!” అంటూ ఆమెని దగ్గరికి తీసుకుని చేతులేస్తుంటే, స్పందనలేని దాన్లా పక్కకి తిరిగి పడుకుంది. బలవంతంగా ఆమె తన హక్కుగా వశపరచుకుంటుంటే స్పందనలేని జడంలా శరీరాన్ని అప్పగించింది.

తరచూ ఇద్దరి మధ్య ఇదే పునరావృతమవుతోంది.

ఆకాష్ తనని నిర్లక్ష్యంచేస్తూ మరో అమ్మాయితో తిరుగుతున్నాడన్న అనుమానం రోజు రోజుకీ బలపడుతోంది మైథిలిలో.

“నువ్విలా జడంలా ఉంటే నాతోవ నేను చూసుకుంటా!” నోరు జారాడు ఆకాష్.

అంతే! మైథిలిలో స్పందనలన్నీ చచ్చుబడిపోయి ఫ్రిజిడిటీ ప్రవేశించింది.

ఆఫీసులో అమ్మాయిలతో ఆకాష్ చనువుగా ఉండటం ఒకటి రెండుసార్లు చూసి ఇంటికొచ్చాక నిలదీసింది.

“లైట్ తీసుకో మైథిలీ... అలాంటిదేమీ లేదు” అంటూ టాపిక్ డైవర్ట్ చేస్తుంటే ఆమె శరీరంలో ప్లెజర్‌కి బదులు ఫ్రిజిడిటి డామినేట్ చేసింది. అతని చేతలకి స్పందించడం మానేసింది.

ఇద్దరి మధ్య దూరం పెరిగింది. ఆ అవకాశాన్ని తనకి అనుకూలంగా మలచుకునే ప్రయత్నంలో భాగంగా ఆఫీసు కొలీగ్ అనీషకి దగ్గర అవ్వసాగాడు ఆకాష్. అది ఆ నోటా, ఈనోటా వినడమేకాదు, ఇద్దర్నీ కళ్ళతో చూసింది మైథిలి.

ఇంటికి ఎప్పుడొస్తాడో, ఎప్పుడెళ్తాడో తెలీటం లేదు. మాటలతో, పోట్లాటలతో అతడు లొంగటం మానేశాడని గ్రహించి మౌనంగా మారిపోయింది మైథిలి. ఇంటికి రావాలంటేనే ఆకాష్‌కి భయం పుట్టిస్తోంది మైథిలి మౌనం. ఇద్దరి మధ్య దూరంలా పడకలూ దూరమయ్యాయి.

●●●

“ఒరేయ్ ఆకాష్! మైథిలి సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ విశ్వాస్ గాడితో... ఈ మధ్య ఎక్కడ చూసినా, ఎప్పుడు చూసినా వాళ్ళిద్దరే. ఆఫీసులో గుసగుసలు విన్పిస్తున్నాయి. వినోదం వీధికెక్కక ముందే...” సునీల్ ఫోన్లో ఆకాష్‌ని హెచ్చరించాడు.

చిరాగ్గా ఫోన్ కట్ చేశాడు ఆకాష్.

అదే సమయంలో అనీష కాల్‌చేసి “ఇంట్లో వాళ్ళు తనకి మేరేజ్ ఫిక్స్ చేశారని తను నెల రోజులు లీవులో వెళ్తున్నానని’ చెప్పింది.

ఆకాష్‌లో కోపం ఆకాశంవైపు చూసింది.

అనీషకి కాల్‌చేసి, “ఇన్నాళ్ళు నాతో తిరిగావు, ఊహల్లో ఊరించావు.. వాటన్నిటినీ నిజం చేశావ్. నీ ఇష్టం వచ్చిన వాడిని పెళ్ళిచేసుకో” అన్నాడు.

“వాడ్డూయూ... మీన్?!?’

“అదే నాచేత వేలకివేలు ఖర్చుపెట్టించి ఇదుగో, అదుగో అంటూ ఊరించి..”

“షటప్... లైట్‌తీసుకో.. టైంపాస్‌కి కలిసి తిరిగినంత మాత్రాన నీ వేడుక తీర్చే వాడుక మనిషిని కాను. పైగా పెళ్ళయిన వాడివి. ఇదే నీ పెళ్ళాం ఇంకొకడితో తిరిగితే ఊరుకుంటావా?”

“యూ.... బిచ్” అన్నాడు ఆవేశంగా.

అప్పటికే అనీష ఫోన్ కట్ చేసింది.

ఆఫీస్‌లో లీవ్ చెప్పి, వేగంగా బైక్‌మీద ఇంటి కొచ్చాడు.

●●●

మైథిలి ఆ రోజు ‘వర్క్ ఫ్రం హోం’ తీసుకుని ఇంట్లోనే ఉంది. ఆకాష్ కాలింగ్‌బెల్ నొక్కబోతుంటే, లోపలి నుంచి మగ గొంతు వినిపిస్తోంది.

అవును! ఆ గొంతు విశ్వాస్‌దే. తనూ అతని దగ్గర పన్జేశాడు. కానీ ఇలాంటి వాడని ఊహించలేదు. ఇద్దర్నీ ఏదో చేసెయ్యాలన్నంత ఆవేశంతో దగ్గరగా వేసున్న తలుపుల్ని స్పీడుగా వెనక్కి నెట్టాడు.

లోపలున్న మైథిలి, విశ్వాస్ కంగారుగా ఆకాష్ వైపు చూశారు.

“హలో! ఆకాష్... హౌ ఆర్యూ!” పలకరించాడు విశ్వాస్ కూల్‌గా.

టీపాయ్ మీద స్వీటు బాక్సు, విశ్వాస్‌చేతికి రాఖీ చూశాడు ఆకాష్. అంతే! ఆవేశమంతా చల్లారిపోయింది. మొహం మీద నవ్వు పులుముకుని విశ్వాస్‌తో మాట్లాడాడు.

రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు చెప్పి విశ్వాస్ వెళ్ళిపోయాడు. అప్పటివరకూ గలగలా మాట్లాడిన మైథిలి స్విచ్ఛాఫైన ఫోన్‌లా మౌనంగా మారిపోయింది.

●●●

ఎప్పట్లాగే... ఆ రాత్రీ మంచాల మధ్య దూరం భరించలేకపోయాడు ఆకాష్.

‘మైథిలీ! ఎన్నాళ్ళిలా?’ అన్నాడు అసహనంగా.

‘అనీష ఛీ! కొట్టిందా?”

‘అదీ... అదీ..”

“నాకంతా తెల్సు ఆకాష్. ఆడదంటే నీ దృష్టిలో ఓ సెక్స్ బొమ్మ. నువ్వెప్పుడు ఎక్కడ పట్టుకుంటే అక్కడ స్పందనతో పొంగిపోతూ నీ చేతలకు సహకరించాలనుకునే శాడిజం నీది. అవతలివైపు ఆ స్పందన కన్పించకపోతే దాన్ని మరో చోట వెతుక్కునే మనస్తత్వం నీది. ఆఖరికి కట్టుకున్న భార్యను కూడా దూరంగా ఉంచగల నైజం నీది. కానీ స్త్రీపురుషులెవరైనా శారీరకంగా స్పందించేదీ, తనకిష్టమైన వాళ్ళు శరీరాన్ని ఎక్కడ ముట్టుకున్నా మైమరచిపోయి తనువుని సమర్పించేదీ, మానసికంగా స్పందించినప్పుడే. నువ్వు అనుకునే ప్లెజర్ పాయింట్లన్నీ కేవలం మాంసం ముద్దలే. వీటన్నిటికి మూలకేంద్రమైన ‘మనస్సు’ స్పందించినప్పుడే అవి స్పందించి ప్రేరణచెందుతాయి. అప్పుడే అవి ప్రతిస్పందించి ఇద్దర్నీ ఆనందపుటంచులకి తీసుకెళ్తాయి.

మనసు మూగదైతే, తనువూ మూగదే అవుతుంది. శరీరంలో నువ్వు అనుకునే ప్లెజర్ పాయింట్స్ అన్నిటికీ రూపాలున్నాయిగానీ, కేంద్ర బిందువైన మనసుకి మాత్రం ఏం రూపం ఉంది చెప్పు? కేవలం శూన్యం. శూన్యంలో స్పందన పుట్టి, మనసుల్ని స్పందింపచేసి, శరీరంలో శృంగార భావనలు కలగజేసేదే ప్రేమ. ఈ ప్రేమకి ఆకారం, ఆహార్యాలతో పనిలేదు. కాబట్టే మనదేశంలో నలభై, ఏభై ఏళ్ళపాటు వైవాహిక జీవితాన్ని గడపగలుగుతున్నారు. దిన దిన ప్రవర్ధమానమయ్యే ప్రేమ ఎప్పటికప్పుడు కొత్త చిగుళ్ళేస్తుంటే, ఆ మానసికానందాన్ని ఇద్దరూ పంచుకుంటూ దగ్గరకాగలుగుతున్నారు కాబట్టే, నేటికీ మనం అమ్మమ్మల్నీ, తాతయ్యల్నీ చూడగలుగుతున్నాం.

నువ్వు ఊహించినట్టు నేను విశ్వాస్‌తో మాట్లాడడానికి కారణం, రెండేళ్ళ పాటు మన దాంపత్య జీవితంలో నువ్వు చూపించలేని ‘లాలిత్యం’ రెండు నెలల పరిచయంలో అతని ఆప్యాయతలో పొందగలిగాను. దాన్ని అతను ‘రాఖీ బంధం’గా మార్చి ఆ ఆప్యాయతని శాశ్వతం చేశాడు.

ఏ స్త్రీ అయినా భర్త నుండి కోరుకునేది లాలిత్యమే. అది పరిపూర్ణంగా లభించినప్పుడు మనసు తద్వారా శరీరం స్పందిస్తాయి. లేకపోతే స్పందన లేని జడంలా మారిపోతాయి.

మైథిలి మాటల్ని మౌనంగా వింటున్న ఆకాష్ కళ్ళవెంట అప్రయత్నంగానే ధారాపాతంగా కన్నీళ్ళు దిగుతున్నాయి.

“సారీ! మైథిలీ!... ఐయాం సారీ!” అన్నాడు.

ఎప్పుడూ బెడ్రూంలో వీరుడిలా ఉండే ఆకాష్ భీరువులా కన్నీళ్ళు పెట్టుకోవడం తట్టుకోలేకపోయింది మైథిలి. మౌనంవీడి స్పందించిన మనసుతో ఆర్ద్రగా అతన్ని గుండెల్లో పొదువుకుంది.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో
థైరాయిడ్ సమస్యలకు సరైన పరిష్కారం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

మానవ శరీరంలోని అతి ముఖ్యమైన గ్రంథులలో థైరాయిడ్ గ్రంథి ఒకటి. ఈ గ్రంథి నుండి విడుదలయ్యే హార్మోన్‌ల ప్రభావం, శరీరంలోని అన్ని జీవక్రియలపై ఉంటుంది. అందువలన ఏ కారణం చేతనైనా ఈ హార్మోన్‌ల అసమతుల్యత గనక ఏర్పడటం జరిగితే, అలాంటి పరిస్థితి తీవ్రమైన సమస్యగా పరిణమిస్తుంది. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆధునికతతో పాటు, మారుతున్న మానవుని జీవన విధానం, ఆహారపు అలవాట్లు, అధిక మానసిక ఒత్తిడికి గురి కావడం మరియు వ్యాయామం లోపించడం వంటి అంశాల ప్రభావం థైరాయిడ్ గ్రంథిపై ఎక్కువగా ఉండటం వలన, చాలా మంది థైరాయిడ్ సమస్యలకు గురి కావడం జరుగుతుంది.

థైరాయిడ్ గ్రంథి, మెడ ముందు భాగంలో – కంఠానికి దగ్గరగా సీతాకోకచిలుక రెక్కల ఆకారంలో శ్వాసనాళానికి ఇరుప్రక్కలా ఉంటుంది. మెదడులోని హైపోథలామస్ నుండి విడుదలయ్యే TRH (Thyrotropin–Releasing Hormone) సంకేతంతో, పిట్యుటరీ గ్రంథి, మన శరీరంలోని థైరాయిడ్ హార్మోన్‌ల స్థాయిలను గుర్తించి, TSH (Thyroid Stimulating Hormone)ను విడుదల చేస్తుంది. ఈ TSH వలన థైరాయిడ్ గ్రంథి ఉత్తేజితమై T3, T4 హార్మోన్‌లను ఉత్పత్తి చేసి, మన రక్తప్రవాహంలోకి పంపుతుంది. ఇలా రక్తప్రవాహంలో కలిసిన T3, T4 హార్మోన్‌లు, శరీరంలోని అన్ని కణజాలాలకు చేరుకుని, మన శరీరంలో జరిగే వివిధ జీవక్రియలైన గుండె కొట్టుకోవడం, నాడీమండల వ్యవస్థ, జీర్ణక్రియ, మానసిక మరియు శారీరక ఎదుగుదలలు, బేసల్ మెటబాలిక్ రేట్ మరియు సంతానోత్పత్తి వ్యవస్థ వంటి అన్ని ప్రక్రియలపై వాటి ప్రభావం చూపుతాయి. ఇలా నిరంతరం మన శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌లను తగిన స్థాయిలో ఉంచే హైపోథలామస్, పిట్యుటరీ, థైరాయిడ్ హార్మోన్‌ల వ్యవస్థ విఫలమైనప్పుడు, హార్మోన్‌ల అసమతుల్యత ఏర్పడి, ఇవి ఎక్కువగా లేదా తక్కువగా ఉత్పత్తి కావడం ఒక ఖచ్చితమైన సమస్యగా పరిణమించి, హైపర్‌థైరాయిడిజం లేదా హైపోథైరాయిడిజం మరియు గాయిటర్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

(1) హైపోథైరాయిడిజం: శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌లు తక్కువ మోతాదులో ఉత్పత్తి కావడాన్ని హైపోథైరాయిడిజం అంటారు. ఇది సాధారణంగా ఎక్కువ మందిలో కనిపిస్తుంది. ఏ వయస్సు వారిలోనైనా ఇది ఏర్పడవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలలో మరియు స్త్రీలలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. **లక్షణాలు: చిన్నపిల్లలలో:** బుద్ధిమాంద్యం, ఎదుగుదల లోపం, జ్ఞాపకశక్తి లేకపోవడం, మలబద్ధకం, చురుకుదనం కోల్పోవడం, వయస్సుకు మించి లావుగా ఉండటం, **యుక్తవయస్సు వారిలో:** ఒంట్లో నీరు చేరి బరువు పెరగడం, BMR తగ్గిపోవడం, రజస్వల ఆలస్యం కావడం, ఋతుచక్ర సమస్యలు తలెత్తడం, నెలసరి సరిగ్గా రాకపోవటం, నెలసరిలో అధిక లేదా అల్ప రక్తస్రావం అవడం, సంతానలేమి లోపాలకు గురి కావటం, చర్మం పొడిబారడం, జుట్టు రాలిపోవటం, బద్ధకంగా ఉండటం, చలికి తట్టుకోలేకపోవడం, అర్టికేరియా వంటి చర్మసంబంధిత వ్యాధులు తలెత్తడం వంటి లక్షణాలతో 'హైపోథైరాయిడిజం'ను సులువుగా గుర్తించవచ్చు.

(2) హైపర్‌థైరాయిడిజం: థైరాయిడ్ గ్రంథి ఎక్కువ మోతాదులో థైరాక్సిన్ (T4) హార్మోన్‌ను విడుదల చేయడం వలన ఈ సమస్య ఏర్పడుతుంది. **లక్షణాలు:** ఆహారం సరైన మోతాదులో తీసుకున్నా కూడా శరీర బరువు తగ్గటం, నిద్రలేమి, గుండెదడ, అధిక రక్తపోటు, చర్మపు ఉష్ణోగ్రత పెరగడం, చెమటలు పట్టడం, విరేచనాలు కావడం, చేతులు వణకడం, నీరసంగా ఉండటం, నెలసరి త్వరగా రావడం, ఋతుచక్రములో అధిక రక్తస్రావం కావడం వంటి లక్షణాలను గమనించవచ్చు.

(3) గాయిటర్: థైరాయిడ్ గ్రంథి వాపునకు గురి కావడాన్ని 'గాయిటర్' అంటారు. కొన్ని సందర్భాలలో థైరాయిడ్ గ్రంథి సహజ పరిమాణం కన్నా – రెండింతలు పెరిగి, స్వరపేటికపైన ఒత్తిడి కలిగి, స్వరంలో మార్పు వస్తుంది. గాయిటర్‌లో థైరాయిడ్ హార్మోన్‌లు (T3, T4) సాధారణ స్థాయిలో ఉన్నప్పటికీ గాయిటర్ లేనట్లుగా నిర్ధారించలేము. **కారణాలు:** ఈ గాయిటర్ వ్యాధి తలెత్తటానికి గల ముఖ్య కారణం 'అయోడిన్' అనే మూలకం యొక్క లోపం ఏర్పడటం. లక్షణాలు: గొంతు క్రింద వాపు వచ్చి మ్రింగడానికి కష్టంగా ఉండటం, స్వరంలో మార్పులు రావటం, కనుగుడ్లు బయటకు పొడుచుకు వచ్చినట్లుగా కనిపించటం వంటి లక్షణాలను గమనించవచ్చు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: థైరాయిడ్ ప్రొఫైల్ – T3, T4, TSH, యాంటీ థైరాయిడ్ యాంటీ బాడీస్, USG ఆఫ్ థైరాయిడ్ గ్లాండ్, గొంతు యొక్క సి.టి. స్కాన్ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: థైరాయిడ్ సమస్యలకు తాము తీసుకుంటున్న మందులు కేవలం హార్మోన్ సప్లిమెంట్‌లు మాత్రమేనన్న సంగతి చాలా మందికి తెలియదు. దీంతో వారు ఈ సమస్యకు జీవితకాలం మందులు వాడటం తప్ప వేరే మార్గం లేదని అనుకుంటారు. కానీ హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో మాత్రమే అందించబడే జెనెటిక్ కాన్స్‌టిట్యూషనల్ చికిత్సా విధానంలో, రోగి యొక్క మానసిక మరియు శారీరక లక్షణాలపై పూర్తిగా అధ్యయనం జరిపి, ఆ రోగి వ్యక్తీకరణ మేరకు, ఆ వ్యక్తికి సరిపడిన ఔషధాలతో చికిత్స చేయడం ద్వారా, హార్మోన్‌ల అసమతుల్యతలను సరి చేసి, జీవితకాలం మందులు వాడే అవసరం లేకుండా ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయడం జరుగుతుంది.

ఉచిత కన్సల్టేషన్ 955 000 1188 / 99

www.homeocare.in

అమీతుమీకి కాంగ్రెస్ సిద్ధం!

రివ్యూ

వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో బలం పుంజుకోవడానికి, అధికారం చేజిక్కించుకోవడానికి కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ప్రయత్నంలో విజయం సాధిస్తుందా అన్నది చూడాలి.

- రాజశుక

రెండేళ్ల క్రితం కేంద్రంలో అధికారం కోల్పోవడంతో పాటు, కొన్నేళ్లుగా వివిధ రాష్ట్రాల్లో కూడా అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ తన మనుగడ కోసం పోరాటం సాగిస్తోంది. వచ్చే ఒకటి రెండేళ్లలో ఎన్నికలు జరగబోయే ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల ఎన్నికలకు అది పెద్దయెత్తున సమాయత్తమవుతోంది. సుమారు 27ఏళ్ల నుంచీ ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారానికి దూరంగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లో విజయం సాధించడం మీద ఆ పార్టీ ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తోంది. అక్కడ ఓ వ్యూహం ప్రకారం అది ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. కుల రాజకీయాలను మిళితం చేస్తోంది. సుమారు 49,000 కోట్ల రూపాయల మేరకు ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని పెద్దయెత్తున వాగ్దానం చేస్తోంది. రైతులకు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని పదే పదే చెబుతోంది.

వచ్చే ఏడాదే ఈ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగబోతున్నాయనే వాస్తవం కళ్లకు కడుతున్న కొద్దీ కాంగ్రెస్ నాయకుల్లో గాభరా ఎక్కువవుతోంది. పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా రెండు వారాల నుంచి విశ్రాంతి తీసుకుంటూ ఉండటం వారిలో ఆ ఆందోళనను మరింతగా పెంచేసింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాహుల్ గాంధీని నియమించే అవకాశం ఉందన్న కారణంగా పార్టీ ఛోటా మోటా నాయకులంతా ప్రతి అంశాన్నీ ఆయనకే తెలియజేస్తున్నా, వారెవరికీ రాహుల్ సత్తా మీద పూర్తిస్థాయి నమ్మకం కుదరడం లేదు. ఆయన తనకు అనుకూలురు, యువకులు అయిన నాయకుల్ని ఎంపిక చేసి, కొన్ని విభాగాలకు ఇన్‌చార్జీలుగా చేయడం సీనియర్లకు కొరుకుడు పడడం లేదు. దశాబ్దాలుగా అధికారాన్ని అనుభవిస్తున్న సీనియర్ నాయకులు రాహుల్ తీరుతెన్నులతో, మనస్ఫూర్తిగా ఏ బాధ్యతా తీసుకోకపోవడం పార్టీ శ్రేణుల్ని కలవరపరుస్తోంది.

అంతేకాదు, అటు రాహుల్ దగ్గరికి వెళ్లడం గానీ, సోనియా గాంధీని కలవడం గానీ వాళ్లకు దుస్సాధ్యమైపోతోంది. ఒకపక్క 2019 నాటి సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతూనే, మరో పక్క 2017 నాటి ఆరు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు తయారు కావడం పార్టీ నాయకులకు కష్టమైపోతోంది. పార్టీలో నాయకత్వ సంక్షోభం ఏర్పడినట్టు పలువురు పార్టీ నాయకులు అక్కడక్కడా అప్పుడప్పుడూ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించడం పార్టీకి అనివార్యం, ప్రతిష్ఠాత్మకం అయిపోయింది. అటు రాజ్యసభలో సీట్లు కాపాడుకోవాలన్నా, ఇటు రాష్ట్రాల్లోనైనా అధికారంలోకి రావాలన్నా పెద్దయెత్తున వ్యయప్రయాసలను పణంగా పెట్టాల్సిన అవసరం ఉందనీ, ఈ స్థితిలో పార్టీ కకావికలుగా ఉన్న తీరు పార్టీని బాగా దెబ్బ తీస్తుందనీ నాయకులు భావిస్తున్నారు. 2009లో 206గా ఉన్న లోక్‌సభ స్థానాలు 2014 నాటికి 44కు పడిపోవడాన్ని దృష్టిలో పెట్టుకుంటే, అటు జాతీయ స్థాయిలోనే కాదు, ఇటు రాష్ట్ర స్థాయిలోనూ పార్టీని పునరుజ్జీవింపజేయాల్సిన అవసరం కనిపిస్తోంది.

పార్టీకి అనారోగ్యం

అప్పటికీ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు ఉత్తరప్రదేశ్‌లో అమీ తుమీ అన్నట్టుగా ప్రచారం సాగిస్తున్నారు. సోనియా గాంధీ కుటుంబానికి సొంత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లోనైనా పార్టీని ఘనంగా గెలిపించడం ఇదివరకటి కన్నా ఇప్పుడు అనివార్యంగా, ప్రతిష్ఠాకరంగా పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఆ పార్టీకి ఇక్కడ భారతీయ జనతా పార్టీ నుంచే కాక పాలక సమాజ్‌వాది పార్టీ, బహుజన సమాజ్ పార్టీ నుంచి కూడా ఈసారి గట్టి పోటీ ఎదురుకాబోతోంది. పేదలు, సన్న, చిన్నకారు రైతులను కూడగట్టే ప్రయత్నంలో భాగంగా రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని దేవరియా వరకు పాదయాత్ర కూడా చేపట్టారు. 2012లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు కూడా రాహుల్ గాంధీ ఇక్కడ ప్రచారం నిర్వహించారు కానీ, మొత్తం 403 స్థానాల రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌కు దక్కింది 28 స్థానాలు మాత్రమే. 2007 ఎన్నికల్లో ఈ పార్టీకి దక్కినవి 22 స్థానాలు మాత్రమే. ఇక 2014లో లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు సోనియా, రాహుల్ గాంధీలు మాత్రమే విజయం సాధించడం ఆ పార్టీకి పెద్ద షాకే! ఆ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏకు మొత్తం 80 సీట్లలో 73 స్థానాలు దక్కాయి. సమాజ్‌వాది పార్టీ అయిదు స్థానాలతో సంతృప్తి పడగా బహుజన సమాజ్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు.

ప్రస్తుతం కాంగ్రెస్ కంటే అన్ని విధాలా శక్తిమంతంగా ఉన్న బీజేపీ వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌లో అధికారం చేపట్టాలని గట్టి పట్టుదలతో ఉంది. బీజేపీ సత్తాను అన్ని కోణాల నుంచి పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల్లో ఘన విజయానికి తన సర్వశక్తులూ ఒడ్డుతోంది. రాహుల్ గాంధీ కిసాన్ యాత్ర చేపట్టేముందు సోనియా గాంధీ ప్రధాని లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో రోడ్ షో నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌తో పాటు వారణాసిలో బీజేపీని ఘోర పరాజయం పాలు చేయడానికి కాంగ్రెస్ అనేక వ్యూహాలు రూపొందించి అమలు చేస్తోంది. "వారణాసిలో సోనియా గాంధీ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో సమాజ్‌వాది పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, బీజేపీలను ఓ కుదుపు కుదిపింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో మాకు విజయావకాశాలు బాగా మెరుగుపడ్డాయి. సమాజ్‌వాది, బహుజన సమాజ్ పార్టీలు అదిరిపోతున్నాయి" అని ఉత్తరప్రదేశ్‌కు చెందిన అనిల్ శాస్త్రి వ్యాఖ్యానించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని 'సూటు

బూటు సర్కార్‌గా రాహుల్ గాంధీ తన ప్రచారంలో అభివర్ణిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షా 14 వేల కోట్ల మేరకు రుణమాఫీ సౌకర్యం కల్పించిన కేంద్రం రాష్ట్రంలోని రైతులను మాత్రం పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపిస్తున్నారు. "ఉత్తర ప్రదేశ్‌లో సుమారు రెండు కోట్ల 20 లక్షల రైతు కుటుంబాలున్నాయి. అందులో 75 శాతం మంది సన్నకారు రైతులే. ఐదారేళ్లుగా రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కరువు వల్ల రైతులు ఆర్థికంగా చితికిపోయి ఉన్నారు" అని కాంగ్రెస్ నాయకులు వివరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని బ్రాహ్మణ, దళిత, ముస్లిం ఓటర్లను ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఒకప్పుడు ఈ వర్గాలు కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంక్! బ్రాహ్మణులను ఆకట్టుకోవడానికే కాంగ్రెస్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా షీలా దీక్షిత్ పేరును ముందుకు తెచ్చింది. గత లోక్‌సభ ఎన్నికల్లో మత ఘర్షణలు రెచ్చగొట్టాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్ మసూద్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ప్రమోట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో సుమారు పది శాతం బ్రాహ్మణులు, ఇరవై శాతం ముస్లిం ఓటర్లున్నారు.

శ్రేణుల్లో నిరాశా నిస్పృహలు

వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన అధిష్ఠానం ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సహాయ సహకారాలు తీసుకుంటోంది. నిజానికి కొందరు స్థానిక నాయకులకు కిశోర్ సహాయం తీసుకోవడం ఏమాత్రం గిట్టడం లేదు. ఏనాడూ ఎన్నికల్లో పోటీ చేయని కిశోర్ నుంచి ఆదేశాలు స్వీకరించాల్సి రావడం వారికి నచ్చడం లేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ముఖ్య అనుచరుడైన కిశోర్‌ను ఉత్తరప్రదేశ్‌కి తీసుకు రావడం పార్టీకి ఏ విధంగానూ లాభదాయకం కాదని వారు భావిస్తున్నారు. అక్కడ ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న కిశోర్ బీహార్ ముఖ్యమంత్రి అధికార నివాసంలోనే బస ఉంటున్నారు. నితీశ్ కుమార్‌కు

ప్రచారం చేయడంలో కిశోర్‌కు ప్రయోజనం ఉందని, ఆయన రాహుల్ గాంధీకి చిత్తశుద్ధితో ప్రచారం చేస్తాడంటే నమ్మలేమని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఎన్నికలు జరగబోతున్న పంజాబ్ రాష్ట్రంలో పదేళ్ల నుంచి అకాలీ దళ్-బీజేపీ కూటమి అధికారంలో ఉంది. ఈ పర్యాయం ఎలాగైనా ఈ కూటమిని అధికారం నుంచి దించాలని కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది. అందుకు పంజాబ్‌లోనే కాక, ఉత్తరాది రాష్ట్రాలన్నిటిలో మంచి పేరున్న రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ మీద కాంగ్రెస్ తన ఆశలన్నీ పెట్టుకుంది. "అమరీందర్ సింగ్ ఎంతో కష్టపడుతున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అయితే స్థిరమైన ప్రభుత్వాన్ని అందించగలుగుతుందని మాకు గట్టి నమ్మకం. రాష్ట్ర ప్రజలు అకాలీ-బీజేపీ కూటమి ప్రభుత్వం మీద విసుగెత్తిపోయి ఉన్నారు" అని రాష్ట్ర వ్యవహారాలు చూస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి ఆశా కుమారి వివరించారు.

ఇక 2017 చివరిలో ఎన్నికలకు వెడుతున్న గుజరాత్ మీద కూడా కాంగ్రెస్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. అక్కడ పాలక పక్షంలో అంతర్గతంగా ఉన్న లుకలుకలను అవకాశంగా తీసుకుని, తాము సంఘటితంగా కృషి చేసి విజయం సాధించాలని కాంగ్రెస్ గట్టి నిర్ణయంతో ఉంది. ఉత్తరాఖండ్‌లో ముఖ్యమంత్రి హరీశ్ రావత్ మరోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టడానికి శక్తియుక్తులన్నీ కూడగడుతున్నారు. పార్టీలోని అసమ్మతిని ఒక పక్క తగ్గిస్తూనే మరో పక్క రకరకాల సంక్షేమ పథకాలతో ఓటర్లను ఊరించేందుకు ప్రయత్నిస్తున్నారు. "వచ్చే ఏడాది మళ్లీ అధికారంలోకి వస్తానని రావత్ ధీమాగా ఉన్నారు. ఇటీవల తన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తూ బీజేపీ తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ సవాలు చేసి నెగ్గడం తనకు కొండంత అండగా నిలుస్తుందని ఆయన భావిస్తున్నారు" అని కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. హరీశ్ రావత్‌కు కనిపించిన మరో ఆశాకిరణం ఏమిటంటే, ఆయన ప్రధాన ప్రత్యర్థులైన హరక్ సింగ్ రావత్, విజయ్ బహుగుణలు మరో ఏడుగురు ఎమ్మెల్యేలతో బీజేపీలో చేరిపోయారు!

రకరకాల వ్యూహాలు

ఇక గోవాలో కాంగ్రెస్ సంస్థాగత లోటుపాట్లను పరిష్కరించడంలో చాలావరకు విజయం సాధించింది. ముఖ్యమంత్రి లక్ష్మీకాంగ్ పార్సేకర్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో లోటుపాట్లను వెతికి ప్రజల ముందుంచాలని అది ఒక పెద్ద జాబితా సిద్ధం చేస్తోంది. గోవా చిన్న రాష్ట్రమే అయినప్పటికీ, ఇక్కడ తప్పనిసరిగా ఘన విజయం సాధించాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇక మణిపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతిని తొలగించడానికి అధిష్ఠానం స్థాయిలో పెద్దయెత్తున కసరత్తు జరుగుతోంది. అక్కడ ధరల పెరుగుదలను, బీజేపీ ప్రభుత్వ అసమర్థ పాలన, నిరుద్యోగ సమస్యలను ఎండగట్టాలని కాంగ్రెస్ వ్యూహాలు రూపొందిస్తోంది. "ఎన్నికల సమయంలో బీజేపీ చేసిన వాగ్దానాలేవీ ఇక్కడ అమలు కాలేదు. ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ఘోరంగా విఫలమైంది" అని పార్టీ ప్రధాన కార్యదర్శి బీకే హరిప్రసాద్ విమర్శించారు.

రాబోయే రెండేళ్ళలో యూపీ, పంజాబ్, గుజరాత్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ సమాయత్తమవుతోంది. అసమ్మతి తొలగించేందుకు అధి ష్ఠానం స్థాయిలో కసరత్తు కూడా జరుగుతోంది. కానీ ఒకవైపు సోనియాగాంధీ విశ్రాంతి, రాహుల్ నాయకత్వంపై విశ్వాసరాహిత్యం, నానాటికీ తీసికట్టుగా మారుతున్న పార్టీ పరిస్థితి వంటివి పార్టీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఇవన్నీ ఎలా ఉన్నప్పటికీ, పార్టీ శ్రేణుల్లో ఉన్న సాధారణ అభిప్రాయం మాత్రం కాంగ్రెస్ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా ఉందనే. "పార్టీలో సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. పార్టీ ప్రతిష్ఠ దారుణంగా దెబ్బతింటోంది. నాయకత్వం బాధ్యతాయుతంగా, జవాబుదారీగా వ్యవహరించడం లేదు. పార్టీ శ్రేణుల్లో నిరాశానిస్పృహలు ఆవరిస్తున్నాయి" అని ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో సగటు కాంగ్రెస్ కార్యకర్త అభిప్రాయపడుతున్నాడు. మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సీపీ వంటి పార్టీలన్నీ చేతులు కలపాలని ఆలోచిస్తున్నట్టు కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రస్తుత నాయకత్వం మరింత శక్తిమంతంగా వ్యవహరిస్తూ, పార్టీ శ్రేణుల్లో కూడా ఆశాదీపం వెలిగించాల్సిన అవసరం ఉంది. నవ్య

సమయం ఉదయం ఏడు గంటలు. స్థలం బంగారమ్మ బంగళా.

"దివాకర్ రెడ్డా? బంగారమ్మను మాట్లాడుతున్నాను. వెంటనే రా."

బంగారమ్మనుంచి ఫోన్ రావడంతో దివాకర్‌రెడ్డి కొంత ఆశ్చర్యానికి గురయ్యాడు. ఎప్పుడో గాని వాళ్ళమధ్య మాటలుండవు. అలాంటిది పనిగట్టుకుని పిలిచాడంటే ఏదో ముఖ్యమైన పనే అయి ఉంటుంది అనుకుంటూ వెంటనే బయలుదేరాడు దివాకర్‌రెడ్డి.

అతనింటికి వెళ్ళగానే అప్పటికే అక్కడికి వీరభద్ర వచ్చి కూర్చుని ఉన్నాడు.

అతను లోపలికిరాగానే "నీ కొడుకు కనబడకుండా పోయాడట? ఎన్నాళ్ళైంది?" అనడిగాడు బంగారమ్మ. ఆ ప్రశ్నకు జవాబు చెప్పదల్చుకోలేదు. కానీ చెప్పక తప్పదు.

"వారమైంది. బహుశా వాడు లేడనుకుంటాను" అతని గొంతు జీరబోయింది.

వీరభద్ర ఉలికిపడ్డాడు. "లేడన్న సమాచారం ఇంత చల్లగా చెప్తున్నావు?"

"ఏం చెయ్యమంటారు? ఆనవాళ్ళు దొరికాయి. కాబట్టి అలాగే అనుకోవాలి."

ఆ ప్రదేశమంతా భయంకరమైన నిశ్శబ్దం చోటు చేసుకుంది.

బంగారమ్మ అనుచరులు కూడా ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

"ఎక్కడ దొరికాయి?"

"హవేలీలో"

"ఎప్పుడెళ్ళావు అక్కడికి?"

"చెప్పానుగా వారం క్రితం"

కెవ్వున అరిచాడు వీరభద్ర. ఇప్పుడు ఉలికిపడడం బంగారమ్మ వంతైంది.

"ఎందుకలా అరిచావు?"

"నాలుగురోజుల కిందట మావాడికి ఫోన్ చేస్తే వాడు మాట్లాడుతూ వీళ్ళబ్బాయి రాఘవ కూడా వాళ్ళతోటే ఉన్నట్టు చెప్పాడు. అయితే వాడు చెప్పింది అబద్ధమా?"

అదే సమయంలో దివాకర్‌రెడ్డి ముఖంలో కొంత సంతోషం కనిపించింది. "నాలుగురోజుల క్రితమా? అంటే మావాడు ఎక్కడున్నాడో తెలుసా?"

క్షణాల మీద అక్కడున్న అందరూ అయోమయస్థితిలో పడ్డారు.

"ఏమిటీ గందరగోళం?" అంటూ అసహనంగా అరిచాడు బంగారమ్మ.

మళ్ళీ నిశ్శబ్దం అలుముకుంది.

కొద్దిసేపటి తరువాత "నువ్వు మీవాడితో మాట్లాడినప్పుడు ఎక్కడున్నావు?"

"నేనిక్కడే మీ ముందే ఉన్నాను. మావాడు వాళ్ళ ఫ్రెండింట్లో ఉన్నాడు".

"అక్కణ్ణుంచి ఇంటికొచ్చాడా? వాడితో కలిసి మాట్లాడావా?"

"లేదు. రావడానికి రెండు మూణ్రోజులు పడుతుందన్నాడు. ఏదో ముఖ్యమైన పనట".

కొంతసేపు నిశ్శబ్దం తరువాత మళ్ళీ అన్నాడు

14

హావేలీ

-ఎస్. ఘటికాచలరావు సెల్:90031 41474

బంగారమ్మ.

“నువ్వు వెర్రిబాగులోడివి. మీవాణ్ణి కూడా లేపేసుంటారు. ఆ మాత్రం అర్థం చేసుకోలేక పోయావు. ముఖ్యమైన పనంట, మూడ్రోజులవుతుందంట. గాడిద గుడ్డేం కాదూ. అంటే ఇంకో ముగ్గురో నలుగురో మిగిలారు. గజపతి కొడుక్కూడా మీ వాళ్ళతోటే ఉంటాడా?”

అతని మాటలు విన్న వీరభద్ర కుదేలై పోయాడు.

“గజపతి కొడుకూ, శంకరయ్య ఇద్దరు కొడుకులూ కూడా ఉంటారు”.

“మనం మనం వ్యాపారాల్లో ప్రత్యర్థులుగా ఉన్నా మన పిల్లలందరూ కలిసే వ్యాపారం చేస్తున్నారని సంతోషపడ్డాం. వీళ్ళ వ్యాపారం ఇంత సమస్య తెచ్చి పెడుతుందనుకోలేదు. ఈ వ్యాపారంలో సమస్యే ఉండదనీ, ఆదాయం ఎక్కువనీ మనల్ని కూడా ఒప్పించి మరీ ముంచారు” దివాకర్‌రెడ్డి వాపోయాడు.

“కనీసం ఇప్పుడన్నా మన గొడవలు మానేసి అబ్బాయిల కోసం ప్రయత్నిద్దాం. బంగారమ్మగారే దారి చూపించాలి” అన్నాడు బొంగురు గొంతుతో వీరభద్ర.

బంగారమ్మ నవ్వాడు. పగలబడి నవ్వాడు.

“ఏరు దాటేదాకా ఓడమల్లన్న, ఏరుదాటాక బోడి మల్లన్న. నాకు తెలీదా మీ నక్కజిత్తులు! మీకు దారి చూపించినందువల్ల నాకేంటి లాభం?” గంభీరంగా మారాడు.

దివాకర్‌రెడ్డి మౌనం వహించాడు. బంగారమ్మ మాట తీరు కాస్త అనుమానం కలిగించింది. ఒక వేళ ఇవన్నీ చేయించేది వీడే కాదుగదా! అన్న సంశయం కలిగింది. అయితే వీరభద్ర మాటల వల్ల తన కొడుకింకా ఎక్కడో ఉండే ఉంటాడన్న ఆశ చిగురించింది. అందువల్ల మౌనం వహించాల్సి వస్తోంది.

వీరభద్ర మాత్రం “మీరేం చెప్తే అదే” అన్నాడు.

“అతని నోరు పెగల్దేం. మీరిద్దరే కాదు. ఇంకా ముగ్గురు నలుగురున్నారు. అందరూ కలిసి నా దగ్గరికి రండి. మార్గం చెప్తాను. అది కూడా నా కండీషన్‌కు ఒప్పుకుంటే ఈ ప్రమాదం నుంచి మిమ్మల్ని తప్పిస్తాను’.

“ఇప్పుడే వాళ్ళక్కూడా ఫోన్ చేసి ఇక్కడికే రప్పిస్తాను” అంటూ వీరభద్ర ఫోన్‌తీసి గజపతికీ, శంకరయ్యకూ ఫోన్ చేశాడు.

ఫోన్‌లో సమాచారం అందగానే అరగంటలో ఆ ఇద్దరూ అక్కడికి చేరుకున్నారు.

“రండయ్యా. మీ అందరికీ ఏదో సమస్య వచ్చిందంట. ఏదైనా సమస్య ఉంటేనే ప్రజలు రాజకీయ నాయకుల దగ్గరికి వస్తారు గదా. ఆ విధంగా”.

ఎవరూ మాట్లాడలేదు.

“ఎంతసేపూ రాజకీయ నాయకులను తిట్టిపోస్తారు. ‘ఓట్లు దండుకునేటప్పుడు మాత్రం వస్తాడు, ఆ తరువాత కనబడడు’ అని. ప్రజలు చేసేది మాత్రం ఏంటట? ఏదైనా సమస్య ఉంటేనే నాయకుణ్ణి వెదుక్కుని పరిగెత్తుకుంటూ వస్తారు. లేదంటే నాయకుడు ఉన్నాడన్న సంగతి కూడా మర్చిపోతారు. ఎంతమంది ప్రజలు వాళ్ళింట్లో శుభకార్యాలకు వాళ్ళ నాయకులను పిలుస్తున్నారు? కేవలం పిలిచే వాళ్ళకే నాయకుడా! అందరికీ కదా. అదేవిధంగా ఓటేసిన వాళ్ళకు మాత్రమే నాయకులం కాదు, అందరికీనూ. ఇదేంటీ, ఈ వీరభద్ర డైలాగులన్నీ నేను మాట్లాడుతున్నాను అనుకుంటున్నారా? ప్రస్తుతం నేనే నాయకుణ్ణి. ఇక్కడి రియల్ ఎస్టేట్ సామ్రాజ్యానికి నేనే రాజుగా ఉండాలి. మీరు కూడా వ్యాపారం చేసుకోండి. అయితే లాభంలో యాభై శాతం నాకు కప్పం కట్టేసి ఆ తరువాత మీ వ్యాపారం చూసుకోండి. గవర్నమెంటు టెండర్లైనా వస్తే వాటి జోలికి వెళ్ళకూడదు. ఇదీ నా కండీషన్. దీనికి ఒప్పుకుంటే క్షణాల్లో మీ వంశాంకురాలు, వంశోద్ధారకులు ఎక్కడున్నా వెదికిపట్టి మీ ముందుంచుతాను” అంటూ ఆపాడు బంగారమ్మ.

జరిగిన కథ

పాడుబడిన రత్నగిరి సంస్థాన రాచమహలు హవేలీలో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిసి పోలీసులు జోక్యం చేసుకుంటారు. పలుకుబడిగల ‘అక్రమార్కులు’ వారిని అడ్డుకుంటారు. ఆ మహలులో అక్రమ వ్యాపారాలతోపాటు కిడ్నాపులు, హత్యలు కూడా జరుగుతున్నట్టు గ్రహిస్తాడు కాంట్రాక్టర్ దివాకర్. ఈ కేసులో మొదట అధికారిగా నియమించిన గోపాలరావుకే తిరిగి దర్యాప్తు బాధ్యతలు అప్పగిస్తారు పై అధికారులు. తన ఇంటికి అతిథిగా వచ్చిన విష్ణు పోలీసు మనిషని గోపాలరావు సందేహిస్తే, హవేలీలో హత్యలకు గోపాలరావు, అతడి కూతురే కారకులేమో అని సందేహిస్తాడు విష్ణు. గోపాలరావు విజృంభించి బంగారమ్మ మనుషుల్ని కటకటాల్లో తోస్తాడు. బంగారమ్మ హత్యాయత్నం చేయడంతో తనకిక చావు తప్పదని నిర్ణయించుకుని కూతుర్ని విష్ణుకి అప్పగించి వెళతాడు గోపాలరావు.

ఆ తర్వాత.....

తప్పుకుంటానంటోంది

పవన్‌తో శృతి సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే! ఈ సినిమా కోసం కొన్ని సినిమాలను కూడా వదులుకుని మరీ డేట్లు కేటాయించింది శృతి. అలాంటిది కొన్ని కారణాలతో సినిమా షూటింగ్ ఆలస్యమవుతోంది. షూటింగ్ ఆలస్యం కారణంగా తన డేట్లన్నీ వేస్టవుతున్నాయని శృతి తెగ బాధపడిపోతోందట! ఇప్పటికైనా షూటింగ్ మొదలు కాకపోతే తను సినిమా నుంచి తప్పుకోవలసి వస్తుందని నిర్మాతతో శృతి తెగేసి చెప్పిందట! ఈ వార్త ఎంతవరకు నిజమన్నది తెలియదు అంటున్నారు టాలీవుడ్ జనాలు.

దివాకర్‌రెడ్డికి ఇప్పుడు అనుమానం కాస్తా నమ్మకంగా మారింది. 'తన బిజినెస్‌లో అడ్డు తగులుతున్నందుకు వీడే ఏదో చిక్కులు సృష్టించి ఉంటాడన్న విషయం స్పష్టమవుతోంది. వీడే పిల్లల్ని కిడ్నాప్ చేయించి ఎక్కడో దాచి నాటకాలాడుతున్నాడు. డ్రగ్స్ విషయంలో కూడా ఇతనే నాయకుడేమో! ఆ లెక్కన హవేలీ కేసులో ముందుగా వీడే పట్టుబడాలి. కాని అందుకు బదులుగా తమ పిల్లలను ఇరికించాడు' ఆలోచనలకు ఒక రూపు ఇచ్చేందుకు ప్రయత్నించసాగాడు దివాకర్‌రెడ్డి.

మిగతా అందరూ మరో ఆలోచన లేకుండా గంగిరెద్దుల్లా తలూపేశారు. అతని వైపు అదోలా చూశాడు బంగారమ్మ.

"మెజారిటీ తలూపేశాక ఇక అడ్డేముంది? నాగుపాముల మధ్య వీడొక వానపాము. తల ఊపితే ఎంత, ఊపకుంటే ఎంత?" మరింత బిగ్గరగా నవ్వాడు బంగారమ్మ దివాకర్‌రెడ్డిని చూస్తూ. మిగతా వాళ్ళందరూ కూడా నవ్వలేక నవ్వారు.

"మానవసంబంధాలు కడు విచిత్రమైనవి. హీరోలనైనా, విలన్లనైనా సెంటిమెంట్లు చాలా బలహీనపరుస్తాయి. అందుకే నేను ఒంటరిగానే ఉన్నాను. కాబట్టి ఐ హావ్ నో సెంటిమెంట్స్! నా ఒంటరితనమే నా బలం. ఈ లోకంలో సెంటిమెంట్లు ఉన్నంత కాలం నాలాంటి వాళ్ళ సంపాదనకు కొదవే లేదు. అడ్డంగా దోచేసుకోవచ్చు. సెంటిమెంట్ జిందాబాద్" అంటూ తెరలు తెరలుగా నవ్వాడు.

దివాకర్‌రెడ్డి లేచి బయటికి వెళ్ళేందుకు సిద్ధమయ్యాడు.

"ఏం రెడ్డీ, అందరూ ఒప్పుకున్నాక నీకేమైంది?"

"నేను వ్యాపారం ప్రారంభంలో మోసాలు చేశాను. ఇప్పుడు కూడా నేనేమీ మరీ మడికట్టుకు కూర్చోలేదు. అయితే మీ స్థాయికి బరితెగించనూ లేదు. నాకొచ్చే లాభాలు చాలా తక్కువ. దాంతో నేను తృప్తిగా ఉన్నాను. దాంట్లో సగం నీకిస్తే ఇక నాకు మిగిలేదేంటి? ఇక మావాడి గురించి చెప్పాలంటే, నా ఉద్దేశంలో ఇప్పటికే వాడీ లోకంలో లేడు. వారం క్రితమే చనిపోయాడు. ఒకవేళ నిజంగా వాడు బతికొస్తే అది నాకు కలిగిన అతిపెద్ద లాభం అనుకుని ఇకపై వ్యాపారాన్ని నీతిగా, నిజాయితీగా చేసుకుంటాను. నువ్వన్నది నిజమే. సెంటిమెంట్ ఎంతటివాణ్ణైనా కట్టి పడేస్తుంది. ఒంటి కట్టెవి, నీకేం తెలుసు ఆ బంధాల విలువ" అనేసి బయటికి నడిచాడు దివాకర్‌రెడ్డి.

"రెడ్డీ, నిన్నెలా దారికి తేవాలో నాకు తెలుసు. అందరూ తిరిగి వస్తారు. మీవాడు తప్ప" అంటూ అరిచాడు బంగారమ్మ. అతనిమాటలు గాల్లో కలిసిపోయాయి. దివాకర్‌రెడ్డి అతని మాటలు పట్టించుకోకుండా నిష్క్రమించాడు.

అతని మదిలో రాఘవ కిడ్నాప్ విషయంలో బంగారమ్మ పాత్ర మీద అనుమానం పెనుభూతంలా మారింది. నిస్సందేహంగా ఇది బంగారమ్మ పనేనన్నది మనసులో బలంగా నాటుకుంది. అంతేకాక అంతవరకూ జరిగిన కిడ్నాపులన్నీ అతను చేయించినవే అన్న నిర్ధారణకు కూడా వచ్చేశాడు.

దివాకర్‌రెడ్డి వెళ్ళిపోయాక బంగారమ్మ అక్కడున్న వాళ్ళతో మంతనాలు జరిపాడు. అందరూ మరో మార్గం లేక అతను చెప్పిందానికంతా తలూపారు.

"గుర్తుంచుకోండి, రేపు సాయంత్రం మనందరం హవేలీకి వెళ్తున్నాం. గ్రామంలో మనకు కొంచెం ఇబ్బంది కలగొచ్చు. ఆయుధాలు సిద్ధంగా ఉంచుకోండి" అన్నాడు బంగారమ్మ చివరిగా.

బయటికి వెళ్ళిన దివాకర్‌రెడ్డి మనసు మనసులో లేదు. మనసులోనే 'తప్పుచేశానేమో! వాళ్ళ కండీషన్‌కు ఒప్పుకున్నట్టుగానే నటించి తరువాత తన కార్యం సాధించుకుని ఉండవలసింది. ఆలస్యం అయిపోయింది. ఇప్పుడు వెనక్కు వెళ్ళినా నమ్మరు' అని చింతిస్తూ ఫోన్ తీసి రమణమూర్తికి రింగ్ చేశాడు.

"హలో సర్. ఏమిటిలా ఫోన్ చేశారు?"

"హవేలీ గురించి ముఖ్యమైన సమాచారం ఉంది. అది చెబుదామని ఫోన్ చేశాను. ఇప్పుడు రావచ్చునా?"

"ప్రస్తుతం నేనా కేసు చూడ్డం లేదు సర్. గోపాలరావు చూస్తున్నారు. మీరు ఆయనకు ఫోన్ చేసి మాట్లాడితే బెటర్. నంబరిస్తాను. చెయ్యండి" అంటూ రమణమూర్తి గోపాలరావు నంబరిచ్చాడు.

దివాకర్‌రెడ్డి గోపాలరావుకు ఫోన్ చేశాడు.

"సర్, హవేలీ గురించి ముఖ్యమైన సమాచారం ఉంది".

"మీరెవరు?"

"నా పేరు దివాకర్‌రెడ్డి. మిమ్మల్ని నేరుగా కలవాలనుకుంటున్నాను".

"పది నిమిషాల్లో స్టేషన్లో ఉంటాను. అక్కడికి రండి" ఫోన్ పెట్టేశాడు గోపాలరావు.

పది నిమిషాల తరువాత గోపాలరావు, దివాకర్‌రెడ్డి ఎదురెదురుగా కూర్చుని ఉన్నారు స్టేషన్లో.

"నేనే మీకు ఫోన్ చేసింది. మా అబ్బాయి రాఘవ కనబడకుండా పోయి వారమైంది. హవేలీకి రమ్మని ఫోనొచ్చిందట. వెళ్ళినవాడు మళ్ళీ తిరిగి రాలేదు. ఇంతకుముందు ఇంకా కొంతమంది కిడ్నాపైన విషయం పేపర్లలో వచ్చినప్పుడు నేను పెద్దగా పట్టించుకోలేదు. అయితే..." ఆపాడు దివాకర్‌రెడ్డి.

నవ్వాడు గోపాలరావు. "ఇప్పుడు కడుపు తీపి కాబట్టి గుర్తుకొచ్చింది. తనదాకా వస్తే కాని తెలియదన్న విధంగానే ప్రతివాడూ ప్రవర్తిస్తాడు. ప్రాణాలు మీ ఒక్కరివేనా? మిగతావాళ్ళవి ప్రాణాలు కావా? అభం శుభం తెలియని పిల్లలకు డ్రగ్స్ అలవాటు చేయడం, ఆడపిల్లల జీవితాలు నాశనం చేయడం, లొంగని వాళ్ళని బలి తీసుకోవడం... మీరంతా మనుషులేనా?" రౌద్రంగా మారిందతని ముఖం.

ఆ ఏరియాలో అతడే పెద్ద గూండా. తన ప్రత్యర్థులతో సమావేశమయ్యాడు. పరిస్థితిని చర్చించి ఒక ఒప్పందం కుదుర్చుకున్నాడు. వాళ్ళందర్నీ తీసుకుని హవేలీకి వెళ్ళాడతను. గేటు తాళాన్ని తుపాకీతో పేల్చి లోనికి ప్రవేశించారంతా. అంతా చిమ్మ చీకటి. వెళ్ళగానే తలుపులు రక్కున మూసుకుపోయాయి. ఉలికిపడ్డారంతా. ఇంతలో ఎక్కడినుండో వాళ్ళకో హెచ్చరిక వినిపించింది!

"నాకే శిక్ష విధిస్తారో మీ ఇష్టం. చేసినతప్పు తెలుసుకున్నానని చెప్తున్నానుగా. నన్నిక్కడే ఇప్పుడే బంధించి ఉంచినా నాకేమీ నష్టం లేదు. జరగబోయే నష్టాన్ని ఆపమని చెప్పడానికే వచ్చాను. ఇదివరకే ఆ హవేలీ గురించి ఏదో కేసు నడుస్తున్నట్టు విన్నాను. డ్రగ్స్‌కు సంబంధించి ఇక్కడి లోకల్ మనిషి బంగారమ్మకు ఆ హవేలీకి సంబంధముందని నా అనుమానం" అంటూ గంట క్రితం బంగారమ్మ బంగళాలో జరిగిందంతా పూసగుచ్చినట్టుగా చెప్పాడు దివాకర్.

అంతా విన్న గోపాలరావు నిట్టూర్చి "తప్పు చేశారు. వాళ్ళ కండీషన్‌కు ఒప్పుకున్నట్టుగా నటించి వాళ్ళతో ఉంటూనే రెండో కంటికి తెలియకుండా అక్కడ జరిగే సమాచారం నాకు చేరవేసి ఉండవలసింది" అన్నాడు.

తననుకున్నదే అతని మనసులోనూ ఉండడం దివాకర్‌రెడ్డికి సంతృప్తినిచ్చింది.

"అతను చెప్పిందాన్ని బట్టి ఏ క్షణమైనా వాళ్ళు హవేలీకి వెళ్ళొచ్చు. తక్షణమే వాళ్ళమీద నిఘా ఉంచాలి. దానికి మీరే ఏదైనా ఏర్పాటు చెయ్యాలి" అన్నాడు దివాకర్.

గోపాలరావు తీవ్రంగా ఆలోచించాడు. హవేలీకి వెళ్ళేందుకు ఉన్న ఒకే మార్గం ఆ కొండమలుపు దారి. అక్కడ మాటు వేస్తే తెలిసిపోతుంది.

"మీరు నిర్భయంగా ఉండండి. హవేలీలోకి ఎవరూ అంత సులభంగా వెళ్ళలేరు. వెళ్ళినవాళ్ళు బయటికి రాలేరు. అక్కడి ప్రజలే వాళ్ళను అడ్డుకుంటారు" అన్నాడు.

దివాకర్‌రెడ్డి నిష్క్రమించాడు. అప్పుడు సమయం ఉదయం పది గంటలు.

గోపాలరావు ఆలోచనలో పడిపోయాడు. మనసులోని తర్జనభర్జనలు ఎంతకూ తెగడం లేదు. ఒక నిర్ణయానికి వచ్చిన సమయంలో రమణమూర్తి లోపలికి ప్రవేశించాడు.

"మూర్తీ, ఒక వారం సెలవు కావాలి. అనుకోని పని తగిలింది. నువ్వే ఎలాగైనా మేనేజ్ చెయ్యాలి" అన్నాడు లీవ్ లెటర్ అతని చేతికందిస్తూ.

"ఒకట్రెండు రోజులైతే ఫరవాలేదు. హఠాత్తుగా ఒక వారమంటే ఎలా?"

"అమ్మాయి పెళ్ళి కుదిరేలా ఉంది. అందువల్ల వెళ్ళక తప్పదు".

"మరి కేసు సంగతి? పైనుంచి గోవర్ధన్ కూడా వచ్చి నెత్తిన కూర్చున్నాడు కదా".

"కలిసొచ్చే కాలంలో ఇవన్నీ చూస్తూ కూర్చుంటే కుదురుతుందా? అతనికేదైనా జవాబు కావాలంటే నేనేగా ఇవ్వాలి. ఎలాగో మేనేజ్ చేస్తాను".

రమణమూర్తి మాట్లాడలేదు. సెలవు చీటి అందుకుని జేబులో ఉంచుకున్నాడు.

తక్షణమే గోపాలరావు అక్కణ్ణుంచి బయట పడ్డాడు.

●●●

కొండమలుపులోని పాక హోటల్లో జనం పల్చగా ఉన్నారు. సమయం ఉదయం పదకొండు గంటల ప్రాంతం. హోటల్‌కి ఎదురుగా ఏదో టూరిస్టు బస్సు మాత్రం ఆగి ఉంది.

టూరిస్టుల్లో కొందరు కొండ అంచుకు వచ్చి అక్కణ్ణుంచి ఆ చుట్టుపక్కల ప్రదేశాలను బైనాక్యులర్‌తో పరిశీలనగా చూస్తున్నారు. అందరికీ హవేలీ ఆకర్షణీయంగా కనబడుతోంది. పక్కనే చిన్న గ్రామం!

నడవలేని పరిస్థితుల్లో డెబ్భైఏళ్ళ ముసలివ్యక్తి హోటల్ ముందున్న యాత్రికుల వంకే వింతగా చూస్తున్నాడు. సుమారు గంటసేపయ్యాక జేబులో నుంచి కొంత డబ్బు తీసి హోటల్లోకి వెళ్లి ఆ డబ్బులకు వచ్చినవి కొనుక్కుని ఆకలి తీర్చుకున్నాడు.

తరువాత బయటికివచ్చి పక్కనే ఉన్న ఒక చెట్టు మొదట్లో కాస్త స్థలం శుభ్రం చేసుకుని పడుకున్నవాడలాగే నిద్రలోకి జారుకున్నాడు.

సుమారు సాయంత్రం ఆరు గంటలకు నిద్ర లేచిన అతను హడావిడిగా దిక్కులు చూసి కొండ వాలుపై అడుగులు వేశాడు.

యథాలాపంగా అది గమనించిన హోటల్



ఓనరు "ఏం పెద్దాయనా? అటెక్కడికి?" అనడిగాడు.

"తెలిసిన వాళ్ళున్నారు. చూసి చాలా కాల మైంది.

"ఎవర్ని చూడాలి?"

"రాజా విజయేంద్రవర్మ"

ఉలికిపడ్డాడు హోటల్ ఓనర్.

"ఆయన చనిపోయి దాదాపు ఏడాది కావ స్తోంది".

తల అడ్డంగా ఊపాడు ముసలివ్యక్తి. "కాస్త దూరపు బంధువే. ఈ మధ్య చాలా కాలమైంది ఇక్కడికి వచ్చి. అందువల్ల ఓసారి చూసి మాట్లా డించిపోదామని వెళ్తున్నాను. నేను కూడా ఒకప్పుడు ఈయనతో సమానంగా ఉన్నవాణ్ణే. కన్నూ మిన్నూ కానక దానధర్మాలు చేసి ఉన్నదంతా పోగొట్టు కుని ఈ స్థితికి వచ్చాను" అంటూ అడుగు ముందుకు వేశాడు.

"పెద్దాయనా! వినబళ్ళేదా? ఆయన పోయి దాదాపు ఏడాది కావస్తోంది".

ముసలి వ్యక్తి బిగ్గరగా నవ్వుతూ "మంచో ళ్ళను చూస్తే జనాలకు కడుపుమంట. ఉత్తుత్తినే చంపేస్తారు, మాటల్లోనే చంపేస్తారు" అని గొణు క్కుంటూ కొండవాలులోని కాలిబాట మీదుగా కొండ దిగసాగాడు.

హోటల్ ఓనర్ వెర్రివాడిలా ముసలతను వెళ్ళడం చూస్తూ ఉండిపోయాడు.

అప్పుడు సూర్యాస్తమయం కావస్తోంది. నారింజ రంగులో అగ్నికణికలా ఉన్నాడు సూర్యుడు. పక్షులు గుంపులు గుంపులుగా పడమటివైపు ఎగిరిపోతు న్నాయి.

దూరంగా హవేలీ పక్కనున్న తోటలో పక్షుల కిలకిలరావాలు పిచ్చెక్కిస్తున్నాయి.

చీకట్లు ముసురుకుంటూండగా ఆ ముసలి అతను హవేలీ బాట పట్టాడు. హవేలీ పరిసరాల్లో జనసంచారం లేదు. దూరంగా ఒకరిద్దరు ముస లతను హవేలీ వైపు వెళ్ళడం చూశారు గానీ పట్టించుకోలేదు.

హవేలీ వద్దకు వెళ్ళి బొజ్జోనుంచి ఒక పెద్ద తాళం చెవి తీసి, దాంతో గేటు తాళం తీసి కాస్తంత తెరిచి లోపలికెళ్ళాడు. హవేలీ ముఖద్వారం వద్దకు వెళ్ళి దాని తాళం కూడా తీసి లోపలికెళ్ళి పది నిమిషాలయ్యాక బయటికి వచ్చాడు. వచ్చేముందు తలుపుకున్న గడియలో ఏదో సరిచేసి బయటికి వచ్చాడు.

తలుపు తాళం వేయకుండా కేవలం ముందుకు లాగినట్టుగా మూసి వచ్చేశాడు. బయటికివచ్చి గేటు తాళం వేసుకుని మళ్ళీ కొండదారి పట్టి వెళ్ళిపోయాడు.

అప్పుడు వెళ్ళినవాడు సుమారు గంట తర వాత మళ్ళీ హోటల్ ముందు ప్రత్యక్షమవడంతో బిత్తరపోయాడు హోటల్ ఓనర్. అయినా ముస లతన్ని ఆట పట్టించేందుకు "ఏం తాతా... రాజా వారిని కలిశావా?" అనడిగాడు వేళాకోళంగా.

నవ్వాడు తప్ప బదులు పలకలేదు. "ఒక చాయివ్వు" అన్నాడు డబ్బులు తీస్తూ.

వికారంగా ముఖం పెట్టిన హోటల్ యజమాని టీ మాస్టర్‌ని చాయ్ చేసేందుకు పురమాయించి "అంటే, రాజావారిని కలిశావా?" అనడిగాడు.

"ఆయన చనిపోయాడన్నావే, మరి ఆయన శరీరాన్ని ఎవరైనా చూశారా?"

లేదన్నట్టు తలూపాడు.

"అలాంటప్పుడు చట్టప్రకారం ఏడేళ్ళ వరకూ అతను బతికున్నట్టే లెక్క. ఆ తరువాతే చట్టాని కైనా అతను చనిపోయినట్టు చెప్పే అర్హత ఉంది" అనేసి బిగ్గరగా నవ్వాడు ముసలతను. బిత్తర పోయాడు హోటల్ యజమాని. చట్టం గురించి ఇంతలోతుగా మాట్లాడే ఇతనెవరన్నది అతనికి అర్థం కాలేదు.

టీ తాగడం ముగించి డబ్బు లిచ్చేసి ఏదో పాట పాడుకుంటూ అరకువైపు నడుచుకుంటూ వెళ్ళి పోయాడు. మతి భ్రమించిన వాడిలా అతను వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయాడు పాక ఓనర్.

సరిగ్గా ఏడున్నర గంటలకు సర్రుసర్రున రెండు సుమోలు అక్కడికి వచ్చి మలుపు గుండా లోయలోకి దిగసాగాయి. హోటల్ యజమాని భయంభయంగా వాటినే చూస్తూ ఉండిపోయాడు. రాత్రి పల్చటి వెన్నెల వెలుతురు ఆ ప్రాంతాన్ని స్పష్టంగా చూపించలేకపోతోంది. ఆ ప్రాంతంలో జన సంచారం లేదు.

సుమోలు హవేలీ గేటు ముందాగాయి. అందులో నుంచి బిలబిలమంటూ సుమారు అరడజను మందిపైనే దిగారు. దిగిన వాళ్ళల్లో బంగారమ్మ కూడా ఉన్నాడు.

హవేలీ గురించీ, గ్రామ ప్రజల గురించీ విని ఉన్నాడు. హవేలీ ఛాయలకు ఎవరినీ రానివ్వరనీ విన్నాడు. అయితే ప్రస్తుతం అక్కడ జనసంచారమే లేకపోవడం అతన్ని ఆశ్చర్యానికి గురి చేసింది.

గేటు తాళం వేసుండడం చూసి జేబులో నుంచి రివాల్వర్ తీసి దాన్ని పేల్చేశాడు. తుపాకీ శబ్దా నికి చెట్టు మీద నిద్రావస్థలో ఉన్న పక్షులన్నీ ఒక్క సారిగా లేచి గోలగోలగా అరవడం మొదలు పెట్టాయి.

ఒక్కొక్కరుగా లోపలికి వెళ్ళారు. మొత్తం ఏడుగురున్నారు.

బంగారమ్మ, వీరభద్ర, శంకరయ్య, గజపతి, వాళ్ళ కొడుకులు ముగ్గురు ఉన్నారు. హవేలీ ముఖ ద్వారం తాకగానే బార్లా తెరుచుకోవడంతో మరింత ఆశ్చర్యపోయారు.

అందరూ లోపలికి వెళ్ళగానే తలుపులు వాటం తటవే మూసుకుపోయాయి.

చివరగా లోపలికి వచ్చిన వీరభద్ర మూసు కున్న తలుపు లాగి చూస్తే తెరుచుకోలేదు. భయంతో "సార్! ఇది తెరుచుకోవడం లేదు. లాకై పోయింది" అంటూ అరిచాడు.

"అది ఎప్పటికీ తెరుచుకోదు. మీరందరూ ఇక్కడ బందీలు. మీరిక బయటికి వెళ్ళలేరు. ఇదే మీ సమాధి" అన్న మాటలు వినిపించాయి. ఒక్క సారిగా అందరికీ గొంతు తడారినట్లైంది. బంగా రమ్మ బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూశాడు. మిగతా అందరూ అతనివైపు భీతితో చూశారు.

లోపలంతా కటికచీకటి. వాళ్ళదగ్గరున్న సెల్ టార్చ్ వెలుతురు తప్ప మరేదీ లేదు. అది ఎంతో సేపు ఉండదన్న నిజం కూడా అందరికీ తెలుసు. వెంటనే బంగారమ్మ ఏదో నంబరుకు ఫోన్ చేశాడు. అయితే అక్కణ్ణుంచి ఏ విధమైన సిగ్నల్స్ బయటికి వెళ్ళేట్టు కనిపించలేదు.

"ఎవర్రా మాట్లాడేది?" అంటూ అరిచాడు బంగారమ్మ ధైర్యం చేసి.

జవాబు రాలేదు. బంగారమ్మ అందరికీ భరోసా ఇస్తున్నట్టుగా "మీరెవ్వరూ భయపడవద్దు. నేనిది వరకే చాలాసార్లు ఇక్కడికి వచ్చాను. మెట్లమీది నుంచి బయటికి వెళ్ళిపోవచ్చు. అక్కడ తలుపుకి తాళం వేసుండదు" అన్నాడు.

అందరూ వాళ్ళవాళ్ళ సెల్‌టార్చ్ ఉపయోగించు కుని మెట్ల వైపు నడిచారు. కానీ అక్కడ మెట్ల గదికి తాళం వేసి ఉంది.

ఆలీబాబా నలభై దొంగల గుహలోకి వచ్చిన ట్లయింది వాళ్ళ పరిస్థితి.

(ఇంకావుంది)



మనుషుల్ని కట్టిపడేసేవి ప్రేమానుబంధాలే. మనకు కావల్సినవారిని ప్రాణప్రదంగా ప్రేమిస్తాం. చనిపోయినప్పుడు గుండెపగిలేలా విలపిస్తాం. ఆ జ్ఞాపకాలు మరిచి పోవడానికి ఎన్నో సంవత్సరాలు పట్టవచ్చు. కళ్ళెదుట తిరిగే ఆ మనిషి పంచభూతాల్లో కలిసిపోయిన కొంత కాలానికి సదరు వ్యక్తి భౌతిక చిత్ర దృశ్యం ఆనవాళ్ళు మన మనోఫలకం మీంచి చెరిగిపోవచ్చు.

అమ్మకు ఆ బొమ్మే ప్రాణం!

ఇష్టమైనవారు మరణించారన్న సత్యాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. ఖననానికి వారిని తరలిస్తుంటే వద్దని అడ్డుపడతారు. మనం ప్రేమించే వ్యక్తులకు అంత్యక్రియలు చేయకుండా మన దగ్గరే ఉంచేసుకుంటే...? మెడికల్ యూనివర్సిటీ తరహాలో భద్రపరిచి మన కళ్ళెదురుగా పెట్టుకుంటే...? సరిగ్గా ఓ కన్నతల్లి అలాగే చేసింది. పేగు బంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఆ కథాకమామీషేంటో మీరే చదవండి.

మెక్సికో దేశం చీహూహా నగరం. అక్కడొక ప్రముఖ బట్టల దుకాణం ఉంది. దాని పేరు 'లా పాపులర్'. వివాహ దుస్తుల విక్రయాలకు పేరు గాంచిన దుకాణం. కస్టమర్లను ఆకర్షించేలా ఈ షాపు ముందు పెళ్లికూతురు వేషధారణలో ఒక బొమ్మ ఉంటుంది. చూడచక్కని అందాలబొమ్మ. దానిపేరు లా పాస్కొలిత. చూడ్డానికి బొమ్మే! కానీ బొమ్మ కాదు! నిజంగా బొమ్మ అని ఫిక్సయిపోకండి. గడచిన 80 సంవత్సరాలుగా అద్దాల పెట్టెలో భద్రపరిచిన మృతదేహం! ఏంటి మృతదేహమా! అని ఆశ్చర్యపోతున్నారా? అవును. ఒక కన్నతల్లి ప్రియమైన ముద్దుల కూతురు భౌతిక దేహమే ఈ అందాల బొమ్మ!

నిజం చెప్పాలంటే ఒక రకంగా ఈ బొమ్మే కాలక్రమేణా ఆ దుకాణానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. చూసేవారందరూ బొమ్మని చూసి అది బొమ్మ కాదని గట్టినమ్మకంతో వెళుతున్నారట. మార్చి 25, 1930లో పెళ్లికూతురు అలంకరణలో ఈ బొమ్మను గాజు అద్దాల మధ్య నిలబెట్టారు. ఆ షాపుకు వెళ్లేవాళ్ళు ఈ బొమ్మను తదేకంగా చూసి అబ్బురపడిగానీ లోపలకు వెళ్ళలేరు. ఎందుకంటే ఈ బొమ్మ కళ్లు, జుట్టు, అందం ఎవరినైనా ఆకర్షిస్తూ ఉంటాయి.

యజమాని కూతురే!

ఇంతకీ ఆ బొమ్మ అదేనండీ ఆ మృతదేహం ఆ షాపు యజమానురాలు కూతురుదే. ఇంకా చెప్పాలంటే పెళ్ళికూతురు మృతదేహం! పెళ్ళి రోజున తేలుకాటు వల్ల ఆమె కన్ను మూసింది. కూతురు మీద ప్రేమ చంపుకోలేక యజమానురాలు తన కూతురు పాస్కొలా దేహాన్ని కుళ్ళిపోకుండా భద్రపరిచి తన షాపులోనే బొమ్మగా ఉంచిందని స్థానికులు చెబుతున్నారు. దాంతో ఈ బొమ్మకు లా పాస్కొలిత అని పేరు పెట్టేశారు. మెక్సికో భాషలో లా పాస్కొలిత అంటే అర్థం 'ఆమె కూతురు' అని.

వివిధ రకాల కథనాలు

అది బొమ్మకాదు శవం అని గుర్తించేసరికి దానికి అతీంద్రియ శక్తులున్నాయన్న ప్రచారం సాగుతోంది. కొంతమంది ఆ బొమ్మ చూపులు మారుతున్నాయని షాపులో తమని వెంబడిస్తోందని చెబుతున్నారు. మరికొందరు రాత్రిపూట ఆ బొమ్మ షో రూం కిటికీలో తన స్థానం మార్చుకుంటోందని చెబుతారు. ఈ కథలన్నీ భయపెట్టేవిగానే ఉన్నాయి. ముఖ్యంగా ఆ షాపులో పనిచేసే వారికి అందులోనూ అత్యంత ముఖ్యంగా సోనియా బర్షియాగా అనే ఉద్యోగికి ఎక్కువ భయం!! ఎందుకంటారా ఆమె ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ బొమ్మకు ధరింపజేసిన దుస్తుల్ని తెరచాటున మారుస్తుంది. ఆ సమయంలో దుస్తులు మార్చడానికి ఆ బొమ్మ దగ్గరకు ఆమె వెళ్ళినప్పుడల్లా చేతులు చెమటలతో తడిసిపోతాయట. ఆ బొమ్మ రూపురేఖలు అచ్చం మనిషిలాగే ఉంటాయట.

బొమ్మకు డెడ్ ఫెస్టివల్!

ఇలా చాలామంది ఒకే రకమైన మాట చెప్పేసరికి అది బొమ్మకాదు శవం అనే నిర్ణయానికి వచ్చేశారు. లెక్కప్రకారం చూసుకుంటే ఇప్పుడు ఆ బొమ్మకి 75 సంవత్సరాలన్నమాట. ఆ బొమ్మకు ఉత్సవం కూడా నిర్వహిస్తారు. ఆమెను గౌరవించే విధంగా మెక్సికో దేశంలో జరుపుకునే డెడ్ ఫెస్టివల్ నాడు ఆ బొమ్మ దగ్గర పువ్వులు ఉంచుతారు. అక్కడి స్థానిక స్కూల్‌పిల్లలు ఆ రోజు ఆ బొమ్మ దగ్గరకు వచ్చి ఆమె ఆత్మ శాంతించాలని కోరుతూ పువ్వులతో ప్రార్థన చేస్తారు. మమ్మీలను భద్రపరిచిన విధంగానే ఈ బొమ్మను కూడా భద్రపరిచి ఉంటారు. 1930లో అంతకంటే మెరుగైన పద్ధతి ఏదీ లేదని, ఇది కూడా అలాంటిదేనని అంటున్నారు చాలా మంది. కానీ అక్కడి ప్రజలుగానీ ప్రభుత్వరంగం గానీ ఈ బొమ్మ విషయంలో ఎలాంటి విషయాలను వెల్లడించడం లేదు. దీంతో ఈ బొమ్మ గురించి వాస్తవాలు ఇంకా మర్మంగానే మిగిలిపోయాయి.

-నివేదిత

రెక్కలు తొడిగిన రెండోబాల్యం

సాహిత్య సంగీత సమాఖ్య పెద్దల సభ

హైదరాబాద్ మహానగరం. 11 సెప్టెంబరు 2016 ఆదివారం సాయంత్రం. ఎడతెగని వర్షం. రోడ్లన్నీ జలమయం. అర్జంట్‌గా ఖైరతాబాద్‌వైపు వెళ్ళాలి. కపాడియా లేన్. ఆ సందు లోపలికి నేరుగా వెళితే రేఖా టవర్స్. మొదటి అంతస్తులో సాహిత్య, సంగీత తెలుగు భాషా ప్రియుడు నిస్సార్ అహ్మద్‌గారిల్లు. వెళ్ళి కిటికీలోంచి చూసేసరికి 'పెద్దలసభ' కొలువుతీరింది.

ఆశ్చర్యం! ఇంత వర్షం వచ్చిందే! ఈ ముసలి వాళ్ళకేంటి ఇంత పంక్చువాలిటీ? అనిపించింది. అందరూ అరవై దాటినవాళ్ళే. వివిధ రంగాల్లో నిష్ణాతులై పదవీ విరమణ చేసినవాళ్ళే. ఇంజనీర్లు, డాక్టర్లు, సాహిత్యవేత్తలు, పేరొందిన గొప్ప ఆర్టిస్టులు, సినీరంగ ప్రముఖులు, ప్రభుత్వ మీడియాలో, సచివాలయంలో ఉన్నత స్థానాల్లో పని చేసినవాళ్ళే. ఒక్కొక్కళ్ళూ ఉద్దండ పిండాలు. ఈ చలికి వేడి పకోడీలు తింటూ ఎవరిళ్ళల్లో వాళ్ళు పడుకోక వీళ్ళంతా ఒకచోటచేరి చేసేదేంటంటా? అనిపించింది. లోపలికెళ్ళి చూస్తే, ఎదురుగా సాహిత్య, సంగీత సమాఖ్య బ్యానర్. ఆ కోలాహలం చూస్తే కన్నులపండువలా అనిపించింది. హృదయపూర్వకమైన పలకరింపులు, అరమరికలు లేకుండా ఒకే కుటుంబంలా కలిసిపోయి అంతమంది అక్కడచేరి ఒకటే జోకులు! చలోపాలోమంటూ కబుర్లు. నెలవారీ సమావేశమది. అప్పటికే రెండు తీర్మానాలు చేసేశారు. ఎదురుగా అలనాటి మేటి తెలుగు నటుడు, రచయిత రావి కొండలరావుగారు! సమాఖ్య అధ్యక్ష బాధ్యత ఆయనదే. సెకండ్ ఇన్నింగ్స్ (రెండో బాల్యం)లో మైండ్‌ను ఉల్లాసంగా ఉంచుకోవడం, ప్రేమాభిమానాలు పంచిపెట్టడం, ప్రతిభను ప్రోత్సహించడం, గొప్పవాళ్ళని ఉచితరీతిన సత్కరించుకోవడం, వాళ్ళు చెప్పే నాలుగు మాటలు విని విజ్ఞానం పెంచుకోవడం, ఉత్సాహంగా తిరుగుతూ తమ తమ రంగాల్లో సాధించిన అనుభవాలు రంగరించి సమాజానికి తోచిన సాయం చేయడం... ఇదే ఈ సమాఖ్య లక్ష్యమన్నమాట!

మాస్టారి హుకుంతో పిన్‌డ్రాప్ సైలెన్స్!

అంతా గోలగోలగా ఉంది. సైలెన్స్! అని గట్టిగా అరిచారు రావికొండలరావుగారు. ఖంగుమన్న గొంతువిని అంతా సైలెంటైపోయారు. ఆ ఎనర్జీ చూసి ఎంతో అబ్బురం కలిగింది. 85 యేళ్ళ వయసులో ఎంత చురుకుదనం! ఎంతైనా సినిమాల్లో మాస్టారిపాత్రల్లో రాణించిన నటుడు, వ్యంగ్య కథకుడు, సినీ రచయిత. ఇలాంటి గొప్ప నటుల్ని ప్రభుత్వం 'పద్మ' పురస్కారంతో ఎందుకు గౌరవించలేదో? అనిపించింది. అప్పుడే ఆయనో జోక్ చెప్పారు.

ఓ సభలో ఓ వ్యక్తి ఆలపిస్తున్న పద్యానికి ప్రేక్షకులు వన్స్‌మోర్‌లు కొడుతున్నార్ట. ఎన్నిసార్లు ఆలపించినా మళ్ళీ వన్స్‌మోర్ అంటున్నారట. పాడిపాడి అలసిపోయాడు ఆ వ్యక్తి. అయినా వన్స్‌మోర్ వినవచ్చింది. దానికి ఆ వ్యక్తి బాధపడుతూ ఎన్నిసార్లు పాడనయ్యా బాబూ! అలసిపోయాను అన్నాట్ట! మీరు సరిగ్గా పాడేవరకు వన్స్‌మోర్‌లు కొడుతూనే ఉంటాం అన్నార్ట ప్రేక్షకులు. అంటే ఏంటి? ప్రేక్షకులకి ఏమీ తెలియదనుకోవడం పొరపాటు. వారికి అన్నీ తెలుసు అన్నారు కొండలరావుగారు. ఆయన చెప్పిన జోకుతో వాతావరణం నవ్వులమయమైపోయింది. ఇంతలో కార్టూనిస్టు సరసి లేచి జంట పెన్నులు చూపించారు. తన ప్రశ్నకు సమాధానం చెప్పిన

మాధవపెద్ది సురేష్‌ని సన్మానించిన రావికొండలరావు, ఎం.వి.రఘు, షణ్ముఖాచారి తదితరులు

వాళ్లకి ఇవి బహుమతి అన్నారాయన. 'రాస్తుందా?' అడిగారెవరో. మళ్ళీ నవ్వులు. ఇంతలో వర్షం సాక్షిగా మరో అతిథి వచ్చారు. మళ్ళీ మొదటి నుంచీ చెప్పండన్నారు. మళ్ళీ నవ్వులు. ఇంతలో రావికొండలరావుగారు లేచి మన సభ్యత్వం పెంచాలి. అప్పుడే ఇంకా నిండుదనం వస్తుంద న్నారు. 'దానికో ఫార్మాట్ తయారుచేశాం' చెప్పారు సమాఖ్య కార్యదర్శి షణ్ముఖాచారిగారు. ఇక మళ్ళీ సరసిగారు అందుకున్నారు. 'ఈ సమావేశానికి షెల్టరు, స్నాక్స్, టీ, కాఫీ వగైరాలన్నీ ఇచ్చిన నిస్సార్ అహ్మద్ పేరులో గొప్పతనమేమిటో చెబితే చెప్పిన వారికి ఈ పెన్నులు బహుమతిగా ఇస్తాను. ఒకవేళ ఎవరూ చెప్పలేదనుకోండి, అప్పుడు ఈ పెన్నులు అహ్మద్‌గారికే చెందుతాయి. మరప్పుడు అల్లరి చేయకూడదు అన్నారు. ఎవరూ ఆ పేరు లోని గొప్పతనం చెప్పలేకపోయారు. దాంతో ఆ పెన్నులు అహ్మద్‌గారికే చెందాయి. తెలుగు భాష అంటే, సాహిత్యమంటే అహ్మద్‌గారికి ఎంతో ప్రీతి! అందుకే ఈ పెన్నులు వారికే ఇస్తున్నానంటూ, అహ్మద్‌గారి పేరులో గొప్పదనాన్ని చెప్పారు సరసి. అయితే ఆహూతుల అల్లరిలో వారి మాటలు వినిపించలేదు.

అంతలో అపోలో హాస్పిటల్ రిటైర్డ్ నెఫ్రాల జిస్టు డాక్టర్ రహమతుల్లాగారు లేచి పాత సినిమా విషయాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. వృత్తి రీత్యా ఆయన డాక్టరే. కానీ ప్రవృత్తిరీత్యా సినీ రంగ దిట్ట. కొన్ని వందల అవధానాలు చేశారు ఆయన. ముఖ్యంగా ఘంటసాల మీద.

'ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా తీసిన ఆయన చిత్రం ఏది? తెనాలి రామకృష్ణ చిత్రంలో బాబర్ పాత్రధారి ఎవరు? ఏఎన్నార్‌కు దర్శ కత్వం వహించని శతచిత్ర దర్శకుడెవరు? ఇలా సాగిపోయిందా క్విజ్‌పోటీ. ఈ పోటీలో సినీ ప్రముఖుడు వెంకటరమణ, ఆర్టిస్టు రవికిషోర్ విజేతలయ్యారు. అప్పుడు అర్థమైంది. అరవైయేళ్ళ వయసులో కూడా మెదడు చురుగ్గా పనిచేయా లంటే పెద్దలకు ఇలాంటి క్విజ్‌లు ఉండాలి. ఎంత గొప్ప ఆలోచన చేసింది సమాఖ్య! ఇది జరుగుతూ ఉండగానే అలనాటి గొప్ప సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అందరూ ఆయనకు సాదర స్వాగతం పలికారు. అప్పటికే ప్రముఖ ఛాయా గ్రాహకుడు ఎం.వి.రఘు కూడా వచ్చారు.

మాధవపెద్ది సురేష్‌కి సన్మానం

అరవై చిత్రాలకు సంగీత దర్శకత్వం, ప్రపంచ వ్యాప్తంగా 4,400 సంగీత కార్యక్రమాలు నిర్వ హించిన గొప్ప సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్. 'బృందావనం'(రాజేంద్రప్రసాద్), 'భైరవ ద్వీపం' వంటి ఎన్నో మరపురాని చిత్రాలకు మధుర సంగీతం అందించారు. ఈ నెల జరిగిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ రచయిత, నవ్య వీక్లీ సంపాదకులు ఎ.ఎన్.జగన్నాథశర్మ, ప్రముఖ ఛాయాగ్రాహకుడు ఎం.వి.రఘు, సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు రావికొండలరావు, షణ్ముఖాచారి ప్రభృతులు సురేష్‌ను శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఘంటసాల పాడిన 2,750 పాటలు, 528 ఆయన పద్యాలు, మాధవపెద్ది సత్యం పాడిన 586 పాటలు, పద్యాలు, పి.బి.శ్రీనివాస్ పాడిన 550 పాటలతో భారీ సంకలనం చేసిన డీవీడీలు రెండింటిని సురేష్‌కు బహూకరించారు. సుమారు పుష్కరకాలంపాటు కృషిచేసి కొల్లూరు భాస్కర రావు ఈ పాటలను డీవీడీల రూపంలో సంక లనం చేశారు. ఈ సందర్భంగా సురేష్ తన సినీ ప్రస్థానం అనుభవాలను కలబోసుకున్నారు.

-రామ్మోహన్



'ముకుందమాల'ను ఆవిష్కరించిన జగన్నాథశర్మ, ఆర్టిస్ట్ పెమ్మరాజు రవికిషోర్, రచయిత ఓలేటి శ్రీనివాసభాను తదితరులు

ముకుందమాల పుస్తకావిష్కరణ

నాలుగున్నర దశాబ్దాలుపైగా కలం సేద్యం చేస్తున్న రచయిత ఓలేటి శ్రీనివాసభాను. కవి, కథా నాటక రచయిత, వ్యాసకర్త. పలు శీర్షికల నిర్వాహకుడు. ఆయన అనుసృజన చేసిన శ్రీమహా విష్ణువు స్మరణ 'ముకుందమాల' పుస్తకాన్ని ప్రముఖ కథా రచయిత, నవ్య వీక్లీ సంపాద కులు, భానుబాల్యమిత్రులు ఎ.ఎన్.జగన్నాథశర్మ ఆవిష్కరించారు. సౌందర్యం విషయంలో జయ దేవుని గీతగోవింద కృతికి దీటుగా నిలిచిన 12 శతాబ్దాల క్రితంనాటిదిగా విజ్ఞులు భావించే మధుర గంభీర రసప్లావిత స్తోత్రమిది. శ్రీభాష్యం అప్పలాచార్యులవారి అద్భుత వ్యాఖ్యాన స్ఫూర్తితో ఈ శ్లోకాలను 63 గేయపాదాలుగా సులభ శైలిలో పాడుకునేవిధంగా విడమరిచి రాశారు రచయిత శ్రీనివాసభాను. ఇరవైరెండేళ్ళ క్రితం ఆయన సతీమణి శ్రీమతి శోభకు వేంకటేశ్వ రుని ఆలయంలో మహాప్రసాదంగా జీర్ణావస్థలో లభించిన పుస్తకమే నేడీ సరళ గేయపాదాల రచనకు స్ఫూర్తి.

ఈ సందర్భంగా పుస్తకావిష్కర్త జగన్నాథ శర్మ మాట్లాడుతూ, ఈ పుస్తకావిష్కరణ తనకు లభించిన గొప్ప అదృష్టమన్నారు. ప్రతి మనిషి ఎదుగుదలకూ స్నేహితులు అవసరమనీ, అలా తన ఎదుగుదలకు దోహదం చేసిన గొప్ప బాల్య మిత్రుడు భాను చేసిన ఈ సరళ రచన ఆయన భక్తితత్వకృషికి దర్పణమన్నారు.

రచయిత కె.బి.గోపాలం ముకుందమాల పుస్తకపరిచయం చేశారు. తిరుమల వేంకటేశ్వ రుని మహాద్వార సన్నిధానంలో నిత్యం భక్తుల పాదధూళితో పునీతమయ్యే వైష్ణవకవి కుల శేఖర ఆళ్వార్ (కులశేఖరపడి) సంస్కృతంలో చేసిన నలభై శ్లోకాల 'ముకుందమాల' కృతికి గేయపాదాల రూపంలో చేసిన అనుసృజనే ఈ పుస్తకమని చెప్పారు గోపాలం. విష్ణుభక్తికి అంకిత మైన పన్నెండుమంది ఆళ్వారులలో ఒకడు కుల శేఖరుడు. ఈ ముకుందమాల ఒక పాయస మైతే దాన్ని అందరికీ పంచిపెట్టే రుచి తెలిసిన గరిటెలాంటి శ్రీనివాసభాను ఆ స్తోత్ర మక రందాన్ని అత్యద్భుతంగా తన అనుసృజనలో వివరించారని ప్రశంసించారు.

ఈ 63 గేయపాదాలకు రాగాలు కూరు స్తానని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవ పెద్ది సురేష్ చెప్పారు.

ప్రచురణకర్త, క్రియేటివ్ లింక్స్ మాటూరి సూరిబాబు ఆర్ట్‌పేపర్‌తో పుస్తకాన్ని తీర్చిదిద్దారు. పుస్తకానికి ముఖచిత్రాన్ని అందించిన ద హిందూ కార్టూనిస్ట్ కేశవ్, కృష్ణుడి 30 రేఖాచిత్రాలు గీసి ఇచ్చిన ప్రఖ్యాత చిత్రకారుడు బాలి, ఈ గేయా లను తన అక్షరాలతో అందంగా మలిచిన అక్షర శిల్పి, ఆర్టిస్ట్ పెమ్మరాజు రవికిషోర్, ముఖచిత్రాన్ని తీర్చి దిద్దిన తాళ్ళ శ్రీకాంత్ ప్రభృతులకు శ్రీనివా సభాను కృతజ్ఞతలు తెలియజేశారు.

ముకుందమాల
శ్రీ కులశేఖర ఆళ్వారుల కృతికి
అనుసృజన: ఓలేటి శ్రీనివాసభాను
బొమ్మలు: బాలి
ధర: 100 రూపాయలు, పేజీలు: 64

ప్రచురణ: క్రియేటివ్‌లింక్స్, హైదరాబాద్-44.
సెల్: 98480 65658
ప్రతులకు: ప్రముఖ పుస్తక దుకాణాలు, కినిగె డాట్‌కామ్, లోగిలి డాట్‌కామ్, తెలుగు బుక్స్ డాట్‌ఇన్, ఆనంద్‌బుక్స్ డాట్‌కామ్.

అపశృతి

-శ్రీమతి న్యాయపతి కమలారాంజీ

"నాన్నకి హార్ట్ ఎటాక్ వచ్చింది పెదనాన్నా! హాస్పిటల్‌లో జాయిన్ చేశాం. డాక్టర్లు అబ్జర్వేషన్‌లో ఉంచారు. మాకేం తోచడం లేదు. మీరు వెంటనే రండి పెదనాన్నా!" ఫోన్ చేశాడు రాజేష్. ఆ వార్త విని ఫోన్ చేత్తో పట్టుకుని అలా నిస్తేజంగా ఉండిపోయాడు శ్రీనివాస్.

"ఏంటి నాన్నా! ఏమైంది?" కంగారుగా అడిగాడు అనిల్.

"చంద్రం చిన్నాన్నకి హార్ట్ ఎటాక్ వచ్చిందట. హాస్పిటల్‌లో ఉన్నాడట. రాజేష్ ఫోన్ చేసి చెప్పాడు.

"అయ్యో, అలాగ! వెంటనే వెళ్ళాలి నాన్నా! ఇప్పుడేదైనా ట్రైన్ ఉందేమో కనుక్కుంటాను".

తండ్రీ కొడుకులిద్దరూ గరీబ్‌రథ్‌లో బయలుదేరారు. శ్రీనివాస్‌కి భయంగా ఉంది. చంద్రానికి హార్ట్ అటాకా? నమ్మలేకపోతున్నాడు తను. ఇద్దరూ హాస్పిటల్‌కి వెళ్ళారు.

తన గుండెమీద చేత్తో ఆప్యాయంగా రాస్తూ చంద్రం అన్నాడు. "ఈ బుజ్జిముండ నాతోనే ఉందిరా. నేను రెస్టు తీసుకున్నా అది రెస్టు తీసుకోకుండా నా వెంటే ఉంటూ అవిరామంగా పనిచేస్తూ నాకు తోడూనీడగా ఉంటోంది! ఇంకెన్నాళ్ళు దానికి పని చెప్తాం? దానికి రెస్టు లేదు పాపం. వెర్రిది. నన్ను నమ్ముకుని ఉంది. దాన్ని కాపాడుకోవాలంటే అది మన చేతుల్లో ఉందా చెప్పు అన్నయ్యా?!" చంద్రం నవ్వుతూ అంటున్నాడు.

"ఎందుకురా అలా మాట్లాడతావు? అయినా నీకేం తక్కువైంది. ఇద్దరు కొడుకులు ఉన్నారు!" శ్రీనివాస్ అన్నాడు.

"అవున్రా! నాకూ ఉన్నారు కొడుకులు! ప్రతీ సంవత్సరం డింకీలు కొడుతూ అదే క్లాసులో మూడేళ్ళబట్టి ఉన్నారు. ఇంట్లో కంచాలకు కంచాలు లాగించేసి ఊరుమీద పడి తిరుగుతున్నారు. కుక్కలకైతే విశ్వాసం ఉంటుంది. వీళ్ళకి అదీ లేదు! ఇంట్లో ఏ పనీ ముట్టుకోరు. అది కావాలి. ఇది కావాలి అని నన్ను పీక్కుతినడం తప్ప!"

ఏదైనా నవ్వుతూనే చెబుతాడు చంద్రం. అదే అతని ప్రత్యేకత! ఈలోగా జానకి వచ్చింది రూమ్‌లోకి.

"ఏంటి బావగారూ! ఈయన అప్పుడే తిట్లదండకం మొదలెట్టేశారా? పొద్దున్న లేచింది మొదలు ఇంట్లో అందర్నీ తిడుతూ ఉంటేగాని ఆయనకి రోజు గడవదు".

"అన్నయ్యా! దీని మాటలు నమ్మకు. అన్నీ అబద్ధాలు".

"కాదు, మీరే. నోరువిప్పితే అన్నీ అబద్ధాలే. ఒక్క నిజం బైటకు రాదు".

"అవునే. నీలాంటి బ్రహ్మరాక్షసి పెళ్ళాంగా దొరికితే నిజాలు బైటకెలా వస్తాయి? అన్నీ మరుగున పడిపోతాయి!" గొణిగాడు చంద్రం.

"ఏమిటి? ఏమంటున్నారు?" గయ్యిమని లేచింది జానకి.

"ఒరేయ్ చంద్రం! ఇప్పుడెందుకురా అవన్నీ. హాయిగా రెస్టు తీసుకోక. నువ్వు పూర్తిగా కోలుకున్నాక అప్పుడు తిడుదువు గానిలే".

"ఎప్పుడూ నాతో, పిల్లల్తో గొడవ పెట్టుకుంటారు! అసలు ఎందుకు తిట్టాలి? రిటైరై పనీ పాటా లేకుండా ఇంట్లో కూర్చుంటే ఇలాగే ఉంటుంది మరి" జానకి రుసరుసలాడింది.

ఇంతలో డాక్టరు వచ్చాడు.

"ఏమిటిగోల? పేషంటుని డిస్టర్బ్ చెయ్య కూడదని తెలియదా? మీరందరూ అవతలకి వెళ్లండి" అన్నాడతను కోపంగా.

డాక్టరు బైటకొచ్చాక శ్రీనివాస్ అడిగాడు, "డాక్టరుగారూ! మా తమ్ముడి కండిషన్ ఎలా ఉంది?"

"ఫర్వాలేదు. జస్ట్ మైల్డ్ హార్ట్ ఎటాక్. రేపు డిశ్చార్జ్ చేసేస్తాం. ఇంటికి తీసుకెళ్ళిపోవచ్చు".

చంద్రం ఏ మాత్రం చెక్కుచెదరలేదు. తనకు గుండెనొప్పి వచ్చిందన్న చింతే లేదు. ఎవరికో వచ్చినట్టుగా హాయిగా, దర్జాగా, నవ్వుతూ, జోకులేస్తూ సరదాగా బయటికి వచ్చి కారెక్కాడు.

శ్రీనివాస్ ఆలోచనలో పడ్డాడు. చంద్రం కొడుకులిద్దరికీ ఏవైనా ఉద్యోగాలు వేయించి వాళ్లకి దారి చూపుదామన్నా వాళ్లకి ఎవరిస్తారు ఉద్యోగాలు? చదువు సంధ్యలేదు. నమస్కారాలుపెట్టే ఉద్యోగాలు వద్దుట. నమస్కారాలు పెట్టించుకునే ఉద్యోగాలు కావాలిట! ఎక్కడ దొరుకుతాయి అలాంటి ఉద్యోగాలు? ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నిమిషంలో ఎవడి ఉద్యోగం ఊడిపోతుందోనని అందరికీ భయమే. సాఫ్ట్‌వేర్‌లో పనిచేసేవాళ్లు ఎందరో ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. అసలు ఏదో ఒక "ఉద్యోగం" ఉంటే గొప్పగా భావిస్తున్నారు. ఇంజనీర్లకే ఉద్యోగాలు దొరకడం లేదు. అలాంటిది చదువులేని చంద్రం కొడుకులకి ఎవరిస్తారు ఉద్యోగాలు? చంద్రం చెప్పినా చెప్పకపోయినా ఆ పిల్లల్ని ఆదుకోవడం తన బాధ్యతగా భావించి అది నెరవేరే అవకాశం లేక తల్లడిల్లిపోతున్నాడు శ్రీనివాస్. తండ్రి పరిస్థితిని అనిల్ గ్రహించాడు.

చంద్రం ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటాడు. అందుకే అన్నదమ్ముల పిల్లలు, అక్కచెల్లెళ్ల పిల్లలు అందరూ ఎప్పుడూ అతనిచుట్టూ మూగుతారు. అతని మాటల్లో ఎన్నో అబద్ధాలుంటాయని తెలుసు. అయినా అతని మాటల్ని తేలిగ్గా తీసుకుని

జీవితం
బుద్బుదప్రాయం అనే ఫిలాసఫీని ఆకళించుకున్నవాడు చంద్రం.
అందుకే ఎప్పుడూ నవ్వుతూ తుళ్ళుతూ అందరికీ హాస్యాన్ని పంచిపెడుతూ ఉంటాడు.
కొన్నిసార్లు నిర్మొహమాటంగా మాట్లాడతాడు.
అతని మాటల్ని తేలిగ్గా తీసుకుని అందరూ అతడి చుట్టూ మూగుతారు. అందరినీ ఆనందంగా ఉంచడమే అతనికి తెలుసు.
కానీ అలాంటి ఆనందకర క్షణాల్లో ఏం జరిగింది?

ఎంజాయ్ చేస్తారు అందరూ. అతను నవ్వుతూ చెప్పే తీరు వాళ్లందరికీ బాగా నచ్చుతుంది.

నవ్వించే వాడి జీవితం గురించి నవ్వేవాడికి అనవసరం.

"ఎక్కువ నవ్వకురా. నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో" శ్రీనివాస్ మందలించాడు తమ్ముణ్ణి.

"ఏంటన్నయ్యా అలా అంటావు! బ్రతికినన్నాళ్ళు మనం నవ్వుతూ బ్రతకాలి. ఇది మనకి బోనస్ పీరియడ్ తెలుసా! అరవైఏళ్లు దాటితే ఇంకెంత బ్రతుకుతామని? అన్నాళ్ళు బ్రతికి ఏం చెయ్యాలి? ఏదో ఒక నిమిషంలో టపా కట్టేస్తాం. దగ్గర వాళ్ళు ఓ ఏడుపుఏడ్చి తర్వాత ఊరుకుంటారు. కొడుకులంటావా? మరీ ఫుట్‌పాత్‌మీద అడుక్కునేవాళ్ళ కంటే నయమే కదా. నా దృష్టిలో దొంగతనం, యాచించడం రెండూ హీనమైనవే. ఆ రెండూ నా పిల్లలు చెయ్యకపోతే అంతే చాలు నాకు" నవ్వుతూ అన్నాడు చంద్రం. "నువ్వు మారవురా" శ్రీనివాస్ చిరాకుపడ్డాడు.

"అది కాదురా. పుట్టిన ప్రతీవాడూ గిట్టక మానడు. మనం వచ్చినపని అయిపోయినా, బాధ్యతలు తీర్చకపోయినా ఇంకా బ్రతికుంటే శుద్ధ వేస్టు అని నా అభిప్రాయం. ముసలితనం వస్తే 'మేమున్నాం' అంటూ రకరకాల జబ్బులు పిలవని పేరంటంలా మన ఒంటిమీద వచ్చివాలిపోతాయి. దాంతో మంచం పడతాం. కాఫీ తాగాలని పిస్తుంది. "కాఫీ కావాలి!" అని ఎన్నిసార్లు గొంతు చించుకుని అరిచినా పెళ్ళాం, పిల్లలు ఉలకరు, పలకరు. పేకాట ఆడదామంటే వేళ్ళు వణుకుతాయి. పేకముక్కలు స్పష్టంగా కనిపించవు. కంటికి కేటరాక్ట్ ఉంది. ఆపరేషన్ చేయమంటే షుగరు నార్మల్‌లోకి రావాలి అంటాడు డాక్టరు. ఆ షుగరు మూడు వందలుకంటే తక్కువకి దిగదు. జానకిని "దోసెలు తినాలని ఉంది. చేసిపెట్టు" అంటాననుకో "ఇలాంటి నూనె వస్తువులుతినే మీ ఒంటికి తెచ్చుకున్నారు. ఇడ్లీలు, చోళ్ళపిండి, జావ తప్ప మరేం పెట్టకూడదు మీకు" అంటుందిరా ఆ రాక్షసి.

"ఇంకా జిహ్వాచాపల్యం తగ్గించుకోలేకపోతే ఎలాగ?" అది కావాలి, ఇది కావాలి" అని అడక్కండి, పెట్టింది తినండి అంతే" అంటూ ఊరంతా వినపడేలా కేకలేస్తుందిరా అది! ఎందుకొచ్చిన గొడవ. ఇన్నిరోగాలు ఒంట్లోదాచుకుని ఇంకేం సాధించాలని బ్రతికుండడం చెప్పు అన్నయ్యా!" అన్నాడు చంద్రం.

అన్నీ వింటున్నాడు శ్రీనివాస్.

"అన్నయ్యా! మా ఇద్దరికీ పెళ్ళి చేయించిన పురోహితుడు ఎవరో గుర్తున్నాడా నీకు?" ఉన్నట్టుండి అడిగాడు చంద్రం.

"ఎందుకురా ఇప్పుడు" ఆశ్చర్యపోతూ అడిగాడు శ్రీనివాస్.

"ఆ మంత్రాలు చదివి మా పెళ్ళి చేసిన మనిషిని పిస్టల్‌తో కాల్చి పారెయ్యాలన్నయ్యా".

"అవేం మాటలురా?" జానకి వింటే బాధపడుతుంది" అన్నాడు శ్రీనివాస్.

ఏజ్ గ్యాప్ వారిని కలిపింది!

సుమారు ఐదు సంవత్సరాల కిందటి మాట ఇది! అప్పట్లో 'గుండెజారి గల్లంతయ్యిందే'తో మంచి జోష్ మీదున్న నిత్యాను వెంకటేష్ సరసన నటించడానికి అడిగితే చేయను పొమ్మంది. ఇప్పుడు అదే వెంకటేష్‌తో ఓ సినిమా చేయబోతోంది. అప్పట్లో చేయకపోవడానికి కారణం 'తన వయస్సు చిన్నదనీ, ఇప్పుడే సీనియర్లతో చేయడం ఇష్టం లేదని' చెప్పింది. ఐదేళ్ళు గడిచేసరికి వయస్సు అమాంతం బాగా పెరిగిపోయి ఇప్పుడు వెంకటేష్‌తో చేస్తోందట! అయితే నిత్య మాటల్లో విపరీతార్థాలను వెతుకుతున్నారు కొందరు టాలీవుడ్ జనం. అప్పట్లో హిట్ జోష్ మీదున్న నిత్యాకి ఇప్పుడు అర్జెంటుగా ఓ సక్సెస్ కావాలి. తన వయస్సుకి కుర్ర హీరోలతో చేసి హిట్టు కొట్టడం కుదరదు కనుక వెంకటేష్‌తో చేయడానికి ఒప్పుకుందని అంటున్నారు. మొత్తానికి వయస్సు మీద పడటంతో వెంకీతో జత కట్టడానికి నిత్య ఒప్పుకుందన్నది బహిరంగ సత్యమంటున్నారు సినీ జనాలు.

"అన్నీ వింటున్నా బావగారూ. ఇలాంటి మాటలు నాకు బాగా అలవాటైపోయాయి" అంది జానకి కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ.

"తప్పురా చంద్రం. జానకిలాంటి భార్య దొరకడం నీ అదృష్టం. నిన్ను కంటికిరెప్పలా చూసుకుంటోంది కదా!" అన్నాడు శ్రీనివాస్ జానకి వెళ్ళిపోగానే.

"నాకు తెలుసు అన్నయ్యా. ఊరికే సరదాగా ఏడిపించడానికి అలా అంటూ ఉంటాను. అది లేకపోతే నేను ఉండలేను" అన్నాడు చంద్రం.

రెండేళ్ళ కిందటి సంఘటన గుర్తుకొచ్చింది శ్రీనివాస్‌కి. చంద్రానికి షష్టిపూర్తి జరిగి రెండేళ్ళు అయింది. మొదట చేసుకోనన్నాడు. పిలవకపోయినా అక్కాచెల్లెళ్ళు, అన్నదమ్ములు అందరూ వచ్చేశారు. అందరిలోకి పెద్దది సుభద్ర.

"నాకు షష్టిపూర్తి వద్దు. నేను చేసుకోను" అన్నాడు చంద్రం.

"నీకేం తక్కువైందిరా? వీడు ఇలా మాట వినడుగాని నుదుట బొట్టుపెట్టి. తలకి నూనెపెట్టి, వేడినీళ్ళు పెట్టి, కుంకుడుకాయ పులుసుతో తలంటు పోసేద్దాం. రండి" అని సుభద్ర చొరవగా తమ్ముడి చేయిపట్టుకుని పెరటివైపు లాక్కెళ్ళింది. మిగతా ఆడవాళ్ళంతా ఆవిణ్ణి అనుసరించారు.

"అయితే తప్పదంటావా?"

"తప్పదురా!" ఆజ్ఞ జారీ చేసింది సుభద్ర.

చక్కగా పట్టుపంచె కట్టించి, జలతారు కండువా వేసి, నుదుట నామం దిద్ది కుర్చీలో కూర్చోబెట్టి అందరూ కలిసి హారతి ఇచ్చారు.

చంద్రానిది చూడచక్కటి రూపం. ఒత్తైన మీసాలు, చక్కటి క్రాపింగ్, తెల్లటి మేనిఛాయ, అందమైన ముఖవర్చస్సు, చిరునవ్వు చెదరని మోటుపెదవులు. బుద్ధిగా వాళ్లందరి చేత అలంకరణ పూర్తిచేయించుకుని కుర్చీలో ఠీవిగా కూర్చుంటే స్వర్గంనుంచి ఇంద్రుడే దిగి వచ్చినట్టు అనిపించింది. బూరెలు, పులిహోరతోపాటు ఆరోజు చంద్రానికి ఇష్టమైన వంటకాలన్నీ సుభద్ర, జానకి కలిసి తయారుచేశారు. ఆ రోజంతా విందులు, వినోదాలు, హాస్యాలతో ఆనందంగా గడిచిపోయింది. వెళ్ళిపోతున్నప్పుడు అందరికీ బట్టలుపెట్టి సాగనంపాడు చంద్రం. వెళ్లేముందు సుభద్రతో అన్నాడు సీరియస్‌గా.

"అక్కా! నా పెళ్ళానికి జానకి అన్నపేరు ఎవరు పెట్టారో గాని బ్రహ్మరాక్షసి. నన్ను ఏమీ తిననివ్వదు. అయినా ఇదంతా ఎందుకు? నువ్వు నాకో మంచి సంబంధం చూడు. అమ్మాయికి అరవై ఏళ్ళున్నా పర్వాలేదు. దానికి ఆస్తి బాగా ఉండాలి. నన్ను అభిమానంగా, ప్రేమగా చూసుకోవాలి. ఏది కావాలన్నా చేసిపెట్టాలి. అలాంటిది దొరికితే పెళ్ళి చేసుకోవడానికి నేను రెడీ" పెళ్ళాం వైపు క్రీగంటచూసి నవ్వుతూ అన్నాడు చంద్రం.

"అలాగే చూస్తాను చంద్రం. విధవ అయినా ఫర్వాలేదుగా?" తమ్ముడు మాటలకి నవ్వుతూ సుభద్ర సందేహంగా అడిగింది.

"ఓ.కె. విధవ అయితే నేమిలే, నగుమోమె చాలులే.." మెల్లగా పాడుతూ "దాని పేర్న ఆస్తి బాగా ఉండేట్టు చూడు. నాకేం అభ్యంతరంలేదు. నిజంగానే" అన్నాడు చంద్రం ఉత్సాహంగా.

అతని హాస్యానికి అందరూ హాయిగా నవ్వుకున్నారు. జానకి మాత్రం కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"పిన్నికి నీకు మధ్య ఉన్నది జన్మజన్మలబంధం చిన్నాన్నా?" అన్నాడు అనిల్ వాతావరణాన్ని తేలిక పరిచే ఉద్దేశంతో.

"బంధమా! గాడిదగుడ్డా!"

"వచ్చే జన్మలోకూడా పిన్నే మీ పెళ్ళాం అంతే!"

"ఎప్పటికీ కాదు. కానివ్వను. ఈ జన్మకిది చాలు".

"వెధవల్లారా! ఎక్కడ చచ్చార్రా? పనీపాటా లేదు. ఊరిమీద పడి బలాదూరుగా తిరగడమేనా! రండి, వచ్చి ఇక్కడ కూర్చోండి. అనిల్ మీ తోటివాడే. వాడికప్పుడే చదువై పోయి ఉద్యోగం వచ్చేసింది, వాణ్ణిచూసైనా బుద్ధి తెచ్చుకోండ్రా" కొడుకులిద్దర్నీ కసిరాడు చంద్రం.

"ఎందుకురా చంద్రం వాళ్ళని అంతలేసి మాటలు అంటావు! నవ్విన ఊళ్ళే పట్నాలవుతాయి. చూస్తుండు. రేపు వాళ్ళే బాగుపడతారు! నువ్వు తిట్టినతిట్లన్నీ గుర్తుపెట్టుకుని అప్పుడు వాళ్ళు నిన్ను సాధిస్తే ఏంచేస్తావురా?

అందుకని వాళ్ళని నోటికొచ్చినట్టు తిట్టకు. కొడుకులు కాబట్టి మనమే వాళ్ళకి ఏదో ఒకదారి చూపించాలి" సున్నితంగానే మందలించాడు శ్రీనివాస్.

"అట్లా గడ్డి పెట్టండి ఆయనకి! ఎంతసేపూ నన్నూ, పిల్లల్నీ ఆడిపోసుకోవడంతప్ప వేరే పని లేదు ఆయనకి. ఎప్పుడు బుద్ధి వస్తుందో, ఏమిటో?" అంది జానకి.

"నాకు బుద్ధిలేకేం! నీకే బుద్ధి, జ్ఞానం లేవు. తెలివితేటలు అంతకన్నా లేవు! నీ కొడుకులిద్దరికీ అన్నీ నీ పోలికలే".

వాతావరణం మళ్ళీ సీరియస్‌గా మారిపోతోందని గ్రహించి అందరూ అక్కడి నుంచి నిష్క్రమించారు. రెండేళ్ళు గడిచిపోయాయి!

సుభద్ర కూతురు శాంతి ఒకరోజు అత్తమామలతో కలిసి చంద్రంవాళ్ళ ఊరు వచ్చింది. వాళ్ళు ముగ్గురూ చంద్రం ఇంట్లోనే దిగారు. శాంతి అత్తమామలు స్వామీజీ భక్తులు. స్వామీజీ చాలా మహిమాన్వితులు బాబూ! బంగారం, వెండి వస్తువులు అరచేతిలో సృష్టించి తీసిస్తూ ఉంటారు. ఎందరో

1881లో అమెరికాలో ఒక్క ఏడాది కాలంలోనే ముగ్గురు దేశాధ్యక్షులు మారారు.

ఆ బట్టలంటే సిగ్గట!

సినిమాలో ఏ చిన్న అవకాశం వచ్చినా బికినీ వేయడానికి వెనుకాడని హీరోయిన్లకు భిన్నంగా మాట్లాడుతోంది నర్గీస్ ఫక్రీ. నర్గీస్ సినిమాలో ఉందంటే బికినీ తప్పకుండా ఉంటుందని బాలీవుడ్ ప్రేక్షకులు ఎప్పుడో డిసైడయ్యారు. అయితే అవి వేసుకోవాలంటే తనకు చచ్చేటంత సిగ్గని అంటోంది నర్గీస్. అవి తనకు ఎంత ఇష్టం లేకపోయినా ప్రేక్షకులు తన నుంచి అలాంటివే ఆశిస్తున్నారు కనుక వాటిని వేసుకోవలసి వస్తోందని తెగ బాధపడిపోతోంది. కానీ నర్గీస్ నిజజీవితంలో కూడా బికినీలు వేసుకుని దిగిన ఫోటోలు అడపాదడపా హల్‌చల్ చేస్తుంటాయి. బికినీలంటే అంతలా సిగ్గుపడే నర్గీస్ వాటిని బయట ఎలా వేసుకుంటోంది అని సెటైర్లు వేస్తున్నారు బాలీవుడ్ జనాలు.

కన్యల వివాహాలకు మంగళసూత్రాలు కూడా అరచేతిలో సృష్టించి ఇస్తున్నారు. అంతెందుకు? స్వామీజీ శివభక్తులు. ఆ మధ్య నోట్లోంచి ఆత్మ లింగాన్ని తీసి ఇచ్చారు. ఆ ఆత్మలింగం చూడటానికి వేలాదిమంది తరలివచ్చారు. కేన్సరు కురుపునికూడా విభూతి మహత్యంతో పోగొట్టేస్తున్నారు. మేము ఆయన దర్శనంకోసం వచ్చాం నాయనా!" అన్నారు చంద్రంతో ఆ ముసలాళ్ళిద్దరూ.

అత్తామామల్ని స్వామీజీ దగ్గరకు పంపించి శాంతి ఇంట్లోనే ఉండిపోయింది.

"శాంతీ! ఈ ఒక్క స్వామిజీయేకాదు. మరి కొంతమంది స్వామీజీలు కూడా భక్తుల ఎదురుగానే నోట్లోంచి ఆత్మలింగాలుతీసి అందరికీ చూపించారు తెలుసా! అంతేకాదు ఒక ప్రఖ్యాత మెజీషియన్ కూడా వాళ్ళలాగే నోట్లోంచి ఆత్మ లింగాన్ని తీశాడు. స్వామీజీలు ఎలాతీస్తున్నారో మెజీషియన్ చెప్పిన ఆ వివరాలు టీవీ న్యూస్‌లో కూడా చూపించారు! మూఢభక్తిలోపడి స్వామీజీలను నమ్మినంత కాలం వాళ్ళిలాంటి మేజిక్కులు చేస్తూనే ఉంటారు. ఒక ముఖ్య విషయం తెలుసా! ఈ స్వామీజీలు అరచేతిలో పట్టేటంత వస్తువులు మాత్రమే సృష్టిస్తున్నారు. పెద్ద ఏనుగుని సృష్టించమను. పులిని సృష్టించమను. అది చేతకాదు మళ్ళీ.

"మిమ్మల్ని ఉద్ధరించడానికే భూమ్మీద అవతరించాను. నన్ను మనస్ఫూర్తిగా నమ్మితేచాలు, సకల సిరిసంపదలు, భోగభాగ్యాలు మీకు కలుగుతాయి, మీ వెంట నేనుంటా, ఈ ప్రపంచమనే అజ్ఞానాంధకారంలో జ్ఞానజ్యోతి వెలిగించి నేను మార్గదర్శకంగా నిలుస్తా"నని ప్రతీ స్వామీజీ చెప్తాడు" అన్నాడు చంద్రం ఆవేశంగా.

"నాకు మూఢభక్తి, మూఢనమ్మకాలు లేవు మావయ్యా. స్వామీజీ తన కంటి చూపుతో కేన్సర్ కురుపు నయం చేశారని మా అత్తగారువాళ్ళు చెబుతారు. అలా నయమైపోతే కేన్సరు పేషంట్లందరూ స్వామీజీముందు క్యూ కట్టేయ్యాలి కదా! అంతెందుకు? ఒకసారి మా అత్తగారు ఒక ప్రముఖ డాక్టరుగారిచేత స్పైనల్‌కార్డ్ ఆపరేషన్ చేయించుకున్నారు. మరి ఇలా ఎందుకు చేయించుకున్నారు?" అని మా అత్తగారిని అడిగాను. అప్పుడు ఆమె ఏమన్నారంటే, 'అది పెద్ద ఆపరేషన్ కాబట్టి డాక్టరు దగ్గరకు వెళ్లమన్నారు స్వామీజీ. ఆయన శక్తిసంపన్నులు, దైవాంశ సంభూతులు. కలియుగ ప్రత్యక్ష దైవం...' అన్నారు. స్వామీజీని చంపడానికి ఎవరో వచ్చారని అనుకున్నారు కదా అని మళ్ళీ ప్రశ్నిస్తే, 'చూడమ్మా శాంతి! అలనాడు ఆ శ్రీకృష్ణ పరమాత్మకే శత్రువులు తప్పలేదు. కంసుడు, శిశుపాలుడు, జరాసంధుడు, దుర్యోధనుడులాంటి వారంతా శ్రీకృష్ణుణ్ణి చంపడానికి ఎంతో ప్రయత్నించారు. అంతమాత్రంచేత ఆయన దేవుడు కాదని అనగలమా? ద్వాపరయుగంలో దుష్టసంహారం చెయ్యడానికి వచ్చిన అవతారమూర్తి ఆయన. ఇందులో ఎలాంటి సందేహం లేదు' అన్నారావిడ!" చెప్పింది శాంతి.

"సర్లే, ఎవరి నమ్మకాలు వాళ్లవి! ఇతరుల నమ్మకాన్ని అపహాస్యం చెయ్యకూడదు. అందుకే ఇంతమంది దేవుళ్ళు, దేవతలు వెలిశారు. ఇష్ట దైవాన్ని ప్రార్థించుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది" అన్నాడు చంద్రం.

సుభద్రది పక్క ఊరే. ఒకసారి చంద్రాన్ని చూసిపోదామని వచ్చింది. శ్రీనివాస్ కూడా అదే సమయానికి చంద్రం కొడుకులిద్దర్నీ తనతో తీసుకెళ్దామని వచ్చాడు. అందరూ సరదాగా హాస్యాలు, వెక్కిరింపులు, ఛలోక్తులు, పేకాటలతో బాగా గడిపారు. ఆనందం తాండవిస్తున్న అలాంటి ఆహ్లాదకర వాతావరణంలో హఠాత్తుగా ఒక అపశృతి పలికింది. అందరి ముఖాల్లోనూ విచారం తాండవించింది! హాస్యాలు, వెక్కిరింపులు, వేళాకోళాలు ఆగిపోయాయి. అందరూ గంభీరంగా మారిపోయారు. కారణం చంద్రానికి మళ్ళీ గుండెనొప్పి వచ్చింది! ఈసారి నొప్పి తీవ్రంగా రావడంతో వెంటనే హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. సమయానికి అందరూ ఉన్నారుకాబట్టి సరిపోయింది.

జీవితం క్షణభంగురం. నీటి బుడగలాంటి జీవితం ఇది! కన్ను తెరవడానికీ, కన్ను మూయ్యడానికీ మధ్యనున్న ఈ చిన్న జీవితంలో ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, కోరికలు, తాపత్రయాలు.. ఎన్ని బావాలు, ఎన్ని బాధ్యతలు?

సమస్యలు అందరికీ ఉంటాయి. వాటిని పట్టించుకోకుండా నవ్వుతూ బ్రతకాలనుకునే చంద్రంలాంటి మనిషి మరొకరు లేరు. అతడు మరికరాడు! చంద్రం శాశ్వతంగా తిరిగిరానిలోకానికి వెళ్ళిపోయాడు అనుకునేసరికి అందరి మనసులు పిండేసినట్లయిపోయింది! ఎవరికివారు దుఃఖం మింగుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఇక జానకి దుఃఖం వర్ణనాతీతం.

"ఏమండీ! ఎక్కడికి వెళ్లిపోయారండీ? మమ్మల్ని వదిలి ఎక్కడికి వెళ్లిపోయారు? మీరులేకపోతే మమ్మల్ని ఎవరు తిడతారు? మమ్మల్ని తిట్టండి.." అంటుంటే, ఆమె దుఃఖం ఆపడం ఎవరితరం కావడంలేదు. పుట్టిన ప్రతీ ప్రాణి గిట్టక మానదు.

ఎన్నాళ్ళు బ్రతికామన్నది ముఖ్యం కాదు.

ఎంత హాయిగా బ్రతికాం అన్నది ముఖ్యం.

బతికి ఉన్నన్నాళ్ళు చింతలేకుండా చిద్విలాసంగా, సరదాగా గడపడం ముఖ్యం అనుకునే స్వభావం చంద్రానిది!!

హాస్యం మనసుని ఆహ్లాదపరుస్తుంది. తన భర్త అందరికీ ఆనందం, హాస్యం పంచిపెట్టాడు. ఆ విషయం తెలుసుకున్నాక ఆమె కడుపు తరుక్కుపోయింది.

ఆరి పోయాక దీపం విలువ
జారిపోయాక కాలం విలువ
వెళ్ళిపోయాక మనిషి విలువ తెలుస్తుంది!

సెల్: 98482 96710

పాప ఏమీ తినలేదు

పిల్లి చచ్చిపోయింది
మా పెంపుడు పిల్లి చచ్చిపోయింది
మేం నిద్ర లేచి చూసేసరికి
వాకిట్లో కరెంటు స్తంభం పక్కన చచ్చిపడి ఉంది
అప్పుడే ఈగలు ముసురుతున్నాయి
మేం చూడనేలేదు మా పక్కన నిలబడి
మా పాప
పిల్లిని కళ్ళార్పకుండ చూస్తున్నది
'రాణీ' చనిపోయినట్లు పాపకు తెలుసా?
తెలిసినట్లే ఉంది

ఎవరెంత పిలిచినా పాప పలకటం లేదు
ఎలాగో లోపలికి తీసుకొచ్చాం
ఏం తినమన్నా తినటం లేదు పోనీ పాలైనా తాగమంటే
తల అడ్డంగా తిప్పుతోంది
కాసేపయ్యాక "రాణీ పాలు తాగిందా?" అని
అడిగింది
మరి కాసేపయ్యాక "రాణీ ఎందుకు చచ్చిపోయింది"
అమ్మను అడిగింది
మధ్యాహ్నమైంది రాణీ అక్కడలేదు
'తీసుకెళ్లారు'
ఇంట్లో ఎవరం ఏమీ తినలేదు తాగలేదు
ఒకరి నొకరం పాపేమీ తినలేదా? అడుగుతున్నాం
పాప కదలదు మెదలదు ఏడవదు
"రాణీ ఎక్కడికి పోయింది"
చూపులతోనే అమ్మను అడిగింది
జీవికీ జీవికీ మధ్య ప్రేమబంధం ఏమిటో తెలిస్తే
బావుండు
(కవికుల గురువు రవీంద్రుని మార్గంలో)

-కడియాల రామమోహనరాయ్

సెల్: 99597 78698

2

Dr. మాధురి IAS

-ఎం.వెంకటేశ్వరరావు సెల్: 90307 07037

ముగ్గురూ హోటల్లో లంచ్‌చేసి, ఒంటిగంటకి ఐ-మాక్స్ దగ్గరకొచ్చారు. సినిమా చూస్తున్నంతసేపూ కౌశిక్ చెప్తున్న జోక్స్‌కి రూప నవ్వుతూనే ఉంది. మాధవి కుతకుతలాడుతూ, మధ్యమధ్య కంట్రోల్ చెయ్యడానికి ప్రయత్నించింది కానీ.. ఊహూ... కౌశిక్ ఫుల్ టూ బిందాస్ అన్నట్టు రెచ్చిపోయాడు.

థియేటర్ నుండి బయటికొచ్చాక, "సాయంత్రం ఎక్కడి కెళ్ళాలి" అన్నాడు.

"విద్యానగర్‌లో మా కజిన్ వాళ్ళింటికెళ్ళాలండీ" అంది రూప.

"ఈ రాత్రికి మా ఇంట్లోనే ఉండి రేపుదయం వెళ్ళవే" అంది ఫార్మాల్టీగా మాధురి.

"ఓ...కే" అంది రూప తడుముకోకుండా.

మాధురి అది ఎక్స్‌పెక్ట్ చెయ్యనట్టు మొహం ఒకలా పెట్టేసరికి, కౌశిక్ నవ్వాడు.

"నాకు తలనొప్పిగా ఉంది. ఎక్కడైనా మంచి టీ తాగుదాం" అంది మాధురి.

"డ్రైవిన్ కెళ్దాం" అని కారు స్టార్ట్ చేశాడు.

సిగ్నల్ దగ్గర కారాగింది. గాంధీ వేషం వేసుకున్న పదేళ్ళ పిల్లాడు కారు దగ్గరికి పరిగెత్తుకొచ్చి, కారు డోరు తడుతుంటే... రూప డోర్ గ్లాస్ కిందికి దించింది. వాణ్ణిచూసి "చిల్లరలేదు పోరా" అంది.

"చిల్లర నాకాడ ఉందక్కా... రేపు స్కూలు ఫీజు కట్టాలక్కా" అన్నాడు దీనంగా. రూప పది రూపాయలు వాడికిచ్చింది. వాడు ఎనిమిది రూపాయలు తిరిగిస్తుంటే "నువ్వే ఉంచుకో" అంది. అంతలో సిగ్నల్ పడడంతో కారు కదిలింది.

"మన దేశంలో మహాత్ముణ్ణి ఎలా దిగజారుస్తున్నారో చూశారా?" అన్నాడు కౌశిక్.

"ఇలాంటి రాజపోషకులుండబట్టే... పిల్లలిలా తయారవుతున్నారు" అంది మాధురి.

"అంటే....?!" అంది రూప.

"ఇలాంటి పిల్లల్ని ఎంకరేజ్ చెయ్యకూడదు"

"ఈ విషయంలో నేనూ మ్యాడ్రీనే సపోర్టు చేస్తాను రూపగారు. అఫ్‌కోర్స్... వాడు చెప్పే మాటలకి మీలాంటి జాలిగుండెలవాళ్ళు డబ్బులిస్తే, వాడు దానికే అలవాటు పడి, డబ్బు దొరికిన న్నాళ్ళూ బెగ్గర్‌గా, దొరక్కపోతే క్రిమినల్‌గా తయారవుతాడు" అన్నాడు.

"చిల్లర లేదంటే, చిల్లరిచ్చి మరీ అడుక్కునే కల్చర్ వాడిలో వచ్చిందంటే కష్టపడటానికి వాడు ఇప్పట్నుంచే ఇష్టపడటం లేదన్నమాట! ఇండైరెక్ట్‌గా మనం వాడికి ఇచ్చే ప్రతి పైసా ముందుముందు ఇంకెన్ని వేషాలేయిస్తుందో, వాణ్ణి ఎంత సోమరిగా మారుస్తుందో ఆలోచించు" అంది మాధురి.

"ఎగ్జాట్లీ" అన్నాడు కౌశిక్.

"ఓ.కే.... ఐయాం సారీ! ఈ టాపిక్ ఇహ ఆపుతారా!" అందొకలా రూప.

"ఏంటి... అప్సెట్టా?" అన్నాడు కౌశిక్ నవ్వుతూ.

"నో! నో!"

"ఇది మా అభిప్రాయం మాత్రమే. ఈ అభిప్రాయాలతోనే సొసైటీ మారిపోదని మాకు తెలుసు. డోన్ట్ టేక్ టు హార్ట్" అంది మాధురి.

"నేనంత సెన్సిటివ్ కాదులేవే" అంది రూప నవ్వేస్తూ.

●●●

రాజశేఖరం వరండాలో కూచుని హెల్త్ మ్యాగజైన్ చూస్తున్నాడు. అక్కడికి వచ్చిన భాస్కర్రావు..." ఇంకా ఏం చదువుతున్నావురా!" అన్నాడు కూచుంటూ.

"రా! రా! ఏంటిప్పుడొచ్చావు? వాకింగ్‌లో చెప్పటం మర్చిపోయిన విషయమేదైనా గుర్తొచ్చిందా?"

'వింటానంటే విశేషమే చెబుతాను'.

పుస్తకం పక్కనపెట్టి... "నాన్చకుండా చెప్పు" అన్నాడు రాజశేఖరం. "ఏం లేదురా! నాకు మాదాపూర్ మెయిన్‌రోడ్ మీద ఐదొందల స్క్వేర్‌ఫీట్ స్థలం ఉంది. చాలారోజుల క్రితం కొన్నాను. అందులో మన ఇద్దరికీ ఉపయోగపడేట్టు ఏదైనా చేద్దామనుకుంటున్నాను. ఏదైనా మంచి ఐడియా చెప్తావేమోనని వచ్చాను".

"బిజినెస్‌మేన్‌వి. నీకు రాని ఐడియాలు డాక్టర్ని, నాకేం తెలుస్తాయిరా!"

"నువ్విలా అంటావనే... ఓ ప్లానుతో వచ్చాను'.

"చెప్పరా!"

"ఆ స్థలంలో రెండంతస్తుల బిల్డింగ్ కట్టి, కింద మాధురికి ఆస్పత్రి, పై ఫ్లోర్‌లో కౌశిక్‌తో సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టిస్తే ఎలా ఉంటుందంటావ్?"

"చాలా బావుందిరా! నా గురించి, నా కుటుంబం గురించి ఆలోచించే అప్పుడు నువ్వు తప్ప నాకెవరున్నార్రా? చాలా బాగుంది. దీనికి నేనేం చెయ్యాలో చెప్పు" అన్నాడు భాస్కర్రావు వైపు ఆనందంగా చూస్తూ.

"ఇప్పటి ల్యాండ్ వాల్యూ ప్రకారం కాకుండా, నేను కొన్నప్పటి ధర ఫిఫ్టీ, ఫిఫ్టీ వేసుకుందాం. అలాగే బిల్డింగ్ పూర్తయ్యేదాకా" అన్నాడు భాస్కర్రావు.

"మరి అంత డబ్బు?!?"

"నేనున్నా గదరా! బ్యాంకులోన్ తీసుకుందాం. ఆ ఏర్పాట్లన్నీ నేను చూస్తా గదా!"

"థాంక్స్ రా! నాకిలాంటివన్నీ పెద్దగా తెలీదు".

"ఒరేయ్ థాంక్స్ చెప్పేవాడు అప్పుడెలా అవుతాడ్రా!"

"అయితే వాపస్ తీసుకుంటున్నా" అన్నాడు రాజశేఖరం నవ్వుతూ. అంతలో లలిత కాఫీ తీసుకొచ్చింది.

"షుగర్ లేనిదేదమ్మా" అన్నాడు భాస్కర్రావు.

"రెంటిలోను ఉందన్నయ్యా"

"తాగమంటావా?" అన్నట్టు రాజశేఖరం వేపు చూస్తుంటే, నవ్వేశాడు తాగమన్నట్టు.

●●●

ఉదయం ఎనిమిది గంటలు. గదిలో కౌశిక్ గాఢనిద్రలో ఉన్నాడు. దగ్గరకి వేసున్న తలుపుతీసి, మెల్లగా లోపలికొచ్చి ఎ.సి. ఆఫ్‌చేసి కౌశిక్ కప్పుకున్న దుప్పటి లాగింది మాధురి. విసుగ్గా మొహం పెట్టి, కళ్ళు నులుముకుని, పక్కనున్న దిండుని కౌగలించుకుని పడుకున్న కౌశిక్‌ని చూసి కొంచెం వెనక్కి తగ్గింది.

"ఎంతెదిగిపోయావురా కౌ...షిట్..! బక్కపీచులా ఉండేవాడివి బండెద్దులా మారిపోయావు" అనుకుంది మనసులో.

జరిగిన కథ

భాస్కరం, రాజశేఖరం బాల్యమిత్రులు. హైదరాబాద్‌లో పక్కపక్కనే ఇళ్ళుకట్టుకుని స్థిరపడ్డారు. వాళ్ళ పిల్లలే కౌశిక్, మాధురి. అతను బీటెక్, ఆమె మెడిసిన్ పూర్తిచేశారు. వీరిద్దరి మధ్య లవ్ ట్రాక్. కానీ మాధురి స్నేహితురాలు రూప కౌశిక్‌ను మోహించింది. అతడి హృదయంలో మాధురిరూపం చెరిపేసి ఆ స్థానం తను దక్కించుకోవాలని ప్లాన్ చేసి రంగంలోకి దిగుతుంది రూప. ఆ తర్వాత...

"నా గురించి ఏమనుకుంటున్నావో నాకు తెల్సు గానీ.. వచ్చిన పనేంటో చెప్పు" అన్నాడు కౌషిక్ దుప్పటి కప్పుకుంటూ.

"నేననుకునే మాటలు వీడికెలా తెలిశాయి" అనుకుంటూ, మళ్ళీ దుప్పటి లాగి మూలకి విసిరేసింది.

"రేయ్! ఆవుపేడా... లే... తొమ్మిదవుతోంది" అని చెయ్యి పట్టుకుని లాగుతుంటే, వేగంగా లేచి మాధురిని మోచేతి దగ్గర పట్టుకుని మీదికి లాక్కున్నాడు. ఆమె స్పీడుగా అతనిమీద పడేసరికి, ఆమెను అలాగే పట్టుకుని వెనక్కి వాలిపోయి, గట్టిగా హత్తుకుని వదిలేశాడు.

కొంచెం ఇష్టాన్ని, కొంచెం అయిష్టాన్ని, కొంచెం కోపాన్ని కలిపేసి చిరుకోపం తెచ్చుకుని "ఛీ! వదులు, సిగ్గులేకపోతే సరి" అంది మాధురి.

"నీకు సిగ్గులేకుండా ఇలానే ఉంటానంటే... నాకూ హాయిగానే ఉంది" అన్నాడామె చెవి దగ్గర.

అప్పుడు గానీ గుర్తుకురాలేదు మాధురికి, తనింకా అతని ఛాతిమీదే ఉన్నానని. అప్పటికే ఆమె వీపుచుట్టూ బిగుసుకుంటున్న కౌషిక్ చేతుల్ని బలవంతంగా నెట్టి, సిగ్గుతో వేగంగా లేచి దూరంగా జరిగింది.

నిలబడి, కళ్ళు పెద్దవిచేసి చూస్తూ... "ఛ! ఇది కలా! ఫూలిష్" అనుకుంది.

"ఏం మహాతల్లీ! నీకు నిద్రరాకపోతే ఇంట్లో ఎవర్నీ నిద్రపోనివ్వవా?" అంటూ బద్ధకంగా లేచి కూచుని ఒళ్ళు విరుచుకుంటున్నాడు కౌషిక్. అతన్నే చూస్తూ... "నువ్వు మాత్రం పోకూడదు. పోనివ్వను" అంది.

"ఎందుకని?" అని లేచి మాధురికి దగ్గరగా వచ్చాడు.

అప్పుడు చూసింది మాధురి ఆచ్ఛాదనలేని అతని వెడల్పాటి ఛాతివైపు. నల్లని రోమాలు స్ప్రింగుల్లా రింగులు తిరిగి, దట్టమైన అడవిలా ఉంది. చూపు మరల్చకుండా తననే చూస్తున్న మాధురితో, "అలా చూడకే బాబూ! సిగ్గేస్తోంది" అని మూలపడ్డ దుప్పటి లాక్కుని కప్పుకున్నాడు.

"ఓవరేక్షనాపి పళ్ళు తోముకుని రా. పాచికంపు మైలు దూరం వస్తోంది".

"కంపు ఇంపయ్యేగా పొద్దున్నే వచ్చావు".

"ఆఁ... నువ్వో పేద్ద మన్మథుడివని!'

"మరి... ఏయ్ నిజం చెప్పు, నన్ను చూడటానికే గదా! వచ్చింది."

"ఆఁ... తమరో గ్రీకు రాకుమారులు. తమర్నిలా బేర్‌బాడీతో చూద్దామని వచ్చాను. ఇప్పుడు తృప్తిగా ఉందా?"

కౌషిక్ మొహం వెలిగిపోతుంటే, చూసి "ఫో! పోయి త్వరగా తయారై రా! ఇవాళ అప్లికేషన్ పంపాలని చెప్పానుగా!" అంది.

"బబ్లీ! గుర్తుందే. నువ్వీరోజు యు.పి.ఎస్సి అప్లికేషన్ పంపాలి. తర్వాత నిన్ను సాయిబాబా గుడికి తీసుకెళ్ళాలి. ముందు నువ్వు తయారైతే, నాదెంతసేపూ... ఐదే ఐదు నిమిషాలు. ఇలా నైటీ వేసుకుని ముందు నిలబడి... ఎంతసేపిలా చంపు...కు... తింటావే" అన్నాడు మాధురిని పైనుండి కిందికి చూస్తూ.



"ఏయ్, ఏంటాచూపు... కళ్ళు పీకేస్తాను" అని వెళ్ళబోతూ... ఆగి వెనక్కి తిరిగి, "పర్వాలేదురా! నీ మెమరీ కూడా పన్జేస్తోంది" అంది.

"నిన్నూ" అని ముందుకు రాబోతున్న కౌషిక్ కాళ్ళకి దుప్పటి అడ్డం పడింది. ముందుకు వంగి, దుప్పటి తీసి విసిరేసి... "షిట్" అన్నాడు వెత్తూ. అది విన్నమాధురి... "ఆ... అది నీ పేరే... ముందు 'కౌ' చేర్చు" అంటూ వెళ్ళింది.

●●●

మధ్యాహ్నం ఒంటిగంటకి కౌషిక్, మాధురి ఇంటికొచ్చేసరికి హాల్లో కూచుని మ్యాగజైన్ చూస్తున్న 'రూప'ని చూసి..

"ఏంటి ఈ సర్‌ప్రైజు!" అంది ఆశ్చర్యంగా.

'ఏంటండీ! ఈ రోజు కేర్‌కి డుమ్మా కొట్టారా?" అన్నాడు కౌషిక్.

"కేర్ అంటే కె.జి. క్లాస్ కాదండీ" అందొకలా కౌషిక్‌ని చూస్తూ రూప. వాళ్ళిద్దర్నీ గమనించిన మాధురి "కాసేపు నోరు మూస్తావా?" అంది కౌషిక్‌తో.

"నీదా? నాదా?" అన్నాడు తడుముకోకుండా.

రూప నవ్వుతుంటే, చేతిలో ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ని కౌషిక్ మీదికి విసిరేసింది మాధురి. దానిని క్యాచ్ పట్టుకునేసరికి, "గుడ్ క్యాచ్" అంది రూప నవ్వుతూ.

"చూశావా? నేను క్యాచ్ పట్టుకోబట్టి నీ సెల్ బ్రతికిపోయింది. లేకపోతే చెక్కలయ్యేది" అన్నాడు.

అంతలో మాధురి సెల్ మోగుతుంటే, హ్యాండ్ బ్యాగ్ మాధురి ఒళ్ళో పడేసి... "చూసుకో.. సెల్ శోకాలు పెడుతోంది" అంటూ ఇంట్లోకి పరిగెత్తాడు.

"వీడు చిన్నప్పట్నుంచీ ఇంతే. తేడాగాడు" అని ఫోన్ కాల్ చూసేంతలో కట్టయింది. "ఊ... చెప్పు" అంది మాధురి.

"ఏం చెప్పను... మీ ఇద్దరి దెబ్బలాట లవ్లీగా, లైవ్లీగా ఉంది".

"ఇది రోజూ ఉండేదేగాని... ఈరోజు డ్యూటీ లేదా నీకు?"

"ఇవాళ నైట్ డ్యూటీ. ముందుగానే వచ్చేశాను. అవునే ఎక్కడికెళ్ళావు? మీ ఇద్దరి సెల్‌ఫోన్లకీ కాల్ చేస్తే ఎవరూ లిఫ్ట్ చెయ్యటం లేదు".

"పనుండి బయటికెళ్ళాం".

"ఇద్దరూ లిఫ్ట్ చెయ్యరా?"

"తను సెల్ ఇంట్లో మర్చిపోయాడు. నా సెల్‌లో చార్జింగ్ అయిపోయింది." రూప నిట్టూర్చింది. అంతలో రూపసెల్ శబ్దం చేసింది.

"హలో రూపగారూ! ఏంటి చాలా మిస్డ్‌కాల్స్ ఇచ్చారు?" అడిగాడు కౌషిక్.

"మీరు బదులివ్వలేదుగా?"

"ఉదయం మ్యాడ్రీ చేసిన హడావిడిలో ఫోన్ మర్చిపోయానండీ"

అతడంటే ఆమెకు గాఢమైన ప్రేమ. అతను ముద్దుపెట్టుకున్నట్టు, కౌగిలించుకున్నట్టు కలల్లో తేలిపోతోందామె. అతడి నుండి ఆమె కోరుకునేది ఆ గాఢ స్పర్శానుభూతే! ఒకసారి ఒంటరిగా సినిమాకు వెళ్ళే అవకాశం లభించింది ఇద్దరికీ. ఆ ఏకాంతంలో ఒక ఫోన్‌కాల్ వారిని పదే పదే డిస్టర్బ్ చేస్తోంది. ఇగ్నోర్ చేసిందామె. అతడిదీ అదేపరిస్థితి! ఇంతకూ ఆ కాల్ ఎవరు చేశారు? ఏమిటంత అర్జంట్?

"త్వరగా ఇక్కడికొచ్చెయ్యండి" అని, తనవైపే చూస్తున్న మాధురితో "కౌషిక్" అంది నొక్కి పలుకుతూ.

"సర్లే, రా భోంచేద్దాం" అంది మాధురి.

"నా లంచ్ అయిపోయింది".

"పర్లేదు. కొంచెం కంపెనీకోసం తిందువుగాని రా! ఆకలి దంచేస్తోంది" అంది మాధురి లేస్తూ.

"ఏంటి దంచుతున్నావు?" అన్నాడు డ్రెస్‌చేంజ్ చేసుకొచ్చిన కౌషిక్.

"మేమిద్దరం కల్సి నిన్ను దంచాలనుకుంటున్నాం."

"అదంత తేలిక్కాదు. 75 కిలోలు" అన్నాడు కౌషిక్ తన బాడీ చూపుతూ.

"రూప అతనివైపు కన్నార్పకుండా చూస్తుంటే "అబ్బా! రావే...!" అంది మాధురి డైనింగ్ టేబిల్ ముందు కూచుని.

కౌషిక్ కూడా వచ్చి వాళ్ళిద్దరెదురుగా కూచుని, "అలలకి అలుపులేదు, కలలకి 'రూపం' లేదు. మౌనానికి భాషలేదు, స్నేహానికి చావులేదు" అని పేపర్లో కవిత చదువుతుంటే...

"నీకు బుద్ధిలేదు" అంటూ మాధురి కవిత పూరించింది.

రూప నవ్వుతోంది.

"నా బుద్ధి నీకెప్పుడో డొనేట్ చేశాను. అందుకే అది నీ దగ్గర భద్రంగా ఉంది" అన్నాడు.

"నువ్విలా ఎప్పుడుబడితే అప్పుడు మాట్లాడతావనే.. సప్త సముద్రాలవతల, ఒక ద్వీపంలో, మర్రి చెట్టు తొర్రలో దాచొచ్చాను" అంది మాధురి.

"అబ్బ! ఆపండే బాబూ! నవ్వీ... నవ్వీ.. నావల్ల కావటం లేదు. వెళ్ళికాస్త కర్డ్ తీసుకురా!" అంది రూప నవ్వుతూనే.

మాధురి తెచ్చిచ్చింది.

"అబ్బ! గడ్డ పెరుగూ!" అంది రూప ఆశ్చర్యంగా చూస్తూ.

"కంగారు పడకండి. అంతా మీకే" అన్నాడు కౌషిక్.

చల్లగా ఉన్న గడ్డపెరుగు స్పూన్‌తో నోట్లో వేసుకుంటున్న రూపని చూసి, 'ఫ్రెండ్ లేని జీవితం వేస్ట్. సాల్ట్‌లేని పెరుగుతినడం వేస్ట్' అన్నాడు కౌషిక్. రూప పెద్దగా నవ్వేసరికి పొలమారి దగ్గొచ్చింది.

"మెల్లగా తినండి.. పెరుగంతా మీకే. నేనూ, మాధురి పెరుగు తినం" అన్నాడు.

రూప మళ్ళీ నవ్వింది. ఈసారి దగ్గెక్కువగా వచ్చి, గట్టిగా దగ్గేసరికి నోట్లో ఉన్న పెరుగంతా కౌషిక్ మొహం మీద, బట్టల మీద పడింది.

"రూపగారూ! ముందు మంచినీళ్ళు తాగండి. కూల్ డౌన్" అంటూ వేగంగా ముందుకు వంగి ఆమె తలమీద చేత్తో తట్టాడు.

మాధురి కంగారుగా "ఏమైందే? చిన్నగా..." అని నీళ్ళందించింది. నీళ్ళుతాగాక.. రూపకి దగ్గు తగ్గి కళ్ళ వెంట నీళ్ళొచ్చాయి.

"మేడమ్.. మీరు దగ్గండి, తుమ్మండి, పెరుగంతా తినెయ్యండి.. మేమేమీ అనుకోం. ఇలా కళ్ళనీళ్ళు మాత్రం పెట్టుకోకండి. తట్టుకోలేం" అన్నాడు కౌషిక్.

మాధురి కోపంగా "ఇంట్లో ఎవరూ చూడక ముందే, మీదపడ్డ పెరుగు కడుక్కుని రా!" అంది.

అప్పుడు చూసింది రూప. తన నోట్లోని పెరుగన్నం కౌషిక్ మొహం మీద, బట్టల మీద పడటం.

"అయామ్ సారీ!" అని లేచి నిలబడి కౌషిక్ పక్క కొచ్చి, చీరచెంగుతో కౌషిక్ మొహాన్ని, మెడని తుడుస్తుంటే... చలనంలేని వాడిలా బిగుసుకుపోయాడు.

చేతిలో అన్నం నోట్లో పెట్టుకోకుండా.. మాధురి వాళ్ళిద్దర్నీ చూస్తుంటే, రూప అదేం పట్టించుకోకుండా, చేత్తో నీళ్ళు తీసుకుని కౌషిక్ మొహాన్ని సుతారంగా తుడుస్తోంది.

"కౌ.... షి... క్... పక్కనే వాష్ బేసినుంది. లేచెళ్ళి కడుక్కోలేవా?" అంది మాధురి కోపంగా.

"అయ్యబాబోయ్! ఆపండి బాబూ!" అని రూప చేతుల్ని పక్కకి నెట్టి వాష్ బేసిన్ దగ్గరకి పరిగెత్తాడు.

"ఎందుకే మధూ! అంత ఎగ్జయిటవుతున్నావు? నా ఎంగిలి అతనిమీద పడింది... కడిగాను.. దట్సిట్" అంది రూప.

"చూడు... తప్పొప్పులు మనకి తెలుసు. ఇంట్లో ఎవ్వరూ లేరు గాబట్టి సరిపోయింది. లే! వెళ్దాం" అంది మాధురి చిరాగ్గా.

"ఇప్పుడేం జరిగిందని అంత చిరాకు పడ్తు

న్నావు?" అంది రూప నొచ్చుకున్నట్టు.

"ఛ! నిన్నుకాదే. పెద్దవాళ్ళిలాంటివి చూస్తే బాగుండదు కదా!" అంది మాధురి కోపం కంట్రోల్ చేసుకుని.

ఇద్దరూ లేచి మాధురి బెడ్రూంలో కెళ్ళారు.

●●●

"తాతయ్యా! మాధురి ఎక్కడ?" సుందర్రామయ్యని అడిగాడు కౌశిక్.

అటుఇటు చూసి "కన్పించలేదురా!" అన్నాడు కళ్ళజోడు సవరించుకుంటూ.

"ఆంటీ, మాధురి ఎక్కడ?" లలితని అడిగాడు.

"ఏమో! నేనూ తనకోసమే చూస్తున్నా!"

కౌశిక్ వేగంగా ఇంటికొచ్చి, "అమ్మా! మాధురి వచ్చిందా?" అడిగాడు.

"లేదు. ఎక్కడికెళ్ళిందో గానీ.. నువ్వు ఉదయం నుండీ టిఫిన్ తిన్లేదు.. రా!"

"ఇప్పుడొద్దు" అంటూ వేగంగా వెళ్ళిపోయాడు.

కౌశిక్ వెళ్ళినవైపే చూస్తూ "పదవుతోంది. చేసి పెడితే... తినడానికి వీడికి టైముండదు" అనుకుంది శారద.

హాల్లో కూచుని పేపరు చదువుతున్నాడు గోపాల కృష్ణయ్య.

"తాతయ్యా! తా... త... య్యా!"

"ఏవిట్రా! ఈ పరుగూ... నెమ్మదిగా కూచుని చెప్పు, ఏంటి విషయం?"

"మాధురి కన్పించిందా?" అన్నాడు ఎటో చూస్తూ.

"ఇవాళ ఇటువైపు రాలేదురా!"

మీద టకటకమని శబ్దం విన్పించి, తల తిప్పాడు.

ఎదురుగా మాధురిని చూసి... "బట్టలేసు కుంటుంటే ఆ చూపేంటే బాబూ! ఎక్కడికెళ్ళావు?" అన్నాడు గోడవైపు తిరిగి ప్యాంటు తగిలించుకుంటూ.

మాధురి అతనికి ఎదురుగా రాబోతుంటే, మరోవైపు తిరిగి,

"అలా చూడకే మ్యాడీ! నాకేదోలా అయిపోతోంది. వెళ్ళు" అని షర్టేసుకుని మాధురి వైపు తిరిగాడు.

"జిప్పు... జిప్పు" సైగచేసింది.

"ఇదొకటి" అని పక్కకి తిరిగి, జిప్పు లాక్కుని మాధురి దగ్గరకొచ్చి... "ఎక్కడికెళ్ళావు? నిద్ర లేచిం దగ్గర్నుంచీ నీ కోసం వెతుకుతున్నా" అన్నాడు.

"?"

"ఎందుకంటే?" ఎందుకంటే?"

"నాతో నీకేంపని! ఎర్రగా బుర్రగా కన్పించే వాళ్ళతో క్లోజయిపో"

"ఏంటి? సెటైరా?"

"ఆ౦ నాది కాదు.. నువ్వే కంపుకొడ్తున్నావు".

"ఇప్పుడే స్నానం చేసొచ్చాను".

"అయినా... ఇంకా పెరుగు కంపు పోవటం లేదేంటి?" అంది ముక్కు మూసుకుని,

"ఓహో...! అదా తమరి బాధ!"

"నేను కాదు, కాసేపు కన్పించకపోయేసరికి బాధపడుతోంది తమరు. మాధురి ఎక్కడ? మ్యాడీ ఎక్కడ? అంటూ అక్కడ, ఇక్కడ తిరుగుతూ ఇంట్లో వాళ్ళని హడలగొడ్తున్నావట?.. నీ మీద నాకిప్పుడు చాలా కోపంగా ఉంది. నీతో మాట్లాడను" అని వెళ్ళ

"నాకేం తెలీదు" అంది భుజాలెగరేస్తూ.

"అబద్ధాలాడకు"

"నాకా అవసరం లేదు...గా! అయినా నీ ఫోను నేనేం చేసుకుంటాను" కళ్ళు తిప్పుతూ సాగదీస్తూ అంది.

"నా సెల్‌కి ఎవరు ఫోన్ చేస్తున్నారు? ఎవరు మెసేజ్‌లు పంపుతున్నారోనని చూడటానికే కదూ!"

"వాటితో నాకేం పని?... నాకేం తెలీదు.. నీమీదొట్టు".

"మరయితే... నీ హ్యాండ్ బ్యాగూ, సెల్‌ఫోనూ నా గదిలో కెందుకొచ్చాయి"

నాకు తెలీదన్నట్టు మాధురి పెదవి విరుస్తుంటే...

"నా దగ్గర సీరియల్స్ చూపించకు. నువ్వుతప్ప నా సెల్ ధైర్యంగా ముట్టకోరెవరూ! నువ్వే కదా తీసింది? అవునా? కాదా?" అని మాధురి చెయ్యి మళ్ళీ పట్టుకున్నాడు.

"ఛ! చెయ్యి వదల్రా ముందు"

"వదలకపోతే ఏంచేస్తావే మ్యా...డీ!" అన్నాడు వెటకారంగా.

"అరుస్తా!"

"అరవనివ్వకపోతే.."

"అరుస్తా... అరుస్తా... అరుస్తా... తా... తు... లూ....!"

సెట్ అయిన స్వీటీ

మొన్నటి వరకూ స్వీటీ అదేనండి అనుష్క బరువు మీద అందరికీ బోలెడన్ని అనుమానాలుండేవి. అసలు బరువు తగ్గుతుందా? లేదా? అని చాలా మంది అనుమానించారు. అనుష్క అనవసరంగా బరువు పెరిగి లేనిపోని కష్టాలు కొని తెచ్చుకుందన్న మాటలు కూడా వినిపించాయి. అందరి మాటలనూ, అను మానాలనూ పటాపంచలు చేస్తూ స్వీటీ పూర్వపు బరువుకు వచ్చేసిందట! మారిన అనుష్కను చూసి రాజమౌళి ఓకే అనడంతో 'బాహుబలి 2' షూటింగ్‌లో పాల్గొంటోందట!

"హు... ఎక్కడికెళ్ళిందబ్బా!" అనుకుంటూ, సెల్ ఫోన్ కోసం జేబులు వెతికాడు. లేదు. ల్యాండ్‌లైన్ నుండి ఫోన్ చేశాడు. 'కట్ అవుతోంది. మళ్ళీచేశాడు. ఈసారి స్విచ్ఛాఫ్ అయింది.

"ఛ!" అనుకుని బాత్రూంలో దూరి స్నానం చేసొచ్చాడు.

"రా! రా! ఇప్పుడైనా టిఫిన్ తిందువుగాని" అని శారద పిలిచింది.

"పెట్టు" అన్నాడు అయిష్టంగా. తింటున్నంత సేపూ కౌశిక్ కళ్ళు మాధురికోసం చూస్తూనే ఉన్నాయి.

"ఏమిటి కౌశిక్! తింటున్న దానిమీద ధ్యాస లేకుండా, ఎటో చూస్తున్నావు. నీకిష్టమని పెసర దోశలు, కొబ్బరి చట్నీ చేస్తే అలా దిక్కులు చూస్తావేం. ఇంకో దోశ వెయ్యనా!"

"వద్దు... వద్దు" అని గబగబ నోట్లో కుక్కుకుని, పైకెళ్ళి తన రూమ్‌లో డ్రెస్ చేసుకుంటుంటే.. తలుపు

బోతున్న మాధురిని చెయ్యి పుచ్చుకుని వెన క్కిలాగాడు. అనుకోని చర్యకి బ్యాలన్స్ తప్పి... కిందపడబోతుంటే, ముందుకి వంగి ఆమెని పట్టుకోబోయాడు. నిలదొక్కుకుని దూరంగా జరిగిం దామె.

"స్టుపిడ్... బుద్ధుందా? చెయ్యి ఎంతనొప్పి పుడుతోందో చూడు" అని ఎర్రగా కందిన చేతిని చూసుకుంది.

"అంత బుద్ధున్న దానివి. నా సెల్‌ఫోనెం దుకు తీసుకెళ్ళావు?'

"నేనా?! సెల్లా!?" అమాయకంగా అంటుంటే...

"కాదు.. హెల్లు... చెప్పు ఫోనెక్కడ దాచావో" అన్నాడు కౌశిక్.

అంతే! మాధురిని గోడవైపు నెట్టుకుంటూ వెళ్ళి, ఆమె వెనకనుంచి చెయ్యేసి, ఆమె మొహాన్ని తన మొహానికి దగ్గరగా.. అతి దగ్గరగా జరుపుకుని అదురుతున్న ఆమె అధరాల్ని తన అధరాలతో బలంగా అదిమిపెట్టేసరికి, "ఊ... ఊ..." అని గింజుకుంటూనే, కౌషిక్‌ని మొదట దూరంగా నెట్టే స్తున్న మాధురిచేతులు క్రమంగా అతని వీపు చుట్టూ బిగిస్తుంటే... సడన్‌గా ఏదో శబ్దం విన్పించే సరికి, కౌషిక్ ఆమెని వదిలి దూరంగా జరిగాడు.

మాధురికి ఎవరో "స్టాచ్యూ" అని చెప్పినట్టు శిల్పంలా నిలబడటం చూసి "ఏయ్ బబ్లీ! వెళ్ళు... వెళ్ళెహె.. నీ చెయ్యి వదిలిపెట్టి చాలాసేపయింది.

"డే డ్రీమ్స్"లో ఉన్నట్టున్నావు. కమాౌట్. బయ టికి రా! ఎంతసేపలా 'ట్రాన్స్'లో ఉంటావు. వెళ్ళు... వెళ్ళి నా సెల్ తీసుకురా!" అని మాధురి కళ్ళముందు క్లాప్స్ కొట్టాడు.

అంతే! ఊహాలోకం నుండి ఊడిపడ్డట్టు... ఉలిక్కి పడింది.

"ఛీ! ఛీ! ఇదంతా డ్రీమా?!" అని సిగ్గుతో తలొంచుకుంటే...

"చాల్చాలు తల్లీ! తమరి లీలలు. సిగ్గెక్కువ పడితే.. సిగ్గుకి సిగ్గులేకుండా పోతుంది" నేల చూపులు చూస్తున్న మాధురి "అరుస్తా!" అన్న

"అంతలో కౌషిక్! బయటికెళ్తున్నావా?" హాల్లో నుండి తండ్రి భాస్కర్రావు అడిగాడు.

"అవును డాడీ!" అంటూ హాల్లోకి వచ్చాడు కౌషిక్.

"మన ఆర్కిటెక్ట్ ప్రభాకర్ ఇవాళ బిల్డింగ్ ప్లాన్ ఇస్తానన్నాడు. తీసుకొస్తావా?"

"సాయంత్రం వచ్చేటప్పుడు తెస్తాను" అన్నాడు.

"ఏవండీ! కాఫీ!" అని శారద భర్తకి కాఫీ ఇచ్చింది.

"చక్కెర వేశావా? చెల్లెమ్మా!" లోపలికొస్తూ అడి గాడు రాజశేఖరం.

"ప్రతినెలా ఇంట్లోకి పది కిలోల చక్కెర వాడు తుంది. కానీ నా కాఫీలో మాత్రం చిటికెడు కూడా రాల్చదు. నీకు డౌట్ అక్కర్లేదు. కావాలంటే తాగి చూడు" అప్పుడే అక్కడికొచ్చిన మాధురి "అంకుల్, కాఫీ రుచి తప్ప, చక్కెర తీపి నాకొద్దు అనుకొని తాగండి. అప్పుడు చేదు కాఫీ కూడా తియ్యగా ఉంటుంది" అంది.

"బాబోయ్! తండ్రీకూతుళ్ళూ కలిసి కాఫీ కూడా తాగనిచ్చేట్టు లేరు. పదరా! బాబూ! రిజిస్ట్రార్ ఆఫీ స్‌లో పనుంది" అంటూ భాస్కర్రావు లేచేసరికి, రాజశేఖరం అనుసరించాడు.

వాళ్ళిద్దరూ వెళ్ళగానే, మాధురి, కౌషిక్ బయ ల్దేరారు.

"ఎక్కడికర్రా...." అడిగాడు గోపాలకృష్ణయ్య.



మాట తర్వాత, జరిగినదంతా "తన కల" అని తెల్సుకున్న తర్వాత, కౌషిక్ వైపు ఒకలా చూస్తుంటే..

"ఏంటే... చూపుల్తోనే చంపేస్తున్నావు. నువ్వలా చూస్తుంటే నాకేదో అయిపోతోంది. అయ్యబాబోయ్... వెళ్ళి నా సెల్ పట్రా.." అన్నాడు మెలికలు తిరుగుతూ.

"ఏయ్ అలా అరుస్తావేం. అసలు నన్నెందుకు వెతికావు?"

"హమ్మయ్య... సిగ్గు పక్కకెళ్ళిపోయిందా!... ఆన్‌లైన్‌లో ఐమాక్స్‌లో "బర్ఫీ" హిందీ సినిమాకి బుక్‌చేశాను. త్వరగా తయారవ్వు".

"ఇదే నిమిషాల్లో వచ్చేస్తాను. నీతో సినిమా చూసి చాలా రోజులైంది".

"మొన్నే గదా... నువ్వూ, నేనూ.... రూపా.."

"మొన్న నీకూ, నాకూ మధ్య అదుందిగా!... ఇవాళ మనిద్దరమే.. థాంక్స్‌రా! కౌ...షిక్..." అని అతని చేతిమీద ఒక్కటేసి వేగంగా వెళ్ళిపోయింది.

"అబ్బా! ఎంతగట్టిగా కొట్టావే.. మ్యాడీ!" అంటూ చెయ్యి చూసుకున్నాడు.

"సినిమా కెళ్తున్నాం.. నువ్వూ వస్తావా? తాతయ్యా?" అన్నాడు కౌషిక్.

"ఒరేయ్! పిల్లలు వాళ్ళెక్కడికెడితే మనకెందు కురా! అలా అడక్కూడదు. రా! ఓ ఆటేద్దాం..." అన్నాడు సుందర్రామయ్య, చీట్లపేక చేతిలో పట్టుకుని.

"బై! తాతులూ..." అంటూ బైక్ ముందు కురి కించాడు కౌషిక్.

ఆ వేగానికి వెనక్కూచున్న మాధురి చేతులు అప్రయత్నంగానే అతని భుజాన్ని గట్టిగా పట్టుకున్నాయి.

•••

కారు మాదాపూర్ వైపు తిప్పాడు భాస్కర్రావు. పక్కనే కూచున్న రాజశేఖరం ఆలోచిస్తున్నాడు.

"ఏవిట్రా! మిలట్రీ... ఇలా మౌనంగా కూచోటా నికా? నిన్ను తీసుకొచ్చింది?" మాట్లాడరా బాబూ!

"ఇప్పుడేమైందిరా?"

"తల్చుకున్న పని అసాధ్యమైనా సుసాధ్యం చేసే వరకూ నిద్రపోవు గదా!"

"నువ్విలా చందోబద్ధంగా మాట్లాడితే... అర్థం గాదురా!"

"పిల్లల విషయంలో నువ్వు తీసుకుంటున్న శ్రద్ధ, ప్లానింగు, వాళ్ళకి స్థిరమైన జీవితాన్నందించడానికి నువ్వు పడే తాపత్రయం చూస్తుంటే... నాకు ఒక్కొ క్కప్పుడు జెలసీగా ఉంటుందిరా!"

"ఏంట్రోయ్...నన్ను సడన్‌గా మూన్ మీదికెక్కి స్తున్నావు?"

"మూనూ లేదు మార్సూ లేదురా! వాస్తవం.."

"మనం చిన్నప్పుడు కష్టపడ్డామని మన పిల్లల్ని కష్టపెట్టలేం గదా! రేపు వాళ్ళెంత ఉన్నత స్థితిలో ఉన్నా, బాల్యం గుర్తుకొస్తే మధురంగా ఫీలవ్వాలి. మనం వాళ్ళకి ఇవాళ అన్నిహంగులూ సమకూర్చే స్థితిలో ఉన్నాం. వాళ్ళకి సుఖాలతోబాటు కష్టాల విలువ కూడా తెలియాలి. ఆ రెండోది నువ్వు చెయ్యి".

"అంటే...? పిల్లల దృష్టిలో తమరు రాముడు... నేను రాక్షసుడినా."

"ఉన్నమాటే గదరా! మిలట్రీ" అంటుంటే, భాస్క ర్రావు గొంతు పొలమారి దగ్గుతూ, వెనుక వస్తున్న లారీకి సైడివ్వాలని స్టీరింగ్ తిప్పుతూ "అమ్మా!" అని గుండె పట్టుకున్నాడు.

"రేయ్! భాస్కరం, ఏమైందిరా! కారాపు" అన్నాడు కంగారుగా.

బలవంతంగా కారు రోడ్డుపక్కన ఆపుచేసి, "చెస్ట్‌లో నొప్పిగా ఉందిరా! బాగాపెయిన్... న...నన్ను... న...న్ను ఆస్పత్రికి తొందరగా తీసుకెళ్ళరా! అన్నాడు. భాస్క ర్రావుకి ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి. వేగంగా కారుదిగి, భాస్కర్రావుని పక్కసీట్లో కూచోబెట్టి, తను డ్రైవింగ్ సీట్లోకి మారి... మాధురి సెల్‌కి ఫోన్ చేశాడు రాజశేఖరం.

•••

ఐ-మాక్స్‌లో సినిమా చూస్తున్నారు కౌషిక్, మాధురి. ఆమె హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న కౌషిక్ సెల్ శబ్దం చేస్తుంటే, తీసి చూసి ఆఫ్ చేసింది. మరో సారి రింగవుతుంటే.. తీసి స్విచ్ఛాఫ్ చేసింది.

"ఎవరు?" కౌషిక్ అడిగాడు.

"నీక్కాదు... నాకు"

"ఏది నా ఫోనివ్వు".

"ఇస్తాలే... ముందు సినిమా చూడు" అని చేత్తో అతని గడ్డం పట్టుకుని పక్కకి తిప్పింది. ఇద్దరూ సినిమాలో లీనమయ్యారు.

సెల్ మళ్ళీ రింగవుతోంది. మాధురి గమనించ లేదు. కౌషిక్ మెల్లగా ఆమె ఒళ్ళో ఉన్న హ్యాండ్ బ్యాగ్ తీసుకుని అందులో ఉన్న తనసెల్‌తీసి చూశాడు. రింగవుతోంది మాధురి సెల్. తీసి 'హలో' అనే లోపల ఫోన్ కట్టయింది.

'ఎవరు? రూపేకదూ?"

"ఫోను నాక్కాదు, నీకు"

"నాకా? ఏది ఇటివ్వు"

"ఆ...హా... పొద్దుట్నుంచీ నన్నెంత ఏడిపించావు. మళ్ళీ రింగయితే ఇస్తా... ముందు సినిమా చూడు.." అంటూ తన కార్గోప్యాంటు జేబులోకి మాధురి సెల్‌ఫోన్ నెట్టేశాడు.

ఐదు నిమిషాల తర్వాత మళ్ళీ మాధురి ఫోను మోగుతుంటే... జేబులో చెయ్యిపెట్టి, బయ టికి తీసి చూడకుండానే స్విచ్ఛాఫ్ చేశాడు కౌషిక్.

(ఇంకావుంది)

రోబోలతో సెక్స్ వ్యసనం?

రొబోయే మూడు దశాబ్దాల్లో మానవ సంబంధాల్లో గణనీయమైన మార్పులు సంభవిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో అత్యంత ప్రధానమైనది స్త్రీ పురుషుల మధ్య సెక్స్ సంబంధాలు! రోబోలతో సెక్స్ చేయడం ప్రధానాంశంగా ముందుకు వస్తుందట. అత్యుత్తమమైన ప్రోగ్రామింగ్ ద్వారా వ్యక్తుల అభిరుచులకు అనుగుణంగా ఈ సెక్స్ రోబోలను మార్కెట్‌లో విక్రయిస్తారు. ఈ రోబోలు మనుషుల కంటే బెటర్ లవర్స్‌గా వ్యవహరిస్తాయని రోబోఎక్స్‌పర్ట్‌లు చెబుతున్నారు. బెడ్రూమ్‌లో వ్యక్తుల అభిరుచులకు అనుగుణంగా ఈ ప్రోగ్రామింగ్ జరుగుతుందనీ, వారి కోరికలు, అవసరాల మేరకు మనుషులను మించినస్థాయిలో అత్యుత్తమమైన



ప్రేమికులుగా ఇవి తమ భాగస్వామి లేదా తమను కొనుక్కున్న యజమాని/యజమానురాలితో వ్యవహరించగలవని లోవా లోని కిన్‌వుడ్ కాలేజ్‌కు చెందిన రోబోటిక్ నిపుణుడు Joel Snell వెల్లడించారు. సెక్స్ చేసేటప్పుడు మనుషుల కంటే ఇవెంతో ఉత్తమంగా వ్యవహరిస్తాయని అందువల్ల రాబోయే కాలంలో రోబోలతో సెక్స్ ఒక వ్యసనంలా మారిపోతుందన్నారు. ఆ తర్వాతి కాలంలో తిరిగి మనుషులకు మనుషులకు మధ్య సెక్స్ సంబంధాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టాల్సి వస్తుందన్నారు. మానవ సంబంధాల్లో సాధ్యంకాని విధంగా, స్త్రీ లేదా పురుషుడు తాము కోరిన సమయంలో, కోరినరీతిలో సెక్స్ చేయడానికి ఈ రోబో లవర్స్ సిద్ధంగా ఉంటాయన్నారు. సెక్స్ క్రైమ్‌పై పెద్ద పోరాటం చేయడానికి, సురక్షితమైన క్రియేటివ్ సెక్స్ కార్యకలాపాలకు ఇవెంతో దోహదపడతాయని బిహేవియర్ థెరపిస్ట్ నికోలస్ అజులా చెబుతున్నారు. ఇంటికి ఎవరైనా వచ్చినప్పుడు తన జీవిత భాగస్వామిని పరిచయం చేసినట్టుగానే తమ రోబోను కూడా పరిచయం చేసే రోజులు వస్తాయన్నారు. అయితే మనుషుల మధ్య ఇది పూర్తిస్థాయిలో ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదనీ, అలాంటి పరిస్థితుల్ని ప్రేరేపించడం మానవ అస్తిత్వానికి మంచిదికాదని సెక్స్ థెరపిస్ట్ గుర్‌ప్రీత్‌సింగ్ హెచ్చరించారు.

పుస్తక సమీక్ష



జంపన నవలలు
మొదటి - రెండు సంపుటాలు
జంపన చంద్రశేఖరరావు
ధర: ఒక్కొక్క సంపుటం 220 రూపాయలు
పేజీలు: వరుసగా 318, 312
ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-68.
ఫోన్: 040-24224453

రచయిత, విద్యావేత్త, అలనాటి సినీ దర్శక నిర్మాత జంపన చంద్రశేఖరరావు. 74 ఏళ్ళ క్రితమే వాడుకభాషలో 60 నవలలు సహా పుంఖానుపుంఖాలుగా 500 పైగా రచనలు చేసి సామాన్యులకు చేరువయ్యారు జంపన. వీటి ప్రచురణలో భాగంగా తొలుత రెండు సంపుటాల్లో 14 నవలలు వెలువడ్డాయి. తొలి సంపుటంలో ఆరు, మలి సంపుటంలో ఎనిమిది నవలలూ ఉన్నాయి. సంస్కరణ, అభ్యుదయ భావాలు, శిథిలమైన జీవితాల ఆవిష్కరణే జంపన రచనలు.



వంగూరి చిట్టెన్‌రాజు చెప్పిన
అమెరి'కలకలం' కథలూ కమామీషులూ
ధర: 50 రూపాయలు, **పేజీలు:** 198
ప్రతులకు: నవోదయ బుక్‌హౌస్, ఆర్య సమాజ్ ఎదురుగా, బడిచౌడి, హైదరాబాద్ మరియు తెలుగు రాష్ట్రాల్లో మంచి పుస్తక దుకాణాలు

అమెరికాలో స్థిరపడిన తెలుగు ప్రముఖుడు వంగూరి చిట్టెన్‌రాజు. ఆయన అనుభవాల ప్రాతిపదికపై కాస్తంత అతిశయోక్తి, వ్యంగ్యం, స్వోత్కర్షలతో అల్లిన కథలు, కమామీషుల సమాహారమే ఈ బుల్లి పుస్తకం.

బతుకుబడి
యువ వికాసం వ్యాసాలు
కె.బి.గోపాలం
ధర: 250 రూపాయలు, **పేజీలు:** 254
ప్రచురణ, ప్రతులకు: క్రియేటివ్ లింక్స్, 1-8-725/ఎ/1, 103 సి, బాలాజీ భాగ్య నగర్ అపార్ట్‌మెంట్స్, నల్లకుంట, హైదరాబాద్-44, సెల్: 98480 65658.

ఉపాధ్యాయుడు, రచయిత, ఉపన్యాసకర్త గోపాలం. ఒక పత్రికలో 'వికాసం' శీర్షికతో రాసిన వ్యాసాలే ఈ పుస్తకం. ఇందులో అడుగడుగునా ఆచరణాత్మక సలహాలు, ఆలోచింపజేసే సూచనలు ఉన్నాయి. కేవలం యువకులకే కాదు, అందరికీ ప్రయోజనకరమైన పుస్తకమిది.

వీరభద్ర విజయము
బమ్మెరపోతన
(శ్రీకాశీభొట్ల సత్యనారాయణ వ్యాఖ్యానంతో)
ధర: 225 రూపాయలు
పేజీలు: 384
ప్రతులకు: యస్.ఆర్.బుక్‌లింక్స్, దానయ్యవీధి, మాచవరం, విజయవాడ-4, **ఫోన్:** 0866-2436959

సంప్రదాయం, ఆధ్యాత్మికం కలగలిపి అక్షర విన్యాసం చేస్తున్న దిట్ట కాశీభొట్ల. పోతన కావ్యంలోని పద్యాలకు తేలికగా అర్థమయ్యే భావాలు అందించడమేకాదు, దానికి వ్యాఖ్యానమూ జోడించారు. దక్షుడు జన్మించిన రెండుసార్లూ అతడి యజ్ఞాన్ని శివుడు భగ్నం చేశాడన్న విషయాన్ని మనకు అవగతం చేసే నాలుగు ఆశ్వాసాల గ్రంథమిది.

స్వీకారాలు

పువ్వులకు రంగులు ఎందుకు?
జీవశాస్త్రంలో కొన్ని ప్రశ్నలు, సమాధానాలు
డాక్టర్ కె.బి.గోపాలం
ధర: 40 రూపాయలు, **పేజీలు:** 78
ప్రతులకు: విజ్ఞాన ప్రచురణలు (జనవిజ్ఞాన వేదిక), కన్వీనర్ జి.మాల్యాద్రి, నెల్లూరు -04
సెల్: 94405 03061

పక్షులు ఎలా ఎగురుతాయి?
భౌతిక శాస్త్రంలో కొన్ని ప్రశ్నలు, సమాధానాలు
డాక్టర్ కె.బి.గోపాలం
ధర: 30 రూపాయలు, **పేజీలు:** 72
ప్రతులకు: విజ్ఞాన ప్రచురణలు (జనవిజ్ఞాన వేదిక), కన్వీనర్ జి.మాల్యాద్రి, నెల్లూరు -04
సెల్: 94405 03061

THE TAVERN
దువ్వూరి రామిరెడ్డి విరచిత 'పానశాల'
Dr. Lanka Siva Rama Prasad
World Literature Series 31, Pages: 64
For copies All lead-ing book centers

-లలితా త్రిపుర సుందరి

పార్కు పొదల్లో స్త్రీ శవం!

'జడ్జిగారి భార్య ఆత్మహత్య చేసుకుంది. నువ్వోసారి వచ్చి హత్యా ఆత్మహత్యా అని నిర్ధారించాలి' ఇన్‌స్పెక్టర్ విజయ్ ఫోన్‌విని ఆ స్పాట్‌కి చేరుకున్నాడు డిటెక్టివ్ శరత్.

'రోజూ మార్నింగ్‌వాక్‌కి ఈ పార్కుకే వస్తుందట. ఆమె భర్త జడ్జి జగన్నాథం ఈ రోజు రాలేదు. ఆమె ఇంటికి రాకపోవటంతో ఆయనేవచ్చి వెతికాడు. రెగ్యులర్ వాకర్లు కూడా ఆమెని చూడలేదని చెప్పారు. ఆమె కారు పార్క్‌బైటే ఉంది. లోపలకి వెళ్లటం చూశాడుగానీ బైటకెళ్ళడం చూడలేదు వాచ్‌మన్. దాంతో అందరూ కలిసి వెతకటం ప్రారంభించారు. పార్క్‌లోనే ఓ గుబురు పొద వెనుక శవం దొరికింది. పొదచాటుకివెళ్లి తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. అది సైలెన్సర్ బిగించిన జడ్జిగారి లైసెన్స్‌డ్ తుపాకి' శరత్‌కు వివరాలు చెప్పాడు విజయ్.

అక్కడ గుమికూడిన జనాన్ని, మీడియాని అదుపులో పెట్టటం కష్టంగా ఉంది. తలవేలాడేసిన శరీరం గోడకు కూలబడి ఉంది. మెడ మధ్య నుంచి తూటా దూసుకుపోయింది. తుపాకీ కింద జారిపడి ఉంది.

ఆమె చేతి వేళ్ళను జాగ్రత్తగా పరిశీలించాడు శరత్.

అతడికేదో అనుమానం వచ్చింది.

శవాన్ని ఇంకా జాగ్రత్తగా చూశాడు. ఆమె దుపట్టాపై శరత్‌కి కావాల్సింది దొరికింది. 'గన్ పౌడర్ రెసిడ్యూ'(Gun Powder Residue).

కాసేపు కళ్ళు మూసుకుని ఆలోచించాడు.

పొదల్లో ముళ్ళు ఆమె కాళ్ళు, చేతులకు గీరుకుపోయాయి. అవన్నీ ఆమె సజీవంగా ఉన్నప్పుడైన గాయాలే. శరత్ ఆలోచిస్తూ చుట్టూచూశాడు.

'పార్క్‌లో అందరినీ బైటకుపంపేశారు పోలీసులు. పార్క్‌మొత్తం నడిచి చూశాడు శరత్. పొదల మొదళ్ళన్నీ వదలకుండా పరిశీలించాడు. పార్క్‌లో మరోమూల గోడపక్కన ఓ బుల్లెట్ దొరికింది. అది గోడకు తగిలి కింద పడింది. బుల్లెట్ తగిలిన చోట గోడపెచ్చు ఊడి ఉంది. బుల్లెట్ ఎంత ఎత్తులో గోడను తాకిందో కొలిచాడు శరత్.

బుల్లెట్‌ను ప్లాస్టిక్ కవర్‌లో వేశాడు.

'ఇది హత్య' విజయ్‌తో గంభీరంగా చెప్పాడు శరత్.

●●●

'మాకు ఎలాంటి సమస్యలు లేవు. పిల్లలు లేరు. కానీ దాన్నొక సమస్యగా మేం ఎప్పుడూ భావించలేదు. కెరీర్‌పరంగా ఇద్దరం ఉన్నత శిఖరాలు అధిరోహించాం. డిప్రెషన్, ఫ్రస్ట్రేషన్ అన్న పదాల గురించి ఆలోచించేంత తీరిక మా జీవితాల్లో లేదు. తను ఆత్మహత్య చేసుకోవటం అంటే.. నాకు అర్థం కావటం లేదు. బాధగా చెప్పాడు జడ్జి జగన్నాథం.

'మీ భార్య హత్యకు గురై ఉండొచ్చుగా?' అన్నాడు శరత్.

శరత్‌ను పరిశీలనగా చూశాడు జగన్నాథం.

'అది నా తుపాకీ. వాకింగ్ కి వెళ్ళేటప్పుడు, ఎందుకైనా మంచిదని నా దగ్గర పెట్టుకుంటాను. రకరకాల తీర్పులు ఇస్తుంటాం. నచ్చనివాళ్ళు ఉంటారు కాబట్టి ప్రమాదం ఏవైపు నుంచి వస్తుందో తెలియదు. ఇవాళ నేను వాకింగ్‌కి వెళ్ళలేదు. తను తుపాకీ తీసుకెళ్ళుంటుంది. తుపాకీ నా సొరుగులోనే ఉంటుందన్నవిషయం తనకీ, నాకు మాత్రమే తెలుసు. 'హత్య జరగాలంటే ఎవరయినా ఆమెపై దాడిచేసి ఉండాలి. వాడు ఆమె తుపాకీ లాక్కుని కాల్చి ఉండాలి. కానీ అది ఇంపాజిబుల్' అన్నాడు జగన్నాథం.

ఈ రోజు మీరెందుకు వాకింగ్‌కి వెళ్ళలేదు?' అడిగాడు శరత్.

'ఆరోగ్యం బాగా లేదు. బద్ధకంగా అనిపించింది'.

'ఆమెను హత్య చేసేంత కోపం ఎవరికైనా ఉందా?'

'లేదు. నాకయితే హత్య అనిపించటం లేదు'.

●●●

'పార్క్‌లో నీకు దొరికిన తుపాకీగుండు జడ్జి తుపాకీలోంచి వచ్చిందే. తుపాకీమీద హతురాలి వేలిముద్రలే ఉన్నాయి.' చెప్పాడు ఫోరెన్సిక్ స్పెషలిస్టు ఫణి.

'గాయాల సంగతి ఏమిటి?'

'ఆమె పొదల్లోకి వెళ్తున్నప్పుడు అయిన గాయాలో, ఎవరైనా లాగినప్పుడు శరీరం గీరుకుపోయిందో చెప్పటం కష్టం' శరత్‌తో అన్నాడు ఫణి.

●●●

'బాస్, వాళ్లిద్దరి మధ్య పెద్ద గొడవలున్న సూచనలు లేవు. ఇంట్లో పని మనుషుల నుంచి ఆఫీసులో కొలీగ్స్ వరకూ అందరినీ ప్రశ్నించా. వారిద్దరూ ఎప్పుడూ అరుచుకోలేదట' చెప్పాడు అసిస్టెంట్ రాము.

'జగన్నాథం అలవాట్లు, స్నేహాలను పరిశీలించావా?'

'అంతా క్లీన్ అండ్ నీట్. చిన్నప్పటి నుంచి పుస్తకాలు, తన పని తప్ప మరొకటి పట్టినట్టు లేదు'.

'ఎక్కడో ఏదో ఉండి ఉండాలి. ఆత్మహత్య ఘటనలో బుల్లెట్ గురితప్పదు. మనకి వేస్ట్ అయిపోయిన బుల్లెట్ దొరికింది. దానర్థం ఈ తుపాకితో ఎవరో ఆమెపై కాల్చారు. అది గురితప్పింది. దాంతో పొదల్లోకిలాగి అతి దగ్గర నుంచి ఆమెను కాల్చారు. ఆమె కాల్చుకోలేదు. చేతిపై గన్‌పౌడర్ రెసిడ్యూ లేదు. ఎవరో ఆమె ఎదురుగా నిలబడి మెడపై తుపాకీపెట్టి కాల్చారు. అందుకే దుపట్టాపై గన్‌పౌడర్ రెసిడ్యూ ఉంది. తుపాకీ గుండు వెలువడేటప్పుడు పడే రసాయన బూడిద అది. పద, ఓసారి పార్క్ వాచ్‌మన్‌ను మళ్లీ ప్రశ్నిద్దాం' అంటూ లేచాడు శరత్.

●●●

'ఉదయం అయిదుకల్లా పార్క్‌తాళం తీస్తానండీ.. అప్పటి నుండే వాకర్స్ రావటం ఆరంభమవుతుంది. అప్పటికే ఎదురు చూస్తుంటారు' చెప్పాడు వాచ్‌మన్ వెంకట్.

'రోజూ ఇద్దరూ కలిసే వస్తారా?'

'వస్తారండీ. ఒకోసారి అమ్మగారు రాకపోయినా జడ్జిగారు తప్పకుండా వస్తారండి'.

'జడ్జిగారు లేకుండా అమ్మగారు రారా?' అడిగాడు శరత్.

'ఏమోనండి.. ఇంతవరకూ చూడలేదండి. వర్షం పడ్డా జడ్జిగారు వస్తారు. కానీ ఆరోజు అమ్మగారు ఒక్కరే వచ్చారు. నాకు అదే ఆశ్చర్యం అనిపించింది' చెప్పాడు వెంకట్.

'లోపలకు వెళ్ళేటప్పుడు ఆమె చేతిలో ఏమైనా చూశావా?'

'లేదండి. వాకింగ్‌కి చేతులూపుకుంటూ వెళ్తారు కదండి. కొందరు మగవాళ్ళు లాఠీలాంటిది పట్టుకుంటారండి. అంతే..'

'మరి తుపాకీ ఎలా తీసుకువెళ్ళిందంటావు?' అడిగాడు శరత్.

'నాకు తెలియదండీ. నా ముందు నుంచయితే చేతులూపుకుంటూ వెళ్ళింది. నాకు గుడ్ మార్నింగ్ కూడా చెప్పింది'.

'ఈ పార్క్‌కి ఇదొక్కటే ఎంట్రెన్సా?'

'అంతా ఇటే వస్తారండి'.

రోజూలానే వాకింగ్‌కి వెళ్ళింది ఆమె. కానీ పార్కులోంచి తిరిగి బైటకు రాలేదు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త వచ్చి వెతికాడు. రెగ్యులర్ వాకర్లు కూడా ఆమెను చూడలేదని చెప్పారు. అంతా కలిసి గాలించారు. పార్కు పొదల్లో ఆమె శవం కనిపించింది. తూటా గొంతులోంచి దూసుకుపోయింది. అంతపొద్దున్నే నిశ్శబ్ద సమయంలో తుపాకీ సౌండు ఎవరికీ వినిపించలేదా? ఈ కేసులో డిటెక్టివ్ ఏం చేశాడు?

'ఇంకొక ఎంట్రెన్స్ ఉందా?'

'ఉందిగానీ ఇప్పుడు దాన్ని ఎవరూ వాడటం లేదు'

'ఏదీ చూపించు'

వాచ్‌మన్ ఆ వైపు దారితీశాడు. ఆ వైపు దారి దాదాపు మూసుకుపోయింది. గుబురు చెట్లున్నాయి. గేటు తుప్పుపట్టి ఉంది.

గేటును జాగ్రత్తగా పరిశీలించాడు శరత్. ఆ గేట్లోంచి ఎవరైనా లోపలికి రావాలంటే, పొదలు గీరుకుపోకుండా కాస్త జాగ్రత్తలు తీసుకుని వెళ్ళాలి.

ఆ గేటులోంచి పార్కులోపలికి ప్రవేశించాడు శరత్.

అదిసరిగ్గా అతడికి తుపాకీగుండు దొరికిన స్థలానికి ఎదురుగా ఉంది'.

'ఆవైపు జనసంచారం ఉండదు. హంతకుడు గేటు బైట నుంచే కాల్చాలని ప్రయత్నించి విఫలమయ్యాడు. దాంతో లోపలకు వచ్చాడు. కానీ హంతకుడు ఎవరు?' ఆలోచిస్తూ నిలబడ్డాడు శరత్.

•••

అయ్యగారికి మూడుకార్లున్నాయండి. ఒకటి అమ్మగారు ఇంకోటి అయ్యగారు వాడతారు. అయ్యగారు వాకింగ్‌కి రోజూ కారులో వెళ్తారండి. మామూలుగా నేనే నడుపుతా. వాకింగ్‌కి వెళ్లేటప్పుడు మాత్రం వాళ్లిద్దర్లో ఎవరోఒకరు నడుపుతారు' జగన్నాథం డ్రైవర్ డేనియల్ చెప్పాడు.

రెండుకార్లనూ క్షుణ్ణంగా పరిశీలించాడు శరత్. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. బైటికివస్తుంటే ప్రత్యేకంగా పార్క్‌చేసిన కారు ఒకటి కనిపించింది.

'అదేనా మూడో కారు? ఎవరిదది?'

'అయ్యగారుతప్ప ఆ కారును ఎవ్వరూ ముట్టరు. ఆ తాళం చెవి కూడా ఆయన దగ్గరే ఉంటుంది' చెప్పాడు డేనియల్.

దగ్గరగా వెళ్లి కారును పరిశీలించాడు శరత్.

'ఇది ఎప్పుడు బయటకు తీస్తారు?'

'జడ్జిగారి ఇష్టం'

కారు టైర్లను పరిశీలిస్తున్న శరత్ కళ్ళు మెరిశాయి.

టైర్లకి మట్టి అంటింది. జాగ్రత్తగా టైర్లకు అంటిన మట్టి ప్లాస్టిక్ కవర్లలో వేశాడు.

•••

'ప్రతి వందమీటర్లకు మట్టిలో తేడారాదు. ఏరియా, టోపోగ్రఫీ, నైసర్గిక స్వరూపం మారాలి. కానీ మన ఇంటిముందు ఉండే మట్టి, పార్కులో ఉండే మట్టి ఒకటే అయినా తేడా ఉంటుంది. అక్కడ చెట్లు, వాటిపై ఆధారపడే జీవులు, బాక్టీరియాలుంటాయి. నువ్వు తెచ్చిన మట్టి పార్కు నుంచే వచ్చింది. దానిలో మొక్కలకు సంబంధించిన అంశాలు అధికంగా ఉన్నాయి. పార్క్‌దగ్గర శాంపిల్ దీనితో పోలి ఉంది' చెప్పాడు సాయిల్ ఎనలిస్టు సాయిప్రసాద్.

'థాంక్యూ' అన్నాడు శరత్. అంతలో అతని ఫోన్ మోగింది. ఫోన్ చేస్తున్నది జడ్జి గోపాలరావు'.

•••

శరత్ చెప్పినదంతా విన్నాడు జడ్జి జగన్నాథం.

'ఇది సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్ (Circumstancial evidence) కోర్టులో నిలబడదు' అన్నాడు.

'ఎవ్వరూ వాడనికారు, మీరుతప్ప. దానికి పార్కుమట్టి అంటి ఉంది. హత్యకు వాడింది మీ తుపాకీ. ఇక నేరంనిరూపించే ఋజువు లేదనుకోకండి. ఏదీ మీ చేతులు ఇలా ఇవ్వండి' అన్నాడు శరత్.

'ఎందుకు?'

'గన్‌పౌడర్ రెసిడ్యూ కోసం'

'ఒకవేళ నేనే నేరం చేశాననుకున్నాగానీ, ఇంత కాలం ఉంటుందా?'

'ఉంటుంది. ఇదే కాదు. మీరు లాండ్రీలో ఇచ్చిన బట్టల్ని కూడా వాషింగ్‌కి ముందే సేకరించాను. వాటిపై గన్‌పౌడర్ రెసిడ్యూ దొరికింది. ఇక మీ చేతులపై ట్రేస్ ఎంత తక్కువ సంఖ్యలో ఉన్నా తిరుగులేని నిరూపణ అది' అన్నాడు శరత్.

జగన్నాథం మాట్లాడలేదు.

'నా భార్యను చంపాల్సిన అవసరం నాకులేదు' అన్నాడు.

'అదే అడుగుతున్నాను. అంత అవసరం ఏమిటీ అని?' ప్రశ్నించాడు శరత్.

జగన్నాథం లేచి నిలబడి నిట్టూర్చాడు.

'నేను మరో జడ్జితో బెట్ కట్టాను. మేం ఎన్నో రకాల క్రిమినల్ కేసులు డీల్ చేస్తాం. తీర్పులు వినిపిస్తూంటాం. పర్‌ఫెక్ట్ క్రైమ్ చేయగలం మనం అన్నాను నేను. చెయ్యలేం అన్నాడు వాడు. చేసి చూపిస్తా అన్నాను, దట్సాల్ అన్నాడు.

ఆశ్చర్యంగా జడ్జివైపు చూశాడు శరత్. 'బెట్ కోసం చంపారా?'

'పోయినా మాకోసం ఏడ్చేవాడెవడూ లేడు. ఈ ఒంటరి బ్రతుకు మాకు విసుగొస్తోంది. అయినా నా నేరం నువ్వు నిరూపించలేవు. నేను ఇప్పుడు నీకు చెప్పింది కోర్టులో నిలబడదు. సో ఇది పర్‌ఫెక్ట్ క్రైమ్' అన్నాడు జగన్నాథం.

నవ్వాడు శరత్. 'మీరు బెట్ కట్టిన విషయం జడ్జి గోపాలం నాకు చెప్పారు. కోర్టులో కూడా చెప్తానన్నారు. నేరం చేసి తప్పించుకోగలనను కోవడం అహంకారమే'.

'గోపాలం చెప్పడు'

'గోపాలం 'మరోమెట్టు' ఎక్కాలంటే అడ్డుమీరే' అన్నాడు శరత్.

జగన్నాథం ముఖం పాలిపోయింది.

'అయినా అతడు బెట్ గెలవాలి కదా!' అన్నాడు శరత్ విజయ్‌వైపు చూసి.

-కస్తూరి మురళీకృష్ణ

సెల్: 98496 17392

రామాయణం

105

లక్ష్మణ ఇంద్రజిత్తులు అస్త్రాలతో తలపడ్డారు. ఇద్దరూ మూడు అహోరాత్రులు యుద్ధం చేశారు. విసిగిపోయిన లక్ష్మణుడు తాడోపేడో తేలిపోవాలనుకున్నాడు. ఇంద్రజిత్తు మీదకి ఐంద్రాస్త్రాన్ని ప్రయోగించాడు. నిప్పులు చిమ్ముతూ ఆ అస్త్రం ఇంద్రజిత్తు శిరసును ఖండించింది. నెత్తుటిధారలతో ఆ శిరసు నేలకూలింది. శిర సుతోపాటు ఇంద్రజిత్తు మొండెం కూడా నేలపాలైంది. కొండలా ఆ మొండెం నేల మీద పడినంత మేరా భూమి కంపించింది. బీటలు వారింది.

రావణుని శోకం:రాముని విజృంభణ

ఇంద్రజిత్తు మరణించాడు. నేలకూలాడని తెలి యడంతో విభీషణుడూ, అతని మంత్రులూ, హను మాది వానరవీరులూ, సైన్యమూ ఆనందోత్సాహంతో ఉప్పొంగిపోయారు. లక్ష్మణుడే గెలిచాడు! లక్ష్మణుడే గెలిచాడంటూ అంతా ఒకరిని ఒకరు కౌగిలించు కున్నారు. ఒకరిపైనుంచి ఒకరు దుమికారు. తోకలు నేలమీద రాసి, మోదారు. లక్ష్మణుని చుట్టూ చేరి, అతన్ని అభినందించారంతా.

లోకకంటకుడు ఇంద్రజిత్తు సంహారాన్ని ఆకా శంపై నుండి విమానాల నుంచి చూసిన ఇంద్రుడూ, దేవ యక్ష కిన్నెరగణాలూ, ఋషిసమూహాలూ సంతోషించాయి. దివ్యదుందుభులు మోగాయి. గంధర్వగానాలు సాగాయి. అప్సరసలు నాట్యం చేశారు. లక్ష్మణునిపై పుష్పవర్షం కురిసింది.

మబ్బులచాటు నుండి సూర్యుడు తప్పుకున్నాడు. తేజోవిరాజితుడయ్యాడు. దిక్కులు మెరిశాయి. తమ దీక్షలు కొనసాగించుకోవచ్చు. ఇక ఇంద్రజిత్తు భయం లేదనుకున్నారు మునులు. లక్ష్మణుణ్ణి ఆశీర్వదించారు.

నేలకూలిన ఇంద్రజిత్తును చూసి రాక్షసులు రోదించారు. వానరులు తరుముతోంటే లంకానగ రానికి పరుగుదీశారు. పారిపోతున్నా వదల్లేదు వాన రులు. వారిపై కొండలూ, చెట్లూ విసిరి బాదిం చారు. వచ్చి పడుతున్న కొండలకింద, చెట్లకింద పడి మరణించిన రాక్షసులు మరణించగా మిగి లిన వారు లంకానగరానికి చేరుకున్నారు.

రక్తం ధారలుగా కారుతోంది. గాయాలపాలై నిలువలేని స్థితిలో ఉన్నాడు లక్ష్మణుడు. గమనిం చారది విభీషణ హనుమలు. వెళ్ళి అతనికి సాయంగా చెరోపక్కా నిల్చున్నారు. వారిని ఆసరా చేసుకుని ముందుకు నడిచాడు లక్ష్మణుడు. అతన్ని అనుస రించింది సైన్యం. రాముణ్ణి సమీపించాడు లక్ష్మ ణుడు. నమస్కరించాడతనికి. ఆసరికే విజయ వార్త తెలియడంతో లక్ష్మణుణ్ణి గట్టిగా కౌగలించు కున్నాడు రాముడు. అతని నుదుటన ముద్దు పెట్టాడు. ఆనందబాష్పాలు రాల్చాడు.

"నిన్ను ఎలా అభినందించాలో తెలియడం లేదు లక్ష్మణా! నీ విజయం సాటిలేనిది. మనకిక మంచి రోజులు వచ్చినట్టే!" అన్నాడు రాముడు. మెచ్చు కోలుగా చూశాడతన్ని.

"ఇంద్రజిత్తు మరణంతో మనల్ని విజయలక్ష్మి వరించినట్టే! ఇక రాక్షసరాజు రావణుడు యుద్ధా నికి రాక తప్పదు." అన్నాడు.

"మీ వదినకు బంధవిముక్తి లభించినట్టేనయ్యా." అన్నాడు మళ్ళీ. అవును అన్నట్టుగా ఆనందంగా తలూపాడు లక్ష్మణుడు. గాయాలబాధను తట్టు కోలేక అంతలోనే విలవిల్లాడాడు.

"సుషేణా" కేకేశాడు రాముడు. వచ్చాడతను.

"లక్ష్మణుని శరీరంలో అమ్ములు బాగా నాటుకుని ఉన్నాయి. వాటి కారణంగానే ఈ రక్తధారలు. ముందు ఈ ధారలు ఆగేట్టుగా చూడు." అన్నాడు రాముడు.

"సరేస్వామి" అని లక్ష్మణుణ్ణి తీసుకుని వెళ్ళాడు సుషేణుడు. అప్పుడు విభీషణ, హనుమల్ని చూశాడు రాముడు. వాళ్ళూ గాయాలపాలై రక్తం ఓడుతూ కనిపించారు. ఆందోళన చెందాడు రాముడు. ఇద్ద రినీ దగ్గరగా తీసుకున్నాడు.

"రండి, ముందు చికిత్స అందుకోండి." అని వారితో పాటుగా సుషేణుని వెంట నడిచాడు రాముడు. సైనికులసహా అందరికీ సుషేణుడు చికిత్స చేయడాన్ని దగ్గర ఉండి పర్యవేక్షించాడతను.

పిడుగుపాటులాంటి వార్త ఇంద్రజిత్తు మర ణించాడని తెలిసిన వెంటనే మూర్ఛపోయాడు రావణుడు. శైత్యోపచారాలు ఎన్ని చేసినా తేరు కోలేకపోయాడు. ఎప్పటికో తేరుకున్నాడు. తేరు కుని దుఃఖించసాగాడిలా.

కుమారా! మేఘనాథా! యౌవరాజ్యాన్నీ, నన్నూ, తల్లినీ, నీ ఇల్లాల్నీ, నీకు ఇష్టమైన ఈ లంకానగ రాన్నీ వదలి ఎక్కడకి వెళ్ళావయ్యా? ఎలా వెళ్ళగలి గావు? నన్నూ, సమస్తసైన్యాన్నీ అనుక్షణం కంటికి రెప్పలా కాపాడే నువ్వు, మమ్మల్ని కాదనుకుని వెళ్ళిపోవడం న్యాయమా చెప్పు?

నాయినా! ఇంద్రజిత్తూ! నా శత్రువులు రామ లక్ష్మణులూ, సుగ్రీవుడూ ఇంకా ప్రాణాలతోనే ఉన్నా రయ్యా! నన్ను ఒంటరిని చేసి నువ్వు వెళ్ళి పోయావు, నేనేం కావాలి చెప్పు? వాళ్ళతో యుద్ధం చెయ్యగలనంటావా?

మేరు మందరశిఖరాల్ని చెండాడే నీ మహా శౌర్యం ఏమైందిరా? ముల్లోకాధిపతినే ముప్పు తిప్పలుపెట్టిన నీ పౌరుషప్రతాపాలు ఎక్కడకి పోయాయిరా? ఒక మామూలు మనిషి నిన్ను చంపాడా? తట్టుకోలేకపోతున్నాను కన్నా! తట్టు కోలేకపోతున్నాను. కాలం ఎంతగా తారుమారైంది! క్షణంలో సగంలో జరిగిపోతున్నాయన్నీ. బతకాలని పించడం లేదయ్యా!

రాజుక్షేమంకోసం ప్రాణాలు ధారపోసిన నిన్ను ఈ రాజూ, ఈ నేలా మరచిపోవు. క్షణంక్షణం గుర్తుపెట్టుకుంటాయి. నిన్ను చూసి గర్విస్తాయి. కాని తండ్రిగా మాత్రం నేను నిన్ను కోల్పోవడం భరించలేని బాధ. ఈ బాధ తీరదు.

ఈ నేలా, ఆ పర్వతాలూ, అక్కడి నదులూ, సూర్యచంద్రులూ, ఈ నగరం, ఈ అంతఃపురం, ఆ సౌధాలూ, సంపదలూ అన్నీ అలాగే ఉన్నాయి. నువ్వే లేవు నాయనా! నువ్వు లేని ఇవన్నీ ఉన్నా నాకు లేనట్టే! ఈ నగరం నాకు ఇప్పుడు శ్మశా నంతో సమానం.

మంత్రాలోచనమందిర కుడ్యాలకి తలకొట్టు కుని రోదించసాగాడు రావణుడు. అతన్ని ఓదా ర్చడం ఎవరివల్లా కాలేదు. మంత్రులూ, సైన్యాధి పతులూ చూస్తూ నిల్చున్నారంతే!

కాసేపు గడిచింది.

రావణుని మనస్థితి మారింది. కోపం పెల్లు బికింది. ఇంద్రజిత్తు మరణానికి ప్రతీకారం తీర్చు కోవాలనుకున్నాడతను. చూపుల్లో నిప్పులు కురి పిస్తూ చుట్టూ నిల్చున్న సైన్యాధిపతులతోనూ, హితులతోనూ అన్నాడిలా.

"సంవత్సరాల తపస్సుతో సృష్టికర్తను మెప్పించి సర్వదేవ దానవగణాలవల్ల చావులేదని వరం పొందాను. వజ్రాయుధం కూడా ఛేదించలేని కవ చాన్నీ, దివ్యధనుర్బాణాలూ, రథాన్నీ సాధించాను. వాటితో నేను యుద్ధరంగంలో నిలబడితే ఆ ఇంద్రుడు కూడా గజగజలాడాల్సిందే! అలాంటిది ఆ రామలక్ష్మణులు ఓ లెక్కా?

సైన్యాధిపతులారా! రణభేరులు మోగించండి. ఆయుధాలతో నా రథాన్నిసిద్ధం చెయ్యండి! రాముడో నేనో తేల్చుకుని వస్తాను."

రాజాజ్ఞను అమలు చేసేందుకు అంతా అక్క ణ్ణుంచి నిష్క్రమించారు. రావణుడు ఒక్కడూ ఆలో

చిస్తూ కూర్చున్నాడు.

అసలు ఇంతటి వినాశనానికి కారణం ఎవరు? సీతేకదా? ఈ విషయాన్ని ఇంద్రజిత్తు సరిగా గుర్తించలేదు. గుర్తిస్తే నీడను కాదు, ఆమెనే ఆనాడు సంహరించేవాడు. నేటికీ మించిపోయింది లేదు. వాడు చెయ్యలేని పని తాను చేస్తాడు. సీతను సంహరిస్తాననుకున్నాడు రావణుడు. దగ్గరగా ఉన్న పొడుగాటికత్తి అందు కున్నాడు. బయల్దేరాడక్కణ్నుంచి. పెద్దపెద్ద అడుగులు వేస్తూ కత్తితో వెళ్తోన్న రావణుణ్ణి అతని భార్యలూ, మంత్రులూ చూశారు. అనుసరించారతన్ని. అంతా అశోకవనానికి చేరుకున్నారు.

వినవచ్చిన కలకలానికి తలెత్తి చూసింది సీత. పొడుగాటికత్తితో భూతం ఆవహించిన వాడిలా పరుగున వస్తున్నాడు రావణుడు. అతన్ని అడ్డుకుంటున్నారు భార్యలు. అయినా వినడం లేదతను. వారిని తోసి మరీ ముందుకు వస్తున్నాడతను. ఎందుకు?

భయపడింది సీత.

రావణుడు తనని చంపడానికి వస్తున్నాడా? అలా అయినపక్షంలో...అతని కొడుకు ఇంద్రజిత్తు యుద్ధంలో మరణించాడా? లేక రామలక్ష్మణులు మరణించారా? దిక్కులకే దిక్కు రాముడు. అలాంటి రాముడి భార్యనైన తనని ఓ దిక్కులేనిదాన్ని చేసి, అనాథను చేసి రావణుడు చంపడానికి

ఇంద్రజిత్తు మరణవార్త విన్న రావణుణ్ణి ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. కాసేపటికి అతడిలో కోపం పెల్లుబికింది. దీనంతటికీ కారణం సీతే! ఆమెను సంహరించాలి అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా పెద్ద కత్తితో బయలుదేరాడు. అతడిభార్యలూ, మంత్రులూ అనుసరించారతన్ని. ఆ కలకలానికి తలెత్తి చూసింది సీత. భూతం ఆవహించినవాడిలా వస్తున్న రావణుణ్ణి ఎవరైనా అడ్డుకోగలిగారా? మరి అతడేంచేశాడు?

వస్తున్నాడంటే...విధికి తిరుగులేదనిపిస్తోంది. అయినా తప్పు తనదే! ఆనాడు హనుమ ప్రార్థనను అంగీకరించి ఉంటే...అతను కోరినట్టుగా, అతని భుజాల్ని అధిరోహించి వెళ్ళగలిగి ఉంటే రాముణ్ణి కూడి హాయిగా ఉండేది తను. ఈ ముప్పు తప్పి ఉండేది. ఇప్పుడు తప్పడం అసాధ్యం. మందర దురాలోచన ఎంతటి దారుణాన్ని తెచ్చి పెట్టింది?

బాధపడింది సీత. కన్నీరుపెట్టుకుంది. ఆమెను చూశాడు మంత్రి సుపార్శ్వుడు. జాలిచెందాడు. వడివడిగా వస్తున్న రావణుని ముందుకు పరుగున వెళ్ళాడు. అతని రెండు చేతులూ పట్టుకున్నాడు. అన్నాడిలా.

"ఏమిటి ప్రభూ ఇది? బ్రహ్మావంశంలో పుట్టి, వేదాధ్యయనం చేసి, నిత్యవిధులు నిర్వర్తిస్తున్న నువ్వు, నికృష్టమైన స్త్రీహత్యాపాతకానికి పూనుకుంటావా? ఇది ఎంతటి పాపమో నీకు తెలియదా? ఒక్కసారి అటు చూడు.

దిక్కులేక అనాథలా ఏడుస్తున్న సీతను చంపడానికి నీకు చేతులొస్తాయా చెప్పు? వద్దు మహారాజా! దయచేసి సీతను చంపడం అనే ఆలోచనే నీకు వద్దు. నా మాట విను. పద ఇక్కణ్నుంచి.

ఈ రోజు చతుర్దశి. అందుకని రామునిపై కూడా ఈరోజు నువ్వు యుద్ధానికి వెళ్ళొద్దు. రేపు వెళ్ళు. నీ కోపాన్నీ, నీ ప్రతాపాన్నీ రేపు అతని మీద చూపించు. రా."

రావణుణ్ణి అక్కణ్నుంచి తోడుకునిపోయాడు సుపార్శ్వుడు. మంత్రాలోచనామందిరానికి తీసుకుని పోయాడు. వెంట వచ్చిన మంత్రులూ, సైన్యాధిపతులూ రాజాజ్ఞకోసం చూస్తుంటే, వారందరినీ కూర్చోమన్నట్టుగా కళ్ళార్చాడు రావణుడు. కూర్చున్నారంతా. వారందరికీ చేతులు జోడించి నమస్కరించి అన్నాడిలా రావణుడు.

"రేపు యుద్ధరంగానికి బయల్దేరబోయే నాకోసం కొద్దిసైన్యాన్ని మాత్రమే ఉంచి, మిగిలిన చతుర్విధ మూలసైన్యాన్నీ వెంటబెట్టుకుని మీరంతా యుద్ధానికి వెళ్ళండి. ఆ రాముణ్ణి సంహరించి రండి! రాముణ్ణి సంహరించడం ఈ రోజు మీ వల్ల కాకపోతే రేపు నా వల్ల జరిగి తీరుతుంది. సుగ్రీవ, రామలక్ష్మణులందరినీ అంతమొందించి విజయోత్సాహంతో నగరానికి చేరుకుందాం. అప్పుడు మీ అందరికీ ధన కనక రత్నభూషణాలు బహుమతులుగా ఇస్తాను."

ఆనందంగా చూశారు మంత్రులంతా.

"వెళ్ళిరండి" ఆజ్ఞాపించాడు రావణుడు. రాజాజ్ఞను తలదాలిచి, చతురంగబలాలతో బయల్దేరారు రాక్షసవీరులు. యుద్ధరంగానికి చేరుకున్నారు. వానర వీరులతో తలపడ్డారు. ఆ యుద్ధంలో ఉభయపక్షాల్లోనూ వేలకొలదీ మరణించారు. తెగించి పోరాడుతున్న రాక్షసుల ధాటికి తట్టుకోలేకపోయారు వానరులు. వారంతా వెళ్ళి రాముని వెనుక దాగున్నారు.

వస్తున్న రాక్షససైన్యాన్ని నిలువరించేందుకు ముందు వారిని తేరిపార చూశాడు రాముడు. తర్వాత మహాధనువును అటూ ఇటూ అతివేగంగా తిప్పుతూ వేలకు వేలు బాణాలు కురిపించాడు. ఆ బాణాలకు శత్రువులు తల్లడిల్లిపోయారు. అదే అదనుగా గంధర్వాస్త్రాన్ని ప్రయోగించాడు రాముడు. ఆ అస్త్రమహిమతో రాక్షససైన్యాలు మోహితులై, వేలకొలదీరాములు తమను చంపేందుకు వస్తున్నట్టుగా భావించారు. ఆ భావనలో తమని తామే అంతమొందించుకున్నారు.

రథం లేదు. ఏనుగుపై ఎక్కలేదు. గుర్రంపైన కూడా లేడు. ఎవరి సాయమూలేకుండా ఒక్కడే... రాముడు ఒక్కడే మూడూ ముప్పావు ఘడియల్లో వందలాది గజాలనూ, వేలకొలదీ రథికులనూ, అశ్వకులనూ, లక్షలాది పదాతులనూ హతమార్చాడు. అది చూసి దేవతలూ, ఋషులూ అతన్ని వేనోళ్ళ పొగిడారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగు దీసిన కొద్దిపాటి సైన్యం లంకానగరం చేరింది. అడిగిన వారందరికీ జరిగిన విధ్వంసాన్ని తెలిపింది.

భర్తలను కోల్పోయి, తండ్రులను కోల్పోయి, సోదరులూ, సుతుల్నీ కోల్పోయిన స్త్రీలు గుంపుగా చేరారు. జుత్తు విరబోసుకున్నారు. ఒక్కపెట్టుగా ఏడవసాగారు. అది మహాధ్వనిగా మారింది. ఆ ధ్వని లంకానగరాన్ని కంపింపజేసింది.

-అరణి

సౌభాగ్య చక్రం

సెప్టెంబర్ 20 నుంచి
సెప్టెంబర్ 27 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)

ప్రేమానుబంధాలు, స్పెక్యులేషన్లు, భాగస్వామికి సంబంధించిన అంశాలు, క్రయవిక్రయాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్ రంగాల వారికి శుభప్రదం. 22,23 తేదీల్లో బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండండి. 24, 25 తేదీల్లో కుటుంబ సభ్యుల వైఖరి ఆనందం కలిగిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం. 26, 27 తేదీల్లో వివాహ నిర్ణయాలకు అనుకూలం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)

విందు వినోదాలు, విద్యా విషయాలు, వృత్తి, వ్యాపారాలు, భాగస్వామి వ్యవహారాలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం విద్యార్థులకు శుభప్రదం. ప్రేమానుబంధాలు బలపడతాయి. 22, 23 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితులు మొహమాట పెట్టే అవకాశం ఉంది. 24, 25 తేదీల్లో ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బోధన, రవాణా, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. 26, 27 తేదీల్లో కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)

విద్యా విషయాలు, వేడుకలు, పొదుపు పథకాలు, ప్రేమానుబంధాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధవారం వేడుకల్లో పాల్గొంటారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. 22, 23 తేదీల్లో సృజనాత్మక రంగాల వారికి శుభప్రదం. విద్యార్థులు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 24, 25 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. 26, 27 తేదీల్లో సోదరీసోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. మెయిల్స్, కీలక పత్రాలు అందుకుంటారు. బోధన, రవాణా రంగాల వారు నిదానం పాటించాలి.

కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)

పెట్టుబడులు, విద్యా విషయాలు, బదిలీలు, నిర్మాణాలు, ఇంట్లో వేడుకల అంశాలకు ఈ వారం ప్రాధాన్యం ఇస్తారు. బుధవారం స్నేహానుబంధాలు బలపడతాయి. సమావేశాలు ఫలిస్తాయి. 22, 23 తేదీల్లో సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన విషయాలు బాధిస్తాయి. 24, 25 తేదీల్లో బదిలీలు, మార్పులు, చేర్పులకు అనుకూలం. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. కుటుంబ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు 26, 27 తేదీల్లో ఆర్థిక విషయాలకు సంబంధించి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. రియల్ ఎస్టేట్ రంగంవారు ఆచితూచి వ్యవహరించాలి.

సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)

విద్యా విషయాలు, పెట్టుబడులు, షాపింగ్, సోదరీసోదరుల వ్యవహారాలు, బదిలీలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. 22, 23 తేదీల్లో బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక విషయాలకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది. స్నేహానుబంధాలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది. 24, 25 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. 26, 27 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. ప్రయాణాలపై దృష్టి పెడతారు. తప్పుడు సమాచారం కారణంగా ఇబ్బంది పడతారు.

కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)

పెట్టుబడులు, పొదుపు పథకాలు, షాపింగ్, కీలక నిర్ణయాలు, ఫీజుల చెల్లింపులపై ఈ వారం దృష్టిపెడతారు. బుధవారం సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. 22, 23 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా నిరుత్సాహకరంగా ఉంటుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల విషయంలో పైఅధికారుల సహకారం లోపిస్తుంది. 24, 25 తేదీల్లో బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. 26, 27 తేదీల్లో దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. విరాళాలకు ఖర్చు చేస్తారు.

తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)

సమావేశాలు, దూరప్రయాణాలు, కీలక నిర్ణయాలు, పెట్టుబడులపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. 22, 23 తేదీల్లో సమావేశాలు, చర్చలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. 24, 25 తేదీల్లో ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార రంగంలోని వారికి ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు. 26, 27 తేదీల్లో బృంద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి.

వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)

వృత్తి, వ్యాపారాలు, ప్రముఖుల కలయిక, ప్రయాణాలు, విద్యా విషయాలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. 22, 23 తేదీల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. మనశ్శాంతి లోపిస్తుంది. వారసత్వ విషయాలు చికాకు కలిగిస్తాయి. 24, 25 తేదీల్లో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు శుభవార్త అందుకుంటారు. పట్టుదలతో చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. 26, 27 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి.

ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)

సమావేశాలు, వృత్తి, వ్యాపారాలు, బంధుమిత్రుల కలయిక, ఆర్థిక వ్యవహారాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం వృత్తి, ఉద్యోగాల్లో ప్రోత్సాహకరం. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. 22, 23 తేదీల్లో పెద్దల ఆరోగ్యం కలవరపెడుతుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. 24, 25 తేదీల్లో రుణప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సన్నిహితుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. 26, 27 తేదీల్లో బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఖర్చులు అంచనాలు మించుతాయి.

మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)

ఆర్థికపరమైన సమావేశాలు, వృత్తి వ్యాపారాలు, పెద్దలు, బంధుమిత్రుల కలయికపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధవారం ప్రియతములకు సంబంధించిన సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులకు శుభప్రదం. 22, 23 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో నిరుత్సాహకరం. పెద్దల ఆరోగ్యం కలవరపెడుతుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. 24, 25 తేదీల్లో శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. 26, 27 తేదీల్లో ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. బీమా, గ్రాట్యుటీ పనులకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు.

కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)

భాగస్వామ్యాలు, ఆర్థిక వ్యవహారాలు, ప్రయాణాలు, వేడుకలు, వృత్తి, వ్యాపార విషయాలపై ఈ వారం శ్రద్ధ పెడతారు. బుధవారం రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. 22, 23 తేదీల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి. 24, 25 తేదీల్లో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన సమావేశాలు, చర్చలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. 26, 27 తేదీల్లో శ్రీమతి, శ్రీవారి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలుగుతుంది.

మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)

ఆరోగ్యం, స్పెక్యులేషన్లు, పెట్టుబడులు, బీమా, రుణప్రయత్నాలు, ఫీజులు, బిల్లుల చెల్లింపులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధవారం సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. కీలక సమాచారం అందుకుంటారు. 22,23 తేదీల్లో రియల్ ఎస్టేట్ రంగంలోని వారు ఆచితూచి వ్యవహరించాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపట్ల శ్రద్ధచూపాలి. 24, 25 తేదీల్లో చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడులు లాభిస్తాయి. 26, 27 తేదీల్లో ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపిస్తారు. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమల రంగాలవారు ఆచితూచి వ్యవహరించాలి.

నవ్య సినిమా

అందరికీ ఈయనే కావాలట!

చిన్న సినిమాల నిర్మాతలకు అవసరాల శ్రీనివాస్ మంచి ఆప్షన్ అయిపోయాడు. 'జ్యో అచ్యుతానంద' సినిమా సక్సెస్ చూసిన చిన్న నిర్మాతలు తమకో సినిమా చేసిపెట్టమని అవసరాల వెంట పడుతున్నారట! వీరిలో కొందరు బడా నిర్మాతలు కూడా ఉన్నారట! ఎందరు ఎంత వెంటబడినా అవసరాల ఎవరికీ 'నో' చెప్పకుండా మౌనంగా ఉంటున్నాడట! ఎందుకంటే అవసరాల తన తరువాతి సినిమా 'వారాహి' వారితోనే చేయాల్సి ఉంది. దీంతో ఎవరికీ ఏమీ చెప్పలేక మౌనాన్ని ఆశ్రయిస్తున్నాడట! వారాహివారి సినిమా తరువాత అవసరాల వేరేవారితో చేసే అవకాశం ఉంది. ఆ వేరేవారు ఎవరు? అన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్సే!

ప్రకాష్‌రాజ్‌కు ఢోకాలేదట!

ఈ రోజుల్లో ఓ సినిమా తీయడం కన్నా దాన్ని విడుదల చేయడం, ప్రమోట్ చేయడం కష్టమై పోయింది. చిన్న సినిమాలకు పెద్దగా థియేటర్లు దొరకవు. అసలు వాటిని మామూలుగా పట్టించుకోరు కూడా! సినీ పెద్దలు నడుం బిగిస్తే తప్ప చిన్న సినిమాలు బతికి బట్టకట్టలేని పరిస్థితి. 'పెళ్ళిచూపులు' సినిమాకు నిర్మాత సురేష్ బాబు ముందుండే సరికి ఆ సినిమాకు ఎక్కువ థియేటర్లు దక్కాయి. ఇప్పుడు ప్రకాష్‌రాజ్ సినిమాకి కూడా ఓ పెద్ద అండ దొరికిందట! ప్రకాష్‌రాజ్ సినిమా 'మనవూరి రామాయణం'ని అభిషేక్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయబోతోంది. దిల్‌రాజ్‌తో సమానంగా బడా డిస్ట్రిబ్యూటర్‌గా ఎదిగిన అభిషేక్ ఈ సినిమాను విడుదల చేయడంతో ప్రకాష్‌రాజ్ సినిమాకు థియేటర్ల సమస్య తప్పిపోయిందనీ, ఇక సినిమాకు ఏమాత్రం మంచి టాక్ వచ్చినా సక్సెస్ ఖాయం అని టాలీవుడ్ జనాలు అంటున్నారు.

అతిలోకసుందరి కుర్రవేషాలు

శ్రీదేవిని అతిలోక సుందరి అని అప్పుడెప్పుడో అన్నారు. ఆ తరువాత ఆమెకన్నా అందగత్తెలు చాలా మందే వచ్చినా, ఆ బిరుదు శ్రీదేవికి స్థిరపడిపోయింది. ఇక్కడే వచ్చింది అసలు చిక్కంతా అంటున్నారు బాలీవుడ్ జనాలు. శ్రీదేవి ఇప్పటికీ తను అతిలోక సుందరినేననీ, తన వయస్సు 30లోపే అని అనుకుంటూ, కుర్రవేషాలు మానడం లేదట! ఇటీవల ఓ ఈవెంట్‌కి నీలిరంగు పొడుగాటి గౌనులో హాజరయింది. వయస్సును కనిపించనీయకుండా ఫిజిక్‌ను మెయిన్‌టెయిన్ చేసినా, ముఖంలో మునుపటి కళ తగ్గడంతో శ్రీదేవి వేస్తున్న డ్రస్సులు వెగటు పుట్టిస్తున్నాయట! అప్పుడెప్పుడో ఓ సినిమాతో బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇచ్చినా, ఇంత వరకూ మరో సినిమాకు శ్రీదేవి ఓకే చెప్పలేదు. దానికి కారణం శ్రీదేవి అమ్మ, అక్క, అత్త వేషాలు వేయననీ, మెయిన్ పాత్ర అయితేనే చేస్తానని చెప్పడం, రెమ్యునరేషన్ విషయంలో కూడా చుక్కలు చూపించడం వెరసి బాలీవుడ్ శ్రీదేవిని పట్టించుకోవడం మానేసిందట! ఇప్పటికైనా శ్రీదేవి కలల్లో కాకుండా నేల మీదకు దిగితే ఈ అతిలోక సుందరి వయస్సుకు తగిన పాత్రలు తప్పకుండా దక్కుతాయంటున్నారు సినీ జనాలు.

ఆరోపణలు నిజమేనా?

సినిమా రంగంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమే! కానీ బోయపాటి మీద వస్తున్న ఆరోపణలే కాస్త ఆలోచించేవిగా చేస్తున్నాయి. ఈ స్టార్ డైరెక్టర్ని రచయిత, నటుడు అయిన పోసాని ఎప్పుడో చెడుగుడు ఆడేసుకున్నాడు. ఇప్పుడేమో ఆయన శిష్యుడు కొరటాల బోయపాటిని ప్రత్యక్షంగా, పరోక్షంగా విమర్శించేస్తున్నాడు. పోసాని అంటే గురువుగారన్న అభిమానంతో బోయపాటి మౌనం వహించి ఉండవచ్చు. కానీ కొరటాలకి ఎందుకు ఘాటుగా సమాధానం ఇవ్వలేకపోతున్నాడు? అని సినీ జనాలు కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బహుశా కొరటాల బోయపాటి మీద చేసిన ఆరోపణలన్నీ నిజమే అయి ఉండవచ్చనీ, అందుకే ఈ స్టార్ డైరెక్టర్ మెతక వైఖరి అవలంబిస్తున్నాడనీ అంటున్నారు.

భయమేసింది

-తాప్సీ పన్ను

ఢిల్లీ పాప తాప్సీ పన్ను టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కి వెళ్ళేసరికి మనిషితో పాటు మాట తీరూ మారింది. సినిమాల దగ్గర్నుంచీ అన్ని విషయాల లోనూ స్పష్టత వచ్చేసింది. బాలీవుడ్‌లో సిఫార్సుల కన్నా స్వయం కృషే ఎక్కువ పనిచేస్తుందనీ, పట్టుదలతో ప్రయత్నిస్తే ఇక్కడ విజయం ఖాయమనీ, అందుకు తానే ప్రత్యక్ష నిదర్శనం అంటున్న తాప్సీతో....

బాలీవుడ్‌లో సీనియర్ హీరోలతోనే ఎక్కువగా చేస్తున్నట్టున్నారు?

యంగ్ హీరోలకన్నా సీనియర్లతో పని చేసినప్పుడే చాలా విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. వారితో సమానంగా చేసి పేరు తెచ్చుకోవాలన్న పట్టుదల వస్తుంది. నా విషయంలో ఇదే జరిగింది. సీనియర్లతో చేస్తున్నందుకు నాకు సంతోషంగానూ, గర్వంగానూ ఉంది.

'పింక్' అనుభవాల గురించి....

అమితాబ్‌సార్‌తో నటించే అవకాశం రాగానే ఎగిరి గంతేశాను. మొదట్లో కొద్దిగా భయపడినమాట నిజమే! అయితే మరుసటిరోజు నుంచీ భయం పోయి ధైర్యం వచ్చింది. ఈ సినిమాలో చేయడం వలన బోలెడు విషయాలు తెలుసుకోగలిగాను. ఆయనతో సమానంగా నటించడానికి ప్రయత్నించాను. నా ప్రయత్నం ఫలించిందనే అనుకుంటున్నాను. మొదట్లో రేప్‌కి గురైన అమ్మాయిల గురించి తీసిన సినిమా అనుకున్నారు. చాలా మంది ఇదే విషయం నన్ను అడిగారు కూడా! సినిమా చూస్తే అర్థమైపోతుంది. సినిమాలో ప్రతీ సన్నివేశం వెనుక ఎంతో హార్డ్‌వర్క్ ఉంది. ప్రతి విషయాన్నీ పూర్తిగా పరిశీలించాకే తెరకెక్కించారు. మా యూనిట్ పడిన కష్టం సినిమా చూసిన వారందరికీ అర్థమవుతుంది. ఈ సినిమాలో నేను అతి తక్కువ మేకప్‌తో కనిపిస్తాను.

సీనియర్లతోనే చేస్తుంటే యంగ్ హీరోలతో చేసే అవకాశాలు రావు కదా?

నాకు అలాంటి భయాలు లేవు. అసలు ఇక్కడ అలాంటి పరిస్థితి లేదు. ఏ హీరోతో చేసినా బాగా నటించానా? లేదా? అనే చూస్తారు. నాకు మాత్రం బాలీవుడ్‌లో మంచి మంచి అవకాశాలే వస్తున్నాయి.

తెలుగులో చేయకపోవడానికి కారణం?

నేనేమీ దక్షిణాది సినిమాలు చేయకూడదన్న నిబంధన పెట్టుకోలేదు. బాలీవుడ్‌లో వరుసగా అవకాశాలు రావడంతో అక్కడ కొద్దిగా బిజీ అయ్యానంతే! దక్షిణాదిని ముఖ్యంగా టాలీవుడ్‌ని నేను మరచిపోలేదు. ఇప్పటికీ నా మూలాలు దక్షిణాదిలోనే ఉన్నాయి. నా సక్సెస్, ఫ్లాపులతో సంబంధం లేకుండా నాకు అవకాశాలు ఇచ్చారు. ఈ విషయం ఎప్పటికీ మరచిపోను. మంచి అవకాశాలు వస్తే చేయడానికి నేను రెడీ! తెలుగులో ప్రస్తుతం రానాతో ఓ సినిమా చేస్తున్నాను. అక్కడ మంచి పాత్రలు ఎప్పుడొస్తాయా? అని నేనూ ఎదురు చూస్తున్నాను.

'తడఖా'లో మీ డైలాగులు మీరే రాసుకున్నారట?

నిజమే! ఆ అవకాశాన్ని నాకు ప్రకాష్‌రాజ్ సార్ ఇచ్చారు. నా డైలాగులు నేనే రాసుకుంటానని సార్‌ని సరదాగా అడిగితే ఆయన వెంటనే ఓకే చెప్పారు. నేను రాసిన డైలాగులు నేనే చెబు

తుంటే భలే సంతోషమనిపించింది. చాలా సహజంగా కూడా చెప్పగలిగాను. బాగా ఫీలయి డైలాగులు రాశాను. దాంతో సీన్లు బాగా వచ్చాయి. నా డైలాగులను ప్రేక్షకులు తప్పకుండా మెచ్చుకుంటారు. ఈ సినిమాతో పాటు మరో సినిమా కూడా చేస్తున్నాను.

డైలాగ్ రైటర్ అయ్యే అవకాశం ఉందా?

లేదు. అలాంటి ఉద్దేశాలేవీ లేవు. నా పాత్రకి సంబంధించినంత వరకూ మాత్రమే డైలాగులు రాశాను తప్ప సినిమా మొత్తం కాదు. అయినా ఎప్పుడో ఒకటి రాస్తేనే ఎంజాయ్‌మెంట్ వస్తుంది. నేను సంభాషణల రచయితను కాను. కేవలం నటిని మాత్రమే.

దర్శక నిర్మాతలకు కండిషన్లు పెడుతున్నారట?

కథ విషయంలో, నా పాత్ర విషయంలో నేను ఏ భాషలోనూ సర్దుకుపోలేదు. దక్షిణాదిన అయినా, ఉత్తరాదిన అయినా హీరోతో పాటలు పాడే పాత్రలే వస్తున్నాయి తప్ప హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యమున్న అవకాశాలు రావడం లేదు. దాంతో కథ నచ్చితేనే చేస్తానని స్పష్టంగా చెప్పేశాను. కథ మొత్తం నా చుట్టూ తిరగాలన్న నిబంధన ఏదీ లేదు కానీ, కొద్దిగా అయినా ప్రాధాన్యం ఉండాలి కదా. ఇప్పటివరకూ చాలా గ్లామర్ పాత్రలు చేశాను. మళ్ళీమళ్ళీ అవే చేయాలంటే బోర్. అందుకే అన్ని సినిమాలు ఒప్పుకోవడం లేదు. మీకో సంగతి తెలుసా? ఐదు రోజులకొక కథ వింటున్నాను. అన్నీ మూస పద్ధతిలో ఒకే రకంగా ఉంటున్నాయి. కొద్దిగా వెరైటీగా ఉండే కథలతో రమ్మంటున్నాను. అదే కండిషన్ అనుకుంటే ఎలా?

బయోపిక్‌లో నటించబోతున్నారట?

దీని గురించిన వివరాలు చెప్పడానికి ఇంకా టైం పడుతుంది. అలాంటి పాత్రల్లో నటించడం ఏ నటికైనా ఓ ఛాలెంజే!

సినిమాల్లో బిజీ అవుతున్నారు వ్యాపారం దెబ్బతినదా?

మా సిస్టర్, నా క్లోజ్ ఫ్రెండ్‌తో కలిసి వ్యాపారం మొదలెట్టాను. నేను లేకపోయినా వారిద్దరూ చూసుకుంటారు. నేను ఉండాల్సిన అవసరం లేదు. నా కన్నా వాళ్ళు బాగా చేయగలరు కూడా! నాకున్న పేరు కొద్దిగా ఉపయోగపడుతోంది అంతే! మా వ్యాపారం బాగా పుంజుకుంది. మా మీద క్లయింట్లకు నమ్మకం పెరిగింది. కొద్దిగా ఖర్చు ఎక్కువైనా వెనకాడకుండా మా ఆలోచనలను ఫాలో అయిపోతున్నారు.

పంజాబీ సినిమాలో చేయబోతున్నారట కదా?

ఓ కథ విన్నాను. బాగుందనిపించింది. కానీ తరువాత ఆలోచిస్తే ఆ కథ నాకు సరిపోదేమో అనిపించింది. మంచి కథ వస్తే అక్కడ చేయాలని నాకూ ఉంది. ముఖ్యంగా మా పేరెంట్స్ నన్ను పంజాబీ సినిమాలో చూడాలని ఆశపడుతున్నారు. త్వరలోనే అక్కడ చేసే అవకాశం ఉంది.

బాలీవుడ్‌లో స్థిరపడబోతున్నారట?

బాలీవుడ్‌లో బిజీ అయ్యాను కనుక ఇక్కడ ఓ ఇల్లు ఉంటే బాగుంటుందనుకున్నాను తప్ప ముంబాయిలో స్థిరపడాలని ఎప్పుడూ అనుకోలేదు. నేను తిరిగిన అన్ని ప్రదేశాలలో గోవా నాకు చాలా బాగా నచ్చింది. అక్కడే ఓ ఇల్లు కొనే ఆలోచనలో ఉన్నాను. ముంబాయిలో షూటింగ్ జరిగినా గోవా నుంచి వెళ్ళడం, రావడం సులభం. ఓ ఇల్లు చూడటం జరిగింది. సౌత్ గోవా అయితే అన్నింటికీ సౌకర్యంగా ఉంటుంది.

'బేబి' సీక్వెల్‌లో కూడా మీరేనా?

చేయబోతున్నాను. సీక్వెల్ పూర్తిగా హీరోయిన్ ఓరియెంటెడ్ స్టోరీగా ఉంటుంది. 'బేబీ'లో నా యాక్షన్ సీన్లు చూసి అక్షయ్ కుమార్ సార్ నాతో సీక్వెల్ తీయమని నీరజ్‌సార్‌కి చెప్పారట! అక్షయ్ సార్ ఓ మంచి పాత్ర చేయబోతున్నారు. మార్షల్ ఆర్ట్స్‌కి సంబంధించి కొన్ని టెక్నిక్స్ నేర్చుకుంటున్నాను. ముందు సినిమాలో కన్నా దీనిలో మరిన్ని యాక్షన్ సన్నివేశాలుంటాయి. అన్ని వివరాలు ముందే చెప్పేస్తే థ్రిల్ ఉండదు.

బాలీవుడ్‌లో పోటీ ఎక్కువంటారు నిజమేనా?

సముద్రంలో జలచరాలు చాలానే ఉంటాయి. అయినా వాటన్నింటికీ సరిపడా ఆహారం దొరుకుతూనే ఉంటుంది. అలాగే బాలీవుడ్ కూడా ఓ సముద్రం లాంటిది. ఇక్కడకు ఎంతమంది హీరోయిన్లు వచ్చినా వారందరికీ అవకాశాలు ఉంటాయి. ఎవరి ప్రాధాన్యం వారికి ఉంటుంది.

-చిన్ని

ఇంటర్వ్యూ

ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇద్దరూ యుగపురుషులే!

-బి.సరోజాదేవి

ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయిన అలనాటి మేటి నటి డాక్టర్ బి.సరోజాదేవి. పద్మశ్రీ, పద్మ భూషణ్ బిరుదాంకితురాలు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎమ్జీఆర్, శివాజీగణేశన్, రాజ్‌కుమార్, దిలీప్ కుమార్ వంటి నట దిగ్గజాలతో పోటాపోటీగా నటించిన అభినయ సరస్వతి. చిత్ర పరిశ్రమరంగ యుగపురుషులు ఎన్టీఆర్, ఏఎన్నార్ అంటున్న సహజనటి బి.సరోజాదేవి ఇంటర్వ్యూ మీ కోసం....

నేను పుట్టింది బెంగళూరులో. మా నాన్న గారు బైరప్ప. అమ్మ రుద్రమ్మ.

బెంగళూరు సెంట్ థెరిస్సాలో హైస్కూలు స్థాయి చదువు పూర్తి చేశాను.

ప్రఖ్యాత నాట్యగురువు పద్మశ్రీ వజ్‌హోవూర్ రామయ్యపిళ్ళైగారి వద్ద నాట్యం నేర్చుకున్నాను. పద్మిని, వైజయంతిమాల, ఇ.వి.సరోజ, పద్మా సుబ్రహ్మణ్యం, హేమమాలిని వంటి ప్రముఖ నటీమణులెందరో ఆయన దగ్గరే నాట్యాభ్యాసం చేశారు. ఎంతో క్రమశిక్షణతో ఆయన నాట్య శిక్షణ ఇచ్చేవారు. అలాంటి గురువును ఎన్నటికీ మరిచిపోలేం.

నటిగా ప్రేరణ

నటిగా చిత్రరంగ ప్రవేశం చేయడానికి కన్నడ చిత్ర నిర్మాత సి. హొన్నప్ప భాగవతార్ నాకు ప్రేరణ ఇచ్చారు. ఆయన హీరోయిన్ కోసం అన్వేషణ ప్రారంభించిన సమయంలో స్కూలు ఫంక్షన్‌లో నన్ను చూశారు. తమ చిత్రంలో అవకాశం ఇస్తామని వచ్చి మా అమ్మను అడిగారు. అమ్మ నన్ను అడిగింది. చదువు పూర్తయిన తర్వాత వీలుంటే చూద్దాం అన్నాను. అయినా వాళ్ళు నన్ను వదిలిపెట్టలేదు. మళ్ళీ నాన్నగారి దగ్గరకు వచ్చారు. అమ్మానాన్నలిద్దరినీ కూర్చోబెట్టి అన్నీ వివరంగా చెప్పి బతిమాలారు. భక్తిరస ప్రధానచిత్రంలో అవకాశం లభించిందనే ఉద్దేశంతో అంగీకరించాను. ఈ చిత్రం పూర్తయ్యాక చదువు కొనసాగించవచ్చుననుకున్నాను.

తొలి చిత్రం మహాకవి కాళిదాసు

ఆ విధంగా 'మహాకవి కాళిదాసు' కన్నడ చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాను. ఈ చిత్ర దర్శకుడు కె.ఆర్.సీతారామశాస్త్రి. హొన్నప్ప భాగవతార్ సహా బి.రాఘవేంద్రరావు, టి.పి.నరసింహరాజుగారు నటించారు. 1956లో విడుదలైన ఈ చిత్రానికి జాతీయ అవార్డు లభించింది. తెలుగులో కమలాకర కామేశ్వరరావుగారి దర్శకత్వంలో అక్కినేనితో రీమేక్ చేసిన ఈ చిత్రాన్ని 1960లో విడుదల చేశారు. నేను ఇందులో నటించలేదు.

కిట్టూరు చెన్నమ్మకు రాష్ట్రపతి ప్రశంస

